# క్రాంతి

సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., ఎన్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి: 32  సంచిక: 4  జూలై - అక్టోబర్ 2008  వెల: ఐదు రూపాయలు


**లోపలి పేజీల్లో...**


అణు ఒప్పందం ........................5
పోస్కో ఒప్పందం ........................8
ఎన్.టి.పి.పి. ........................11
షేర్ మార్కెట్ సంక్షోభం ................14
'మీకోసం' ........................22
'ప్రజా రాజ్యం' ........................25
కర్ణాటకలో బి.జె.పి. ........................28
ఒక చిన్న నిప్పురవ్వ.......... మధ్య పేజీలో
అమరుల చరిత్రలు ........................37
ఒసేతియా, జార్జియా ........................56
... పోలీసుల్లో నైరాశ్యం ........................58


# గ్రేహౌండ్స్ గుండెల్లో దిగబడిన పి.ఎల్.జి.ఎ. జెండా!

గ్రేహౌండ్స్‌కు గట్టి బుద్ధి చెప్పాలి, చావు దెబ్బ తీయాలి - ఇది గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లోని ఇతర రాష్ట్ర ప్రజల, పార్టీ క్యాడర్ల బలమైన ఆకాంక్ష. జూన్ 29న ఆ ఆకాంక్ష నెరవేరింది. ఆంధ్ర-ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలోని సీలేరు నదిలో గ్రేహౌండ్స్ బలగాలపై వీరోచితమైన, చారిత్రకమైన దాడి చేసి 39 మందిని హతమార్చిన పి.ఎల్.జి.ఎ. ప్రజలా, పార్టీ క్యాడర్ల ఆకాంక్షలకు వాస్తవ రూపాన్నిచ్చింది. ఈ సాహసోపేత దాడి పథకాన్ని రూపొందించిన, ప్రత్యక్షంగా పాల్గొని దాడిని విజయవంతం చేసిన పార్టీ, పి.ఎల్.జి.ఎ. బలగాలకు 'క్రాంతి' విప్లవాభివందనాలు తెలియజేస్తోంది.

గెరిల్లాలు చేసిన కొన్ని చర్యల సమాచారాన్ని 'ఇంటలిజెన్స్' వర్గాల ద్వారా అందుకున్న రెండు ప్లటూన్ల గ్రేహౌండ్స్ పోలీసులు, మాంసం వాసన పసిగట్టిన కుక్కలవలె జూన్ 24వ తేదీన మల్కన్‌గిరి జిల్లాలోని బొడిగట్ట అడవులకు పరిగెత్తుకుంటూ వచ్చారు. నాలుగు రోజులు తిరిగి తిరిగి వేసారి తమ వేట ఫలించక, రక్త దాహం తీరక, నిరాశతో జూన్ 29 ఉదయం తిరుగు మొఖం పట్టారు.

వాళ్లు స్థానిక ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్ అయిన చిత్రకొండకు వెళ్లాల్సి వుంది. అక్కడికి వెళ్లడానికి వాళ్లకు రెండు మార్గాలున్నాయి. ఒకటి భూమార్గం, మరొకటి జలమార్గం. భూమార్గం గుండా అయితే ఎక్కువ దూరం ప్రయాణం చేయాలి, పైగా ఎక్కడైనా మావోయిస్టులు ఆంబుష్‌లకు పాల్పడవచ్చనే భయం కూడా వుంది. జలమార్గం ద్వారా అంటే సీలేరు నదిలో ప్రయాణించి వెళ్తే దూరం తగ్గుతుంది, పైగా అది సురక్షితం అని కూడా వాళ్లు భ్రమించారు. కానీ మృత్యువుకు దగ్గరి దారిని ఎన్నుకుంటున్నామని 'పాపం' వాళ్లు అనుకోలేదు. వాళ్లెక్కిన లాంచీ ముందుకు ప్రయాణించసాగింది.

తిరుగుముఖం పట్టిన ఈ తోడేళ్ల గుంపుకు శాశ్వత వీడ్కోలు పల్కడం కోసం ఆలంపాక వద్ద నదికి ఆనుకొని వున్న కొండల్లో పి.ఎల్.జి.ఎ. కంపెనీ తగిన ఏర్పాట్లు చేసుకొని సిద్ధంగా వుంది. లాంచీ తమల్ని సమీపించగానే, సంవత్సరాల తరబడి గ్రేహౌండ్స్ మీదా, యావత్తు ప్రభుత్వ బలగాల మీద తమలో పేరుకుపోయి వున్న కసిని జోడించి గెరిల్లాలు తూటాలు కురిపించారు. ఎప్పుడూ మోసపూరితమైన దెబ్బల ద్వారా విజయాలు పొందే గ్రేహౌండ్స్ పోలీసులు, గెరిల్లాల దెబ్బకు దిగ్భ్రాంతి చెంది గందరగోళానికి గురై లాంచీలోనే అటూ ఇటూ పరిగెత్తారు. ప్రతిఘటించటానికి భౌగోళికంగా కూడా ఏమాత్రం వాళ్లకు అనుకూలత లేదు. ప్రాణ భయంతో లాంచీలో అందరూ ఒకేవైపుకు చేరడంతో, లాంచీ మునిగిపోగా డెక్‌పైన కూర్చున్నవారు ప్రాణాలు రక్షించుకోవడానికి నదిలో దూకేశారు. అలా నదిలో ఈదుకుంటూ వెళ్తున్న వారిపై కూడా గెరిల్లాలు కాల్పులు జరుపగా కొందరు ప్రాణాలు కోల్పోయారు. కానీ కొందరు మాత్రం తప్పించుకోగల్గారు. ఈ ఘటన ఉదయం దాదాపు పది గంటలకు జరిగింది.

ఈ వార్తను మధ్యాహ్నానికి ప్రసార మాధ్యమాల ద్వారా అందుకోగానే దేశవ్యాప్తంగా విప్లవ ప్రజానీకమూ, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం, పార్టీ క్యాడర్లూ గొప్ప ఉత్సాహాన్ని పొందారు. ఈ వీరోచిత చర్యను ప్రత్యక్షంగా విజయవంతం చేసిన గెరిల్లా బలగాలకు విప్లవ జేజేలు పలికారు.

విప్లవ ప్రతిఘటనలో ఇంత పెద్ద ఎత్తున ఏ ప్రభుత్వ బలగాలు ప్రాణాలు కోల్పోయినా అది విప్లవకారులనూ, విప్లవ ప్రజానీకాన్నీ గొప్పగా ఉత్సాహపరుస్తుంది, ఉత్తేజపరుస్తుంది. కానీ ఒక ఘటనలో గ్రేహౌండ్స్ ఇంత పెద్ద ఎత్తున ప్రాణాలు కోల్పోవడం అనేది ప్రత్యేకించి మరెన్నో రెట్లు ఉత్సాహకరమైనది. ఆంధ్రప్రదేశ్ విప్లవ ప్రజానీకానికి ఇదొక పండుగ దినం వంటిదని చెప్పుకోవచ్చు.

ఎపి గ్రేహౌండ్స్ నీచ చరిత్ర తెల్సిన వాళ్లెవరైనా ఈ సంతోషం, ఉత్సాహాలను తేలికగానే అర్థం చేసుకోగలరు. అప్పటి పీపుల్స్‌వార్ పార్టీని అణచివేయడం కోసం 1989లో ఎన్.టి.ఆర్. కాలంలో

దీనికి కావాల్సిన కౌంటర్ ఇన్‌సర్జెన్సీ ఎత్తుగడలనూ, పథకాలనూ, సమాచారాన్ని ఎ.పి.ఎస్.ఐ.బి. సమకూర్చుతుంది. ఈ రెండు హంతక సంస్థలు కల్సి ఎపి రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఎన్నో పీడకలలను గుమ్మరించాయి. భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువా, సామ్రాజ్యవాదుల అధికారాన్ని నిలబెట్టడం కోసం అవి ప్రజలపై లెక్కలేనన్ని హత్యలూ, అత్యాచారాలకూ పాల్పడ్డాయి. కేంద్ర కమిటీ సభ్యుల నుంచీ సానుభూతిపరుల వరకూ వందల సంఖ్యలో హత్యలకు పాల్పడ్డాయి. ఈ రెండు సంస్థలు ఎంతగా రాజ్యాంగేతర సంస్థల వలె వ్యవహరిస్తున్నాయంటే ఏ హద్దులూ లేకుండా ఇతర రాష్ట్రాల్లోనూ తమ హత్యాకాండను కొనసాగిస్తున్నాయి. ఎ.పి.ఎస్.ఐ.బి. ఆంధ్రప్రదేశేతర మరెన్నో రాష్ట్రాల్లో పల పన్ని పార్టీ నాయకత్వాన్ని పట్టుకొని అరెస్టులూ, హత్యలు చేస్తే; ఎ.పి. గ్రేహౌండ్స్ పొరుగున వున్న ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో దాడులు చేసి డజన్ల సంఖ్యలో విప్లవకారులను పొట్టన పెట్టుకుంది.



గ్రేహౌండ్స్‌కు మృత్యు శకటంగా మారిన లాంచీ ఇదే!

కె.ఎస్.వ్యాస్ (ఈ క్రూరుడ్ని పీపుల్స్‌వార్ యాక్షన్ టీం 1991లో హైదరాబాద్ నడిబొడ్డున కాల్చి చంపింది) నాయకత్వంలో గ్రేహౌండ్స్ ఏర్పడింది - గెరిల్లాతో గెరిల్లా వలె పోరాడాలనే వుద్దేశ్యంతో దీనికి ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చారు. ఆధునిక ఆయుధాలను సమకూర్చారు. మిగితా బలగాలతో పోలిస్తే 60 శాతం అధిక జీతాన్ని, లెక్కలేనన్ని సదుపాయాలను కల్పించారు. వీటికి తోడు ఎన్నో ప్రత్యేక అధికారాలను కట్టబెట్టారు. ఈ సంస్థ ముఖ్యమంత్రికి తప్ప ఇంకెవ్వరికీ ఏ విషయంలోనూ జవాబుదారీగా వుండదు.

ఒడిస్సా ప్రాంతంలో జరిగిన కోపర్‌డంగ్, గొట్ట వంటి 'ఎన్‌కౌంటర్లకు' పథక రచన ఎ.పి. ఎస్.ఐ.బి. చేస్తే గ్రేహౌండ్స్ ఈ హత్యాకాండలను స్వయంగా జరిపింది. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో 18 మంది కామ్రేడ్స్‌ను పొట్టన పెట్టుకున్న కంచాల్ దాడికి కూడా ఎస్.ఐ.బి. పథక రచన చేస్తే దాన్ని అమలుపరిచింది గ్రేహౌండ్స్. తమ హత్యాకాండను సులువుగా కొనసాగించడం కోసం ఇవి కోవర్టులు, విషప్రయోగాల వంటి పలు దుర్మార్గమైన, కుట్రపూరితమైన పద్ధతులను అభివృద్ధి చేశాయి. మానాల, ఎర్రశెల, కంచాల్ వంటి హత్యాకాండలు ఇలా కోవర్టుల ద్వారానో, విష ప్రయోగాల ద్వారానో చేసినవే. మహిళలపై అత్యాచారాలు చేసి

వుద్యమానికి దూరం చేయడం అనే కుట్రలకు కూడా ఇవి పాల్పడుతున్నాయి. గత సంవత్సరం వాకపల్లిలో 11 మంది ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ చేసిన అత్యాచారం ఈ కుట్రలో భాగమే. ఇలా హత్యలూ, అత్యాచారాలకూ పాల్పడిన గ్రేహౌండ్స్ బలగాలెవ్వరికీ ఇంత వరకూ చిన్న శిక్ష కూడా పడలేదు. అసలెవ్వరూ విచారణను కూడా ఎదుర్కోలేదు.

ఇలా కుట్రపూరితంగా చంపిన ఘటనలను సైతం, గ్రేహౌండ్స్ చేసిన వీరోచిత చర్యలుగా అభివర్ణిస్తూ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. నేడు ఎ.పి. ఉద్యమం దెబ్బతినడాన్ని గ్రేహౌండ్స్ విజయంగానే చాటుతోంది. మిగితా రాష్ట్రాలకూ గ్రేహౌండ్స్‌ను ఒక విజయవంతమైన నమూనాగా చూపుతోంది. నిజానికి నిజమైన ఎన్‌కౌంటర్లలో గ్రేహౌండ్స్ చనిపోయిన, గాయపడిన ఘటనలు చాలానే వున్నాయి. కానీ ప్రభుత్వం వాటిని ప్రచారం కానీయడం లేదు. నక్సల్స్‌ను సమర్థవంతంగా అణచివేశామని చాటుకుంటున్న తమ పరువు ప్రతిష్టలు, గ్రేహౌండ్స్ గెలుపు ఓటములపైనే వున్నట్టుగా అవి భావిస్తున్నాయి. అందుకే దాడికి వెళ్తే గ్రేహౌండ్స్‌కు ఏమాత్రమైనా నష్టం జరిగే అవకాశం వున్నప్పుడు వాటిని దాడులకు వెళ్లనీయడం లేదు. దాడులకు వెళ్లినప్పుడు సైతం నక్సల్స్ ప్రతిఘటనలో గ్రేహౌండ్స్‌కు చిన్న గాయాలైనా అధికార్లు వెంటనే రిట్రీట్‌కు ఆదేశిస్తున్నారు. అట్లా గ్రేహౌండ్స్‌నూ తద్వారా తమ పరువునూ ప్రభుత్వాలు కాపాడుకుంటున్నాయి. అధికారంలో ఏ పార్టీ వున్నా గ్రేహౌండ్స్ పట్ల ఒకటే వైఖరిని అవలంబిస్తున్నాయి.

ఇలా దేశవ్యాప్తంగా ఉద్యమాల అణచివేతకు ఒక ఆదర్శ నమూనా బలగంగా గ్రేహౌండ్స్‌ను చూపిస్తున్న సమయంలో, గ్రేహౌండ్స్ వంటి కోబ్రా బలగాన్ని కేంద్ర స్థాయిలో తయారు చేయాలని కేంద్ర ప్రభుత్వం పూనుకున్న సమయంలో, పి.ఎల్.జి.ఎ. గ్రేహౌండ్స్‌ను ఇటువంటి చావుదెబ్బ తీయడం అనేది దేశవ్యాప్తంగా కూడా ఎంతో ప్రాధాన్యతతో కూడిన విషయం. అందుకే రాజశేఖర్ రెడ్డి, జానా రెడ్డిలకు ఈ ఘటన ఎంత మాత్రమూ మింగుడు పడ్డంలేదు. ఇంతకు పదిరెట్లు ప్రతీకారం తీర్చుకుంటామని వీధి గూండాల వలె మాట్లాడారు. అతి విశ్వాసంతో ప్రయాణించిన తమ ముద్దుల 'పెంపుడు కుక్కలను' కూడా విసుక్కున్నారు. అన్నింటికంటే వాళ్లకు ఎదురుపడిన సమస్య - తమ పరువు సమస్య. ఆంధ్రప్రదేశ్‌లో నక్సల్స్‌ను పూర్తిగా ఏరిపారేశామనీ, మావోయిస్టు రహిత రాష్ట్రంగా ప్రకటిస్తామనీ, ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించిన తర్వాత, ఆంధ్ర - ఒడిస్సా సరిహద్దులో ఇంత పెద్ద ఘటన జరగడం అనేది మింగుడు పడడంలేదు. అందుకే రాజశేఖర్ రెడ్డి హడావుడిగా సంఘటన జరిగింది ఆంధ్రలో కాదనీ ఒడిస్సా ప్రాంతంలోనని ప్రకటించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించాడు.

ఇక తమ కిరాయి బలగాల మనోస్థైర్యాన్ని నిలబెట్టడం కూడా ప్రభుత్వాల ముందున్న సవాల్. అంతేకాదు నదిలో మునిగిపోయిన ఆఖరి శవాన్ని తీయడానికి ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగానికి పదిహేను రోజులు పట్టింది. ఈ వెలికితీతలో రెండు వేల మంది భాగం అయ్యారు. 100 మంది గజ ఈతగాళ్లను భాగం చేశారు. నావికా, ఒ.ఎన్.జి.సి., ఎస్సార్‌కు చెందిన హెలీకాప్టర్లు, 10 జెమినా బోట్లు, బెలూన్లు వంటివి వుపయోగించారు. మొత్తం ఈ వెలికితీత కార్యక్రమానికి 17 కోట్ల రూపాయలు ఖర్చయిందని ప్రభుత్వం ప్రకటించింది. విప్లవకారుల మృతదేహాలను కావాలని కుళ్లబెట్టే ప్రభుత్వాలు ఈసారి మాత్రం తమ అసమర్థత వల్ల తమ బలగాల శవాలను కుళ్లబెట్టాయి. తమ ఆత్మీయుల మృతదేహాలు కుళ్లిపోతే, గుర్తుపట్టలేనట్టుగా మారిపోతే ఆ ఆవేదన ఎంత దుర్భరంగా వుంటుందో ఇంత వరకూ అమరవీరుల బంధు మిత్రులకు మాత్రమే అనుభవంలో వున్న విషయం. కానీ బహుశా మొదటిసారి ఈ ఆవేదన పోలీసుల బంధుమిత్రులకూ అనుభవంలోకొచ్చింది. లాంచీ మునిగిపోయిన వార్త బయటకు రాగానే తమ వాళ్లు బతికున్నారో చనిపోయారో తెలియక సంబంధిత కుటుంబాలన్నీ ఆవేదన చెందాయి. మొత్తం సంఖ్యకు సంబంధించీ, మృతులకు సంబంధించి సరైన సమాచారం ఇవ్వలేకపోయిన ప్రభుత్వం పట్ల అసహనాన్ని ప్రకటించాయి. ఇక బతికున్నారనే ఆశలు అడుగంటాక శవాల వెలికితీత పట్ల ప్రభుత్వం సరైన చర్యలు చేపట్టడం లేదని ఆగ్రహం ప్రకటించారు. ఈ అన్నింటివల్ల ప్రభుత్వంపై వత్తిడి పెరిగింది. ఈ వత్తిడి నుండి తప్పించుకోవడానికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నష్టపరిహారం మొదలైనవి ప్రకటించింది.

ఈ శవాల వెలికితీత తతంగంలో ఆంధ్రా, ఒడిస్సా ప్రభుత్వాల, పోలీసు అధికారుల మధ్యనున్న వైరుధ్యాలు బహిర్గతమయ్యాయి. ఒడిస్సా ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్నట్టు తమకు కనీసం సమాచారం ఇవ్వలేదని ఒడిస్సా పోలీసు అధికారులు అసహనం ప్రకటించారు. తమల్ని పురుగుల్లా చూసే గ్రేహౌండ్స్ బలగాలపై తమ వ్యతిరేకతను బయటపెట్టుకున్నారు.

ఈ విధంగా ఈ దాడి గ్రేహౌండ్స్ గురించి ప్రభుత్వాలు ప్రచారం చేసిన వీర, శూర ప్రచారాన్ని పటాపంచలు చేసి, ఆ బలగాల బలహీనతలను బయటపెట్టడమే కాక ప్రభుత్వపు అసమర్థతనూ, ప్రభుత్వాల మధ్య పోలీసు అధికారుల మధ్య వున్న వైరుధ్యాలను బయటపెట్టింది.

ఈ దాడి ప్రాధాన్యత ఇంకా వుంది. పార్టీ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున శత్రువును మృత్యు ముఖంలోకి నెట్టిన మొదటి ఆంబుష్ ఇది. నీటిలో ప్రయాణిస్తున్న బలగాలపై గతంలో చిన్న చిన్న దాడులు

చేసినప్పటికీ, ఈ స్థాయిలో తలపెట్టిన మొదటి ఆంబుష్ కూడా ఇదే. విప్లవ ప్రాంతంలో భూ, జల మార్గాలేవీ శత్రువుకు సురక్షితం కాదని ఎక్కడైనా ఆంబుష్ చేయగలమని కూడా ఈ దాడి చాటి గ్రేహౌండ్స్, గ్రేహౌండ్సేతర బలగాల మనోస్థైర్యాన్ని దెబ్బతీసింది. అంతేకాదు దేశవ్యాప్తంగా పి.ఎల్.జి.ఎ.కు ఈ దాడి నూతనోత్తేజాన్నిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో వుద్యమాన్ని పునరుజ్జీవింప చేయాలనే కాంగ్రెస్ ఇచ్చిన కర్తవ్యానికి ఈ విజయం దోహదకరంగా వుంటుంది.

రోజు రోజుకూ పెరుగుతున్న పి.ఎల్.జి.ఎ. శక్తి సమర్థతలకు ఈ ఆంబుష్ ఒక నిదర్శనం. ఈ విజయం యాధృచ్ఛికంగా చేకూరినది కాదు. ఆంధ్రప్రదేశ్ వుద్యమాన్ని పునరుజ్జీవింప చేయాలని కాంగ్రెస్ ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాలనే దృఢ సంకల్పంతో పార్టీ, పి.ఎల్.జి.ఎ. గ్రేహౌండ్స్‌ను దెబ్బతీయాలనే పట్టుదలతో వున్నాయి. ఈ నిర్దిష్ట లక్ష్యంతో గత కొంత కాలంగా పి.ఎల్.జి.ఎ. గ్రేహౌండ్స్ బలహీనతలను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోంది. ఈ వెలుగులో ఇటీవలి కాలంలో ఎ.ఒ.బి.లో గ్రేహౌండ్స్‌పై పి.ఎల్.జి.ఎ. ప్రతిఘటన పెరుగుతూ వస్తోంది. అందులో ఈస్ట్, విశాఖ జిల్లాల్లో గ్రేహౌండ్స్‌పై ఈ మధ్య కాలంలో మొత్తం ఏడు దాడులు జరిగాయి. ఇందులో మూడు దాడులు మిలీషియానే చేసింది. వీటిల్లో ఒకరు చావగా, ఏడుగురు గాయపడ్డారు. సరిగ్గా బలిమెల ఘటనకంటే నెల రోజుల ముందు విశాఖ జిల్లాలో గునుకురాళ్ల వద్ద గ్రేహౌండ్స్‌పై పి.ఎల్.జి.ఎ. వీరోచితంగా దాడి చేసింది. ఈ దాడిలో ఒక గ్రేహౌండ్ చావగా, నల్గురు గాయపడ్డారు. మిగితా వాళ్లంతా ప్రాణభయంతో పరుగులు తీశారు. అయితే ఈ దాడిలో నల్గురు వీర గెరిల్లాలు నేలకొరిగారు. అందులో కంపెనీ కమాండర్ కామ్రేడ్ రణదేవ్ ముఖ్యుడు. అయితే మిగితా పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్, వీరోచితమైన తమ సహచరుల అమరత్వం నుండి స్ఫూర్తిని పొందారు. తమ కన్నీటిని కసిగా మార్చుకున్నారు. ఓటమి విజయంగా మలుచుకోవాలనుకున్నారు. ఈ పట్టుదల వల్లే, కమాండర్‌ను కోల్పోయివున్న ప్రతికూల పరిస్థితుల్లో కూడా సాహసోపేతంగా దాడి చేసి చారిత్రాత్మక విజయాన్ని సాధించారు.

నక్సల్స్‌కు ప్రజాపునాది లేదని ప్రభుత్వాలు చేస్తున్న విష ప్రచారాన్ని ఈ దాడి మరొకసారి తిప్పికొట్టింది. విస్తృతమైన ప్రజాపునాది, ప్రజల క్రియాశీల భాగస్వామ్యం వల్లనే పి.ఎల్.జి.ఎ. చరిత్రలో ఈ అపూర్వ విజయం నమోదయింది. ఇలా అనేక విధాలుగా చారిత్రాత్మకమైన ఈ విజయాన్ని ఎత్తిపడుదాం.

ఈ దాడిని విప్లవ ప్రజానీకం పెద్ద ఎత్తున స్వాగతించిందని ముందే చెప్పుకున్నాం. బూర్జువా రివిజనిస్టు పార్టీలూ, వ్యక్తులు కూడా ఈ దాడిని పెద్దగా ఖండించలేదు. ప్రజా వ్యతిరేకతను తీవ్రంగా మూటకట్టుకున్న గ్రేహౌండ్స్ పక్షాన, అదీ ఈ ఎన్నికల సంవత్సరంలో మాట్లాడే 'సాహసం' ఎవరూ చేయదల్చుకోనట్టుంది. అయితే 'పోలీసులు కూడా పేదవాళ్లే', 'పోలీసులను చంపితే విప్లవం వస్తుందా' వంటి పాచిపోయిన వాదనలూ, వ్యాఖ్యానాలు కొంచెం బలహీనంగానే అయినా మరొకసారి ముందుకొచ్చాయి. ఈ ఘటనలో చనిపోయిన పోలీసు కుటుంబాల ఆవేదనను కూడా దయనీయంగా పత్రికలు రాశాయి. పోలీసులు పేదలే, ప్రపంచంలోని ఏ సైన్యంలోనయినా వున్నది పేదలే. గిరిజన బెటాలియన్ల పేరుతో ప్రభుత్వ సాయుధ బలగాల్లో కుట్ర పూరితంగానే ఆదివాసీల సంఖ్యను రోజు రోజుకూ పెంచుతోంది ప్రభుత్వం. వర్గపోరాటంలో ప్రభుత్వ బలగాలను వాటి వర్గ నేపథ్యాన్ని బట్టి చూడలేం. అవి ఏ వర్గ ప్రయోజనాలను కాపాడే పనిముట్లుగా ఉన్నాయన్నది మాత్రమే చూస్తాం. దోపిడీ వర్గ ప్రయోజనాలను కాపాడే 'పనిముట్ల'ను కచ్చితంగా ధ్వంసం చేస్తాం. అయితే ప్రభుత్వ బలగాల్లో చేరి తమ వర్గ ప్రయోజనాలకు హాని తలపెట్టవద్దనీ, తమ వర్గానికి వ్యతిరేకులుగా మారవద్దనీ, పొట్టకూటి కోసం పోరుబాట పట్టాలనీ మాత్రం ప్రభుత్వ బలగాల్లో చేరిన, చేరదల్చుకుంటున్న యువతకు విజ్ఞప్తి చేయగలం. తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బలగాల్లో చేరనీయవద్దని విజ్ఞప్తి చేయగలం.

ఈ చారిత్రాత్మక విజయం ఇచ్చిన ఉత్తేజంతో పి.ఎల్.జి.ఎ. దేశవ్యాప్తంగా మరెన్నో చారిత్రాత్మక విజయాలను సాధిస్తుందని ఆశిద్దాం. ★

*(36వ పేజీ తరువాయి...)*

10. కార్మికుల, రైతుల ఎర్రసైన్యం స్థాపించిన, సాపేక్షికంగా స్థిరమైన విప్లవ స్థావరాలనే స్థిరమైన విప్లవ కేంద్రాలని పిల్చారు.

11. చియాంగ్-పో-చెంగ్ అనేవాడు చెకియాంగ్ రాష్ట్రంలోని కొమింటాంగ్ శాంతి స్థాపన దళాల కమాండరు.

12. చెన్‌కోహుయి, లూసింగ్-ఫాంగ్, చాలా ప్రసిద్ధికెక్కిన బందిపోటు దొంగలు. వీరి సైన్యాలను కొమింటాంగ్ సైన్యంలో కలుపుకున్నారు.

13. చాంగ్-చెన్ కొమింటాంగ్ డివిజనల్ కమాండర్.

14. చూపీ-టే కొమింటాంగ్ సైనిక ప్రభువు, కియాంగ్సీ రాష్ట్ర కొమింటాంగ్ గవర్నర్.

15. సిఅంగ్షి-హుయి, కియాంగ్సీ రాష్ట్ర కొమింటాంగ్ సైన్యపు డివిజనల్ కమాండర్.

# అణు ఒప్పందానికి నిస్సిగ్గుగా తలవంచిన పార్లమెంట్

తన సార్వభౌమత్వానికే గొడ్డలి పెట్టయిన అణు ఒప్పందాన్ని ఆమోదించి పార్లమెంటు అమెరికా పాదాల మీద బహిరంగంగా సాగిలాపడింది. తన పంతం నెగ్గినందుకు మన్‌మోహన్ నిస్సిగ్గుగా తలెగిరేశాడు.

దేశ ప్రజలందరికీ అవమానకరమైన ఈ అణు ఒప్పందం ప్రక్రియ మూడేళ్ల క్రితం ప్రారంభమైంది. ఇన్నాళ్లూ సాగి సాగి దేశ పార్లమెంటరీ వ్యవస్థ నగ్న స్వరూపాన్ని మరింత స్పష్టంగా ప్రజల కళ్లకు కట్టి నేడు ఒప్పందమై కూర్చుంది.

మూడేళ్ల క్రితం మన్మోహన్ అమెరికా పర్యటనకు వెళ్లినపుడు 2005, జూలై 18న ఈ ఒప్పందానికి అంగీకరించాడు. దేశ సార్వభౌమత్వానికీ, విదేశాంగ విధానానికీ, ఆర్థిక విధానానికి హానికరమైన ఈ ఒప్పందాన్ని వామపక్షాలూ, శాస్త్రజ్ఞులూ, మేధావులూ వ్యతిరేకించారు. ముఖ్యంగా యు.పి.ఎ.లో భాగస్వామ్యంగా వుండిన వామపక్షాలు ఈ ఒప్పందాన్ని ముందుకు సాగనివ్వలేదు. ప్రధానంగా ఈ ఒప్పందంలోని హైడ్ చట్టాన్ని అవి వ్యతిరేకించాయి. వామపక్షాలు వ్యతిరేకించినప్పటికీ మన్మోహన్‌సింగ్ చాలా మొండిగా ఈ ఒప్పందాన్ని ముందుకు తీసికెళ్లాడు.

దానితో గత్యంతరం లేక వామపక్షాలు మద్దతు వుపసంహరించుకున్నాయి. ఫలితంగా మన్మోహన్‌సింగ్ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు, గెలిచాడు కూడా. ఇక ఒప్పందాన్ని ముందుకు తీసికెళ్లడానికి ఆయనకు ఏ అవరోధమూ లేకుండా పోయింది.

నాడు వామపక్షాల మద్దతు వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని ఏర్పాటు చేయగల్గింది. అటువంటిది నేడు వామపక్షాలు మద్దతు వుపసంహరించుకున్నప్పటికీ ప్రభుత్వం ఎలా నిలబడగలిగింది?

ఈ ప్రశ్నలోకి తొంగి చూస్తే పార్లమెంటరీ వ్యవస్థ విశ్వరూపం మనకు కనబడుతుంది. 'ప్రజా ప్రయోజనాలు', 'ప్రజా సంక్షేమం', 'ప్రజాసేవ'లే ప్రధానం అని చెప్పుకునే బూర్జువా రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ప్రజా సంక్షేమాన్ని కాలరాచి సామ్రాజ్యవాదులకు ఎంతగా సేవ చేస్తాయో మరోసారి స్పష్టంగా తెల్సి వచ్చింది. స్వార్థప్రయోజనాలే పరమావధిగా రాజకీయ పార్టీల్లో మిత్రులు ఎలా శత్రువులుగా మారుతారో, శత్రువులు ఎలా మిత్రులుగా మారుతారో కూడా అర్థమైంది.

మన్మోహన్ చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అణు ఒప్పందానికి మొదటి నుండీ వామపక్షాలు అడ్డు పుల్లలు వేస్తూనే వున్నాయి. ఇది మన్మోహన్‌కు చాలా చిరాకును తెప్పిస్తోంది. కానీ ఏమీ చేయలేని పరిస్థితి. తాను ప్రధానిగా ఉండడానికి కావల్సిన సొంతం బలం లేదు. పార్లమెంటులో 59 సీట్లు కల్గి వున్న వామపక్షాల మీదే ఆయన ప్రధానంగా ఆధారపడి వున్నాడు. కాబట్టి మొదట వాటికి నచ్చజెప్పాడు. అయినా అవి ససేమిరా అనడంతో సంవత్సరం క్రితమే 'మద్దతు ఉపసంహరించుకుంటే, వుపసంహరించుకోండి' అని తెగేసి చెప్పాడు. సోనియా కూడా వామపక్షాల మీద విరుచుకుపడింది. కానీ మళ్లీ మన్మోహన్, సోనియాలు కొంచెం వెనక్కి తగ్గారు. వామపక్షాలు మద్దతు వుపసంహరించుకుంటే మళ్లీ ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం వాళ్లకు లేకపోయింది. అయితే అణు ఒప్పందం నుంచి మాత్రం వెనక్కి తగ్గలేదు. వామపక్షాలను ఒప్పించి ఒప్పందాన్ని ముందుకు తీసుకుపోతామని ప్రధాని ప్రకటించాడు. అలా ఒప్పించడంలో భాగంగా దీనిపై చర్చించడం కోసం యు.పి.ఎ.-లెఫ్ట్ కమిటీ ఒకటి ఏర్పడింది. పలు దఫాలు ఈ కమిటీ చర్చలు కూడా జరిపింది. అయితే ఒప్పందంలోని అన్ని విషయాలను ఈ కమిటీ ముందు మన్మోహన్ పెట్టలేదు. వామపక్షాలకున్న అభ్యంతరాలూ తొలగిపోలేదు. కానీ మన్మోహన్ ఒక్కడుగు కూడా వెనక్కి వేయడానికి సిద్ధంగా లేడు. అమెరికాకు అమ్ముడుపోయిన ఆయనకు అట్లా వెనకడుగు వేసే స్వతంత్రత కూడా లేదు. అలా ఒప్పందం రెండు పక్షాల నడుమ నలుగుతుండగానే మన్మోహన్ ఐ.ఎ.ఇ.ఎ.(అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ)తో ఒప్పందం చేసుకోవడానికీ, ఎన్.ఎస్.జి (న్యూక్లియర్ సరఫరా చేసే కూటమి) దేశాలతో సమావేశానికి తయారైపోయాడు. దానికి వామపక్షాలు అడ్డుచెప్పాయి. ఐ.ఎ.ఇ.ఎ.తో ఒప్పందం కుదిరితే ఇక అణు ఒప్పందం విషయంలో మన దేశం పాత్ర ఏమీ ఉండదనీ అంతా అమెరికానే చూసుకుంటుందని, అంటే ఐ.ఎ.ఇ.ఎ.తో ఒప్పందం అనేది అణు ఒప్పందాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకెళ్తుందని వామపక్షాలు అభ్యంతరం చెప్పాయి. కానీ మన్మోహన్ మాత్రం ఐ.ఎ.ఇ.ఎ.తో ఒప్పందం వల్ల అణు ఒప్పందం ముందుకు పోయేదేమీ లేదనీ, తనను ఐ.ఎ.ఇ.ఎ.కు వెళ్లనీయాలని ఐ.ఎ.ఇ.ఎ.తో ఒప్పందం తర్వాత మిగితా విషయాలు చర్చించుకుందామనీ మోసపూరిత మాటలు చెప్పాడు. కానీ వామపక్షాలు వినలేదు. కమిటీలో ఏదీ

తేలకుండా ఒక్క అడుగు కూడా వేయడానికి వీలులేదన్నాయి.

కానీ మన్మోహన్ ఇక ఆగదల్చుకోలేదు. వామపక్షాల తర్వాత పార్లమెంట్‌లో సమాజ్‌వాదీ పార్టీకి ఎక్కువ సీట్లు (34) వున్నాయి. అయితే అది తన బద్ధ శత్రువు. అంతేకాదు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నాయకుడు ములాయం సింగ్, యు.పి.ఎ., ఎన్.డి.ఎ.లకు వ్యతిరేకంగా అంటూ ఏర్పడిన యు.ఎన్.పి.ఎ.(ఐక్య జాతీయ ప్రగతిశీల కూటమి)కి అధ్యక్షుడు. అయినప్పటికీ కాంగ్రెస్ రకరకాల ప్రలోభాలతో దానితో స్నేహం చేయడం మొదలుపెట్టింది. ఇది వామపక్షాలకు వ్యతిరేక సంకేతాలనిచ్చింది. ఇక దానితో తప్పనిసరై అవి ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకున్నాయి. ఫలితంగా విశ్వాస పరీక్ష ముందుకు వచ్చింది.

కాంగ్రెస్ విశ్వాస పరీక్షలో నెగ్గాలంటే 272 ఓట్లు కావాలి. కాంగ్రెస్ వాస్తవ బలం 151. వామపక్షాలు బయటకు వచ్చినా ఆర్.జె.డి., డి.ఎం.కె., ఎన్.సి.పి. వంటివి యు.పి.ఎ.లోనే వున్నాయి. వామపక్షాలు బయటకు రాగానే ఎస్పీ మద్దతును ప్రకటించింది. అయినప్పటికీ వీటన్నింటినీ కలుపుకుంటే కూడా దానికి కావల్సిన సంఖ్యా బలం రాలేదు. అంతేకాదు దీన్ని అవకాశంగా తీసుకొని యు.పి.ఎ. భాగస్వామ్య పక్షాలే కొన్ని కాంగ్రెస్‌ను బ్లాక్‌మెయిల్ చేశాయి. వుదాహరణకు యు.పి.ఎ. భాగస్వామ్య పార్టీ అయిన, అయిదు ఎం.పి. సీట్లు వున్న జె.ఎం.ఎం. నేత శిబూసోరన్ తనకు మంత్రి పదవి ఇస్తేనే ఓట్లు వేస్తామన్నాడు. ఇలా తన పక్షంలోని తిరుగుబాటు దార్ల కోరికలన్నింటినీ తీర్చింది. ఇండిపెండెంట్ సభ్యులనూ చిన్న పార్టీలను కోట్లు పెట్టి కొనేసింది. ఒక్కో ఎం.పి.ని 25 నుండి 35 కోట్లు పెట్టి కొన్నారని పత్రికలు రాశాయి. ఎదుటిపక్షం (ఎన్.డి.ఎ.) వాళ్లను కూడా అనేక ప్రలోభాలు పెట్టి కొందరిని తన వైపుకు తిప్పుకుంది. ముగ్గురు బి.జె.పి. సభ్యులు విశ్వాస తీర్మానంపై సభ జరుగుతుండగానే తాము ఓటింగ్‌లో పాల్గొనకుండా వుంటే మూడు కోట్లు ఇస్తామని ఎస్పీ ప్రలోభపెట్టిందని ఆరోపించడమే కాదు, అడ్వాన్స్‌గా ఇచ్చిన కోటి రూపాయలను బ్యాగులో మోసుకొచ్చి సభలో ప్రదర్శించారు కూడా. ఇట్లా ఎన్నో కుయుక్తులతో కోట్ల డబ్బులు వెదజల్లి, పదవుల ఆశలు చూపి ప్రతిపక్షంలోని సభ్యులను కొనేసి కాంగ్రెస్ విశ్వాస తీర్మానం నెగ్గింది.

అణు ఒప్పందాన్ని ఖరారు చేసుకోవడం కోసం విశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవడానికి సైతం సిద్ధపడ్డాడంటే, వందల కోట్లు వెదజల్లాడంటే మన్మోహన్ అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఎంతగా బంటుగా మారాడో మరింతగా అర్థం చేసుకోవచ్చు. ఎన్నో వ్యూహాత్మక ప్రయోజనాలున్న, భారత్‌ను తనకు పూర్తిగా బానిసగా చేసుకునే అణు ఒప్పందం పట్ల జార్జ్ బుష్ చాలా ఆసక్తిగా వున్నాడు. తన వర్గ ప్రయోజనాలను నెరవేర్చే ఈ ఒప్పందాన్ని ఖరారు చేసిన ఘనత తనకే దక్కాలనుకున్నాడు. మరి కొద్ది రోజుల్లో పదవీ కాలం ముగియపోతున్న బుష్ అందుకే మన్మోహన్‌ను తొందరపెట్టాడు. మరి కొద్ది రోజుల్లోనే పదవీ కాలం ముగియబోతున్న మన్మోహన్ కూడా ఈ 'గొప్ప' తనకే దక్కాలనుకున్నాడు. అందుకే తెగించాడు. గెలిస్తే 'గొప్పతనం' దక్కుతుంది ఓడిపోతే (గెలవడానికి 'కోటి' ప్రయత్నాలు చేసినప్పటికీ) కోల్పోయేది కొద్ది నెలల పదవీకాలం మాత్రమే. కొద్ది నెలల పదవీకాలాన్ని కోల్పోయినా, దేశ ప్రయోజనాలకు ఎంతో అవసరమైన అణు ఒప్పందం కోసం ప్రధాని పదవినే త్యాగం చేసినవాడుగా పేరును దక్కించుకోవచ్చు. అందుకే తెగించి విశ్వాస పరీక్షకు సిద్ధపడ్డాడు. పార్లమెంటులో నెగ్గి ఇక శరవేగంతో ఒప్పందం ఖరారు దిశగా ముందుకు సాగాడు. ఖరారు కూడా చేసుకున్నాడు.

ఇక ఈ మొత్తంలో వామపక్షాలు నిర్వహించిన పాత్ర ఏంటీ? అవి ఈ ఒప్పందాన్ని పూర్తిగా వ్యతిరేకించలేదు. ఒప్పందంలోని కొన్ని అంశాలను వ్యతిరేకిస్తున్నాయి. సవరణలు పెట్టాయి. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే అమెరికా కనుసన్నలలోనే దేశ రక్షణ వ్యవస్థ వుంటుంది, దాని కనుసన్నలలోనే విదేశాంగ విధానం వుంటుంది. అమెరికా భారతదేశాన్ని తన సైనిక స్థావరంగా కూడా మార్చుతుంది. ఇక్కడ క్షిపణులను ఏర్పాటు చేస్తుంది. దేశ సార్వభౌమత్వానికే హానికరమైన ఇటువంటి ఒప్పందాన్ని వామపక్షాలు పూర్తిగా వ్యతిరేకించకపోవడం అనేది వాటి సామ్రాజ్యవాద అనుకూలతకు నిదర్శనం. అవి వ్యతిరేకిస్తున్న అంశాల పట్లనైనా చిత్తశుద్ధితో పోరాడలేదు. వాటిని ప్రజల్లోకి తీసికెళ్లి ప్రజలకు అర్థం చేయించి వారి మద్దతు కూడగట్టలేదు. ప్రజలను పోరాటాల్లోకి కదిలించలేదు. ఇంత ప్రమాదకరమైన ఒప్పందం గురించి నేడు సాధారణ ప్రజలకు ఏమాత్రం తెలియని స్థితే వుంది. ఈ ఒప్పందం మీద వాదోపవాదాలు రాజకీయ నాయకులు, మేధావులు, శాస్త్రజ్ఞులకే పరిమితమయ్యాయి. దీన్ని విశాల ప్రజారాశుల్లోకి తీసికెళ్లి విస్తృతమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం వుండే. కానీ పార్లమెంటు పందుల దొడ్డినే నమ్ముకున్న వామపక్షాలు తమ 'పోరాటాన్ని' కేవలం పార్లమెంటుకే పరిమితం చేశాయి. ఇంత ప్రమాదకరమైన ఒప్పందాన్ని ముందుకు తీసికెళ్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు వుపసంహరించుకోవడానికి కూడా అవి ఇన్నాళ్లు సిద్ధపడలేదు. వుపసంహరించుకుంటే మతతత్వ బి.జె.పి. అధికారంలోకి వస్తుందన్న వాటి వాదన కేవలం సాకు మాత్రమే. ఇటీవల నందిగ్రాం, సింగూర్‌లతో బద్‌నామ్ అయిన వామపక్షాలకు మధ్యంతర ఎన్నికలను ఎదుర్కునే ధైర్యం లేకపోవడమే అసలు కారణం. ఇక ఎలాగూ పార్లమెంటు గడువు ముగుస్తున్న సమయంలో అవి

మద్దతును ఉపసంహరించుకున్నాయి. తమ మద్దతును వుపసంహరించుకున్న తర్వాతనైన అవి ప్రజల్లోకి వెళ్లలేదు. విశ్వాస తీర్మానానికే పరిమితమైనాయి. అంతేకాదు విశ్వాస తీర్మానాన్ని ఓడించడానికి అన్ని బూర్జువా పార్టీలతో పోటీపడి అవి కూడా కుయుక్తులను పన్నాయి. మాయావతి చుట్టూ ప్రదక్షిణలు చేసి ఆమెకు ప్రధాని పదవిని ఆశపెట్టాయి. మాయావతితో ఎస్పీ ఎం.పి.లకు గాలం వేయించాయి. చంద్రబాబుకు ఫోన్ చేయించాయి. అట్లా కేవలం పార్లమెంటులో లాబీయింగ్ చేయడం ద్వారానే అవి మన్మోహన్‌ను కూలగొట్టి అణు ఒప్పందాన్ని ఆపాలనుకున్నాయి. కానీ వాటి ప్రయత్నాలు ఫలించక ప్రధాని గెలిచాడు. ప్రధాని గెలవడం అనేది అణు ఒప్పందమే గెలిచినట్టుగా, అణు ఒప్పందాన్ని దేశ ప్రజలందరూ ఆమోదించినట్టుగా అయిపోయింది. అట్లా వామపక్షాల పార్లమెంటరీ పోరాట వైఖరి అణు ఒప్పందానికి సాధికారతను తెచ్చిపెట్టినయి.

ప్రధాన ప్రతిపక్షమైన బి.జె.పి.కి కూడా ఈ ఒప్పందం మీద నిజమైన వ్యతిరేకత లేదు. కాంగ్రెస్ పార్టీ మీదున్న వ్యతిరేకతతోనే, అది కూలిపోతే తాను అధికారంలోకి రావొచ్చనే ఆరాటంతోనే అది అణు ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నట్టు మాట్లాడుతోంది. నిజానికి అది అధికారంలో వున్నప్పుడే అణు ఒప్పందానికి పునాదులు పడిపోయాయి. దాని అధికారం కొనసాగినా కూడా ఇంతకంటే భిన్నంగా జరిగుండేది కాదు. తాను అధికారంలోకి వస్తే అణు ఒప్పందాన్ని సమీక్షిస్తాననీ అవసరమైతే రద్దు చేస్తానని ప్రస్తుతం అది మాట్లాడ్డం వట్టి బూటకం. అవసరమైతే రద్దు చేస్తానని మాట్లాడుతున్న బి.జె.పి. దానికి వ్యతిరేకంగా చిన్న ఆందోళన కూడా ఎందుకు చేపట్టలేదో ప్రజలు అర్థం చేసుకోవాలి.

ఈ సందర్భంగా పాలకవర్గాలలో, పాలక పార్టీలలో వైరుధ్యాలు ఎంత భయంకరంగా వుంటాయో, మరోసారి స్పష్టంగా అర్థమైంది. అన్ని కూటములూ, పార్టీల్లోని లుక లుకలు, బలహీనతలు, స్వార్థ ప్రయోజనాలు బయటకు వచ్చాయి. దాదాపు అన్ని పార్టీల్లోనూ తిరుగుబాటు అభ్యర్థులు ముందుకు వచ్చారు.

మొదట తృతీయ కూటమి అని చెప్పుకుంటున్న యు.ఎన్.పి.ఎ. గురించి చెప్పుకోవాలి. అణు ఒప్పందానికి సాధికారత రావడానికి 'తృతీయ' కూటమి చాలా కీలకమైన పాత్ర వహించింది. ఈ కూటమికి అధ్యక్షుడుగా వున్న సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ములాయం సింగ్ కాంగ్రెస్‌తో చేతులు కల్పి, అణు ఒప్పందం దేశ ప్రయోజనానికి అవసరం అని పాటందుకున్నాడు. ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీకి అణు ఒప్పందం చేసుకోవడం, చేసుకోకపోవడం కంటే ఉత్తరప్రదేశ్‌లో మాయవతిని ఓడించడానికి కాంగ్రెస్ అండ కావాలి. ఉత్తరప్రదేశ్‌లో తాము అధికారంలోకి రావాలనే స్వార్థ ప్రయోజనం తప్ప దేశ ప్రయోజనం దానికి పట్టలేదు. యు.పి.ఎ., ఎన్.డి.ఎ.లకు వ్యతిరేకంగా అంటూ ఏర్పడిన తృతీయ కూటమి నుండి పెద్ద పార్టీ అయిన ఎస్పీనే యు.పి.ఎ. వైపుకు వెళ్లిపోవడంలో తృతీయ కూటమి బలహీనతలు స్పష్టంగా అర్థమవుతున్నాయి. అది నిజమైన తృతీయ కూటమిగా ఎదగలేదనేదీ తెలుస్తోంది. పార్టీలను, కూటములను చీల్చే, వాటిల్లో కోవర్టులను తయారు చేసే కాంగ్రెస్ ద్రోహ బుద్ధి మరోసారి ఈ విషయంలో స్పష్టమైంది.

ఇక యు.ఎన్.పి.ఎ. నుంచి ఎస్పీ వెళ్లిపోగానే ఇటీవలే యు.పి.ఎ. నుండి బయటకు వచ్చిన మాయావతి (బిఎస్పీ) అందులో చేరిపోవడమే కాదు, కూటమి తరుపు నుంచి ప్రధాని అభ్యర్థిగానే ఎదిగిపోవడం చూస్తే కూడా ఈ కూటములు ఎంత అవకాశవాద కలయికలో స్పష్టంగా అర్థమవుతోంది.

యు.పి.ఎ. భాగస్వామిగానే వున్న శిబూసోరెన్ మన్మోహన్‌కు ఓట్లు వెయ్యడానికి మంత్రి పదవి అడిగితే, ఆయన ఓట్లను తమకు వేస్తే ఝార్ఖండ్ ముఖ్యమంత్రి పదవిని ఇస్తామని బి.జె.పి. ఆశపెట్టింది. యు.పి.ఎ. భాగస్వాములైన ఐదుగురు ఖైదీ ఎం.పీ.లు తమ ఓటు వేయాలంటే 25 కోట్లు డిమాండ్ చేశారని వార్తలు వచ్చాయి.

ఈ ఒప్పందాలు రహస్యంగానయినా లేవు. ఓటు వేస్తే తన పార్టీకి రెండు మంత్రి పదవులు ఇవ్వడానికి సోనియా ఒప్పుకున్నట్టు శిబూసోరెన్ బాహాటంగానే ప్రకటించాడు. బి.జె.పి. తిరుగుబాటు అభ్యర్థి బ్రిజ్‌భూషన్‌కు వచ్చే ఎన్నికల్లో ఎం.పీ. టికెట్ ఇస్తానని కాంగ్రెస్ బాహాటంగా ప్రకటించింది.

కాంగ్రెస్, బి.జె.పి., సమాజ్‌వాదీ ఇలా దాదాపు అన్ని పార్టీల్లో తిరుగుబాటు అభ్యర్థులు ముందుకు వచ్చారు. యు.ఎన్.పి.ఎ.కు కన్వీనర్‌గా వున్న చంద్రబాబు సొంత పార్టీకీ తిరుగుబాట్లు తప్పలేదు.

ఇలా చెప్పుకుంటూ పోతే అణు ఒప్పందాన్ని వ్యతిరేకించడంలో ఏ పార్లమెంటరీ పార్టీకీ చిత్తశుద్ధి లేదనీ కేవలం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే వాటిని వ్యతిరేకించాయని అర్థమవుతుంది. రూపంలో వ్యతిరేకిస్తూ సారంలో అవన్నీ ఈ ఒప్పందానికి దోహదం చేశాయి. నేడు అణు ఒప్పందం ఖరారు కావడంలో ఈ పార్టీలన్నింటికీ తగిన పాత్ర వుంది.

కనుక ఇటువంటి స్వార్థ రాజకీయ పార్టీలనూ, అవి పట్టుకు వేలాడుతున్న పార్లమెంటరీ వ్యవస్థను వ్యతిరేకించాలి. అణు ఒప్పందం రద్దుకై పార్టీలకతీతంగా దేశభక్తి వున్న ప్రజలందరూ సమైక్యంగా పోరాడాలి. ★

# పోస్కోతో సహా ఒడిస్సాలోని సెజ్‌లన్నీ ప్రత్యక్ష యుద్ధ రంగాలే

2008, ఫిబ్రవరి 15న ఒడిస్సా రాష్ట్రంలోని నయాగఢ్ జిల్లా కేంద్రంలో ఒకేసారి అనేక లక్ష్యాలను చేధించి వందలాది ఆధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకుని సురక్షితంగా రిట్రీట్ అయిన పి.ఎల్.జి.ఎ. సాహసోపేతమైన దాడితో కేంద్ర, రాష్ట్రాల పాలకవర్గాలు తీవ్రంగా కంపించిపోయాయి. గత దాడులకన్నా వున్నతంగానూ, వేగంగానూ, మెరుగ్గాను చేసిన ఈ దాడి ఒరిస్సా రాజధానికి పక్కనే జరగడం వారిని బాగా కలవరపరిచింది. కేంద్ర, రాష్ట్రాలు ఆగమేఘాల మీద కదిలినా వారి బలగాల్లోగానీ, వారి వర్గాల్లోగానీ విశ్వాసాన్ని నింపలేకపోయారు. గొప్పలు చెప్పుకుంటూ, మావోయిస్టులు ఇద్దరు చనిపోతే 38 మంది చనిపోయారని దుష్ప్రచారం చేస్తూ ఆత్మ సంతృప్తి చెందారు తప్ప ఆ వర్గాల్లో భయాందోళనలను పోగొట్టలేకపోయారు. మరోవైపు ఒరిస్సా రాష్ట్రంలో కళింగనగర్ దారిలో ప్రయివేటైజేషన్‌కు వ్యతిరేకంగా భూముల్ని, అడవుల్ని, గనుల్ని, నీటిని, విద్యుత్‌ను కాపాడుకునేందుకు లక్షలాది మంది ప్రజలు చేస్తున్న ఆందోళనకు భూమి, భుక్తి, విముక్తి మార్గాన్ని చూపిస్తూ నయాగఢ్ దాడి నగారా మోగించినట్లయింది.

ఒకటిన్నర లక్షల చదరపు కిలోమీటర్ల భూ విస్తీర్ణంలో మూడున్నర లక్షల ప్రజలపై ప్రభావం వేసి ప్రత్యక్షంగా, పరోక్షంగా నిర్వాసితుల్ని చేస్తూ, రెండున్నర లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒడిస్సా రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంలో దళారీ స్వభావాన్ని మరింత నగ్నపరుచుకుంది. శతాబ్దాలుగా వెనకబడిన ప్రాంతంగా పేరుగాంచిన ఒడిస్సా రాష్ట్రపు, తూర్పు కనుమల్లో లక్షల కోట్ల రూపాయల విలువ చేసే ఖనిజ సంపదలున్నాయి. ఆ ప్రాంత ప్రజల దారిద్ర్యాన్ని వారికే వుంచి ప్రకృతి సంపద నుండి వారిని దూరం చేసే కుట్ర మరోసారి వేగంగా మునుపెన్నటికన్నా కూడా పగడ్బందీగా జరిగిపోయింది. పశ్చిమ, దక్షిణ ఒడిస్సా ప్రాంతాలలో ఇప్పుడు దళారీ పాలకులు, ప్రయివేట్ కంపెనీలు కలిసి ఒకవైపున, పీడిత (నిర్వాసిత) ప్రజలు మరోవైపున నిలిచి ప్రత్యక్ష యుద్ధానికి తలపడుతున్నారు. పోస్కో, ఆర్సెల్లర్ మిట్టల్, టిస్కో, వేదాంత, ఆదిత్య, బిర్లా లాంటి ప్రయివేట్ సంస్థలకూ, ప్రభుత్వానికీ వ్యతిరేకంగా ప్రజలు పోరాడుతున్నారు. ఇనుము, అల్యూమినియం, విద్యుత్ పరిశ్రమల వలన, రహదార్లు, రైలు మార్గాలు, గనులు తవ్వడం ద్వారా నిర్వాసితులయ్యే వేలాది, లక్షలాది ప్రజలు, వీరిపై ఆధారపడి జీవించే వివిధ సెక్షన్ల ప్రజా సముదాయాలున్నాయి. వీరంతా ఈ ప్రయివేటైజేషన్‌కు బలౌతున్నారు. సంపద వుందక్కడ వెనుకబాటుతనం కూడా వుందక్కడ, అక్కడి సంపద నిత్యం తరలిపోతుంది. ఇప్పుడు అక్కడ అలజడి మొదలైంది.

1936 ఏప్రిల్ 1న ఒడిస్సా రాష్ట్రం ఏర్పడింది. 72వ వార్షికోత్సవం కూడా మొన్ననే ఘనంగా జరుపుకుంది. బ్రిటీష్ కాలంలోనూ, 1947 తర్వాత కూడా పాలకపరంగా ఏమీ ప్రజలకు వుపయోగపడలేదు. అప్పుడు ఇప్పుడు కూడా పాలకులు దళారీలుగాను, భూస్వామ్య దోపిడీదారులుగాను వున్నారు. గతాన్ని తవ్వితే కూడా మన దేశానికి రిపబ్లిక్ ప్రకటించుకున్న తర్వాత 1951 నుండి 1995 వరకు 45 సంవత్సరాల కాలంలో ఒక్క ఒడిస్సాలోనే ఐదున్నర లక్షల మంది నిర్వాసితులున్నారు. ఇక సంస్కరణల తర్వాత ఇప్పటి లెక్కలు మళ్లీ ఆ సంఖ్యను మించిపోతున్నాయి.

2005, జూన్ 22న ఒడిస్సా ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కోతో ఒప్పందం మీద సంతకం చేసింది. ఇది దేశంలోనే పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. దీని ఒప్పందం విలువ 51 వేల కోట్ల రూపాయలు కావడంతో దేశంలోను, ప్రపంచంలోను ఒడిస్సా నవీన్ సర్కార్ రాష్ట్రాన్ని మొత్తంగానే గొప్ప సాహసంతో (అమ్మేస్తున్నాడని) ముందుకు నడిపిస్తున్నాడని వారి వర్గాలు, మీడియా బాకాలూదాయి. ఒడిస్సా అభివృద్ధి పథంలోకి పరుగెడుతుందన్నారు. ఒడిస్సా ప్రభుత్వం 2004 నాటికి ఒక్క ఇనుప ఖనిజం వెలికితీయడానికే 140 కంపెనీలకు, ఇతర ఖనిజాలు వెలికి తీయడానికి 603 కంపెనీలకు అనుమతినిచ్చిన విషయం మనం మరిచిపోకూడదు.

ఆదివాసీ జనాభా అత్యధికంగా వున్న రాష్ట్రాల్లో (22.3శాతం) ఒడిస్సా ఒకటి. ఇక్కడ మూడో వంతు భాగంలో అడవులున్నాయి. కొండలు, వాగులు వున్న తూర్పు కనుమల ఒడిస్సాలో దేశంలోని 98 శాతం క్రోమైట్, 85 శాతం నికెల్, 70 శాతం బాక్సైట్, 24 శాతం బొగ్గు ఇంకా అనేక ఖనిజాలున్నాయి. అడవుల పచ్చదనం వలన వర్షపాతం ఎక్కువ. నీటి వనరులు ఎక్కువ. జలవిద్యుత్ అవకాశాలు వున్నాయి. భూమి వుంది, కలప వుంది, అడవి వుత్పత్తులున్నాయి. అన్నీ వున్నాయి. వాటితో పాటు అత్యధిక స్థాయిలో ఆకలి, దారిద్ర్యం వుంది. ఆకలి, కరువు, అనారోగ్య

మరణాలున్నాయి. నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వున్నాయి. భూమికి, నీటికి అనుసంధానం లేదు. వ్యవసాయాభివృద్ధి లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజల నుండి ఓట్లు దండుకోవడానికి, అడవి నుండి సంపదలు కొల్లగొట్టడానికి, ఆందోళన చేస్తే ఆదివాసీ ప్రాంతాల్లో నిర్బంధాన్ని అమలుచేయడానికి తప్ప, మరే ఇతర సందర్భంలోను పాలకులకు ఆదివాసీ ప్రజలు గుర్తుకురారు.

అటవీ ప్రాంతాల నుండి తవ్వి తీసిన ఖనిజాలను మైదానాలకు తెచ్చి శుద్ధి చేసి, ఆ తర్వాత విదేశాలకు ఎగుమతులు చేయడానికీ, దేశంలోని వివిధ ప్రాంతాలకు రవాణా చేయడానికి వారికి పరిశ్రమలు, పారిశ్రామికవాడలు, హెడ్డాఫీసులు, పార్కులు, రోడ్లు, రైల్వే మార్గాలు, ఓడ రేవులు కావాలి. వాటికి లక్షల ఎకరాల భూములు కావాలి. అవి కూడా పంట భూములు, పీడిత ప్రజల భూములు కావాలి. పరిశ్రమల పేర సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి సరిపడినంత భూమి కావాలి. ఇవి ఆ ప్రయివేటు కంపెనీలే తీసుకుంటాయి. వాటికి కష్టమైన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుంటుంది. అంటే కంపెనీల గూండాలతో వారికి రక్షణగా ఇచ్చిన పోలీసు బలగాలతో ఫలితం లేకపోతే ప్రభుత్వం నేరుగా దిగి అర్ధ సైనిక బలగాలతో ఆ కార్యాన్ని దిగ్విజయం చేస్తుంది.

అయినాగానీ, 2006 జనవరి 2న కళింగనగర్‌లో కాల్పులు జరిపినా గానీ, ఈ కాల్పుల్లో 14 మంది చనిపోయినా గానీ, రాష్ట్ర ప్రజలు పట్టుదలతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ప్రజలకు, ఆదివాసీ సమూహాలకు వందల సంవత్సరాల పోరాట నేపథ్యం వుంది. ఆదివాసీ తిరుగుబాట్లకు ఒడిస్సా పెట్టింది పేరు. బ్రిటీష్ వ్యతిరేక పోరాటానికి వూపిర్లూదిన ఎందరో వుద్యమకారుల సాహస చరిత్రలను ప్రజలు ఇప్పటికీ గొప్పగా కీర్తిస్తారు. ఎల్.పి.జి. విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న చరిత్ర కూడా చిన్నది కాదు.

ప్రభుత్వ వ్యతిరేక పోరాటాల్లో ప్రముఖంగా కొన్నింటిని చెప్పాలి. బలియాపాల్‌లో క్షిపణి (మిస్సైల్) ప్రయోగశాల నిర్మాణాన్ని అడ్డుకొని ఆపేశారు. గుందమార్ధన్‌లో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాడి ఆపారు. చిలకా సరస్సులో టాటా రొయ్యల కంపెనీ నిర్మించకుండా ఆపారు. గోపాల్‌పూర్ టాటా స్టీల్ పరిశ్రమను నిలువరిస్తున్నారు.

కాశీపూర్ ఇస్తున్న స్ఫూర్తి, కళింగనగర్ పోరాట నేపథ్యంతో నేడు లాంజిగూడ, లోయర్ సికిలేట్, తాల్చేరు, కొంజోరా, హీరాకుడ్, కటక్, భువనేశ్వర్, పూరి ఇలా ఇంకెన్నో... అన్నీ యుద్ధ క్షేత్రాలే. ప్రజల్ని గూండాలు కొడుతున్నారు. ప్రజా వుద్యమ నాయకత్వాన్ని హత్య చేయిస్తున్నారు. ప్రజల్ని చీల్చి అనుకూల వర్గాన్ని కూడా తయారు చేస్తున్నారు. పర్యావరణ కార్యకర్తలను అడ్డుకుంటున్నారు. అయినా ప్రజలు సంఘటితం కావడం ఆగలేదు. సాయుధ శిక్షణ పొందడం, ప్రతిజ్ఞలు చేయడంతో పాటు వివిధ నిర్వాసిత సంగ్రామ సమితులలోకి, ఐక్య వేదికల మీదకు రావడం కనబడుతోంది.

పశ్చిమ బెంగాల్‌లోని సింగూర్, నందిగ్రాం పోరాటాలు, ఆంధ్రప్రదేశ్ విశాఖ ఏజెన్సీలోని బాక్సైట్ వ్యతిరేక పోరాటం వారికి మంచి ప్రోత్సాహాన్నిచ్చి మరింత మిలిటెంట్‌గా నడిపిస్తున్నాయి.

పోస్కో అనేది దక్షిణ కొరియాకు చెందిన కంపెనీ, దానిలో బ్యాంక్ ఆఫ్ న్యూయార్క్‌కు అధిక వాటా వుంది. యు.ఎస్.ఎ. ప్రభావాన్ని మనం వూహించుకోవచ్చు. అత్యధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడితో ఎస్.ఇ.జడ్. (సెజ్)ల పేర నిర్మాణమవుతున్న ప్లాంటు ఇది. ఎస్.ఇ.జడ్. అంటే నూతన తరహా భూస్వామ్యమని, ప్రాథమిక హక్కులు, మన చట్టాలు అక్కడ చెల్లవని వేరే చెప్పనక్కర లేదు. వీరికి భువనేశ్వర్‌లో ఆఫీసు కోసం 25 ఎకరాలు, ప్లాంటు కోసం 4 వేల ఎకరాలు, టౌన్‌షిప్ కోసం 2 వేల ఎకరాలు మొత్తంగా 7 వేల ఎకరాలు పారదీప్‌లో ఇవ్వడానికి ఒప్పందం అయ్యింది. స్వంతంగా విద్యుత్ ప్లాంటు పెట్టుకోవడానికి, దానికి కావాల్సిన నీటిని మహానది నుండీ, బొగ్గును తాల్చేరు నుండి సరఫరా చేయడానికి ఒప్పందం కుదిరింది. వీరికి కావాల్సిన ఇనుప ఖనిజాన్ని బీజాపూర్, కేంజురా నుండి తెచ్చుకునేందుకు ఒప్పందం కుదిరింది. అలాగే వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు రోడ్లు, రైలు మార్గాలు కల్పిస్తూనే ప్రయివేటు ఓడరేవు నిర్మాణానికి అనుమతినిచ్చారు. ఇది వారు పారదీప్‌లోనే నిర్మిస్తారు. దీనిని వారు అక్కడ జుతాధరి అనే ముఖ ద్వారం దగ్గర నిర్మిస్తారు. దీనివల్ల అక్కడున్న భారీ పోర్టుకు నష్టం వస్తుందని ప్రభుత్వానికి తెలియనిది కాదు. (కానీ యజమానుల సేవ ప్రధానం కదా!)

ఇది 30 సంవత్సరాల లీజు. వీరు సంవత్సరానికి 20 లక్షల టన్నుల ఇనుమును తీస్తారు. టన్నుకు మార్కెట్ ధర 4 వేల రూపాయలు. కానీ వారు చెల్లించేది కేవలం 27 రూ. మాత్రమే. వారు 60 కోట్ల టన్నుల ఇనుప ఖనిజాన్ని తీసి 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలు గడించి మనకు మాత్రం కొంత చిల్లర ఇచ్చి వెడతారు. 51 వేల కోట్ల పెట్టుబడి 30 సంవత్సరాలు పూర్తయ్యేసరికి 5 రెట్లు పెరిగి వారు ప్రపంచ కుబేరులలో చేరిపోవచ్చు. టాటా, మన దేశం వారే అని మన పత్రికలు మురిసిపోయే స్టీల్ దిగ్గజం మిట్టల్‌లు కూడా ఒడిస్సాలో ఇనుప ఖనిజం వుత్పత్తి కోసం ప్రభుత్వంతో ఒప్పందం చేసుకొని ప్రజల తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. 45 స్టీల్ ఒప్పందాలు (45 సంవత్సరాల లక్ష్యంగా 35 వేల 510 లక్షల టన్నులు), 13 విద్యుత్ ఒప్పందాలు, 3

అల్యూమినియం ఒప్పందాలు (75 సంవత్సరాల లక్ష్యంగా 7 వేల 330 లక్షల టన్నులు), వేదాంత విశ్వవిద్యాలయాల ఏర్పాటు... వీటికి భూములు, గనులు, మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రభుత్వం పీడిత ప్రజల అవసరాలను, జీవనాన్ని లాక్కుంటుంది. ఇక ఒడిస్సా ప్రభుత్వపు జల, విద్యుత్ విధానాలను చూస్తే వాటి మీద సంస్కరణల (ఎల్.పి.జి) ప్రభావం స్పష్టంగా అర్థమవుతుంది. మూడవ దశ సంస్కరణల్లో భాగంగా అడవులు, భూములు, గనుల స్వాహా కార్యక్రమానికి రంగం సిద్ధమైంది.

విద్యుత్ విషయంలో గతంలోకి వెళ్లి విద్యుత్ సంస్కరణలను పరిశీలించితే... 1948లో ఒరిస్సా విద్యుత్ నిగమ్ ఏర్పడి ప్రభుత్వ అధీనంలోనే వుత్పత్తి, సరఫరా, పంపిణీ జరిగేవి. 1961లో ఒ.ఎస్.ఇ.బి. (ఒడిస్సా విద్యుత్ బోర్డు) ఏర్పడి 30 సంవత్సరాలలో అభివృద్ధిని సాధించింది. 75 మెగావాట్ల సామర్థ్యం నుండి నేడది 1 లక్షా 5 వేల మెగావాట్ల వుత్పత్తి సామర్థ్యానికి చేరి, గ్రామీణ విద్యుదీకరణ జరిగింది. 1990 దశకంలో ఎల్.పి.జి. విధానాల్లో భాగంగా ప్రపంచబ్యాంకు, ఐ.ఎం.ఎఫ్., డి.ఎఫ్.ఐ.డి.ల రుణ సహాయం మొదలై బొగ్గు, నీరు, విద్యుత్ రంగాల్లో ప్రవేశించి వాటిని బహుళజాతి కంపెనీల పరం చేశారు. ఒడిస్సా విద్యుత్‌కు 1994లో మొదటి దశ సంస్కరణల ప్రభావం పడి వుత్పత్తి, పంపిణీ, రవాణా రంగాలను విడదీశారు. ప్రయివేటీకరించి స్వయం ప్రతిపత్తి హోదా కల్పించారు. 1995లో అసెంబ్లీ బిల్లు ప్రవేశబెడ్తే 1997లో రాష్ట్రపతి ముద్రతో చట్టమై ప్రభుత్వ నియంత్రణ నుండి మినహాయించబడి వుత్తరాంచల్, కేంద్రాంచల్, పశ్చిమాంచల్, దక్షిణాంచల్ అని నాలుగు భాగాలుగా చేసి విద్యుత్ అమ్మకం జరుగుతున్నది. గత 10 సంవత్సరాలలో విద్యుత్ ధరలు 270 శాతం పెరిగాయి.

ఇదే అంశాన్ని జల విధానం (సంస్కరణల)లో కూడా చూడాల్సి వుంటుంది. ప్రపంచబ్యాంకు, ప్రపంచ వాణిజ్య సంస్థ, డి.ఎఫ్.ఐ.డి.లు, మార్కెట్ శక్తులు అంటే దేశ, విదేశీ కంపెనీలు కలిసి కుమ్మక్కయి వ్యవసాయ, విద్యుత్, వాణిజ్య, జల విధానాల్లో సంస్కరణలను తెచ్చాయి. కేంద్రంలో 2002లోనే జాతీయ జల విధానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో దాని నమూనానే 2003 ఒడిస్సా జల విధానం. ప్రయివేటు కంపెనీల చేతికి నీళ్లను అప్పగించి పారిశ్రామిక రవాణాకూ మార్కెటీకరణకూ అనుమతించడమే నూతన జల విధానం, కాబట్టి నీటి పన్ను పెంపుకు, పట్టణాలలో మంచినీటి ధర పెరగడానికి, రిజర్వాయర్లు చేతులు మారడానికి, పేదలకు నీటి కొరత ఏర్పడడానికి, రైతాంగం భూములు ఎండిపోవడానికి, వుద్యోగ భద్రత కోల్పోవడానికి కారణమయ్యింది. నీటిని స్వేచ్ఛా విపణికి తరలించి లాభాలు గడించారు. మార్కెట్ విస్తరణలో భాగంగా నీటిని ఎగుమతి చేశారు. రెండున్నర సంవత్సరాల తర్వాత 2007 డిసెంబర్ 28న విధానసభ ఒక ప్రకటన విడుదల చేస్తూ, పోస్కోతో పాటు 66 పారిశ్రామిక సంస్థలతో జరిగిన ఒప్పందాలు అమలు కాలేదని కేవలం 24 మాత్రమే, అవి కూడా పాక్షికంగానే వుత్పత్తిని ప్రారంభించాయని చెప్పారు. పోస్కో, టెస్కో, అర్సిల్లర్ మిట్టల్, వేదాంత, అల్యూమిన్, ఆదిత్య, బిర్లా, జిందాల్, ఎస్సార్ లాంటి బహుళజాతి కంపెనీల దగ్గర నిత్యం వందలాది పారా మిలిటరీ బలగాల పహారాలోనే ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారు. ఇవి వివిధ రూపాలలో కొనసాగుతున్నాయి. ఇనుప ఖనిజాన్ని, బాక్సైట్ నిక్షేపాలను తవ్వకుండా సుప్రీం కోర్టు నుండి స్టే తెచ్చుకున్నారు. హీరాకుడ్ నుండి నీటిని తరలించకుండా గోడలు కట్టారు. టాటా వాళ్లు హాస్పిటల్ నిర్మాణం పేరుతో జొరబడడానికి ప్రయత్నిస్తే హాస్పటల్ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. రోడ్లను దిగ్బంధించారు. ధర్నాలు, బంద్‌లు చేశారు. గ్రామసభలు నిర్వహించారు. సాయుధ శిక్షణ శిబిరాలు నడిపారు. బహిరంగ ప్రతిజ్ఞలు చేశారు. కళింగనగర్ అమరుల సభను నిర్వాసితుల పోరాట వేదికగా మార్చారు. అడవి, మైదాన ప్రజల ఐక్య పోరాటం మిలిటెంట్‌గా ముందుకు సాగుతూ, నవీన్ ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్నది. వామపక్షాలు, ప్రతిపక్ష పార్టీలు ఈ పోరాటాల్లో ప్రజలున్నారు కాబట్టి వాటిని కాదనలేక అందులో పూర్తిగా విలీనం కాకుండా పైపైన వుంటున్నాయి. ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక, పర్యావరణ శక్తులు ప్రజల్ని సంఘటితపర్చడంలో మంచి పాత్రను నిర్వహిస్తున్నాయి. ఈ నిర్వాసిత వుద్యమ సంస్థలు పీడిత ప్రజల జీవనం కోసం తెగించి పోరాడుతున్నాయి. వీరికి అన్ని సెక్షన్ల ప్రజల సంపూర్ణ మద్దతు వుంటున్నది.

భారతదేశంలో అమలవుతున్న ఎల్.పి.జి. విధానాల కారణంగా అన్ని రాష్ట్రాలలోని సహజ సంపదలు సామ్రాజ్యవాదులకు, దళారీలకు హస్తగతమై పోతున్నాయి. సంపన్న భారతాన్ని తవ్వి ఖనిజాలు దోచుకొని గోతులు మిగిలిస్తున్నారు. ఇది దక్షిణ ఒడిస్సాలో మరింత విపరీతంగా వుంది. నవీన్ సర్కార్ ఈ లూటీకి పెద్ద నాయకుడు. సామ్రాజ్యవాదుల పెద్ద ఏజెంట్. భూస్వామ్య, దళారీ నిరంకుశ బూర్జువావర్గాల ప్రతినిధిగా సామ్రాజ్యవాద ఏజెంట్‌గా రాష్ట్ర ప్రజల క్రోధాగ్నికి గురైన నవీన్ సర్కార్ ఈ యుద్ధ రంగాల జ్వాలలో అంతం కావాలంటే పోరాటాన్ని మరింత వున్నత స్థాయికి తీసుకువెళ్లాల్సి వుంటుంది. ★

**సెప్టెంబర్ 21 పార్టీ 5వ వ్యవస్థాపక దినం వర్ధిల్లాలి!**

# దేవేందర్ గౌడ్ తెలంగాణా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతాడా?

తెలంగాణాలో 16 స్థానాల్లో జరిగిన ఉప ఎన్నికల్లో టి.ఆర్.ఎస్. ఘోరంగా ఓడిపోయి తెలంగాణా ఆకాంక్ష అంతగా లేదనే వాదనలు బలహీనంగా అయినా ముందుకొస్తున్న సమయంలో, తెలంగాణా రాష్ట్ర సాధనే ధ్యేయం అని చెప్పుకుంటూ దేవేందర్ గౌడ్ టి.డి.పి. నుండి బయటకు వచ్చి 'నవ తెలంగాణ ప్రజా పార్టీ' పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేశాడు. ఈ పరిణామం ప్రజల్లో ఉన్న బలమైన తెలంగాణా ఆకాంక్షకు ఒక సూచిక.

అయితే ఎప్పుడో నిరూపితమైన ప్రజల తెలంగాణా ఆకాంక్షను గురించి కాదు మనం ఇక్కడ మాట్లాడుకోవాల్సింది. తెలంగాణా సాధనే ధ్యేయం అని చెప్పుకుంటున్న దేవేందర్ గౌడ్‌లో వున్న తెలంగాణ ఆకాంక్ష ఎంత? అనేది మనం మాట్లాడుకోవాలి.

ఇటీవలి కాలంలో దేవేందర్ గౌడ్‌కు తెలంగాణా నాయకుడిగా మంచి గుర్తింపు వచ్చింది. బాబ్లీ, చేవెళ్ల, బీడి కార్మికుల ఉద్యమాలు అతన్ని తెలంగాణవాదిని చేశాయి. తెలంగాణకు కాంగ్రెస్ పాలన తలపెడుతున్న అన్యాయం గురించి ధ్వజమెత్తడంలో ముందుంటున్నాడు. టి.డి.పి.లో కూడా తెలంగాణావాదం వినిపిస్తూ వచ్చాడు. టి.డి.పి. తెలంగాణ అనుకూల వైఖరిని తీసుకోవాలని వత్తిడి ప్రారంభించాడు. దేవేందర్, శ్రీహరి, పెద్దిరెడ్డి తదితరులు వినిపిస్తున్న తెలంగాణా వాదం ఫలితంగా ఈ సమస్యపై చర్చించడానికి టి.డి.పి. ఒక కోర్ కమిటీని నియమించింది. ఆ కమిటీలో దేవేందర్ సభ్యుడిగా వున్నాడు. ఈ అన్ని కారణాల రీత్యా దేవేందర్ తెలంగాణ నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు. ఇప్పుడు ఇదే వాదంతో ఏకంగా పార్టీ నుండే బయటకు వచ్చి, తెలంగాణా లక్ష్య సాధనే ధ్యేయంగా నూతన పార్టీని ఏర్పాటు చేశాడు.

ఈ నేపథ్యంలో దేవేందర్ గౌడ్‌లో ఉన్న తెలంగాణా ఆకాంక్ష ఎంత? నవ తెలంగాణా ప్రజా పార్టీ తెలంగాణాపై, తెలంగాణ వుద్యమంపై వేసే ప్రభావం ఎంత అనేది చూద్దాం.

టి.డి.పి.తోనే తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన దేవేందర్ గౌడ్ త్వర త్వరగానే అంచెలంచెలుగా ఎదుగుతూ ఆ పార్టీలో రెండవ స్థానాన్ని సంపాదించాడు. ఆయనలో ఎంత బలమైన తెలంగాణా ఆకాంక్ష లేకపోతే పార్టీలో తనకున్న అంత ముఖ్యమైన స్థానాన్ని వదులుకుంటాడు? అని అనిపించవచ్చు.

ఆయనలో వున్న తెలంగాణా ఆకాంక్ష గురించి మాట్లాడుకోవడానికి ముందు, తెలంగాణ ఆకాంక్ష పట్ల ఆయన గత వైఖరి ఎలా వుందో కొంచెం చూద్దాం. 1969లో మొదలైన తెలంగాణ పోరాటం అణచివేయబడిన తర్వాత, మళ్లీ తీవ్ర స్థాయిలో తెలంగాణ పోరాటం హోరెత్తింది టి.డి.పి. పాలనలోనే. అప్పటికి ఈ 'తెలంగాణావాది' రెండవ స్థానంలో లేకపోయినా క్యాబినెట్ మంత్రిగా అయితే వున్నాడు. మరప్పుడు తెలంగాణా ఉద్యమం పట్ల ఈయన తీసుకున్న వైఖరి ఏంటి? ఆనాడు తెలంగాణా వుద్యమకారిణి బెల్లి లలితను 17 ముక్కలుగా నరికి చంపిన పాపం ఒక్క మాధవరెడ్డిదేనా? క్యాబినెట్ మంత్రిగా ఆ అమానుషత్వంలో దేవేందర్ గౌడ్‌కు ఏ పాత్ర లేదా? మాధవరెడ్డిని చరిత్ర పెంటకుప్ప మీదికి పి.ఎల్.జి.ఎ. విసిరేసాక, ఖాళీ అయిన హోం మంత్రి స్థానంలోకి 'తగిన సమర్థుడు' కనుకనే కదా దేవేందర్ గౌడ్ రాగలిగింది. ఆ తర్వాత తెలంగాణా ఉద్యమంపై దేవేందర్ గౌడ్ అమానుషమైన హింసను ప్రయోగించాడు. ఆయన నేతృత్వంలోనే ఆనాడు తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహించిన తెలంగాణా జనసభ నాయకులనూ, కార్యకర్తలనూ అరెస్టులు చేసి తీవ్ర చిత్రహింసలు పెట్టారు. కరెంటు ఇచ్చిన కుర్చీల్లో కూర్చోబెట్టి తమ అమానుషత్వాన్నే కాదు, కరడుగట్టిన తెలంగాణ వ్యతిరేకతనూ చాటుకున్నారు. ఐలన్న వంటి తెలంగాణ ఉద్యమ కార్యకర్తలను 'నక్సలైట్' ముద్రవేసి ఎన్‌కౌంటర్ల పేరుతో హత్య చేశారు. అంతేకాదు తెలంగాణాలో మావోయిస్ట్ పార్టీపై పాశవిక హింసను ప్రయోగించారు. టి.డి.పి. కాలంలోనే హైదరాబాద్ నగరం బహుళజాతి కంపెనీలకు అడ్డగా మారింది. ప్రపంచ బ్యాంకుతో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకుని తెలంగాణపై దోపిడీ ఎన్నో రెట్లు పెరగడానికి కారణమయిన చంద్రబాబు విధానాలను ఆనాడు దేవేందర్ గౌడ్ కొంచెం కూడా వ్యతిరేకించలేదు.

ఇలా తెలంగాణకు వ్యతిరేకంగా చరిత్రలో నిరూపితమైన దేవేందర్ గౌడ్ నేడు తెలంగాణా వాది ఎందుకయ్యాడు?

రోజు రోజుకూ ప్రజల్లో పెరుగుతున్న తెలంగాణా ఆకాంక్షనే దేవేందర్ గౌడ్‌ను తెలంగాణ వాదిని చేశాయి. రోజు రోజుకూ తెలంగాణా ఆకాంక్ష బలపడుతోంది. అది పలు ఉద్యమాలుగా వ్యక్తీకరించబడుతోంది. తెలంగాణాలోని అన్ని సెక్షన్లా తెలంగాణా

సాధన దిశలో సంఘటితం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణాలోని బూర్జువా రాజకీయ పార్టీల నాయకులందరూ కూడా తమ పార్టీల వైఖరితో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా తమ వైఖరి ఏంటి అనేది ప్రకటించవల్సిన ఒక చారిత్రక అవసరం ముంచుకొస్తోంది. తెలంగాణాలో ఒక రాజకీయ నాయకుడిగా తమ భవితవ్యాన్ని నిర్ణయించే ప్రధాన అంశమైందింది. అందుకే కాంగ్రెస్, టి.డి.పి.లు తెలంగాణ అనుకూల వైఖరిని తీసుకోనప్పటికీ ఇరు పార్టీల్లోని తెలంగాణ ప్రాంతానికి చెందిన నేతలు తెలంగాణపట్ల అనుకూల వైఖరిని ప్రకటిస్తూ వస్తున్నారు. తమ తమ పార్టీల్లో కూడా ఈ వైఖరి మీద కొంతమేరకు అంతర్గత పోరాటం చేస్తున్నారు. అయితే ఇదంతా ప్రజల విశ్వాసాన్ని కోల్పోకుండా నిలబెట్టుకోవడానికే, తెలంగాణలో తమ స్థానాలను కాపాడుకోవడానికే. నిజంగా వారిలో ఈ ఆకాంక్ష బలంగా వుంటే తెలంగాణ వ్యతిరేక పార్టీలను వదిలివేసి ఉద్యమబాట పట్టేవారే. కానీ వాళ్ల వర్గ ప్రయోజనాలు కాపాడుకోవడానికి వాళ్లు ఈ పార్టీలను పట్టుకునే వేళ్లాడుతున్నారు. ఇటువంటి పరిస్థితిలో దేవేందర్ గౌడ్ పార్టీనే వదిలి వచ్చాడు. ఈ వాదంపై చంద్రశేఖర్ తర్వాత పార్టీని వదిలేసిన ప్రముఖ నేత ఈయనే.

దేవేందర్ గౌడ్ తెలంగాణ వాదాన్ని వినిపిస్తూ ప్రజలను మభ్యపెడ్తూ టి.డి.పి.లోనే కొనసాగి వుండవచ్చు. మరి తను ఎందుకు వదిలేసినట్టు అంటే కొన్ని కారణాలు కనబడుతున్నాయి. ఒకటి, టి.డి.పి.లోని అంతర్గత వైరుధ్యాల వల్ల క్రమంగా అది తన ప్రాభవాన్ని కోల్పోతోంది, బలహీనపడుతోంది. రాష్ట్రంలో చిరంజీవి పార్టీ రంగంలోకి రావడం వల్ల కూడా, టి.డి.పి. నుండి చిరంజీవి పార్టీలోకి వలసలు పెరుగుతాయనీ టి.డి.పి. మరింత బలహీనపడుతుందనీ ఆయన అంచనాకు వచ్చి వుంటాడు. టి.డి.పి.లో దేవేందర్ గౌడ్ స్థానం కూడా అంత సురక్షితంగా లేదు. చంద్రబాబుకూ, ఆయనకూ వైరుధ్యాలు బాగానే వున్నాయి. ముఖ్యంగా ఇటీవలి కాలంలో తెలంగాణ ప్రాంతంలో తనను మించి దేవేందర్ గౌడ్‌కు పెరుగుతున్న ప్రాధాన్యత చంద్రబాబుకు నచ్చడం లేదు. అందుకే ఆయనకు వ్యతిరేకంగా పార్టీలో మిగితా వారిని రెచ్చగొడుతున్నాడనే వాదనలు కూడా ఉన్నాయి. తెలంగాణా సమస్య గురించి వేసిన కోర్ కమిటీలో సభ్యుడిగా దేవేందర్ గౌడ్‌కు ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ ఆ కమిటీ సమావేశంలో పథకం ప్రకారం మిగితా వారితో తనపై దాడి చేయించాడని దేవేందర్ మనస్తాపానికి గురైనట్టు పత్రికలు రాశాయి. ఇలా ఒక బలహీనపడుతున్న పార్టీలో, అధినేతతో వైరుధ్యాలతో కొనసాగడం వల్ల ఆయనకు ప్రయోజనముండేదేమీ లేదు.

మరో కారణమేంటంటే, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో దేవేందర్ గౌడ్ లాబీ బలపడింది. ప్రత్యేక తెలంగాణాతో వాళ్ల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలెన్నో ముడిపడి వున్నాయి. అందుకే ఈ లాబీ ప్రతినిధిగా నేడు దేవేందర్ గౌడ్ ముందుకు వచ్చాడు.

ఒకవైపు తాను నిలబడి వున్న పార్టీ బలహీన పడుతుండడం, అంతర్గత వైరుధ్యాలు, ప్రత్యేక తెలంగాణతో ముడిపడి వున్న ప్రయోజనాలు... వీటికి తోడు మరొక కారణం కూడా దేవేందర్ గౌడ్ వెంటనే నిర్ణయం తీసుకోవడానికి దోహదం చేసింది. అది వుప ఎన్నికల్లో టి.ఆర్.ఎస్. ఘోరంగా దెబ్బతినడం. ప్రజల్లో టి.ఆర్.ఎస్. పట్ల విశ్వాసం కోల్పోతున్న సమయంలో మరొక తెలంగాణ పార్టీకి తెలంగాణాలో స్థానం దొరుకుతుందని అంచనాకు వచ్చాడు. దాంతో టి.డి.పి. నుండి బయటకు రావడమూ, నూతన పార్టీని ఏర్పాటు చేయడమూ జరిగిపోయాయి.

ఈ పరిణామం తెలంగాణ ఉద్యమంపై ఎటువంటి ప్రభావాన్ని వేయగలదు? అంటే మొదట ఇది తెలంగాణా ఉద్యమానికి ఒక బలాన్ని చేకూర్చే అంశమే. తెలంగాణ ఆకాంక్ష అంత బలంగా లేదనే మూర్ఖపు వాదనలకు ఇదొక జవాబు. ప్రజల్లో ఎంత బలమైన ఆకాంక్ష లేకపోతే ఆ ఆకాంక్షను వాడుకోవడానికైనా, అడ్డం పెట్టుకోవడానికైనా కానీ నెంబర్-2 స్థానంలోని దేవేందర్ గౌడ్ పార్టీని వదిలి ముందుకు వస్తాడు?

అయితే తెలంగాణ ఉద్యమంపై నవ తెలంగాణ ప్రజా పార్టీ (ఎన్.టి.పి.పి.) ప్రభావం ఎలా వుంటుంది అనుకున్నప్పుడు టి.ఆర్.ఎస్.కూ ఎన్.టి.పి.పి.కీ ఏ తేడా వుండదని కచ్చితంగా చెప్పుకోవచ్చు. చంద్రశేఖర్ కేవలం లాబీయింగ్ మీదనే ఆధారపడ్డాడు. కానీ దేవేందర్ గౌడ్ ఉద్యమాల ద్వారానే తెలంగాణ వస్తుందని ప్రకటించాడు. ఈ తేడా రూపానికి సంబంధించిందే కానీ సారానికి సంబంధించింది కాదు. అక్టోబర్ 2న ఎన్.టి.పి.పి. చేసిన సత్యాగ్రహాలు చూస్తే అర్థమవుతుంది అది చేపట్టదల్చుకున్న ఉద్యమ స్థాయి ఏంటనేది. దీనర్థం దేవేందర్ గౌడ్ ఇతర ఉద్యమ రూపాలను చేపట్టడని కాదు. బాబ్లీ, చేవెళ్ల ఉద్యమాల అనుభవం ఆయనకుంది. అంతేకాదు తెలంగాణాలో వివిధ సెక్షన్లను కలుపుకుపోయే చొరవను టి.ఆర్.ఎస్. కంటే ఎన్.టి.పి.పి. ఎక్కువగా చేస్తోంది. అయితే మౌలికంగా టి.ఆర్.ఎస్., ఎన్.టి.పి.పి. కోరుకుంటున్నది భౌగోళిక తెలంగాణానే, అది కూడా ఎన్నికల ద్వారా, శాంతియుత 'ఉద్యమాల' ద్వారా, లాబీయింగ్ ద్వారా మాత్రమే.

నిజానికి తెలంగాణ ఉద్యమ కారుడిగా దేవేందర్ గౌడ్ ముందుకొస్తున్నప్పుడు ఆయన తెలంగాణ సమస్యల పట్ల తన వైఖరిని

*(మిగితాది 27వ పేజీలో...)*

# గుజ్జర్ పోరాటకారులపై రాజస్థాన్ భూస్వామ్య రాణి వసుంధర రాజె నాయకత్వంలోని బి.జె.పి. ప్రభుత్వ అమానుషదాడులను, క్రూరమైన కాల్పులను ఖండించండి!

# గుజ్జర్ ప్రజల న్యాయమైన, ప్రజాస్వామిక డిమాండుకు పూర్తి మద్దతునందించండి!!

ఫాసిస్టు వసుంధర రాజె నాయకత్వంలోని బి.జె.పి. ప్రభుత్వం రాజస్థాన్‌కు చెందిన దౌసా జిల్లాలోని సికంద్రా, భరత్‌పూర్ జిల్లాలోని కర్వాడి ఇంకా ఇతర చోట్ల గుజ్జర్ ప్రజలపై జరిపిన మారణకాండ బ్రిటీష్ వలసపాలనను తలపిస్తున్నది. ఈ మారణకాండలో 400 మంది చనిపోగా, అనేక మంది గాయపడ్డారు. మరో జలియన్‌వాలాబాగ్ మారణకాండను జరిపించి, వసుంధరా రాజె రాజస్థాన్ ఆడ డయ్యర్‌గా పేరు మోసింది. ఈ రాజస్థాన్ మహారాణి అమాయక గుజ్జర్లపై ఇంతటి మారణకాండ జరపటమేకాదు, వాళ్ల మిలిటెంట్ పోరాటాన్ని కొనసాగిస్తే మరింత మందిని చంపుతామని కూడా భయపెట్టింది. ఇది చాలదన్నట్లు ఈ హంతకి, గుజ్జర్ల నాయకుడు రిటైర్డ్ కల్నల్ కిషోరి సింగ్ భైంస్లా మీద హత్య కేసు బనాయించింది. అమాయక ప్రజలపై జరిపిన పదులకొద్ది హత్యలకు వసుంధర రాజె, సంబంధిత పోలీసు అధికారులే బాధ్యులు. పోలీసులు, పారా మిలిటరీ బలగాలు పాల్పడిన ఈ హత్యలపై న్యాయ విచారణ జరిపించి, మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, గుజ్జర్లను షెడ్యూల్డ్ తెగలలో చేర్చాలనే వారి న్యాయమైన డిమాండును వెంటనే పరిష్కరించాలని సి.పి.ఐ.(మావోయిస్టు) కేంద్ర కమిటీ డిమాండు చేస్తోంది. గుజ్జర్ల న్యాయమైన డిమాండ్లకు పూర్తి మద్దతు తెలుపుతూ,యావత్తు పార్టీ క్యాడర్, ప్రజలూ పెద్ద ఎత్తున కదిలి కొనసాగుతున్న గుజ్జర్ల ఆందోళనలో క్రియాశీలకంగా పాల్గొనాలని సి.పి.ఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ పిలుపునిస్తోంది. ఫాసిస్టు బి.జె.పి. ప్రభుత్వ క్రూరమైన దాడికి వ్యతిరేకంగా పోరాడే గుజ్జర్ ప్రజలు సమైక్యంగా నిలబడి, అత్యంత దృఢ నిశ్చయాన్ని, ధైర్య సాహసాలను ప్రదర్శించినందుకు పార్టీ విప్లవాభినందనలు తెలియజేస్తోంది. వారి పోరాటాన్ని ఎత్తిపడుతోంది.

ఆందోళనాకారులను అణచడానికి పారా మిలిటరీ, భారత సైనిక బలగాలను దింపటం, గుజ్జర్ల గ్రామాలకు ఆహారం, నిత్యావసరాల సరఫరాలను అడ్డుకోవటం అనేవి ఏ పౌర సమాజం కూడా అనుమతించని అనాగరిక, ఆటవిక చర్యలు. వసుంధర రాజె లాంటి భూస్వామ్య పాలకులు, బి.జె.పి. లాంటి దళారీ-భూస్వామ్య పార్టీలు మాత్రమే ప్రజలపై ఇటువంటి అనాగరిక చర్యలకు పాల్పడుతాయి. బి.జె.పి. ప్రభుత్వ దౌర్జన్య, హింసాయుత ఎత్తుగడలను ఖండించడం, ఆందోళన చేస్తున్న గుజ్జర్లకు వెంటనే ఆహార సరఫరాలను పునరుద్ధరించాలని, రాష్ట్రం నుండి సైన్యం, పారా మిలిటరీ బలగాలను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేయడం, గుజ్జర్ల పోరాటానికి మద్దతిచ్చేందుకు ముందుకు రావటం దేశంలోని ప్రజాస్వామిక శక్తులా, ప్రజలందరి బాధ్యత.

బి.జె.పి. ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు ముందు గుజ్జర్లకు ఎస్.టి హోదా కల్పిస్తానని వాగ్దానం చేసి, అధికారంలోకి రాగానే వాగ్దానం మరచి మొండి చేయి చూపిస్తూ, రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నది. తమ సంకుచిత విచ్ఛిన్నవాద స్వార్థ ప్రయోజనాల కొరకు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బి.జె.పి., ఇతర అన్ని పార్టీల అసహ్యకరమైన ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలి.

ఆజాద్,

పత్రికా ప్రతినిధి,

కేంద్ర కమిటీ,

27 మే, 2008.　　　సి.పి.ఐ (మావోయిస్టు).

# షేర్ మార్కెట్ సంక్షోభం

భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత దయనీయమైన పరిస్థితిలో వుంది. షేర్ మార్కెట్ నుండి క్రికెట్ రంగం వరకు, రియల్ ఎస్టేట్ వ్యాపారం నుండి మానవ వనరుల రంగం వరకు, సంపత్తికి సంబంధించిన ప్రతి ఒక్కటి సట్టా వ్యాపార పట్టులో బిగించబడింది. విలువ నిర్ణయించడం లేదా ఎక్కువ విలువలు వేసి చూపించడం ఒక విధానంగా మారింది. తక్కువ సమయంలో ఎక్కువ పైసలు సంపాదించే విధానంగా, విత్త మార్కెట్లను గెంతుల రూపంలో ముందుకు వురికించే విధంగానూ, మొత్తం మధ్యతరగతి వర్గాన్ని ఆకర్షించే విధంగా ఒక ఆటగా మారింది. కళ్లు మూసుకోని గుడ్డిగా దానిలో దూకే విధంగా ప్రజలను తయారు చేశారు. ఫ్యూచర్ గ్రూపు - రిటైల్ వ్యాపారంలో పెద్ద కంపెనీకి అధినేత కిషోర్ బియానీ ఈవిధంగా అన్నాడు "మేము నిస్సందేహంగా ఎక్కువ విలువలను చూపించే విధానంలో నడుస్తున్నాము. ఇపుడు మన దేశం భ్రమలను వెదజల్లే భూమిగా మారింది''. (24.02.08 ఎకనామిక్ టైమ్స్ పత్రిక)

అంతర్జాతీయ ఆర్థిక ప్రభంజనం తోక ముడుస్తున్న స్థితిలో భారత షేర్ మార్కెట్ దిగజారుడు మొదలైంది. 2008, జనవరి 21 నుండి ఇతర ఆసియా, యూరోప్ మార్కెట్లతోపాటు భారత షేర్ మార్కెట్ కూడా కూలటం మొదలైంది. కళ్లు తిరిగే లాభాలను సంపాదించిన తర్వాత ఒక్క రోజులో భారత స్టాక్ మార్కెట్ 5 గంటల వ్యవధిలో 2 వేల పాయింట్లు పడిపోయింది.

మార్చి 14న టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక ఈ విధంగా రాసింది.

స్టాక్ మార్కెట్ జనవరి 8వ తేదీన పైకి లేచింది. రికార్డు స్థాయిలో 20 వేల 873 పాయింట్లకు చేరింది, 2008, మార్చి 13న 15 వేల 357 పాయింట్లకు పడిపోయింది. 5 వేల 600 పాయింట్లకు తగ్గింది. 26 శాతం తగ్గింది. మదుపరులు 23 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇది ఎప్పుడు ఆగుతుందో చెప్పలేని పరిస్థితిలో మార్కెట్ శక్తులు వున్నాయి. బ్యాంకుల్లో డబ్బు దాచి పెట్టుకుని వడ్డీల మీద ఆదాయాలు పొందే మధ్యతరగతి వర్గం బ్యాంకుల్లో డబ్బునంతా షేర్ల వ్యాపారంలో పెట్టారు. వీరే ముఖ్యంగా ఈ సందర్భంగా నష్టపోయారు. బొంబాయి స్టాక్ ఎక్ఛేంజి జనవరి 21న 408 పాయింట్లు, జనవరి 22న 875 పాయింట్లు, ఫిబ్రవరి 11న 834 పాయింట్లు, మార్చి 13న 771 పాయింట్లు పడిపోయింది. ఇంకా కూలిపోయే స్థితిలోనే వుంది.

జనవరి 2008 నుండి 2008, మార్చి 13 వరకు సెన్సెక్స్ 4 వేల 930 పాయింట్లు నష్టపోయింది. 2008 జనవరి 10న ఇండెక్సు రికార్డు స్థాయిలో 21 వేల 206 పాయింట్లకు చేరింది. 2008, మార్చి 13న ఆరు నెలల కాలంలో అతి తక్కువ 15 వేల 357 పాయింట్లు నమోదయింది. 2008 మార్చి 13 నాటికి మదుపుదారులు మొత్తం 500 బిలియన్ డాలర్లకు మించి నష్టపోయారు. ఇక భవిష్యత్ కూడా అంధకారమే.

రెండు నెలల తర్వాత సెన్సెక్సు దిగజారుడునే సూచిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థ 2007 ఆగస్టు నాటికి సబ్ ప్రైమ్ సంక్షోభాన్ని చవిచూడడం వలన తీవ్ర సంక్షోభంలో పడిపోయింది. అమెరికా కేంద్ర బ్యాంకు పెద్ద ఎత్తున ఆర్థిక ఉత్ప్రేరకాలు ఇచ్చినప్పటికీ దిగజారుడును ఆపలేకపోయింది. సట్టా మార్కెట్, పెట్టుబడిదారీ విధానానికి కీలకంగా వున్నది. ఇది ఏనుగులాగా పెరిగినప్పటికీ షేర్ మార్కెట్ బుడగ పగిలిపోయింది. అది దాని ప్రాముఖ్యతను కోల్పోయింది. పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛా వ్యాపార దశలో వున్నప్పుడు సట్టా వ్యాపార మార్కెట్ పాత్ర తక్కువగా వుండేది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు ప్రారంభం అయినాక, ఆర్థిక వ్యవస్థ మీద సట్టా వ్యాపార మార్కెట్ పట్టు పెరిగింది. పశ్చిమ యూరోపు దేశాల ఆర్థిక వ్యవస్థలను, అమెరికా ఆర్థిక వ్యవస్థలలోని దిగజారుడును అరికట్టేందుకు ఈ ప్రపంచీకరణ విధానాలను ప్రారంభించారు.

1970ల కాలంలో అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు వ్యాపారం, దీర్ఘకాలిక మదుపులకు సంబంధించి - నిజ ఆర్థిక వ్యవస్థకు (ఉత్పాదక రంగం) సంబంధించినవి 90 శాతం వరకు, సట్టా వ్యాపార లావాదేవీలు 10 శాతం వరకు వుండేవి. 1990 నాటికి ఈ శాతాలు తిరగబడినాయి. 1995 నాటికి 95 శాతం వరకు సట్టా వ్యాపార లావాదేవీలు ఆక్రమించాయి. దానిలో 80 శాతం వరకు ఒక వారంలోనే రావడం, పోవడం లాంటివి మొదలయ్యాయి. (నోమ్‌చామ్‌స్కీ, మధ్యమ్ బుక్స్ లాభాల మీద ఢిల్లీ, పిపి-23, 24).

### ఆర్థిక విస్ఫోటనం ఎందుకు జరుగుతోంది?

గత 20 సంవత్సరాల కాలంలో ప్రపంచ వ్యాపితంగా స్టాక్ మార్కెట్ ఆర్థిక కార్యకలాపాలను మార్క్సిస్టు దృష్టికోణంలో పరిశీలించాలి.

పెట్టుబడిదారీ విధానంలో సంక్షోభం వచ్చినపుడు కొనుగోలుదారుల మార్కెట్టు కుదించుకపోతుంది. ఇదే సంక్షోభానికి

మొదలవుతుంది. అధికోత్పత్తిని తగ్గించుకునేందుకు ఉత్పాదకతను తగ్గించుకుంటారు.

వస్తువులను తక్కువ వుత్పత్తి చేయటం మొదలుపెడతారు. అదే సమయంలో లాభాలను సంపాదించేందుకు ధరల తగ్గింపు కూడా ఒక పద్ధతిగా ముందుకు వస్తుంది. ఈ నిరాశాజనకమైన పరిస్థితిలో ఉత్పాదక రంగంలో పెట్టుబడులను పెట్టడం తగ్గించుకుంటారు. పెట్టుబడిదారులు ఏ వస్తువులను వుత్పత్తి చేసినా వాటిని మార్కెట్‌లో అమ్ముకోవలసినదే. సరుకులను కొనేవారు ప్రజలే. తమవద్ద పోగుబడిన పెట్టుబడిని (డబ్బు) వేరే ఇతర రంగాలలో మదుపులు పెట్టడం కోసం అన్వేషిస్తారు. 1970లలో సంభవించిన వియత్నాం యుద్ధం, ఆయిల్ సంక్షోభాల కారణంగా ఏర్పడిన పరిస్థితిలో ద్రవ్య పెట్టుబడిని విస్తరించే ప్రయత్నాల్లో భాగంగా, త్వరగా లాభాలు సంపాదించాలనే కోరికతో పెట్టుబడిదారులు ప్రయత్నాలు ప్రారంభించారు. డబ్బును సరఫరా చేసే ఆర్థిక సంస్థలు ఈ కాలంలో ప్రముఖ పాత్రను వహించాయి. డెరివేటివ్స్, హెడ్జిఫండ్స్, ఆప్షన్స్, ఫ్యూచర్స్, మ్యూచ్‌వల్ ఫండ్స్ మొదలగు పేర్లతో మార్కెట్‌లోకి పెట్టుబడిని విడుదల చేశాయి.

ఇక ప్రపంచ స్టాక్ మార్కెట్లలో సట్టా వ్యాపారం ద్వారా గాలి బుడగలు తయారవ్వటం మొదలయింది. జూదాల గృహం లాంటి స్టాక్ మార్కెట్‌లో, కంప్యూటర్ టెక్నాలజీ వలన సట్టా వ్యాపారాలలో ఈ బూమ్‌లు ప్రారంభమయ్యాయి. ఇవి వుత్పాదక రంగంతోనూ, సర్వీసు రంగంతోనూ ఎటువంటి సంబంధం లేనివి. 1970ల నాటికి ఆరు పెట్టుబడిదారీ దేశాలు ఉత్పాదక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడుల వుపసంహరణలు చేసి సట్టా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టినా వీటి సంక్షోభం పెరుగుతూనే వచ్చింది. ఈ దేశాల సరాసరి ఉత్పాదక పెరుగుదల రేట్లు ఈ విధంగా వున్నాయి.

అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, జపానుల వుత్పాదక పెరుగుదల రేటు 7 శాతం నుండి 2 శాతం పడిపోయాయి. ఈవిధమైన పెట్టుబడిదారుల ఉపసంహరణలు మూడవ ప్రపంచ దేశాలలో సామ్రాజ్యవాద పెట్టుబడులు చొరబడటానికి దారి తీసింది. 1990ల నాటికి పెట్టుబడులు మరింత ఉపసంహరించబడి పరిస్థితి మరింత విషమించింది. 1991 నాటికి సోవియట్ యూనియన్ కూలిపోవటంతో అమెరికాకు ప్రధాన పోటీదారు పాత్ర వైదొలగిపోయి, ప్రపంచ రాజకీయాలలో అమెరికా ఏకఛత్రాధిపత్య ప్రపంచీకరణ విధానాలను ప్రారంభించింది. మూడవ ప్రపంచ దేశాలపై ఆర్థిక దాడి మరింత తీవ్రతరమైంది.

ఈ దేశాలు (మూడవ ప్రపంచ) కోలుకోలేని రుణ బంధంలో చిక్కుకున్నాయి. అమెరికా, యూరోప్, జపాన్‌లకు ఈ దేశాలు మొత్తం ఇవ్వవలసిన బాకీ ఆకాశపు అంచులు తాకుతూ 785 బిలియన్ డాలర్లకు పెరిగింది.

మొత్తం మీద ఉత్పాదక రంగం మరింత కుదించుకపోయింది. ప్రపంచ స్థాయిలో వచ్చిన ఈ సమస్యలు పెట్టుబడిదారీ విధాన వునికికి ప్రమాదంగా మారాయి. మూడవ ప్రపంచ దేశాలకు తమ పెట్టుబడులు తరలించాయి. మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు అంతకుముందు కొన్ని రక్షణ విధానాలు అవలంభించేవి. టారిఫ్‌లో ప్రభుత్వ జోక్యాలు, ప్రభుత్వ రంగంలో కొన్ని రంగాలు వుండేవి. ప్రపంచీకరణ విధానాలలో భాగంగా మూడవ ప్రపంచ దేశాలలో సామ్రాజ్యవాద పెట్టుబడి తేలికగా చొరబడేందుకు వీలుగా ఈ రక్షణ విధానాలను తొలగించి సామ్రాజ్యవాద పెట్టుబడి దాడికి మార్గం సుగమం చేశారు. ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధిల నుండి అప్పులు, నిర్మాణాత్మక సర్దుబాట్లు లాంటి పేర్లతో మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల మార్పులు మొదలయినవి చోటుచేసుకున్నాయి. కాబట్టి 1980ల నుండి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రపంచీకరణ విధానాలు, నయా వుదారవాద విధానాల వెలుగులో స్టాక్ మార్కెట్ల సంక్షోభాలను అర్థం చేసుకోవలసి వుంటుంది. భారత స్టాక్ మార్కెట్ కూడా చాలా పెద్దది. ప్రపంచీకరణ విధానాలలో భాగంగా సామ్రాజ్యవాద సోమరిపోతు పెట్టుబడి (పరాన్నజీవి) భారత స్టాక్ మార్కెట్‌లో చొరబడింది.

ప్రభుత్వం క్రమంగా సంక్షేమ రంగంలో పెట్టుబడులు వుపసంహరించింది. సామ్రాజ్యవాద దేశాల అవసరాలకనుగుణంగా మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు మార్పు చెందాయి. కూలిపోతున్న ఆర్థిక వ్యవస్థలకు చివరిగా కొంత అప్పులిచ్చి దాని దివాళాను ప్రకటించే సాధనంగా రాజ్యం మారింది.

యూరోప్, భారత దేశాలలో పెద్ద ఎత్తున స్టాక్ మార్కెట్ల పాత్ర పెరుగుదలతో మదుపులు పెట్టేందుకు నూతన మార్గాలు రంగంలోకి వచ్చాయి. ఈ విధమైన స్థితి ప్రపంచ పెట్టుబడిదారీ విధానపు స్తబ్దతను సూచిస్తోంది. చాలా సందర్భాలలో ఆర్థిక వ్యవస్థలలోని వుత్పాదక రంగానికి, స్టాక్ మార్కెట్లకు సంబంధాలు లేకుండా పోయాయి. నిజమైన మదుపులు తగ్గిపోయాయి. కొంత పెట్టుబడి టి.విలు, కార్లు, ఫ్రిజ్‌లు మొదలైన వాటిలో, నిత్యావసర వస్తువుల తయారీ మీద పెడుతున్నారు.

ఈ మధ్య కాలంలో మదుపులు కొన్ని వుత్పాదక రంగాలలో పెడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం, సిమెంటు, స్టీలు రంగాలలో పెట్టుబడులు పెడుతున్నారు. పెట్టుబడిదారీ విధానానికి ఆధారాలైన తయారీ రంగాలను వదిలివేశారు. అమెరికా సట్టా

వ్యాపార పెట్టుబడి భయంకరంగా పెరిగిపోయింది. పెట్టుబడి నిర్మాణాల్నే మార్చివేసింది. 1948లో 2-1/3 వంతులో పెట్టుబడి తయారీ రంగంలో వుండేది. 1988 నాటికి అది 14 శాతం పడిపోయింది. ఈనాడు అది మరింత విజృంభించింది. ఫైనాన్సు (ద్రవ్య) విస్ఫోటనం జరిగి స్టాక్ మార్కెట్ పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయింది. రియల్ ఎస్టేట్, ఇన్సూరెన్సు, ఫైనాన్సు రంగాలలో ఈనాడు ఈ పెట్టుబడి ప్రవేశించింది. పశ్చిమ యూరోప్ దేశాలలోనూ, ఇండియా, చైనా లాంటి దేశాలలో కూడా ఇదే పరిస్థితి. స్టాక్ మార్కెట్టు బూమ్‌లు పైకి ఉత్సాహాన్నిచ్చినా వాస్తవంలో ఇది మరింత కుదుపులతోనూ, ఉద్యోగులను వీధులలోకి నెడుతుంది. మిలియన్ల సంఖ్యలో ప్రజలను దరిద్రులను చేస్తుంది. భౌతిక, సాంస్కృతిక కాలుష్యాన్ని పెంచి, మూడవ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను పీల్చి పిప్పిచేసి, ధ్వంసం చేస్తుంది.

నయా వుదారవాద సిద్ధాంతకారులు చెప్పే స్టాక్ మార్కెట్ బూమ్‌లు, సాంప్రదాయక పెట్టుబడిదారీ సిద్ధాంతాలైన ఆడంస్మిత్, రికార్డో, కీన్సుల సిద్ధాంతాలను కూడా పక్కన బెట్టింది.

## సంక్షోభం నుండి బయటపడేందుకు అమెరికా అనుసరించిన ప్రమాదకరమైన మార్గం

1929 అమెరికా ఆర్థిక వ్యవస్థ మహా సంక్షోభంలో చిక్కుకున్నప్పుడు స్టాక్ మార్కెట్ కూడా కూలిపోయింది. కానీ ఆనాడు స్టాక్ మార్కెట్లు నిర్ణయాత్మక పాత్ర నిర్వహించలేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయుధ రంగంలో నిధులను మదుపులు పెట్టి సంక్షోభం నుండి బయటపడాలని చూసింది. 2008లో బుష్ ప్రభుత్వం కూడా ఆరోగ్య రంగం, సంక్షేమం మీద పెట్టుబడుల కోత విధించి 315 బిలియన్ డాలర్లు మిలిటరీ రంగంలో మదుపులు పెట్టాలని నిర్ణయించింది. అమెరికాలో ఏర్పడిన సబ్‌ప్రైమ్ సంక్షోభం, ముడిచమురు ధరలు బ్యారల్‌కు 100 డాలర్లకు పైగా పెరిగి, ఇతర కరెన్సీలలో డాలర్ విలువ పడిపోయి, అమెరికన్ స్టాక్ మార్కెట్ ప్రమాద ఘంటికలు మోగిస్తున్న నేటి సమయంలో బుష్ ప్రభుత్వం సంక్షోభం నుండి బయటపడేందుకు ప్రమాదకరమైన మార్గాలను చూస్తుంది. భారత స్టాక్ మార్కెట్లు కూడా ముఖ్యంగా అమెరికా మార్కెట్లతో ముడివేయబడి వున్నాయి. భారత్ స్టాక్ మార్కెట్ అమెరికాలోని సంక్షోభం, సబ్‌ప్రైమ్ సంక్షోభం ప్రభావానికి గురయింది.

అమెరికా ఫెడరల్ బ్యాంకు అనేకసార్లు వడ్డీరేట్లను తగ్గించింది. కానీ ఏమీ ఫలితం లభించలేదు. అమ్మకం కాని ఇళ్లు పోగుబడిన దాని ఫలితంగా వచ్చిన సంక్షోభం, వడ్డీ రేట్లు తగ్గించినంత మాత్రాన ఫలితం వుండదు. గత కొన్ని సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్ల విస్ఫోటనాలు, హౌసింగ్ బూమ్‌లు సంక్షోభం నుండి కాపాడేవిగా కనిపించాయి. న్యూయార్క్ టైమ్స్ పత్రిక 2002, సెప్టెంబర్ 22 నాడే ఈ ప్రమాదం గురించి జోస్యం చెప్పింది. స్టాక్ మార్కెట్ బుడగ మరికొన్ని బుడగలను సృష్టించగలదు. గృహాల మార్కెట్టు, వినియోగదారుల మార్కెట్, వీటి నిరంతర కొనసాగింపు ఇది విస్తరించే ప్రమాదముంది. అతి తక్కువ కాలంలోనే ఈ పరిస్థితి పోగుబడి సంపత్తి (గృహాలు), వినియోగదారుల బుడగలు తప్పని సరిగా సంక్షోభానికి దారి తీస్తాయి. ఆనాటి జోస్యం ఈ రోజు నిజమైంది. అమెరికాలో ఐ.టి బుడగ, స్టాక్ మార్కెట్ బుడగలు, 1995 నుండి సంవత్సరానికి 23.6 శాతం చొప్పున పెరుగుతూ వస్తుంది. భవిష్యత్‌లో కూడా పెరిగే అవకాశం వుంది. ఐ.టి బుడగలు పగిలిపోయిన తర్వాత స్టాక్ మార్కెట్ 2000లో ఒక కుదుపుకు గురి అయింది. వాస్తవ వ్యాపారంలో అంతగా లాభసాటి కానందు వలన అది నేటి స్టాక్ మార్కెట్ సంక్షోభానికి దారితీసింది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ యుద్ధాలు, దూసుకుపోతున్న ఆయిల్ ధరలు అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బలు తీస్తున్నాయి.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన పగుళ్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కేంద్రమైన అమెరికాలో వున్నాయి. దాని వలన భారత స్టాక్ మార్కెట్ కూడా కునారిల్లుతున్నది. జనవరి నుండి అమెరికా డౌజోన్సు 5.7 శాతం పడిపోయింది, సెన్సెక్సు 25 శాతం ఇప్పటికే పడిపోయింది. జపాన్ నిక్కి 14 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ మిగతా వాటికంటే ఎక్కువ కోతకు గురైంది. 53 మంది భారత మిలియనీర్లు ఒక్కొక్కరు 340 కోట్ల రూపాయలు పోగువేసుకున్నారు. ఇది భారత జాతీయాదాయంలో 31 శాతం వుంది. అమెరికాలో 469 మంది అమెరికన్ మిలియనీర్లు అమెరికా జాతీయాదాయంలో 11 శాతంను కలిగి వున్నారు. ఒక ట్రిలియన్ డాలర్లకు పెరిగిన భారత ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకు అమెరికా ఆర్థిక వ్యవస్థ మీద ఆధారపడుతుంది. సట్టా ఆధారిత అభివృద్ధి అవటం వలన అమెరికా మీద చాలా ఎక్కువ ఆధారపడుతుంది.

పెద్ద అమెరికన్ పెట్టుబడిదారుడు వారెన్ బఫెట్, సబ్ ప్రైమ్ సంక్షోభపు నష్టం 600 బిలియన్ డాలర్లు వుంటుందని అంచనా వేశాడు. సమాజంలోని తక్కువ ఆదాయ వర్గాలు ఈ సంక్షోభంలో నష్టపోయాయి. నిరుద్యోగం ప్రమాదకర స్థాయిని చేరుకున్నది. ఈ పరిస్థితిలో పెట్టుబడిదారీ విధానం ఈ సమస్యల నుండి ఎలా బయట పడాలి? సబ్ ప్రైమ్ సంక్షోభంలో మార్కెట్ శక్తులు పాత వారిని తొలగించారు. ఈ సంక్షోభంలో రిటైల్ సబ్ ప్రైమ్ వ్యాపారులేకాక, దురాశగల యూరోపు బ్యాంకులు, హెడ్జ్ ఫండ్లు నష్టపోయాయి. పశ్చిమ ఆసియాలోనూ, ఆసియాలోనూ ఇదే పరిస్థితి.

వీరు వారి క్లయింట్లకు సంబంధించిన సి.డి.ఒ.లను తాకట్టుపెట్టారు. నమ్మకమైన ఏజంట్లకు కొన్ని సంస్థలు కితాబు ఇచ్చాయి. అమెరికాలోని ఫైనాన్సు సంస్థలు హామీ ఇచ్చిన మీదట భారత్‌లోని ఐ.సి.ఐ.సి.ఐ. బ్యాంకు 200 మిలియన్ డాలర్లకు పైగా మదుపులు పెట్టింది. ఈ విధంగా అమెరికాయేతర సంస్థలు ఈ సంక్షోభంలో పెద్ద నష్టాలను చవిచూశాయి. అమెరికా గృహ రంగం స్పెక్యులేషన్ వలన ఇది జరిగింది.

ఈ సంక్షోభంలో అమెరికా ఫెడరల్ బ్యాంకు తీసుకున్న చర్యలు విఫలమైన పరిస్థితిలో కొన్ని తప్పుడు పద్ధతులు అనుసరించారు. అప్పు చేసినవారికి దీనిలో క్రెడిట్ కార్డులు జారీ చేశారు. ప్రజల నుండి పైసలను సమీకరించేందుకు క్రెడిట్ కార్డులు విడుదల చేశారు. 2007లో ఇది 41 శాతంకు పెరిగింది. 2006లో మంచి కస్టమర్లకు అప్పులు ఇవ్వటం తగ్గిపోయింది. క్రెడిట్ కార్డు మీద 250 నుండి 72 డాలర్ల వరకు మాత్రమే లభిస్తాయి. మిగతావి వివిధ వాటిమీద చార్జీల రూపంలో మినహాయించబడతాయి. తప్పుడు అప్పు మంచి వ్యాపారం అని అమెరికాలో వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ సంక్షోభానికి కారణాలు విశ్లేషించే వారిలో చాలా మంది అసలు సంక్షోభానికి కారణాలను విశ్లేషించకుండా మార్కెట్ల పాత్ర, సేవింగ్స్, మదుపుల మీద మార్కెట్లు నిర్వహించే పాత్ర మీద పెద్ద విశ్లేషణలు చేశారు.

1929 స్టాక్ మార్కెట్ కుదుపులోనూ, 1930ల నాటి మహా సంక్షోభంలోనూ, స్థూల ఆర్థిక విశ్లేషణలో స్టాక్ మార్కెట్ పాత్రను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. 1970ల నాటి స్టాక్ మార్కెట్ కుదుపు, ఆర్థిక ప్రతిష్టంభనల విషయంలోనూ సట్టా వ్యాపార విషయం మీద ప్రశ్నలు ఉదయించాయి.

అమెరికా ఫెడరల్ బ్యాంకు మాజీ అధ్యక్షుడైన అలాన్ గ్రీన్‌స్పాన్ "నూతన ప్రపంచంలో అల్లకల్లోలాల యుగం" అనే తన పుస్తకంలో గత 20 సంవత్సరాల కాలంలో స్టాక్ మార్కెట్ కుదుపుకు గురైన ప్రతి సందర్భంలోనూ, ఆయా దేశాల కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తూ పోయామనీ. దాని ఫలితంగా మరిన్ని సట్టా గాలి బుడగలు తయారయ్యాయని రాశాడు. అమెరికా ఆర్థిక విధానాల వలన సట్టా వ్యాపారంలో కుదుపులు ఏర్పడి నష్టాలకు దారి తీసింది. పెట్టుబడిదారీ విధానాన్ని రక్షించాలనుకుని దానికి విరుద్ధమైన పాషాణంను ఇచ్చి దాన్ని కాపాడకపోగా, దాని మరణానికి దారి సుగమం చేస్తున్నారు.

మార్చి 18 నాటి బిజినెస్ స్టాండర్డు పత్రిక స్టాక్ మార్కెట్ల గురించి మరికొన్ని విషాదకరమైన వార్తలను తెలియజేసింది. 2007 ఆగస్టు నుండి రెండవసారి అతి తక్కువ స్థాయికి పడిపోయింది. అమెరికాలోని బియర్‌స్టెర్స్ సబ్ ప్రైమ్ నష్టాలకు గురియైన తర్వాత, జె.పి. మోర్గన్ కంపెనీ తన అత్యవసరమైన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుకూలంగా అమెరికా ఫెడరల్ రిజర్వు బ్యాంకు డిస్కౌంట్ రేట్లను తగ్గించింది. దాని తర్వాత ఆసియా దేశాలలోని స్టాక్ మార్కెట్లు కుదుపులకు గురి అయ్యాయి. ఈ కుదుపులతో భారత మార్కెట్లు 25 లక్షల కోట్ల రూపాయల వరకు నష్టపోయాయి. మార్కెట్ పెట్టుబడి 3 లక్షల 25 వేల 426 కోట్లు నష్టపోయింది. అమెరికాకు చెందిన బియర్ స్టెర్సుకు చెందిన 14 వందల కోట్ల షేర్లను అమ్మివేశారు. అది భారత మార్కెట్ల మీద ప్రతికూల ప్రభావం చూపింది.

## కాపిటల్ వస్తువుల తయారీలో తరుగుదల

గత 20 సంవత్సరాల నుండి భారత్, ఇతర దేశాలు ఒక్కసారిగా తమ పెట్టుబడులను పెద్ద ఎత్తున స్టాక్ మార్కెట్‌లో ఎందుకు పెడుతున్నాయి. ప్రతి వార్తా పత్రిక, టి.వి, రేడియో పెద్ద ఎత్తున షేర్ మార్కెట్ల గురించి ప్రచారం మొదలుపెట్టాయి. అతి తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు సంపాదించాలంటే ప్రజలు తమవద్ద వున్న డబ్బును షేర్ మార్కెట్టులో పెట్టుబడులు పెట్టాలని పెద్ద ఎత్తున ప్రచారం మొదలైంది. షేర్ మార్కెట్ పత్రికలు కొన్ని కంపెనీల షేర్ల గురించి, ఏ షేర్లలో పెట్టుబడులు పెట్టాలో ఊదరగొట్టడం మొదలైంది. భారత ప్రభుత్వం తన పెట్టుబడులు షేర్ల మార్కెట్లలో పెట్టి దేశ 'అభివృద్ధి'ని పెంచాలని చూసింది. ప్రముఖమైన దేశాల సరసన భారత్ చేరిందని ప్రచారం. ఈ 12 దేశాల ఆర్థిక వ్యవస్థలు ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వీటిలో షేర్ మార్కెట్టు పెట్టుబడులు ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది.

2007-08లో కేంద్ర ప్రభుత్వ గణాంకాల సంస్థ వినియోగ వస్తువుల రంగం మిగతా రంగాల కంటే అభివృద్ధిలో వెనకబడిందని అంచనా వేసింది. పారిశ్రామిక ఉత్పాదకాల సూచి భారీ వస్తువుల తయారీ రంగంలోని క్షీణతను తెలిపింది. ఆ రంగంలో ఎంత పెట్టుబడులు అవసరమో ఆ శాతంలో ఆ రంగానికి పెట్టుబడులు సమకూరలేదు. భారీ వస్తువుల తయారీ రంగం అభివృద్ధి 2.1 శాతంకు పడిపోయింది. మిగతా రంగాల గురించి కూడా పారిశ్రామిక ఉత్పాదకతా సూచి తెలిపింది. 2007లో మైనింగు రంగంలో 7.7 శాతం నుండి 1.8 శాతంకు పడిపోయింది, వస్తూత్పత్తి రంగంలో 12.3 శాతం నుండి 5.9 శాతంకు పడిపోయింది, విద్యుత్ వుత్పాదకతలో 8.3 శాతం నుండి 3.3 శాతం వరకు పడిపోయింది.

ముఖ్యంగా భారీ వస్తువుల తయారీ రంగం ప్రమాద ఘంటికలు మోగించింది. 2007 నవంబర్‌లో 24.5 శాతం సూచించగా 2007 డిసెంబర్ నాటికి 16.6 శాతంకు పడిపోయింది. 2008 జనవరి నాటికి అది 2.1 శాతానికి పడిపోయింది. అదే విధంగా వినియోగ వస్తువుల రంగం కూడా 2008 జనవరి నాటికి ఇదే పరిస్థితిలో వుంది. ఈ రంగంలో 3.1 శాతంగా అభివృద్ధి రేటు నమోదైంది.

## విదేశీ పెట్టుబడిదారులచే భారత్ లూటీ

భారత్ 100 కోట్ల జనాభా కలిగిన దేశంగా మారింది. దీని ఆర్థిక వ్యవస్థ ఒక ట్రిలియన్ డాలర్లుగా మారిందని పాలకవర్గాల ఊదర మొదలైంది. భారతదేశ జిడిపి మూడు ట్రిలియన్ డాలర్లకు చేరగా షేర్ మార్కెట్ పెట్టుబడులు ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంకెల ఆర్భాటాన్ని వదిలివేసి అసలు విషయాన్ని చూస్తే మన దేశంలోకి విదేశీ పెట్టుబడి పెద్ద ఎత్తున ప్రధానంగా షేర్ మార్కెట్‌లోకి, మరికొన్ని ఇతర రంగాలలోకి చొరబడింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు సబ్ అకౌంట్ల పేరు తోనూ, పి-నోట్‌ల పేరుతోనూ పెద్ద ఎత్తున ప్రవేశించారు. 2007 అక్టోబరులో ఎస్.ఇ.బి.ఐలో ఎఫ్.ఐ.ఐల సంఖ్య 1100లో నమోదైంది. ఈ సబ్ అకౌంట్లు పి-నోట్లు మార్కెట్లో కుదుపులను సృష్టిస్తాయి. వీరికి డెరివేటివ్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టుకునేందుకు ఎస్.ఇ.బి.ఐ. అనుమతిచ్చింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రహస్యంగా నిధులను అనేక రకాలుగా డెరివేటివ్స్ మార్కెట్లో పెట్టుబడులు సట్టా వ్యాపార లూటీలో ఎఫ్.ఐ.ఐలు 80 శాతం పెట్టుబడి డెరివేటివ్స్‌లో పెట్టారు.

పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడి ప్రవాహం పెరగటంతో ఆర్థిక సర్వే వంద శాతం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులకు సలహా ఇచ్చింది. నూతన గ్రామీణ బ్యాంకుల్లో పెట్టమని చెప్పిన తర్వాత, విదేశీ పెట్టుబడి ప్రధానంగా షేర్ మార్కెట్లోకి దూకింది. ఈ తలకిందుల అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా మారింది. జి.డి.పిలో 55 శాతం సర్వీసు రంగం, వ్యవసాయ రంగం, తయారీ రంగాల వాటాలు విపరీతంగా పడిపోతూ, ట్రిలియన్ డాలర్ల స్టాక్ మార్కెట్లు కుదుపులు, కూలిపోవడాలు, అదృశ్యాలు, ప్రమాదాలకు నిలయమైంది.

సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ పెద్ద ఎత్తున ద్రవ్యాన్ని పోగుచేయడం ద్వారా ఆర్థిక ప్రతిష్టంభనకు మూలకారణమైంది. ప్రస్తుత సంక్షోభంతో కొంత సమయం వరకు వ్యవస్థ బతకవచ్చునేమో కానీ, దీనిలో పుట్టిన ఈ సమస్యలు ఈ వ్యవస్థను అంత మొందించక తప్పదు. విపరీతంగా పెరుగుతున్న దారిద్ర్యం దీనికి ముద్ర.

## షేర్ మార్కెట్ సంబంధిత పదజాలము - వివరణలు

**స్టాక్ ఎక్స్ఛేంజ్:** పెద్ద పెద్ద సంస్థలు షేర్లను, షేర్ సర్టిఫికేట్లను స్టాక్ ఎక్స్ఛేంజిల ద్వారా అమ్మి పెట్టుబడిని పోగుచేసుకోవడం చేస్తుంటాయి. ప్రజల నుండి డబ్బును పోగుచేయడానికి ఈ విధంగా చేస్తారు. ఆ విధమైన కార్యకలాపాలను నిర్వహించే సంస్థలను స్టాక్ మార్కెట్లు, స్టాక్ ఎక్స్ఛేంజి లేదా సెక్యూరిటీల మార్కెట్లు అంటారు. ప్రస్తుతం భారతదేశంలో స్టాక్ బ్రోకర్ల ద్వారా ఏర్పరచబడిన 23 ప్రాంతీయ ఎక్స్‌చేంజీలున్నాయి. నాలుగు జాతీయ ఎక్స్ఛేంజీలు వున్నాయి - అవి, స్టాక్ ఎక్స్ఛేంజ్, ముంబాయిగా పేరు మారిన బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ (బి.ఎస్.ఎఫ్), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్.ఎస్.ఇ.), ఒ.టి.సి. ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఒ.టి.సి.ఇ.ఐ.) ఇంటర్ కనెక్షన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా. 1992లో పార్లమెంటు సెక్యూరిటీ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్.ఇ.బి.ఐ.)ని ఏర్పరచింది. సెక్యూరిటీల మార్కెట్‌ను అదుపు చేయడానికి దీనిని ఏర్పరచారు. స్టాక్ మార్కెట్ల ప్రభావం చాలా పెరిగిపోయి వీటిని విడదీసింది. దానినే కార్పొరేటీకరణ అని అంటారు. 1992లో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజిని ప్రభుత్వం ఏర్పరచింది. కంపెనీలు వివిధ రకాల సెక్యూరిటీలను ప్రజలకు విడుదల చేసినవాటిని ఈ స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా ద్వితీయ వర్తకం చేస్తారు. ఒకసారి ఎక్స్ఛేంజీలో కంపెనీ పేరునమోదు చేయబడిన తరువాత కొన్ని నియమాలకు కట్టుబడి వుండాలి. ఆచరణలో షేర్ మార్కెట్ కార్యకలాపాలు తప్పుడు పద్ధతుల్లో పెద్ద జూదంగా మారింది. వేలం వెర్రికి ప్రతీకగా మారింది.

**సెక్యూరిటీల మార్కెట్:** సెక్యూరిటీలను అమ్మడం, కొనడానికి ఉద్దేశించిన మార్కెట్ ఇది. విచిత్రమేమంటే దీనికి ఒక భౌతిక రూపం వుండదు. ఒక స్థానం ఒక ప్రాంతం వుండదు. ప్రజల మీద, సంస్థల మీద, వ్యవస్థల మీద వ్యాపారం చేస్తారు. సెక్యూరిటీ అనగా ప్రభుత్వ లేదా కంపెనీ యొక్క కొంత ఆస్తికి కొంత కాలం వరకు ఎవరైనా యజమానిగా వుండవచ్చు. అది ఒక షేర్ కావచ్చు, బాండ్లు, డిబెంచర్లు కావచ్చు. దీనినే ఒక పత్రం ద్వారా లేదా ఒక సర్టిఫికేట్ ద్వారా విడుదల చేస్తుంది. ఎవరైనా దానిని కొనుక్కోవచ్చు. ఆవిధంగా ప్రభుత్వానికి లేదా కంపెనీకి పెట్టుబడి సమకూరుతుంది. దీనిలో మరల కాపిటల్ మార్కెట్, మనీ మార్కెట్ అని రెండు రకాలున్నాయి. తక్కువ కాలపరిమితి కలిగిన సెక్యూరిటీలను కలిగినది - లేదా కాలపరిమితి నిర్ణయించినది - ఆ తరువాత దానిని మరలా డబ్బుగా మార్చుకోవచ్చు. దానినే మనీ మార్కెట్ అంటారు. దీర్ఘకాలిక డబ్బు ప్రమాణ పత్రం. షేర్లు, బాండ్లు, డిబెంచర్లు మొదలగునవి కాపిటల్ మార్కెట్ కిందికి వస్తాయి.

**ప్రయిమరీ మార్కెట్:** కంపెనీలు తమ షేర్లను పబ్లిక్ ఇష్యూల ద్వారా ప్రజలు కొనుక్కునేందుకు వీలుగా మార్కెట్‌లోకి మొట్టమొదట విడుదల చేస్తారు. ప్రజలు వాటిని కొంటారు. దీనిలో కంపెనీకి ప్రజల నుండి పెట్టుబడిని జమచేసుకుంటారు.

**సెకండరీ మార్కెట్:** ఒకసారి విడుదలైన షేర్లు, బాండ్లు, డిబెంచర్లను ఒకరి నుండి మరొకరికి మారకాలు చేసుకోవడం. ఇది స్టాక్ బ్రోకర్ల ద్వారా జరుగుతుంది. ఇది స్టాక్ ఎక్ఛేంజ్ ద్వారా జరుగుతుంది. అమ్మకం, కొనుగోళ్లు రెండూ ఒకే నాణానికి వున్న బొమ్మ, బొరుసులాంటివి.

ఒక్కొక్క స్టాక్ బ్రోకరు తన పేరు నమోదు చేయించుకొని ఎస్.ఇ.బి.ఐకి 50 లక్షల రూపాయల డిపాజిట్టు చెల్లించాలి. అన్ని రకాల మోసపు ఎత్తుగడలు వేసేది వీరే. వీరు, బ్యాలన్స్ అధికారులు, కొన్ని సంస్థల్లో అధికారులు కలిసి ప్రజల డబ్బును, అనగా మదుపుదారుల డబ్బును కాజేస్తారు. దీనిలో మరల బుల్, బేర్ అని రెండు రకాల మదుపుదారులుంటారు. ఈ బ్రోకర్లు కూడా మదుపుదారులుగా మారతారు.

**మొదటి పబ్లిక్ ఆఫర్ (ఐ.పి.ఒ.):** మొదట మార్కెట్లోకి విడుదల చేసిన షేర్, సెక్యూరిటీ బాండ్, లేదా డిబెంచరును ఈవిధంగా పిలుస్తారు. ప్రజలు షేర్లు కొని వారి డబ్బును కంపెనీకి పంపించేందుకు వీలుగా కంపెనీ తన లావాదేవీలు చూసేందుకు ఒక బ్యాంకుకు బాధ్యతను అప్పజెప్పుతుంది. దానిని మర్చంటు బ్యాంకర్ అంటారు. మొదట షేర్లను విడుదల చేసేటపుడు వాటి అసలు విలువకన్నా ఎక్కువ విలువను చేసి కంపెనీ షేర్లను మార్కెట్లో విడుదల చేస్తుంది. వివరాల పత్రమును విడుదల చేస్తుంది. దీనిని రెడ్ హెర్రింగ్ ప్రాస్‌పెక్టస్ అంటారు.

ఈ పనులలో రికార్డులను చూసుకోవటం, రాత పనులు మొదలైన కార్యకలాపాలు చేసేందుకు కొందరిని నియమిస్తుంది. వీరిని లీడ్ మేనేజర్లు అంటారు.

**మ్యూచువల్ ఫండు:** ఎక్కువ మంది మదుపుదారులు వివిధ రకాల సెక్యూరిటీలను ఒకే పద్దు కింద జమచేస్తారు. మరల వీటి మీద వచ్చే ఆదాయం కూడా వీరికే చెందుతుంది. వీరికి వాటిమీద డివిడెండ్లు వస్తాయి. ఖర్చులు పోను మిగిలినది వాటాల ప్రకారం

## విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న అమరవీరుల చరిత్రలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక మీరు అమరవీరుల చరిత్రలు రాసేటప్పుడు కింది అంశాలు దృష్టిలో పెట్టుకోగలరు.

అమరుల సొంత పేరు, పార్టీ పేరు; వయసు; జిల్లా, గ్రామం; గ్రామ, ప్రాంత రాజకీయ నేపథ్యం; కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక నేపథ్యం; చదువు, వృత్తి; పార్టీకి పరిచయమైన, రిక్రూట్ అయిన సంవత్సరం, రిక్రూట్ అయిన రంగం; ఉద్యమంలోకి రావడానికి దోహదం చేసిన నేపథ్యం; పార్టీ సభ్యత్వం పొందిన సంవత్సరం; ఏయే సంవత్సరం, ఏయే దళాల్లో, ప్రాంతంలో, బాధ్యతల్లో, స్థాయిల్లో పని చేసినది; పోరాటాలూ, ప్రతిఘటన, ఎన్‌కౌంటర్లలో నిర్వహించిన పాత్ర; రాజకీయ రంగంలో కృషి; అధ్యయనం, బోధన వంటి అంశాల్లో వున్న సామర్థ్యాలు; కళా, సాహితీ, టెక్నికల్ వంటి రంగాల్లో అభిరుచీ, కృషి; వ్యక్తిగత జీవితం, స్వభావం; అమరత్వపు తేదీ, నెల, సంవత్సరం; అమరత్వపు ఘటన వివరాలు వంటి అంశాలు వచ్చే విధంగా క్లుప్తంగా రాయగలరు.

అమరుల చరిత్రతో పాటు ఫోటో (వుంటే) తప్పక జత చేయండి. ఫోటో వెనుక పేరు రాయాలి.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

పంచుకుంటారు. దీనిలో రకాలున్నాయి. వివిధ రకాల ఆస్తులు. ఈక్విటీ ఫండ్లు, రుణఫండ్లు, మనీ మార్కెట్ ఫండ్లు, రియల్ ఎస్టేట్ ఫండ్లు మొదలైనవి.

**స్టాక్ ఇండెక్స్:** ఇది స్టాక్ మార్కెట్ కార్యకలాపాలను సూచిక ద్వారా తెలుపుతుంది. ఏదో ఒక సంవత్సరాన్ని ప్రమాణంగా తీసుకొని 100 నుండి అంకెలు మొదలు పెడతారు. దీనినే సెన్సెక్స్ అంటారు. పెద్ద కంపెనీలు, పలుకుబడి కలిగిన కంపెనీలు - వీటికి సంబంధించిన 30 స్టాకులను తీసుకొని వీటి ఆధారంగా సెన్సెక్స్‌ను అంచనా వేస్తారు. నిఫ్టీ 50 స్టాకులను తీసుకొని అంచనా వేస్తుంది. సెన్సెక్స్ 1986 జనవరి 1 నుండి అమలులోకి వచ్చింది. ఇది కూడా ఒక మాయాజాలమే. అది అమలులోకి వచ్చిన తారీఖునకు దాన్ని లెక్కగట్టిన తారీఖునకు సంబంధం లేదు.

**షేర్ మార్కెట్ ఎలా పని చేస్తుంది:** ఏదైనా కంపెనీ నూతనంగా గానీ, పాత వ్యాపారంగానీ చేయాలనే పేరుతో మార్కెట్లోకి షేర్లను విడుదల చేస్తుంది. ఇది వ్యక్తులు గానీ కంపెనీలుగాని పొందవచ్చు. వీటిలో సాధారణ షేర్లు (వీటినే ఈక్విటి అంటారు), ప్రిఫరెన్సియల్ షేర్లు అని వుంటాయి. డిబెంచర్లు కూడా వుంటాయి. డిబెంచర్ల మీద నిర్ణీత వడ్డీ రేటు వుంటుంది. ప్రిఫరెన్సియల్ షేర్ల సంఖ్య తక్కువగా వుంటుంది. కంపెనీల షేర్లను ప్రభుత్వ స్టాక్‌లను ఎక్స్ఛేంజి మార్పిడి చేస్తుంది. కంపెనీల షేర్లు ఎక్స్ఛేంజీలో నమోదు అవుతాయి. కార్పోరేటు సంస్థలు ఈక్విటీలను (షేర్లు) ఐపిఒలుగా అమ్ముతుంది. ప్రాథమిక ఇష్యూల ధరలను ఆ సంస్థలు ముందుగానే నిర్ణయించి విడుదల చేస్తాయి. ప్రాథమిక మార్కెట్టుతో ఏ ఇబ్బంది వుండదు. సెకండరీ మార్కెట్‌లో షేర్ల అమ్మకాలు కొనుగోళ్లలో షేర్ల ధరలు విపరీతంగా పెరిగిపోవడం, విపరీతంగా పడిపోవడం జరుగుతాయి. కార్పోరేట్ సంస్థల అదుపులో ఇది ప్రధానంగా వేలం వెర్రి మీద ఆధారపడి వుంటుంది.

అకస్మాత్తుగా కొన్ని కంపెనీల షేర్లకు డిమాండు పెరుగుతుంది. దాని దరిమిలా ఆ షేర్ల ధరలు పెరుగుతాయి. వీరు కావాలనే డిమాండును సృష్టిస్తారు. ఎవరి చేతిలో ఆర్థిక వ్యవస్థ మూలాలు వుంటాయో వారు ఈ డిమాండును సృష్టిస్తారు. ఉత్పాదనలో మెరుగుదల, లేదా ఆ కంపెనీ వస్తువులు మార్కెట్లో ఎక్కువ

# విజ్ఞప్తి

ప్రియమైన కామ్రేడ్స్,

'క్రాంతి'కి పంపుతున్న పోరాట/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాల నివేదికలు చాలా అసమగ్రంగా ఉంటున్నాయి. కనుక ఒక్కోసారి అవి ప్రచురణ సాధ్యం కావడం లేదు.

కనుక నివేదికలలో పోరాటం/ప్రతిఘటన/ఆందోళన/సభలూ-సమావేశాలు జరిగిన తేదీ, నెల, సంవత్సరం; జిల్లా, గ్రామాల పేర్లు; ఏ దళ ఆధ్వర్యంలో జరిగినదీ రాయాలి (దళ, ప్రాంతాల పేర్లు పొడి అక్షరాల్లో రాయవద్దు). ఈ పోరాటాల సందర్భంగా చేపట్టిన కరపత్రాలూ, పోస్టర్లూ, పత్రికా ప్రకటనలు వంటి ప్రచార రూపాలను కూడా పేర్కొనాలి. వీటిల్లో పాల్గొన్న ప్రజల సంఖ్యానూ, వారిలోనూ మహిళల సంఖ్యను ప్రత్యేకంగా పేర్కొనాలి. ప్రజల పాత్రను నిర్దిష్టంగా పేర్కొనాలి. ప్రజా వ్యతిరేకులపై భౌతిక చర్యలు తీసుకున్న నివేదికలు రాస్తున్నప్పుడు, ఆ చర్యలకంటే ముందు వారిపై చేసిన హెచ్చరికల వంటి పోరాట రూపాలను పేర్కొనాలి. వీటిలోనూ ప్రజల పాత్రను పేర్కొనాలి.

నివేదికలతో పాటు ఫోటోలు (వుంటే) తప్పక జత చేయగలరు. ఫోటో వెనుక వివరాలు రాయగలరు.

**గమనిక:** ఈ విజ్ఞప్తిని ఎల్లప్పుడూ మీ వద్ద భద్రపరుచుకోగలరు.

అమ్మకం జరుగడం ద్వారానే డిమాండు పెరగదు. ఇది అర్థం లేని డిమాండు. ప్రజలకు అర్థం అయ్యేలోపునే ఆ కంపెనీల షేర్ల ధరలు విపరీతంగా పెరిగిపోవటం, మరల అమ్ముకోవటం కూడా జరిగిపోతుంది. ఇక ఇందులోనే అనేక కుంభకోణాలు జరిగాయి. షేర్ మార్కెట్‌లో ఏం జరుగుతుందో అర్థంకాదు గానీ, హర్షద్‌మెహతా, కేతన్ పరేఖ్‌లు మాత్రం ప్రజలందరికీ తెలిసిపోయారు. దీనిలోనే సెక్యూరిటీల కుంభకోణాలు, బ్యాంకుల కుంభకోణాలు జరిగి వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని విదేశీ కార్పోరేటు సంస్థలు, స్టాక్ బ్రోకర్లు కొల్లగొట్టారు.

మార్క్సిస్టు అవగాహన ప్రకారం ఉత్పత్తి చేయటం అనేది పెట్టుబడిదారీ విధానానికి పునాది. బూర్జువావర్గం తన వద్ద వున్న పెట్టుబడిని మదుపులు పెట్టి సరుకులు తయారుచేసి అవి అమ్ముకొని లాభాలు సంపాదిస్తుంది. అంతకు ముందు సమాజాలకు పెట్టుబడిదారీ సమాజానికి ఒక తేడా వుంది. సమాజంలోని ప్రతి దశలోను ఒక నిర్దిష్ట ఉత్పత్తి విధానం - వుత్పత్తి సంబంధాలు ఒక నిర్దిష్ట సమాజ రూపానికి చెంది వుంటాయి.

పెట్టుబడిదారీ విధానంలో పెట్టుబడి డబ్బు పెట్టుబడి (ఎం)గా మొదలవుతుంది. తరువాత ఇది సరుకు పెట్టుబడిగా మారుతుంది. సరుకుల రూపంలోకి మారుతుంది. దీనిలో వుత్పత్తి సాధనాలు, పెట్టుబడి, శ్రమ పాత్ర వహిస్తాయి. దీనినే వుత్పాదక పెట్టుబడి అంటారు. తరువాత సరుకు పెట్టుబడి. మరల ఈ సరుకు పెట్టుబడి డబ్బు పెట్టుబడిగా మారుతుంది. మార్కెట్లో సరుకులు అమ్ముడుపోయిన తరువాత అంతిమంగా డబ్బుగా మారుతుంది.

మార్క్సిస్టు అవగాహన ప్రకారం పెట్టుబడి వుత్పాదక లక్షణాన్ని కలిగి వుంటుంది. అందువలన దీనికి ఫ్యాక్టరీలో శ్రమ శక్తి అవసరం. పెట్టుబడిదారీ ప్రథమ దశలో ఇది వర్తక పెట్టుబడి లేదా వ్యాపార పెట్టుబడి లాంటిది కాదు. బ్యాంకులు కూడా వ్యాపార పెట్టుబడిదారీ అభివృద్ధి క్రమంలో డబ్బు పెట్టుబడి- పారిశ్రామిక పెట్టుబడిగా మార్పు చెందింది. వుత్పత్తి క్రమంలోనే అదనపు విలువ సృష్టించబడుతుంది. వుత్పత్తి క్రమంలో సృష్టించబడిన అదనపు విలువను - బ్యాంకులు లేదా డబ్బు పెట్టుబడిదారుడు, పారిశ్రామిక పెట్టుబడిదారుడు, సరుకు పెట్టుబడిదారుడు ఇంకా ఏ సమాజంలోని మిగితా దోపిడి వర్గాలు పంచుకుంటారు. బ్యాంకులకు, డబ్బు పెట్టుబడిదారులకు, ఆర్థిక సంస్థలకు వడ్డీ రూపంలో లాభం లభిస్తుంది. పెట్టుబడిదారీ విధానంలో వచ్చే లాభాలన్నీ కార్మికుడు సృష్టించే అదనపు విలువ నుండి రావలసినదే, పెట్టుబడిదారీ విధానం వునికికి లేదా బతికి బట్టకట్టాలంటే పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలి. ఉత్పత్తి చేసిన దానిని అమ్ముకున్నప్పుడే సొమ్ము తిరిగి ముడుతుంది. ఇది అంత తేలికైన విషయం కాదు.

పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా మారిన తరువాత పెద్ద ఎత్తున డబ్బు పోగుబడింది. పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలు అనివార్యంగా సామ్రాజ్యవాద విధానానికి దారి తీశాయి. పెద్ద సంస్థలు, వుమ్మడి భాగస్వామ్య సంస్థలు రంగంలోకి వచ్చాయి. ద్రవ్యం పోగుపడింది. పెద్ద బ్యాంకులు రంగంలోకి వచ్చాయి. ద్రవ్య పెట్టుబడికి ప్రాధాన్యత పెరిగింది. పారిశ్రామిక పెట్టుబడి, ద్రవ్య పెట్టుబడి కలసిపోయి, సామ్రాజ్యవాద దశకు అంకురార్పణ చేశాయి. మొదట బ్యాంకులు, బ్యాంకు పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి కీలక పాత్ర వహించాయి. ఇవే అప్పులిచ్చే పాత్ర వహించాయి. తరువాత రాజ్యం దీనిలోకి ప్రవేశించింది. ద్రవ్య పెట్టుబడి లక్షణం అనేది పెట్టుబడిదారీ విధానంలో ఒక దశకాదని, సామ్రాజ్యవాదానికి సంబంధించిన ఒక ప్రముఖ లక్షణమని లెనిన్ మహాశయుడు బోధించాడు. సామ్రాజ్యవాద స్థితిలో పారిశ్రామిక పెట్టుబడి ప్రముఖపాత్ర వహించదు, బదులుగా ద్రవ్య పెట్టుబడి ప్రధాన పాత్ర వహిస్తుంది - లెనిన్.

మొదటి ప్రపంచ యుద్ధానికి ముందే ద్రవ్య పెట్టుబడి ప్రముఖ పాత్ర వహించింది. ఆ కాలంలోనే ద్రవ్య పెట్టుబడి, ఉత్పాదక పెట్టుబడి ప్రపంచ నలుమూలలకు ఎగుమతి చేయబడింది.

పెద్ద బ్యాంకులు తమ వద్ద ద్రవ్యంను పోగువేసుకొని పెద్ద సంస్థలుగా మారాయి. పెన్షన్ ఫండ్సు, పోర్టు ఫోలియో పెట్టుబడుల స్టాకులను జమ చేసుకొని పెద్ద కార్పోరేట్ సంస్థలు బ్యాంకుల ఆధీనంలోకి పోయాయి. కొన్ని పెద్ద సంస్థలు బ్యాంకుల కార్యకలాపాలు నిర్వహించాయి. ద్రవ్య పెట్టుబడి - అనేక రూపాలు తీసుకున్నది. ఈక్విటీలు, బాండ్లు, అప్పులు.

ఫైనాన్సు సంస్థలు రంగంలోకి వచ్చిన తరువాత దాని కార్యకలాపాల నిర్వహణ కోసం చాలా మంది అవసరమయ్యారు. ఆఫీసుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ద్రవ్య మేనేజిమెంటు, మార్కెట్ల నిర్వహణ, విశ్లేషకులు, అనేక రంగాలు దీనిలో పుట్టాయి. లక్షలాది మంది అనుత్పాదక ఉద్యోగులు రంగంలోకి వచ్చారు. దీనిలో సరుకుల వుత్పత్తి లేదు కానీ, సరుకుల మారకం, డబ్బు మారకం ప్రధాన కార్యకలాపం అయింది. దీనిలో పారిశ్రామిక పెట్టుబడి వుత్పత్తి చేసిన అదనపు విలువలో ఎక్కువ వాటా ద్రవ్యపెట్టుబడి కొట్టివేయడం మొదలైంది. వాణిజ్య పెట్టుబడి మరియు ద్రవ్య పెట్టుబడి పెరగడమా లేదా తరగడమా అనేది శ్రమ శక్తిని దోచుకుని సంపాదించే అదనపు విలువ మీద ఆధారపడి వుంటుంది. చారిత్రకంగా పెట్టుబడిదారీ గమనాన్ని నిర్ణయించేది ఇదే.

# అధికార దాహంతో 'మీకోసం'

ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలన్నీ సన్నాహకాల్లో పడ్డాయి. అధికారపక్షం తిరిగి తన అధికారాన్ని నిలబెట్టుకోవడం ఎలా అని ఆలోచిస్తుంటే, ప్రతిపక్షాలు తాము అధికారంలోకి రావడమెలా అని ఆలోచిస్తున్నాయి. అందులో భాగంగానే చంద్రబాబు 'మీ కోసం' కార్యక్రమాన్ని చేపట్టాడు.

'మీకోసం' ఆయనకోసమేనన్నది స్పష్టం. తన ఏడేళ్ల పాలన ద్వారా వచ్చిన ప్రజా వ్యతిరేకతను పోగొట్టుకొని, తను మారినట్టుగా ప్రజలను భ్రమింపచేయడం, ప్రస్తుత ప్రభుత్వ విధానాలను ఎండగట్టడం, ఈ నాలుగేళ్ల పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకున్న ప్రజా వ్యతిరేకతను తనకు అనుకూలంగా మార్చుకోవడం 'మీకోసం' ఉద్దేశ్యం. అంతేకాదు, తన పార్టీలో మొదలైన తెలంగాణా వాదం, చిరంజీవి రాజకీయ ప్రవేశం వల్ల తన పార్టీకి అంటుకునే వలసల ప్రమాదం... వీటి వల్ల పార్టీ బలహీనపడే అవకాశాలను చంద్రబాబు గుర్తించాడు. పార్టీ బలహీనపడుతుందనే విషయం మిగితా పార్టీ శ్రేణులనూ ప్రభావితం చేస్తుంది. అందుకని 'మీకోసం' ద్వారా రోజా ప్రజా సమీకరణాలను చేపడుతూ తమ వెనుక ప్రజలున్నారనే నమ్మకాన్ని తన పార్టీ శ్రేణులకు ఇవ్వాలనుకున్నాడు.

ఈ లక్ష్యసాధన కోసం ఏప్రిల్ 21న తన సొంత జిల్లాలో మొదలైన 'మీకోసం' రథ యాత్ర, 116 రోజులు సాగి ఆగస్ట్ 15న అనంతపూర్‌లో భారీ బహిరంగ సభతో ముగిసింది. ఇక ఈ యాత్ర పొడుగునా చంద్రబాబు ప్రజలకు ఇవ్వని హామీ లేదంటే అతిశయోక్తి కాదు.

'రైతు కూలీలకు ఒకటి రెండకరాల భూమిని ఇస్తాను', '12 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తాను', 'పేద రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తాను' 'అన్ని రకాల రుణాలను మాఫీ చేస్తాను' 'స్వామినాథన్ కమిషన్ సిఫారస్‌లను అమలు చేస్తాను'... ఇది రైతులపై కురిపించిన హామీల జల్లు. 'కుల వృత్తుల మీద ఆధారపడే ప్రజలకు నేను అధికారంలోకి వస్తే బడ్జెట్లో 3 వేల కోట్లు కేటాయిస్తాను' 'కుల వృత్తుల మీద ఆధారపడే ప్రజలకు 10 పైసల వడ్డీకే రుణాలు ఇస్తాను' ఇవి బీసీలను ఆకట్టుకోవడానికి ఇచ్చిన హామీలు. 'ఉచిత గ్యాస్ ఇస్తాను, రెండు రూపాయలకు కిలో బియ్యం

---

**ప్రపంచీకరణ దశలో ద్రవ్య, వాణిజ్య పెట్టుబడుల పాత్రలు:** 1980ల నుండి వీటి పాత్ర ప్రధానంగా వుంటూ వస్తోంది. నయా వుదారవాద ప్రపంచీకరణ విధానాల ఫలితంగా, తక్కువ కాలపు పెద్దమదుపులు, కరెన్సీ మీద సట్టా వ్యాపారం, మార్కెట్ల సంక్షోభాలు, ఆర్థిక అస్థిరత్వం మొదలగు లక్షణాలు రాజ్యం చేస్తున్నాయి. జూదపు సంస్కృతి సామ్రాజ్యవాద ఫలితంగా వచ్చిందే.

నేటి స్థితిలో షేర్ యజమానులకు తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఎలా సంపాదించాలనేది ప్రధాన కోరిక అయింది. బ్యాంకు రుణాలు, బాండ్లు అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువ లాభాలను సంపాదిస్తున్నాయి. దేశాలకు, సంస్థలకు అప్పులిస్తున్నాయి. దానికి ఎత్తుకు ఎత్తు లాభాలను దండుకుని భారత్ లాంటి దేశాల నుండి తరలించుకపోతున్నారు. అకస్మాత్తుగా రాత్రికి రాత్రే పెట్టుబడులు తరలించుకపోవడం వలన ఈ దేశాలలో సంక్షోభాలు వస్తున్నాయి.

చాలా కాలం క్రితమే కీన్సు ఈ విధంగా వర్ణించాడు.

ఫైనాన్సు మార్కెట్ల గురించి - ఇవి 'మంద సైకాలజీ' నుండి వేలం వెర్రి తత్వం నుండి కొన్ని వార్తలను వ్యాపింపజేస్తే వాటి మీద ఎగబడడం చేస్తారు. వారు ఆర్థిక నియమాలను కూడా మరచిపోయి వ్యవహరిస్తారు. దాని నుండే కొద్ది మంది లాభాల పంటలు పండించుకుంటే కోట్లాది మంది దివాళా తీస్తారు.

విలువ నుండి, సరుకుల చలామణి నుండి పెట్టుబడి మరింత రెట్టింపు అవుతుంది. వుత్పత్తి నుండి విలువ పుడుతుంది. చలామణిలో అది సొమ్ముగా మారుతుంది. 2001లో 10 ట్రిలియన్ డాలర్లు నష్టపోయినపుడు ఫ్యాక్టరీలు, కార్మికులు కొట్టుకుపోలేదు. విలువలు ఎక్కువ వేసుకొని మరల అదే తరిగిపోతుంది. కాగితపు కరెన్సీల విలువలు పడిపోతాయి.

నేడు కొంత మంది సంస్థల సి.ఇ.ఒలు లాభాలు సంపాదించాలంటే దాని కోసం కోర్సులు నిర్వహిస్తున్నారు. పారిశ్రామిక వుత్పత్తికి సంబంధించిన నిర్మాణాలను మారుస్తున్నారు. మరింత తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు సంపాదించాలనే వీరి తాపత్రయం మరిన్ని ప్రమాదాలకు దారి తీస్తుంది. అందుకనే ఇటువంటి కుదుపులకు గురయినపుడు ప్రభుత్వాలు జోక్యం చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడుతున్నది. మొత్తం మీద వుత్పాదకత చేయకుండా లాభాలు సంపాదించే కోరిక వినాశనానికి దారి తీస్తుంది. ★

ఇస్తాను', 'బియ్యం కోటాను 50 కిలోలు పెంచుతాను', 'బెల్టు షాపులను ఎత్తేస్తాను'... ఇవి మహిళల కన్నీళ్లు తుడవడానికి. 'ఆర్టీసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటాను', 'వేతన సవరణ సంఘాన్ని నియమిస్తాను, 40 శాతం మధ్యంతర భృతిని ఇస్తాను'... ఇవి కార్మిక, ఉద్యోగ వర్గాలను ప్రసన్నం చేసుకోవడానికి. 'నెలకు వెయ్యి రూపాయల నిరుద్యోగ భృతిని ఇస్తాను'... ఇది యువతలో ఆశలు కల్పించడానికి. గతంలో 'ఆడ పిల్లలకే బస్ పాస్‌లిచ్చాను, ఆడపిల్లలకే సైకిళ్లిచ్చాను, ఈసారి మగ పిల్లలకూ ఇస్తా', 'రాయలసీమలో ఐ.ఐ.టి., ఐ.ఐ.ఎం. వంటి కళాశాలలు నెలకొల్పుతా' అని విద్యార్థులను తన వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేశాడు. ఇలా అన్ని వర్గాలకు చంద్రబాబు అరచేతిలో వైకుంఠం చూపాడు.

ఈ హామీల వెల్లువను చూస్తే చంద్రబాబు ప్రజలను ఎంత అజ్ఞానులుగా, అమాయకులుగా భావిస్తున్నాడో అర్థంకాక మానదు. ఈ రోజు రైతుల మీద 'ప్రేమ' ఒలకపోస్తున్న చంద్రబాబు పాలనలోనే వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. ఫలితంగా రైతుల ఆత్మహత్యలు రాష్ట్రాన్ని కుదిపివేసిన విషయం చంద్రబాబు నేడు కావాలని మరిచిపోయి వుండొచ్చు, కానీ రైతులు మరిచిపోగలరా? ప్రపంచ బ్యాంకుకు నమ్మిన బంటుగా మారి వ్యవసాయ రంగంలోని సబ్సిడీలను ఎత్తివేసి, ఆహార పంటలను నిరుత్సాహపరిచి రైతుల ప్రాణాలతో చెలగాటమాడాడు. చిన్న కమతపు వ్యవసాయాన్ని చీదరించుకొని, పేద రైతుల భూములను గుంజుకుని కార్పొరేట్ వ్యవసాయానికి అంకురార్పణ చేసి, పేద రైతులను కార్పొరేట్ వ్యవసాయ కూలీలుగా మార్చి, నేడు రైతుకూలీలకు ఒకటీ, రెండు ఎకరాలు ఇస్తానని చెప్తున్నాడు. రైతులకిచ్చే విద్యుత్‌లో సబ్సిడీలను ఎత్తివేసి, విద్యుత్ రంగంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలను ప్రవేశపెట్టి, రాష్ట్రంలో చెలరేగిన విద్యుత్ ఆందోళనలను పాశవికంగా అణచివేసి బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపి మూడు ప్రాణాలను తీసిన చేతులతో నేడు వుచిత విద్యుత్‌ను ఇస్తానంటే నమ్మడానికి ప్రజలు అంత వెర్రివాళ్లా?

తన పాలనలో హైటెక్ జపం చేసి నేడు సాంప్రదాయక కుల వృత్తులపై ప్రేమను ఒలకపోస్తున్నాడు. నేడు రాష్ట్రంలో ఒక తీవ్ర సమస్యగా మారిన చేనేతకారుల ఆత్మహత్యలకు దారితీస్తున్న చేనేత రంగంలోని సంక్షోభం చంద్రబాబు పాలనలోనే తీవ్రస్థాయికి చేరిందనేది తాను మరిచిపోతూ ప్రజలు కూడా మరిచిపోయారని అనుకుంటున్నాడు. రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని తన పాలనలోనే ఎత్తివేసి, ఆ పథకాన్ని అమలు చేయాలని పోరాడిన మహిళలనూ, పేదలనూ లాఠీలతో చావగొట్టిన దెబ్బలు ఇంకా మానకముందే రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తాననే సాహసం చేస్తున్నాడు. మద్య నిషేధం కోసం పోరాడిన మహిళలను కొట్టి, అక్రమ కేసులు పెట్టి జైళ్లపాలు చేసి, బెల్టు షాపులను విచ్చలవిడిగా ప్రోత్సహించి ప్రజల కష్టార్జితాన్ని దోచుకొని నేడు బెల్టు షాపులను రద్దు చేస్తానంటున్నాడు. గోదావరి బేసిన్ గ్యాస్‌ను రిలయన్స్‌కు సొంతం చేసి నేడు ఉచిత గ్యాస్‌ను ఇస్తానంటున్నాడు. పైగా మంచి నీళ్లను సరఫరా చేసినట్టుగా పైప్‌ల ద్వారా గ్యాస్‌ను సరఫరా చేస్తాడట. ఈ మాటలను ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలో! ఎందుకంటే చంద్రబాబు పాలనలో నీరు ఖరీదైన సరుకైపోయింది. భూమి పొరల్లోని నీటిని సైతం తోడుకోవడానికి నీళ్లు 'తయారు' చేసే ప్రయివేటు కంపెనీలకు విచ్చలవిడిగా అనుమతిలిచ్చాడు. సాధారణంగా బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో ఉచితంగా దొరికే నీళ్లను దొరకకుండా చేసి పేదవాళ్లు సైతం గొంతు తడుపుకోవడానికి నీళ్లను కొనుక్కునేలా చేశాడు. నీటి తీరువాల పేరుతో సైతం రైతులు నీళ్లు కొనుక్కునేలా చేశాడు. మరి ఈ నేపథ్యంలో మంచినీళ్లలాగా గ్యాస్‌ను సరఫరా చేస్తానంటే ప్రజలు ఎలా అర్థం చేసుకోవాలి?

ఆర్టీసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటాడట! హామీలివ్వడానికి నోరొక్కటి వుంటే చాలనుకుంటున్నాడు. ఆర్టీసీనే కాదు అన్ని రంగాల్లోకీ ప్రయివేటీకరణ శరవేగంగా ప్రయాణించడానికి దారులు వేసింది ఎవరో. వి.ఆర్.ఎస్. పేరా ప్రయివేటీకరణ పేరా ఉద్యోగుల జీవితాల్లో అభద్రతను నింపిన చంద్రబాబు నేడు వేతన సవరణ సంఘమనీ, మధ్యంతర భృతి అనీ మాట్లాడుతున్నాడు. ప్రయివేటీకరణలో భాగంగా విద్యను ఖరీదయిన సరుకుగా చేసి నేడు విద్యార్థులను ఆకట్టుకోవడానికి ఏవేవో పథకాలు అమలు చేస్తానంటున్నాడు.

ఇలా ప్రజలపై హామీల జల్లును కురిపిస్తున్న నోటితోనే, మరోవైపు ప్రజల ఈ దుస్థితికి కారణం వుంచిన అధికార పక్షమేనని తిట్టిపోశాడు. 'మీకోసం' ఎజెండాలో ప్రధానంగా వున్న ఈ రెండు అంశాలకూ (ప్రజలకు హామీలివ్వడం, అధికారపక్షాన్ని తిట్టిపోయడం) చంద్రబాబు నూటికి నూరుపాళ్లూ 'న్యాయం' చేశాడు. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకూ అధికార పార్టీని తిట్టిపోస్తున్న చంద్రబాబు ప్రజల ఈ సమస్యలకు నాలుగేళ్ల ముందటి తన పాలన కూడా ఏమైనా కారణమా అనేది ఆలోచించడం లేదు. ఇలా తిట్టిపోసే క్రమంలో పటం కట్టి పెట్టుకోవాల్సిన కొన్ని విలువైన మాటలను కూడా మాట్లాడాడు. విజయనగరం జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులపై జరిగిన కాల్పులను ఖండిస్తూ... చేయని తప్పుకు రైతులు బలయ్యారని 'ఆవేదన' వ్యక్తం చేశాడు! అంతేకాదు పోలీసులు పద్ధతి లేకుండా పని చేస్తున్నారనీ, ప్రభుత్వానికి పోలీసులపై పట్టు లేదనీ, రైతుల ఆందోళనను అడ్డుకునే మరెన్నో చర్యలు వుండగా కాల్పులు

జరపడం దారుణమనీ... ఆవేశంతో మాట్లాడాడు. చంద్రబాబు హయాంలో రికార్డ్ స్థాయిలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లను కాసేపు పక్కన పెడుదాం. కానీ కాల్దరిలో, చిన్న గంజాంలో రైతులపైనా, బషీర్‌బాగ్‌లో ఆందోళనా కారులపైనా జరిపిన కాల్పులూ, అంగన్‌వాడి ఉద్యోగినులను గుర్రాలతో తొక్కించడం, ఇంకా మరెన్నో ఆందోళనల్లో విచక్షణా రహితంగా హింసను ప్రయోగించడం ఇవన్నీ ఒక పద్ధతి ప్రకారం, తన అదుపులోని పోలీసులు తన అనుమతితోనే చేశారని ఒప్పుకున్నట్టే కదా!

పనిలో పనిగా విశాఖలోని బాక్సైట్‌ను ఆల్‌ఖైమా, జిందాల్‌లకు అప్పజెప్పిందని కూడా, కాంగ్రెస్ మీద నిస్సంకోచంగా దుమ్మెత్తి పోశాడు. కానీ ఈ కంపెనీలకు బాక్సైట్‌ను కట్టబెట్టడానికి తాను కూడా తీవ్రంగా ప్రయత్నించిన విషయం దాచేస్తే దాగని సత్యమని మరిచిపోయాడు.

రాజకీయాల్లోకి రావడానికి నటన ఒక అదనపు అర్హత అవుతుంది గానీ, వచ్చాక రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి అది తప్పనిసరి అర్హత అవుతుంది. ఈ విషయాన్ని నిరూపిస్తూ 'మీకోసం'లో చంద్రబాబు విజృంభించి నటించేశాడు. తన పాలనలో మల్టీ నేషనల్ కంపెనీలకు తప్ప పేద ప్రజలకు మొహం చాటేసిన చంద్రబాబు ఈ యాత్ర పొడుగూతా ఎక్కడైనా నల్గురు ప్రజలు కనబడుతే చాలు తన ఏసీ రథాన్నీ, దాంట్లోని హంసతూలికా తల్పాలను, ఇంటర్‌నెట్లనూ, చేతిలోని మొబైల్ ఫోన్లనూ వదిలేసి ప్రజల దగ్గరికి ఉరుకులు పరుగులతో వెళ్లాడు. చెరువులో బట్టలు ఉతుకుతున్న చాకలి వాళ్ల దగ్గరికి పోయి వాళ్ల పక్కనే నేల మీద కూలబడి వాళ్ల కష్ట సుఖాలడిగాడు (రాష్ట్రంలోని రజకులందరికీ బట్టలుతికే మిషన్లను ఇస్తానని వాగ్దానం చేయనందుకు మనం ఆశ్చర్యపోవాలి). గొర్రెల కాపరుల దగ్గరికి వెళ్లి వాళ్ల గొర్రె పిల్లలను ఎత్తుకొని గొర్రెల పెంపకంలోని సాధకబాధకాలు 'తెల్సుకున్నాడు.' తాను అధికారంలోకి వస్తే గొర్రెల పెంపకానికి పది పైసల వడ్డీతో రుణాలిస్తానని వాగ్దానం చేశాడు. గొర్రెల పెంపకం వల్ల అడవులు నాశనమవుతున్నాయని తన పాలనలో గొర్రెల మీద కక్షగట్టిన విషయాన్ని ప్రజలు మరిచిపోతారనే చంద్రబాబు నమ్మకం. ఆయన దృష్టిలో ప్రజలు గొర్రెలు కదా. సెలూన్లకు పోయి క్షురకులతో ముచ్చట్లు పెట్టడం, చిన్న పిల్లలనెత్తుకొని నామకరణం చేయడం, దళిత వాడల్లో సామూహిక భోజనాలు చేయడం, దళితుల దేవతలకు మొక్కడం, రచ్చబండలు నిర్వహించడం... ఇలా నటనలో మామను మించిపోయాడు.

ప్రజలు చెప్పుకునే కష్టసుఖాలు 'శ్రద్ధగా' వింటూ ఒక్క ఆరు నెలలు ఆగండి నేను అధికారంలోకి వస్తే మీ కష్టాలన్నీ తీరిపోతాయి అంటూ మోసపూరిత మాటలు చెప్పాడు. దుర్భర జీవితాన్ని గడుపుతున్న ప్రజల దారిద్ర్యాన్నీ, కష్టాలనూ, కన్నీళ్లనూ, అసహాయతనూ ఆసరా చేసుకొని వాళ్లలో ఆశలు కల్పించి తన ఓటు బ్యాంకును నింపుకునే కుట్ర ఇది.

నిజంగా చిత్తశుద్ధి వుంటే కూడా ఈ హామీలన్నింటినీ నెరవేర్చేందుకు రాష్ట్ర ఆర్థిక శక్తి అనుకూలిస్తుందా వంటి ప్రశ్నల జోలికి మనం పోవద్దు. పోయామంటే ఈ బూటకపు హామీలకు ఎక్కువ విలువనిచ్చిన వాళ్లమవుతాం.

చంద్రబాబు ఒకవైపు హామీల జల్లును కురిపిస్తూనే, మరోవైపు సంస్కరణలను కూడా జపించాడు. తాను ప్రవేశపెట్టిన సంస్కరణల వల్ల నేడు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి పెరిగిందని మాట్లాడాడు. కానీ ఇవే సంస్కరణం వల్ల నేడు ప్రజల పరిస్థితి ఇంతలా దిగజారిందని అర్థం చేసుకోదల్చుకోలేదు. ఈ సంస్కరణలను ప్రవేశపెట్టడం వల్లనే అంత వరకూ నామమాత్రంగానైనా అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా పోయాయనీ, ఈ సంస్కరణల వల్లనే వ్యవసాయ చేనేత రంగాలు సంక్షోభాల్లో పడ్డాయనీ, ఈ సంస్కరణల వల్లనే అన్ని రంగాల్లో ప్రవేశించిన ప్రయివేటీకరణ ప్రజల బతుకులను అతలాకుతలం చేసిందనీ చంద్రబాబు ఒప్పుకోవడానికి సిద్ధంగా లేడు. అంటే పైకి ఎన్ని మాటలు మాట్లాడినా మౌలికంగా తన ప్రపంచబ్యాంకు అనుకూల విధానాలకు దృఢంగా కట్టుబడి వున్నాడు. తన స్వార్థ ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం అధికారంలోకి రావడానికి ప్రజలను మరోసారి మోసం చేయడానికే 'మీకోసం' కార్యక్రమాన్ని ఎన్నుకున్నాడు. అధికార దాహంతో ఎండిపోతున్న తన గొంతును తడుపుకోవడానికే ఈ హామీల జల్లును కురిపించాడు.

కనుక చంద్రబాబు ఈ ఎన్నికల వేషం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఈ ముసుగులోని అసలు స్వభావాన్ని బహిర్గతం చేయాలి.

★

**అక్టోబర్ 14 కొమురం భీం వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసీల హక్కుల పోరుకు పునరంకితమవుదాం!**

పత్రికా ప్రకటన

# గాంధీ, మదర్ తెరిసాల సిద్ధాంతాలతో ప్రజారాజ్యం వస్తుందనుకోవడం చిరంజీవి కంటున్న పగటికల మాత్రమే!

# ఎన్నికల ద్వారా వ్యవస్థలో మార్పు తేవడం అసంభవం, అలా తెస్తామని చెప్పడం ప్రజలను మరోసారి వంచించడమే!!

గత కొద్ది నెలల నుండి కొత్త పార్టీ ఏర్పాటు గురించి తర్జన భర్జనలు జరిపి చివరికి ఆగస్టు 26 నాడు తన పార్టీ పేరు, జెండా, ఎజెండాలను చిరంజీవి ప్రకటించాడు. ప్రజలను ఆకట్టుకోవడానికి తన పార్టీ పేరు ప్రజారాజ్యమని ప్రకటించాడు. సామాజిక న్యాయమే తన ధ్యేయమని, సమాజంలోని అట్టడుగు వర్గాల సేవకే తాను అంకితమయ్యానని ప్రజాశ్రేయస్సే తన లక్ష్యమనీ, ప్రజలే రాజ్యమేలాలంటూ ప్రజల కోసమే తమ పార్టీ జన్మించిందని తెలిపాడు. అవినీతిపై విరామమెరుగకుండా పోరాటం చేస్తానని, ఎస్.ఈ.జడ్.ల ఏర్పాటులో ప్రజల పంట భూములు పోకుండా చూస్తాననీ హామీ ఇచ్చాడు. మొత్తంగా ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూయించే ప్రయత్నం చేసాడు. చిరంజీవి ప్రకటించిన ఎజెండా ప్రజలను ఆకర్షిస్తుందనడంలో సందేహం లేదు. ఆకలితో అలమటిస్తూ, పేదరికంలో మగ్గిపోతూ, వుండడానికి గూడులేక, రోగమొస్తే మందుల్లేక అల్లాడిపోతున్న ప్రజలకు, అవినీతి మురికికాలువల్లో ఆంబోతుల్లా మునిగి ప్రజల డబ్బును నిస్సిగ్గుగా దిగమింగుతున్న కాంగ్రెసు ఆంబోతులను, నాటి తెలుగు దేశం రాబందులను అసహ్యించుకుంటున్న ప్రజలకు, ఊరట కలిగించే మాటలు ఎవరు చెప్పినా వారివైపుకు తాత్కాలికంగానైనా ఒరిగే స్థితే నేడు రాష్ట్రంలో ఉంది. దీర్ఘకాలంగా రోగంతో బాధపడుతున్న ప్రజలను ఏ డాక్టరూ ఆదుకోనప్పుడు ఏ బాబా వచ్చినా జేకొట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు.

చిరంజీవిని సినిమా హీరోగానేకాక నేడు రాష్ట్రంలో నెలకొని ఉన్న సంక్షోభ స్థితిలో తమ సమస్యల పరిష్కారానికి ఎంతో కొంత వుపయోగపడగలడనే భావనతోనే ప్రజలు ఒక ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. వారి బాధలు, సమస్యలు తీర్చడం కాంగ్రెసు, తె.దే.పా.లకు సాధ్యం కాదన్నది స్పష్టమవడంతో కొత్తగా తమ సమస్యలపై స్పందించే పార్టీపై సహజంగానే ఆశలు పెట్టుకుంటారు. వ్యవస్థ మారకుండా తమ జీవితాలలో మౌలికమైన మార్పు రాజాలదని తెలిసిన వారు కూడ కనీస ఉపశమనం పొందడానికి ప్రత్యామ్నాయం ఏది వచ్చినా అటు మొగ్గుతారు. నేడు రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన రాజకీయార్థిక, సామాజిక సంక్షోభం, వివిధ పార్టీల మధ్య జరుగుతున్న కుక్కల కొట్లాట, అంతులేని అవినీతి, పగటి దోపిడీ, పాలెగాడి రాజ్యంలో పౌరహక్కులు పూర్తిగా అడుగంటడం, నిత్య అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్న పాలక పార్టీల వైనం, అమాయక ముస్లింలపై విచ్చలవిడి పోలీసు దాడులు, అభద్రతతో బతుకు వెళ్లదీస్తున్న మహిళలు, కమ్మ, రెడ్డి భూస్వాముల, పెత్తందార్ల నిత్య దోపిడీకి గురవుతున్న వెనుకబడ్డ, దళిత కులాలు, నానాటికీ దుర్భరమవుతున్న ప్రజల జీవన స్థితిగతులు, ఈ నేపథ్యంలో సామాజిక న్యాయం అంటూ ముందుకొచ్చిన చిరంజీవి పార్టీ రాబోయే ఎన్నికలలో అధికారం చేపట్టినా ఆశ్చర్యపడవలసిందేమీ లేదు.

అయితే చిరంజీవి పార్టీ ప్రకటించిన విధంగా ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి సామాజిక న్యాయం తేవడం అసంభవమైన విషయం. అసలు మన దేశంలో కానీ రాష్ట్రంలో కానీ సామాజిక న్యాయం ఎందుకు కరువయ్యింది? ఎవరి వలన అశేష ప్రజానీకం ఆకలి బాధలతో అల్లాడిపోతున్నది? కేవలం ఓ చంద్రబాబు విధానాలో, వై.ఎస్.రెడ్డి విధానాలో ప్రజల స్థితిని దిగజార్చాయనుకుంటే సరిపోదు. అదే నిజమైతే ఒక పార్టీనో లేదా నాయకుడినో మార్చితే అంతా సజావుగా ఉండేది. కానీ వాస్తవ స్థితి ఏమంటే నాటి ఎన్.టి.ఆర్. కానీ, చంద్రబాబు కానీ, నేటి వై.ఎస్.ఆర్. కానీ రేపటి చిరంజీవి కానీ వ్యక్తులుగా తేగల మౌలిక మార్పు ఏమీ లేదు. నిజమైన మార్పు తేవాలంటే ముందు ఎవరైనా స్పష్టంగా ఉండవలసింది సామ్రాజ్యవాదుల, దళారీల దోపిడీ గురించే. చిరంజీవి ప్రపంచ బ్యాంకు విధానాల గురించి (వై.ఎస్.ఆర్.వలె ఎన్నికల ముందు ప్రపంచ బ్యాంకు విధానాలను వ్యతిరేకిస్తున్నట్టు నటించి అధికారం చేపట్టగానే ప్రపంచ బ్యాంకుకు పాలేరుగా మారతాడనుకున్నా) ప్రస్తుతం ఏమనుకుంటున్నాడు? ప్రపంచ బ్యాంకు విధానాలను

వ్యతిరేకించకుండా, సామ్రాజ్యవాదులకు మన రాష్ట్ర వనరులను ధారాదత్తం చేసే విధానాన్ని నిలువరించకుండా సంతోషాంధ్రప్రదేశ్‌ను ఎలా నిర్మిస్తాడో తెలియచేయలేదు. స్వాలంభన ఎలా సాధ్యమో, వివిధ సెక్షన్ల అణగారిన ప్రజల జీవితాలలో మార్పు ఎలా తీసుకురాగలడో తెలియ చేయలేదు. కేవలం సమాజ సేవ అని పడికట్టు పదాలు వాడినంత మాత్రాన జరగబోయే మంచి ఏమీ ఉండదు. నిర్దిష్టమైన పథకాన్ని ప్రకటించాలి. అవినీతిపై పోరాటం చేస్తాననే చిరంజీవి కోట్లాది రూపాయల ఆస్తులను అక్రమంగా ఆర్జించిన రాజకీయ నాయకుల, ప్రభుత్వాధికారుల, పోలీసు అధికారుల, రియల్ ఎస్టేట్ మాఫియాల ఆస్తులను స్వాధీనం చేసుకునే సాహసానికి ఒడిగట్టగలడా? ప్రజల భూములను వారికి తిరిగి ఇప్పించగలడా? రాష్ట్రాన్ని స్వావలంబ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దగలడా? గాంధీని ఆదర్శంగా చెప్పుకునే చిరంజీవి రాజ్యహింసను అంతం చేయగలడా?

చిరంజీవి నిజాయితీగా పరిపాలన కొనసాగించాలనుకున్నా ఆయన విధానాలను నిర్ణయించేది ఆయన వెనుక వుండే వర్గమేననేది ఎవరూ మరిచిపోరాదు. చిరంజీవి కంటే అభ్యదయకరమైన మాటలు మాట్లాడి వాగ్దానాలు కుమ్మరించిన ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీని ఏర్పరిచి మూడు సంవత్సరాలు తిరక్కుండానే ఫాసిస్టు పద్ధతులను అనుసరించడం మొదలు పెట్టిన వాస్తవం అందరికీ తెలిసిందే. మద్య నిషేధం కోసం పోరాటం ఆరంభించిన మా పార్టీని అణచడానికి ఏ కేంద్రానికి వ్యతిరేకంగా గర్జిస్తూ తెలుగు దేశం పార్టీని ఏర్పరిచాడో అదే కేంద్రం సహాయాన్నర్థించి పారామిలిటరీ బలగాలను రప్పించాడు. అందుకే **1989** డిసెంబర్‌లో అంతటి కరిష్మా కల ఎన్.టి.ఆర్. ఓటమి చవిచూడవలసి వచ్చింది. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. చిరంజీవి పార్టీ కూడా స్వభావంలో, వ్యవహారంలో ఈ పార్టీల కంటే భిన్నంగా వుండబోదు.

ప్రజా సమస్యల పట్ల చిరంజీవి చేసిన ప్రకటనలు ఎటువంటి పరిష్కారానికీ దారితీయవు. అవినీతి, అధిక ధరల కట్టడి, సామాజిక న్యాయం అంటూ మాట్లాడని పార్టీకి నేడు మనుగడే లేదన్న వాస్తవం అందరికీ తెలిసిందే. అయితే అసలు సమస్యల్లా ఇవి ఎలా సాధిస్తారనేదే. చిరంజీవి గొప్పగా చెప్పే గాంధీ, తెరిసా సిద్ధాంతాల ద్వారా సామాజిక న్యాయం సాధించేటట్లైతే అది ఏనాడో జరిగేది. ఆకలితో, పేదరికంతో, రోగాలతో, అభద్రతతో అల్లాడే ప్రజలకు సేవ చేయడమనేది ఎన్నో స్వచ్ఛంద సంస్థలు చేస్తూ వస్తున్నదే. సిద్ధాంతం ఏదైనా, మతం ఏదైనా నిస్వార్థంగా సేవ చేసే సంస్థలకు, వ్యక్తులకు కొదువ లేదు. కానీ అసలు సమస్య కొంత మంది పేదలకు సేవ చేస్తూ వారికి ఉపశమనం కలిగించడం కాదు. వారి దయనీయ స్థితికి కారణాలను శాస్త్రీయంగా వెతికి కనుగొని శాశ్వత పరిష్కారం చూపడంలోనే వుంది. చిరంజీవి చేసిన విధి విధానాల ప్రకటనలేవీ పరిష్కారాన్ని చూపించలేవనేది నిస్సందేహం. ప్రస్తుత సామాజిక వ్యవస్థలోనే అవినీతికి, అభద్రతకు,కుల, మత, లింగ, జాతి అసమానతలకు, దోపిడీకి, అణచివేతకు పునాది వుంది. ఈ వ్యవస్థను మార్చ పూనుకోకుండా ప్రపంచంలోని ఏ సిద్ధాంతమైనా ప్రజల సమస్యలకు పరిష్కారాన్ని చూపలేదు.

ఇక రాష్ట్రాన్ని అట్టుడికిస్తున్న కొన్ని అతి ముఖ్యమైన సమస్యలపై చిరంజీవి తన పార్టీ వైఖరిని చెప్పకుండా దాటవేయడం ఒకరకమైన అవకాశవాదమే తప్ప మరేంకాదు. తెలంగాణాపై వైఖరిని ప్రకటించకపోవడం అంటే చిరంజీవిని నడిపించే శక్తులేవో సునాయాసంగా అర్థం చేసుకోవచ్చు. ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుంటామని పచ్చి దగాకోరైన వై.ఎస్.ఆర్. సైతం గత అయిదు సంవత్సరాల నుండి చెప్పుకుంటూనే వస్తున్నాడు. తెలంగాణా సమస్య గురించి మేధావులతో మాట్లాడి నిర్ణయిస్తానని చెప్పడం హాస్యాస్పదమైనదే కాక మోసపూరితమైనది. ఏ మేధావులతో చర్చించి నిర్ణయిస్తారో తెలియచేయలేదు. నిష్పక్షపాతైన మేధావి ఎవరూ వుండరు. తెలంగాణా డిమాండ్‌ను వ్యతిరేకించాలనుకుంటే దానికి తగిన వాదనలను సమకూర్చే మేధావులు ఉండనే వున్నారు.

వామపక్ష తీవ్రవాదం గురించి మాట్లాడుతూ దాన్ని ఒక సామాజిక సమస్యగా పరిగణిస్తానని ప్రకటించాడు. 2004 ఎన్నికలకంటే ముందు వై.ఎస్.ఆర్. ఇంతకంటే ముందుకు పోయి నక్సలైట్లతో చర్చలు జరుపుతాననీ, ఇకపై ఎన్‌కౌంటర్లుండబోవనీ, లోగడ జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లపై న్యాయవిచారణ సైతం జరుపుతామనీ వాగ్దానాల వర్షం కురిపించిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదు. బూటకపు ఎన్‌కౌంటర్లుండవని యు.పి.ఎ. రూపొందించిన కనీస ఉమ్మడి కార్యక్రమంలో సైతం అట్టహాసంగా ప్రకటించుకున్నారు. కానీ యు.పి.ఎ. పాలనలో వందలాది మందిని పట్టుకుని హత్య గావించారు. ఈ విషయం పట్ల చిరంజీవికి గల కొత్త అవగాహన ఏముంది? నలుగురిని చంపడం వలన మారేదేమీ వుండదని ఆయన ప్రకటించడం చూస్తే ఆయన అవగాహనకు, చంద్రబాబు, వై.ఎస్., బి.జె.పి., సి.పి.ఎం. తదితర పార్టీల వైఖరికి తేడా లేదనేది స్పష్టమే. నలుగురిని చంపడంతోటే సమాజం మారుతుందని నక్సలైట్లు అనుకుంటున్నారని ఊహించుకోవడంలోనే చిరంజీవికి నక్సలైటు ఉద్యమం పట్ల కల చారిత్రక అజ్ఞానం, అవగాహన

తేటతెల్లమవుతున్నది. తమ మౌలిక సమస్యల కోసం పోరాడే ప్రజలను, వారికి నాయకత్వం వహించే విప్లవకారులను పిట్టల్లా కాల్చి చంపుతూ వికృత రూపం దాల్చిన రాజ్యహింసకు ప్రతిగా విప్లవ ప్రతిహింస జరుగుతోందన్న సత్యాన్ని గుర్తించనంత కాలం నక్సలైటు సమస్యను అర్థం చేసుకోవడం అసంభవం. నలుగురిని చంపడమే మా లక్ష్యమైతే లక్షలాది మంది రాష్ట్ర ప్రజల (దేశవ్యాప్తంగా కోట్లాది మంది) మాకు మద్దతునెందుకు తెలుపుతున్నారు? అతి స్వల్ప వ్యవధి నిషేధం ఎత్తివేసినా లక్షలాది మంది మా సమావేశాలకు, కార్యక్రమాలకు ఎందుకు వస్తున్నారు? ఎస్సీ వర్గీకరణకు సంబంధించి, చివరికి మద్యపాన నిషేధం గురించి కూడా అధ్యయనం చేసిన తరువాత తన వైఖరి ప్రకటిస్తానని చెప్పడం హాస్యాస్పదమైన విషయం. ఎన్నికలలో ఓట్లే ప్రధానం కాకపోతే, ప్రజల ప్రయోజనాలే ప్రధానమైతే, నిజాయితీ ఉంటే ప్రతి విషయంపై ఎవరైనా స్పష్టంగా స్పందించగలుగుతారు. ఎన్నికల్లో గెలవడమే సర్వస్వమైనప్పుడూ ఎవరినీ నొప్పించకుండా, అందరినీ మెప్పించే ప్రయత్నం చేస్తూ అసలు విషయాలను దాటవేస్తారు. చిరంజీవి అనేక సమస్యలపై తన వైఖరిని ప్రకటించకుండా దాటవేయడాన్ని ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాలి.

రాష్ట్రంలో నెలకొని వున్న సంక్షోభ స్థితిని, ప్రజల సమస్యలను పరిష్కరించలేని వివిధ పార్టీల ఎడల ప్రజలకేర్పడిన తీవ్ర అసంతృప్తిని వినియోగించుకుని చిరంజీవి అధికారంలోకి వస్తే ఆశ్చర్యపోనవసరం లేదు. ప్రజలను భ్రమల్లో ముంచెత్తి మరో అయిదేండ్లు పరిపాలన సాగించవచ్చు. కానీ నేటి సామాజికార్థిక వ్యవస్థతో ముడిపడి వున్న ప్రజల సమస్యలను పరిష్కరించడం చిరంజీవికైనా మరో జీవికైనా అసంభవం. భూస్వామ్యాన్ని, సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించకుండా మార్పు తేగలననుకోవడం అజ్ఞానమైనా కాగలదు లేదా వంచనైనా కాగలదు. అయితే ఈ వ్యవస్థలోనే ఎంతో కొంత మేలు చేయాలంటే కూడా ధైర్యంగా అన్ని సమస్యలపై తన విధానాలు ప్రకటించడం ఎంతైనా అవసరం. రాష్ట్రం, దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిర్దిష్టంగా విధి విధానాలు ప్రకటిస్తే చిరంజీవి పార్టీ ఎడల మా పార్టీ తన వైఖరిని స్పష్టం చేస్తుంది.

*జనార్ధన్,*
*రాష్ట్ర అధికార ప్రతినిధి,*
*సి.పి.ఐ. (మావోయిస్టు),*
*ఆంధ్రప్రదేశ్*

***(12వ పేజీ తరువాయి...)***

స్పష్టంగా ప్రకటించాల్సి వుండె. తెలంగాణ ప్రజలు తమ సొంత ఇంటిలోనే పరాయి వాళ్లుగా బతుకుతున్నారనీ, కోస్తా వలసవాదులు తెలంగాణా వనరులను దోచుకుంటున్నారని ఎన్.టి.పి.పి. ఆవిర్భావం రోజున మాట్లాడాడు. నిజమే! కానీ తెలంగాణాలో పాతుకుపోయిన దోపిడీ వేళ్లు మరింత లోతైనవి. నేడు తెలంగాణ ఎదుర్కుంటున్న అనేక సమస్యలకూ సామ్రాజ్యవాదానికీ ప్రత్యక్ష సంబంధం వుంది. మరి సామ్రాజ్యవాద విధానాల పట్ల ఎన్.టి.పి.పి వైఖరి ఏంటి? తెలంగాణాలో పెచ్చరిల్లిపోతున్న రాజ్యహింసపై దాని వైఖరి ఏంటి? అంతేకాదు ఇన్నాళ్లూ తెలంగాణకు తాను తలపెట్టిన అన్యాయం గురించి దేవేందర్ గౌడ్ ఆత్మ విమర్శ ఏంటి? మావోయిస్టు పార్టీ తెలంగాణా ఉద్యమాన్ని పూర్తిగా సమర్థిస్తోంది. దానికి నాయకత్వం వహిస్తోంది కూడా. తెలంగాణా ప్రజలు ఎదుర్కుంటున్న ఎన్నో సమస్యలకూ, వివక్షకూ వ్యతిరేకంగా పోరాడుతోంది. దేశ విముక్తిలో భాగంగా తెలంగాణ విముక్తి లక్ష్యంతోనూ అది పోరాడుతోంది. అటువంటి మావోయిస్ట్ పార్టీపై టి.డి.పి. పాలనలో, దేవేందర్ గౌడ్ హోం మంత్రిగా వున్న కాలంలోనూ తీవ్రమైన హింసను ప్రయోగించారు. మరి దీనిపై నేడు ఈయన ఏం మాట్లాడుతున్నాడు? ఇవన్నీ ఎన్.టి.పి.పి.ని నిలదీయాల్సిన ప్రశ్నలు.

ఇకపోతే ఎన్నికలూ, లాబీయింగ్‌ల మీద ఆధారపడిన పార్టీలేవైనా మరింకేవో పార్టీలతో పొత్తులు కడుతాయి. టి.ఆర్.ఎస్. చరిత్ర చూసినా మనకిది అర్థమవుతుంది. అదే విధంగా ఎన్.టి.పి.పి. కూడా అలా పొత్తులు కట్టే అవకాశం వుంది. ఆ పార్టీలు ఎన్.టి.పి.పి.ని తమ అవకాశవాదానికి ఉపయోగించుకునే అవకాశమూ వుంది, కాంగ్రెస్ టి.ఆర్.ఎస్.ను ఉపయోగించుకున్నట్టుగా.

కనుక తెలంగాణ లక్ష్య సాధనే ధ్యేయం అని చెప్పుకుంటున్న వాళ్లెవరైనా, నిజమైన తెలంగాణా శక్తులతో కలిసి విస్తృత ప్రజా వుద్యమాలను నిర్మించాలి. అదే తెలంగాణ సాధనకు దారి. తెలంగాణా ప్రజలు కూడా తెలంగాణా పార్టీలు అని చెప్పుకుంటున్న వాటిని ఉద్యమ బాట పట్టే విధంగా డిమాండ్ చేయాలి. ఉద్యమాల జోలికి పోకుండా ప్రజల చైతన్యాన్ని నీరుగార్చే పార్టీలను, తెలంగాణ ఉద్యమాన్ని తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకునే పార్టీలను బహిర్గతపర్చాలి. ★

# కర్నాటక శాసనసభ ఎన్నికలలో బి.జె.పి. విజయం మతోన్మాద ఫాసిజానికి బలమైన ఊతం

కర్నాటక శాసనసభ ఎన్నికల్లో బి.జె.పి బొటాబొటిగా మెజారిటీ కూడగట్టుకోవడంతో, ఏదో ఒక దక్షిణాది రాష్ట్రంలో అధికారంలోకి రావాలనుకుంటున్న దాని చిరకాల స్వప్నం నెరవేరినట్లైంది. పోటా పోటీగా సాగిన ఎన్నికల యుద్ధంలో పీడిత ప్రజల మౌలిక సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు గాలికొదిలేయడమో, దాటవేయడమో చేసి, మతపరమైన, కులపరమైన సెంటిమెంట్లను రెచ్చగొట్టడానికి డబ్బు బలాన్ని, కండ బలాన్ని విచ్చలవిడిగా వుపయోగించాయి. ఆవిధంగా, ప్రజల ఆకాంక్షలను, మౌలిక అవసరాలను తుంగలో తొక్కి, డబ్బు, మద్యం ఏరులైపారి, కుల, మత ఉన్మాద భావాలు బహిరంగంగా జడలు విప్పుకుని అవే ప్రధాన పాత్ర పోషించాయి. ప్రపంచంలోనే పెద్దది, గొప్పది అని చెప్పుకుంటున్న ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆవిధంగా ఎన్నికల తంతు కొనసాగి, ఈ ప్రజాస్వామ్య బూటకత్వాన్ని బట్టబయలు చేసింది.

బి.జె.పి 224 సీట్లకుగాను 110 సీట్లు చేజిక్కించుకుని ఏకైక పెద్ద పార్టీగా ఎదిగింది. కాంగ్రెస్ 80 సీట్లతో, జనతాదళ్ (సెక్యులర్) 28 సీట్లతో రెండవ, మూడవ స్థానాలకు పరిమితమయ్యాయి. బి.ఎస్.పి, సి.పి.ఐ, సి.పి.ఐ(ఎం), జనతాదళ్ (యునైటెడ్) పార్టీలన్ని కనాకష్టంతో ఒక్కొక్క సీటు కూడా గెలుచుకోలేకపోయాయి. గెలిచిన వాళ్లలో అనేక మంది తక్కువ తక్కువ మెజారిటీతో గెలుపొందటంతో ఓట్ల భాగస్వామ్యంలో వాళ్ల పరిమితుల్ని గణాంకాలు చూపిస్తున్నాయి. బి.జె.పి గెలుపుకోసం సంఘ్‌పరివార్ భారీ నిధులతో, రెట్టించిన వుత్సాహంతో పని చేసిందనేది ముఖ్యంగా పరిగణనలోకి తీసుకోవాల్సిన వాస్తవం. ఈ విజయం నయా వుదారవాద మతోన్మాద ఫాసిస్టు శక్తుల విజయానికి చిహ్నం. గుజరాత్‌లో ఫాసిస్టు హంతకుడు నరేంద్రమోడి విజయం తర్వాత కర్నాటకలోని ఈ గెలుపు ఫాసిస్టు శక్తులకు మరింత ధైర్యాన్నిస్తుంది.

### డబ్బు సంచులు, మద్యం, గుళ్లు-మఠాలు కులం పాత్ర

కర్నాటకలో ఎన్నికల క్రమం ప్రారంభం నుంచీ ముగిసే వరకూ డబ్బు, మద్యం ఏరులై ప్రవహించాయి. ఎన్నికల యుద్ధంలో గత రికార్డులన్నింటిని అధిగమించి అన్ని రాజకీయ పార్టీలు సిగ్గు ఎగ్గు వదిలేసి పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేశాయి. మతపరమైన, కులపరమైన సెంటిమెంట్లు బహిరంగంగా జడలు విప్పుకున్నాయి. ఆవిధంగా దేశంలో ఎన్నికల నియమాలు అపహాస్యం పాలయ్యాయి. అదేవిధంగా ప్రజాస్వామ్య ప్రక్రియ పేరుతో ఈ బూటకపు తంతుకు సాధికారత కల్పించడానికే ఏర్పాటైన ఎన్నికల సంఘం యొక్క చేతకానితనం కూడా బట్టబయలైంది. ఒక్కొక్క ప్రాంతంలో బి.జె.పి, కాంగ్రెస్, జె.డి (ఎస్) అభ్యర్థులు ఒక్కొక్కరు సగటున ఐదు నుంచి ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేశారని మీడియా రిపోర్టులు చెపుతున్నాయి. మరీ ముఖ్యంగా కొన్ని నియోజక వర్గాల్లో, ఇనుప ఖనిజం విస్తృతంగా వున్న బళ్లారి జిల్లాలో బాగా పేరుపడిన 9 సీట్ల కోసం (బి.జె.పి 8 సీట్లు గెలుచుకుంది) దాదాపు అన్ని పట్టణ ప్రాంత నియోజకవర్గాల సీట్ల కోసం ఒక్కొక్క అభ్యర్థి కనీసం 15 నుండి 18 కోట్ల వరకు ఖర్చు చేశాడు. మెజారిటీ జనాభా రోజుకు రెండు పూటలా తిండి కోసం జీవన్మరణ పోరాటం చేస్తున్న రాష్ట్రంలో, 224 నియోజకవర్గాల్లో తక్కువ అంచనా ప్రకారమే ప్రధాన అభ్యర్థులంతా కలిసి 4 వేల కోట్ల రూపాయల కళ్లు తిరిగిపోయే మొత్తాన్ని ఖర్చు పెట్టారు. ఇంత పెద్ద మొత్తంలో వున్న నల్ల డబ్బు భారత ప్రజాస్వామ్య ప్రక్రియ విజయంలోని బండారాన్ని బట్టబయలు చేస్తున్నది. రియల్ ఎస్టేట్ తిమింగలాలతో పాటు బళ్లారికి చెందిన బడా గనుల మాఫియా బి.జె.పి.కి వేల కోట్ల డబ్బు సంచులందించటంలో కీలక పాత్ర పోషించింది. ఇదే మాఫియా బి.జె.పి. తరపున ఆరుగురు ఎం.ఎల్.ఎలను కొనటం యాధృచ్ఛికం కాదు. ఆవిధంగా శాసనసభలో బి.జె.పి. తనకు అవసరమైన మెజారిటీని కాపాడుకుంది. ప్రత్యేకించి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన సెక్షన్లను ప్రలోభపెట్టడానికి డబ్బుతోపాటు మద్యం కూడా తన వంతు పాత్రను పోషించింది. ఈ అభ్యర్థులు సరఫరా చేసిన కల్తీ సారా తాగి బెంగుళూరు శివారు ప్రాంతాల్లో వంద మంది ప్రజలు చనిపోయారు. రియల్ ఎస్టేట్ తిమింగలాలు డబ్బు ఖర్చు పెట్టడమేగాక, చాలా వరకు బి.జె.పి అభ్యర్థులుగా ఎన్నికయ్యారు.

డబ్బు, మద్యంతోపాటు మధ్వా, లింగాయత్ (శైవ మతాన్ని ఆచరించే కులం) విశ్వాసాలు గల వివిధ మఠాలు (మత పరమైన సీట్లు) బి.జె.పికి విస్తృతంగా మద్దతివ్వటంతో దాని గెలుపు సులువైంది. వాస్తవానికి ఈ మఠాలు సంఘ్ పరివార్ క్యాంపెయిన్‌కు కేంద్రాలుగా మారాయి. దశాబ్ద కాలంగా కర్నాటక దక్షిణ కోస్తా ప్రాంతంలో సంఘ్ పరివార్ ముస్లిం వ్యతిరేక సెంటిమెంట్లను రెచ్చగొడుతోంది. లింగాయత్‌కు గుండెకాయ లాంటి హుబ్లీలో

కూడా ‘ఈద్గా మైదానాన్ని’ మళ్లీ ఆక్రమించుకోవడానికి మత వుద్రిక్తతలను రెచ్చగొట్టింది. పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందటానికి లెక్కలు కట్టి పథకం ప్రకారం మత విద్వేషాలను వుపయోగించుకుంది. బి.జె.పి 71 మంది లింగాయత్ అభ్యర్థులను రంగంలోకి దింపి, లింగాయత్ మత గురువుల సేవలను విస్తృతంగా వుపయోగించింది.

## వ్యతిరేక ఓటు పాత్ర

బి.జె.పి. మతతత్వ నయా వుదారవాద ఎజెండా సామాజిక-ఆర్థిక సమస్యలకు సంబంధించిన మౌలిక కారణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించింది. నిత్యావసర ధరలు ఆకాశన్నంటడంతో ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని ఎన్నికల క్యాంపెయిన్‌లో వుపయోగించుకుంది. ద్రవ్యోల్బణం పెరుగుదల పేద ప్రజల్ని తీవ్రంగా దెబ్బ తీసింది. దాదాపు అన్ని సెక్షన్ల ప్రజల్లో పెరిగిన అసంతృప్తిని కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఎ. ప్రభుత్వాన్ని నిందించడానికి బి.జె.పి. వుపయోగించుకుంది. కానీ, సామ్రాజ్యవాదులు రూపొందించిన ప్రపంచీకరణ కార్యక్రమం కింద భారతదేశంలో అమలైనటువంటిదీ, తన స్వంత ఎజెండాగా బి.జె.పి. ఆమోదించిన నయా వుదారవాద ఎజెండా ఈ సమస్యకు ముఖ్య కారణం. దీని గురించి బి.జె.పి. నోరు మెదపలేదు. దాని ప్రాబల్యం ఎక్కువగా వున్న బెంగుళూరు నగరంలో, మౌలిక సౌకర్యాల కల్పనలో గత ప్రభుత్వాల వైఫల్యంపై మధ్యతరగతిలో పెరిగిన అసంతృప్తిని చూపించి పదే పదే రగడ చేసింది. తండ్రీ కొడుకుల ఇద్దరి పార్టీగా పేరుపడిన జె.డి. (ఎస్) అవలంభించిన అవకాశవాద విధానాలపట్ల ప్రజల్లో వున్న తీవ్ర ఆగ్రహాన్ని బి.జె.పి. బలంగా వుపయోగించుకుంది. ఇటువంటి మోసాలన్నింటిని వుపయోగించి కాంగ్రెస్, జె.డి. (ఎస్)ల పట్ల అసంతృప్తి చెందిన ఒక సెక్షన్ ఓటర్లను తనవైపు తిప్పుకొని ఏకైక పెద్ద పార్టీగా ఎదిగింది.

## బి.జె.పి. విజయంతో కర్నాటక ప్రజలకు పొంచివున్న ప్రమాదాలు

బి.జె.పి ప్రజలకు వాగ్దానం చేసింది దాని నయా వుదారవాద ఎజెండా అమలు అనేదాంట్లో సందేహం లేదు. ఇది నిరుద్యోగాన్ని, ద్రవ్యోల్బణాన్ని, వుద్యోగాలు కాంట్రాక్టు వుద్యోగాలుగా మార్చటాన్ని, ఆర్థిక అసమానతల పెరుగుదల మొదలైన వాటిని తీవ్రం చేయటం వంటి అన్ని రుగ్మతలకు కారణమైన సామ్రాజ్యవాద నిర్దేశిత ప్రపంచీకరణ ఎజెండా. సామ్రాజ్యవాదులకు దాస్యం చేసిన కాంగ్రెస్ దీన్ని నెత్తికెత్తుకుని బలంగా అమలు చేసింది. ఇది సంఘ్ పరివార్ యొక్క దుర్మార్గపు మతోన్మాద మౌలిక సిద్ధాంతం కింద అమలయ్యే నయా వుదారవాద విధానం. బి.జె.పి. మతోన్మాద ఫాసిజాన్ని, నయా వుదారవాద సామాజిక ఆర్థిక ఎజెండాతో సంలీనం చేయాలనుకుంటున్నది. శుద్ధ స్వదేశీవాద ఎజెండాగా గొప్పలు చెప్పుకుంటున్న దాని ఎజెండా స్వదేశీవాద ఆర్థిక కార్యక్రమం కాదు. అందులో ఏ సెక్యులర్ ఎజెండా లేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత దాని దౌర్జన్యకర మతోన్మాద పోకడలు పెద్ద ఎత్తున ప్రారంభిస్తుంది. రాజకీయ ప్రత్యర్థుల మీద చర్యలు నామమాత్రమే. గుజరాత్‌లో హంతక నరేంద్ర మోడి నాయకత్వంలో పథకం ప్రకారం చేపట్టిన కార్యక్రమాల బాటలోనే మైనారిటీలకు వ్యతిరేకంగా, ముఖ్యంగా ముస్లింలకు వ్యతిరేకంగా మత ఘర్షణలను రెచ్చగొట్టి హిందూ ఓటు బ్యాంకును నిర్మించుకోడానికి ప్రయత్నిస్తుంది. ఆర్.ఎస్.ఎస్. శైలి మతోన్మాదానికి ఆహారంగా బాబా బుడాన్‌గిరి, ఈద్గా మైదాన్ సమస్యలు ఇప్పటికే వేడిమీదున్నాయి. సామ్రాజ్యవాదులు ముస్లింల మీద ఇస్లాం మీద వుగ్రవాద ముద్ర వేసినప్పటి నుంచి బి.జె.పి, సంఘ్‌పరివార్‌లు అమెరికా, ఇతర సామ్రాజ్యవాదుల నుంచి అనుకూల సంకేతాలు అందుకుంటున్నాయి.

ప్రజలు ఏదో ఒక పార్టీకి ఓటేసినప్పటికి, ఈ పార్టీలన్నీ దోపిడి వర్గాల పార్టీలనేవి వారికి స్పష్టంగానే తెలుసు. మావోయిస్టులు దోపిడీలేని, పీడిత ప్రజలే నిజమైన పాలకులుగా వుండే ప్రత్యామ్నాయ వ్యవస్థను స్థాపించడం కోసం విరామమెరుగని యుద్ధం సాగిస్తున్నారు. తమ ప్రత్యామ్నాయ వ్యవస్థ వైపు పెద్ద ఎత్తున ప్రజల దృష్టిని మళ్లించడానికి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. కానీ, అదింకా ఆ స్థాయిలో ప్రజల దృష్టికి రాలేకపోతున్నది. కర్నాటకలో పశ్చిమ కనుమల్లో మల్నాడు ప్రాంతంలోని ఒక చిన్న ప్రాంతంలో మాత్రమే తమ ప్రభావాన్ని వేయగలిగారు. ఆవిధంగా ఎన్నికల్లో పాల్గొంటున్న ప్రజలకు అదొక్కటే స్పష్టమైన మార్గంగా కన్పిస్తున్నది. దేశంలో కొన్ని చోట్ల రూపుదిద్దుకున్న ఈ ప్రత్యామ్నాయ వ్యవస్థను మావోయిస్టులు ఒకసారి విస్తృత ప్రజానీకం దృష్టికి తీసుకుపోగలిగితే గనుక, ఇకప్పుడు ప్రజలు ఈ పాలకవర్గ పార్టీలన్నింటిని చరిత్ర చెత్త కుప్పల్లోకి విసిరేయడానికి ఖచ్చితంగా సిద్ధమవుతారు.

★

**మార్క్సిజం - లెనినిజం - మావోయిజాన్ని దృఢంగా ముందుకు తీసుకుపోదాం!**

సిద్ధాంత వ్యాసం

# ఒక చిన్న నిప్పురవ్వ బ్రహ్మాండమ

*జనవరి 5, 1930.*

ప్రస్తుత పరిస్థితిని, దానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు, సరిగ్గా అంచనా వేయటంలోనూ, ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయించుకోవటంలోనూ, కొంత మంది కామ్రేడ్స్ ఇప్పటికీ విఫలమవుతున్నారు. విప్లవ పెను తుఫాను వచ్చి తీరుతుందని వారు నమ్ముతున్నప్పటికీ, అది కొద్ది రోజులలోనే వచ్చి తీరుతుందని వారు విశ్వసించటం లేదు. అందువల్లే కియాంగ్సీని ఆక్రమించుటకు వేసిన ప్లానును వ్యతిరేకిస్తున్నారు. ఫుకియెన్, క్వాంటుంగ్, కియాంగ్సీ సరిహద్దులలో మూడు ప్రాంతాలలోనూ, తిరుగుబోతు గెరిల్లా చర్యలను వారు ఆమోదిస్తున్నారు. అదే సమయంలో గెరిల్లా ప్రాంతాలలో కమ్యూనిస్టుల నాయకత్వాన రాజకీయాధికారాన్ని స్థాపించుకోవటం యొక్క ప్రాముఖ్యతను లోతుగా అర్థం చేసుకోకపోవటం వల్ల, విముక్తి ప్రాంతాన్ని బలపర్చుకొని, విస్తృతపరుచుకోవటం ద్వారా దేశవ్యాపిత విప్లవోధృతిని వేగిరపరచాలనే భావాన్ని లోతుగా అర్థం చేసుకోలేకపోతున్నారు. విప్లవోద్యమం వున్నత దశకు చేరుకోవడం దగ్గరి భవిష్యత్తులో జరుగదని, అందువల్ల చాలా కష్టపడి విప్లవ కేంద్రాన్ని ఒకచోట స్థాపించడం అవసరమైన శ్రమ అనే భావించుతారు. నిలకడలేని గెరిల్లా చర్యలు అనే సులభమైన పద్ధతి ద్వారా, రాజకీయ పలుకుబడిని విస్తృత పరుచుకోవాలని సూచిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలందరినీ, లేదా దాదాపు అందరినీ మనవైపు తిప్పుకున్న తర్వాత, దేశవ్యాపిత సాయుధ తిరుగుబాటుకు ప్రయత్నించాలని, అందులో ఎర్రసైన్యం పాల్గొనడం ద్వారా అది దేశవ్యాపిత విప్లవంగా రూపొందుతుందని, వీరు భావించుతున్నారు. దేశవ్యాపితంగానూ, అన్ని ప్రాంతాలలోనూ, మొదట ప్రజలను మనవైపు తిప్పుకోవాలని, ఆ తర్వాత రాజకీయాధికారాన్ని స్థాపించుకోవాలని సూచించే వీరి సిద్ధాంతము, చైనా విప్లవం యొక్క వాస్తవ పరిస్థితులకు ఏ మాత్రం సరిపడదు. చైనా అర్థవలస దేశమని, దీనిపై పెత్తనాలకు వివిధ సామ్రాజ్యవాదులు పోటీ పడుతున్నారని, వీరు స్పష్టంగా అర్థం చేసుకోక పోవటంవల్లనే, ఆ సిద్ధాంతము వుత్పన్నమవుతుంది. దీనిని స్పష్టంగా అర్థం చేసుకుంటే చైనాలో మాత్రమే, పాలక వర్గాల మధ్య క్లిష్టమైన దీర్ఘకాల యుద్ధం ఎందుకు చెలరేగుతున్నది, ఈ యుద్ధంలో రోజు రోజుకు తీవ్రమై విస్తృతమగుతుండేది, దేశం మొత్తంపై అధికారం కలిగిన ఒకే ప్రభుత్వం ఎందుకు లేకుండా పోయింది, సులభంగానే అర్థం చేసుకోగలుగుతాం. రెండవది: రైతు సమస్య యొక్క తీవ్రతను అర్థం చేసుకోగలుగుతారు. దేశవ్యాపితంగా ఈ రైతాంగ తిరుగుబాట్లు ఈనాటి స్థాయికి ఎలా అభివృద్ధి చెందాయో, అర్థం చేసుకోగలుతారు, మూడవది: కార్మికుల, రైతుల ప్రజాస్వామిక రాజకీయాధికారం స్థాపించాలనే నినాదం సరైనదని గుర్తించగలుగుతారు. నాల్గవది: చైనాకున్న ప్రత్యేక స్వభావం - ఎర్రసైన్యం, గెరిల్లా దళాలు - దళాలు ఏర్పడి వృద్ధి చెందటం, దీనితోపాటు దోపిడివర్గ ప్రభుత్వంతో చుట్టివేయబడిన విముక్తి ప్రాంతాలుండటం, అర్థం చేసుకోగలుగుతారు. మొదటి కారణం నుండే ఇది ఉద్భవించింది. (పాలక వర్గాల మధ్య క్లిష్టమయిన, దీర్ఘమయిన యుద్ధ పరిస్థితి చైనాలో మాత్రమే వుండటం.) ఐదవది: ఎర్రసైన్యం, గెరిల్లా దళాలు, విముక్తి ప్రాంతాలు ఏర్పడి వృద్ధి పొందటం, కార్మికవర్గ నాయకత్వాన సాగుతున్న రైతు పోరాటం యొక్క అత్యున్నత దశయని, అర్థ వలస దేశంలో రైతు పోరాటం విధిగా ఈ రూపం తీసుకుంటుందని, ఈ పోరాట రూపం దేశవ్యాపిత విప్లవోద్యమాన్ని తీవ్రపరిచే అతి ముఖ్యమైన సాధనమని తప్పక గుర్తించగలుగుతారు. ఆరవది: ఎక్కడా కాలూనకుండా, ఎల్లప్పుడు ఒక చోటనుండి మరొక చోటికి పరుగెత్తుతూ సాగించే గెరిల్లా కార్యక్రమం దేశవ్యాపిత విప్లవోద్యమాన్ని పెంచుటకు తోడ్పడదని కామ్రేడ్స్ ఛూటే, మావో-సే-టుంగ్, పాంగ్-చి-మిన్‌ల పంథా ఒక్కటే సరైందని గుర్తించగలుగుతారు. విప్లవ స్థావరాల నేర్పరుచుటకు, ఒక క్రమపద్ధతిన రాజకీయాధికారాన్ని స్థాపించుటకు, వ్యవసాయిక విప్లవాన్ని తీవ్రపరుచుటకు, ఆ తర్వాత పట్టణ రెడ్‌గార్డ్సు దళాలు, జిల్లా రెడ్‌గార్డ్సు కౌంటీ రెడ్ గార్డ్సు, స్థానిక ఎర్రసైన్యం, రెగ్యులర్ ఎర్రసైన్యం - ఈ క్రమంలో ప్రజాసైన్యాన్ని క్రమబద్ధంగా పెంచుకోవడం, అలలు అలలుగా ప్రజారాజకీయాధికారాన్ని విస్తృతపరుచుకోవటం ఈ పంథా



# యిన దావానలాన్ని సృష్టించగలదు

- కామ్రేడ్ మావో

సరైందని గుర్తించగలుగుతారు. సోవియట్ యూనియన్ ప్రపంచం అంతటిలోని విప్లవ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నట్లుగానే, ఈ పంథా ద్వారా చైనా విప్లవ ప్రజలందరి విశ్వాసాన్ని సంపాదించగలుగుతుంది. ఈ పద్ధతి ద్వారా అభివృద్ధి నిరోధక పాలకవర్గాలకు తీవ్రమైన కష్టాలు కలిగించగలుగుతాయి. వారి పునాదులు కదిలించివేసి, వారి పతనాన్ని త్వరితం చేయగలుగుతాం. ఈ పద్ధతి ద్వారానే, ఎర్రసైన్యాన్ని భవిష్యత్తు విప్లవానికి ప్రధాన సాధనంగా రూపొందించగలుగుతాము. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ పద్ధతి ద్వారానే విప్లవోధృతిని త్వరితం చేయగలుగుతాం.

విప్లవ అసహనాన్ని ప్రదర్శించే కామ్రేడ్స్, ప్రతీఘాత విప్లవ శక్తుల బలాన్ని తక్కువ అంచనావేసి, విప్లవ శక్తుల బలాన్ని[2] ఎక్కువ అంచనా వేస్తారు. స్వీయాత్మక ఆలోచన వల్లనే, ఇలాంటి అంచనాలు తయారవుతాయి. అంతిమాన ఇలాంటి అంచనా దుందుడుకు విధానానికి దారితీస్తుంది. మరొకవైపు విప్లవ శక్తుల బలాన్ని తక్కువ అంచనా వేయటం వల్ల, ప్రతీఘాత విప్లవ శక్తుల బలాన్ని ఎక్కువ అంచనా వేయడం వల్ల కూడా మరొక రకమైన తప్పులు దొర్లుతాయి. కనుక చైనాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని అంచనా వేయటంలో ఈ కింది విషయాలను దృష్టిలో వుంచుకోవాలి.

1. చైనా విప్లవ శక్తుల బలం ప్రస్తుతం బలహీనంగా వున్న మాట వాస్తవమే. అదే సమయంలో పాలకవర్గాలకు చెందిన అన్ని నిర్మాణ సంస్థలు కూడా (రాజకీయ ప్రభుత్వ యంత్రాంగ, సైన్యం, రాజకీయ పార్టీలు) బలహీనంగానే వున్నాయి. వెనుకబడిన, సాంఘీకంగా, ఆర్థికంగా, బలహీనమైన చట్రం మీద ఇవి ఆధారపడి వుండటం వల్ల బలహీనంగా వున్నాయి. పశ్చిమ యూరోపులో, చైనాలో కంటే విప్లవ శక్తులు బలంగా వున్నప్పటికీ, అక్కడ అభివృద్ధి నిరోధక పాలకవర్గాలు, అక్కడి విప్లవ శక్తులకంటే, అనేక రెట్లు బలంగా వుండటం వల్ల, ఆ దేశాలలో విప్లవాలు ప్రారంభం కావటంలేదు. చైనా విప్లవ శక్తులు ప్రస్తుతం బలహీనంగా వున్నప్పటికీ, ప్రతీఘాత విప్లవ శక్తులు కూడా సాపేక్షికంగా బలహీనంగా వుండటం వల్ల, చైనా విప్లవం ఉధృతంగా పెరిగి తీరుతుంది.

2. 1927 విప్లవం ఓడిపోవటంతో విప్లవ శక్తులు చాలా బలహీనపడటం వాస్తవమే. మిగిలిన విప్లవ శక్తులు బలహీనంగానే వున్నాయి. ఈ పరిస్థితి మాత్రమే చూసి కొందరు నిరుత్సాహ పడుతుంటారు. కానీ ప్రధాన విషయాలన్నీ పరిశీలించినపుడు పరిస్థితి మరొక విధంగా వుంటుంది. "ఒక చిన్న నిప్పురవ్వ బ్రహ్మాండమయిన దావానలాన్ని సృష్టించగలదు." అన్న చైనా సూక్తి మనకు అన్వయించుతుంది. మరొక మాటలో చెప్పాలంటే, మన శక్తులు బలహీనంగా వున్నప్పటికీ, అవి చాలా త్వరగా పెరిగి తీరుతాయి. ప్రస్తుత చైనా పరిస్థితుల్లో అవి పెరగటానికి అవకాశముండటమే కాదు, అవి పెరిగి తీరుతాయి కూడానూ. మే 30 ఉద్యమం, ఆ తర్వాత వచ్చిన గొప్ప విప్లవం దీనినే రుజువు పరుస్తాయి. ఒక విషయాన్ని పరిశీలించేటప్పుడు దాని మూల సారాంశాన్ని పరిశీలించాలి. కానవచ్చే విషయం లోపలికి వెళ్లటకు తలుపు దగ్గర వుండే ద్వారపాలకుడు మాత్రమే, ఈ తలుపు దాటిన వెంటనే ప్రధానాంశాన్ని పట్టుకోవాలి. ఇదొక్కటే నమ్మదగిన శాస్త్రీయ పరిశీలనా పద్ధతి.

3. అదేవిధంగా ప్రతీఘాత విప్లవ శక్తులను అంచనా వేసుకోవడంలో, వాటి పై ఆకారాన్ని మాత్రమే చూడకూడదు. వాటి ప్రధానాంశాన్ని పరిశీలించాలి. హూనాన్, కియాంగ్సీ సరిహద్దు ప్రభుత్వం ఏర్పడిన ప్రారంభ రోజుల్లో వర్గ శత్రువు యొక్క బలాన్ని హూనాన్ రాష్ట్ర కమిటీ పూర్తిగా తక్కువ అంచనా వేసింది. గడ్డి పోచతో పోల్చింది. ఇది పూర్తిగా తప్పు అంచనా. కొంత మంది కామ్రేడ్స్ నిజంగానే ఈ అంచనాతో ఏకీభవించారు. ఆ సమయంలో (1928 మే నుండి జూన్ వరకు) హూనాన్ పాలకుడు టాటీ-పింగోను గురించి అంచనా వేస్తూ "అతి బలహీనుడని" "అతి భయస్తుడని" వర్ణించింది. ఇప్పటికీ ఈ పదాలు పరిహాస పదాలుగా

**కామ్రేడ్ మావో 32వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయ సాధనలో దృఢంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేద్దాం**

మిగిలిపోయాయి. ఇలాంటి అంచనా రాజకీయ రంగంలో విధిగా దుందుడుకు విధానాలకు దారి తీసింది. కానీ ఆ సంవత్సరం నవంబరు నుండి 1929 ఫిబ్రవరి వరకు, ఆ నాలుగు నెలల కాలంలో (చాంకై-షేక్, క్వాంగ్సీ సైనిక భూస్వాముల మధ్య యుద్ధం ప్రారంభం కాకముందు[4]) చింగ్‌కాంగు పర్వతాలపై శత్రువు యొక్క "సంయుక్త అణచివేత దాడి"[5]ని ఎదుర్కోవలసి వచ్చినపుడు, కొంత మంది కామ్రేడ్స్ "ఎర్రజెండాను ఎంతకాలం నిలబెట్టగలుగుతాం?" అని ప్రశ్నించారు. వాస్తవానికి, ఆ సమయంలో, చైనాలో, బ్రిటన్, అమెరికా, జపాన్‌ల మధ్య బహిరంగంగా తగాదా ప్రారంభమయింది. చాంకై-షేక్, క్వాంగ్సీ ముఠా పెంగ్‌యా సియాంగ్‌ల మధ్య క్లిష్టమయిన యుద్ధ పరిస్థితి రాజుకుంటూ వుంది. ప్రతీఘాత విప్లవం తగ్గు ముఖం పట్టిన కాలమిది విప్లవ పరిస్థితి పెరుగుతున్న కాలమిది. అయినా ఎర్రసైన్యంలోనూ, స్థానిక పార్టీలోనూ, నిస్పృహతో కూడిన భావాలు తలయెత్తాయి. కేంద్ర కమిటీ కూడా, పైకి కనపడే విషయాలే చూచి, నిస్పృహతో కూడిన విధానాన్ని చేపట్టింది. కేంద్ర కమిటీ యొక్క ఫిబ్రవరి లేఖ పార్టీలో ఆనాడున్న నిస్పృహతో కూడిన పరిశీలనకు దృష్టాంతం.

**4.** ఉపరితలాన్ని మాత్రమే చూచి, తన ముందున్న ప్రధానాంశాన్ని గుర్తించలేని కామ్రేడ్స్ తప్పులు చేసే ప్రమాదముంది. ప్రస్తుత భౌతిక పరిస్థితి అలాంటిది. ముఖ్యంగా ఎర్రసైన్యం యుద్ధంలో ఓడిపోయినపుడు, లేదా చుట్టి వేయబడినపుడు, లేదా బలమైన శత్రు సైన్యం చేత తరమబడినపుడు వారు తమకున్న ద్రవ్య కొరతను, పరిమితమయిన, నిర్దిష్టమయిన పరిస్థితిని అతిగా అంచనా వేసుకొంటూ, నిరుత్సాహానికి గురవుతారు. దాని నుండి చైనాలో పరిస్థితి, ప్రపంచ పరిస్థితి మొత్తంగా నిరుత్సాహంగా వున్నట్లుగానే భావించుతూ వుంటారు. అంతేగాక, విప్లవ విజయానికి గల అవకాశాలను తక్కువ అంచనా వేస్తుంటారు. మొత్తం పరిస్థితి యొక్క సారాంశాన్ని గురించి శాస్త్రీయ పరిశీలన లేకపోవటంవల్ల, ఉపరితలాన్ని మాత్రమే చూసి సారాంశాన్ని తోసి వేయడం జరుగుతూ వుంటుంది. విప్లవం వున్నత దశకు అభివృద్ధి చెందుటకు తోడ్పడే వైరుధ్యాలు పెరుగుతున్నాయా? లేదా? అనే అంశంపై చైనాలో విప్లవం వున్నత దశకు త్వరలో చేరుకుంటుందా? లేదా? అనే సమస్య ఆధారపడుతుంది. సామ్రాజ్యవాద దేశాల మధ్య, సామ్రాజ్యవాదులకు - వారి దేశాల్లోని కార్మికులకు మధ్య, వైరుధ్యాలు ప్రపంచ వ్యాపితంగా పెరుగుతున్నాయి. అందువల్ల చైనాపై ఆధిపత్యం సంపాదించుకోవడానికి సామ్రాజ్యవాద దేశాల మధ్య ఘర్షణ తీవ్రంగాక తప్పదు. చైనాపై పెత్తనం కొరకు సామ్రాజ్యవాదుల మధ్య ఘర్షణ పెరిగేకొద్దీ, సామ్రాజ్యవాదానికి మొత్తం చైనా జాతికి మధ్య వైరుధ్యమూ సామ్రాజ్యవాదుల మధ్యనే వైరుధ్యాలు ఒకే సమయంలో పెరుగుతాయి. తత్ఫలితంగా చైనా అభివృద్ధి నిరోధక పాలకవర్గాల వివిధ ముఠాల మధ్య క్లిష్టతరమయిన యుద్ధం రోజు రోజుకు పెరిగి విస్తృతమవుతుంది, వారి మధ్య వైరుధ్యాలు ఇంకా పెరగడానికి దోహదం చేస్తుంది. చైనా అభివృద్ధి నిరోధక పాలకవర్గ ముఠాల మధ్య వైరుధ్యాలు, క్లిష్టతరమయిన యుద్ధ పరిస్థితి తీవ్రమయ్యే కొద్దీ ప్రజలపై పన్నుల భారం పెరుగుతుంది. ఇది అభివృద్ధి నిరోధక పాలకవర్గాలకు, పన్నులు కట్టే విస్తృత ప్రజానీకానికి మధ్య వైరుధ్యాలను తీవ్రం చేస్తుంది. సామ్రాజ్యవాదానికి, చైనా జాతీయ పరిశ్రమలకు మధ్య గల వైరుధ్యం వల్ల, చైనా పెట్టుబడిదారులు సామ్రాజ్యవాదుల నుండి తమకు అనుకూలమైన సదుపాయాలను పొందలేరు. అందువల్ల చైనా పెట్టుబడిదారులు కార్మికులను తీవ్రంగా దోచుకోవడం ద్వారా బయటపడాలని చూస్తారు. దీనిని కార్మికులు ప్రతిఘటించ పూనుకుంటారు. తత్ఫలితంగా, చైనా బూర్జువా వర్గానికి, కార్మిక వర్గానికి మధ్య వైరుధ్యం తీవ్రమవుతుంది. సామ్రాజ్యవాదుల వ్యాపార దాడి తీవ్రం కావటంతో, పెట్టుబడిదారి వ్యాపారస్తుల దోపిడి తీవ్రం కావటంతో ప్రభుత్వ పన్నుల భారం పెరగటంతో, భూస్వామ్య వర్గానికి, రైతులకు మధ్య వైరుధ్యం తీవ్రమవుతుంది. కౌలు రేటు, వడ్డీ రేటు దోపిడీ తీవ్రమవుతుంది. భూస్వాముల ఎడల రైతుల ద్వేషం పెరుగుతుంది. విదేశీ వస్తువుల ఒత్తిడి, కార్మిక రైతు ప్రజాసామాన్యం యొక్క కొనుగోలు శక్తి క్షీణించటం, ప్రభుత్వ పన్నులు పెరగటం వీటి వల్ల చైనాలోని సొంత వస్తూత్పత్తిదారులు దివాళా తీస్తున్నారు. ఆహార పదార్థాలు, నిధులు కొరతగా వున్నప్పటికీ, అభివృద్ధి నిరోధక ప్రభుత్వం తన సైన్యాలను పెంచుతూ, యుద్ధాన్ని విస్తృత పరుస్తున్నది. అందువల్ల, సాధారణ సైనికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ పన్నులు పెరగటం, భూస్వాముల కౌలు, వడ్డీ రేటు పెరగటం, యుద్ధ విధ్వంసకాండ రోజా విస్తృతం కావడం, ఎక్కడ చూచినా, కరువు, దొంగతనాలు విస్తృతం అవటం వల్ల, పట్టణ పేద ప్రజల జీవితం దుర్భరమవుతున్నది. అనేక స్కూళ్ళు డబ్బు కొరత వల్ల మూసివేయబడి, తమ విద్యకు అంతరాయం ఏర్పడుతుందని విద్యార్థులు భయపడుతున్నారు. ఉత్పత్తి విధానం వెనుకబడి వుండటం వల్ల అనేక మంది పట్టభద్రులకు వుద్యోగావకాశాలు లేవు. ఈ వైరుధ్యాలన్నింటిని మనం అర్థం చేసుకోగలిగితే, చైనా ఆర్థిక పరిస్థితి ఎంత నిరాశా జనకంగా, ఎంత అరాచకంగా తయారైందో స్పష్టమవుతుంది. సామ్రాజ్యవాదులకు, సైనిక ప్రభువులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున విప్లవం వచ్చి తీరుతుందని, అది చాలా త్వరలోనే వస్తుందని కూడా మనం అర్థం చేసుకోగలం. చైనా అంతటా ఎండుగడ్డి పరచబడి వుంది. అది మండటానికి సిద్ధంగా వుంది. "చిన్న నిప్పురవ్వ బ్రహ్మాండమైన

దావానలంగా మారుతుంది.'' అనే సామెత ప్రస్తుత చైనా పరిస్థితికి సూటిగా సరిపోతుంది. అనేక ప్రదేశాల్లో చెలరేగిన కార్మిక సమ్మెలు, రైతుల తిరుగుబాట్లు, సైనిక తిరుగుబాట్లు, విద్యార్థుల తిరుగుబాట్లు గమనించితే, ఒక "నిప్పురవ్వ'' బ్రహ్మాండమయిన దావానలాన్ని సృష్టించగలదని స్పష్టమగుతుంది.

1929 ఏప్రిల్ 5వ తేదీన ఫ్రంటు కమిటీ కేంద్ర కమిటీకి రాసిన లేఖలో పై విషయం యొక్క సారాంశం ఈ కింది విధంగా చెప్పబడింది.

"కేంద్ర కమిటీ లేఖ'' (ఫిబ్రవరి 9, 1929) నిరాశలతో గూడిన అంచనాలతో వుంది. భౌతిక పరిస్థితులను, మన శక్తుల బలాన్ని తక్కువగా అంచనా వేస్తుంది. చింగ్‌కాంగ్ పర్వతాలపై కొమింటాంగ్ మూడవ "అణచివేత'' దాడి, ప్రతీఘాత విప్లవం యొక్క అత్యున్నత దశ. అయితే, దీనితో అది ఆగిపోయింది. అప్పటి నుండి, ప్రతీఘాత విప్లవ వుధృతం క్రమంగా తగ్గింది. విప్లవ ఉధృతి పెరిగింది. కేంద్ర కమిటీ వివరించిన ప్రకారం పార్టీ పోరాట శక్తి, నిర్మాణ బలం బలహీనపడినప్పటికీ, వాటిని త్వరలోనే పునరుద్ధరించుకోగలం. ప్రతీఘాత విప్లవం తగ్గుముఖం పట్టే కొద్దీ మన కామ్రేడ్స్‌లోని స్తబ్ధత త్వరలోనే తొలగిపోతుంది. ప్రజలు మనవైపుకు వచ్చి తీరుతారు. కొమింటాంగ్ అమలు జరుపుతున్న హత్యాకాండ విధానం వల్ల "చేపలు ఇంకా లోతు నీళ్లలోకి[6]'' వెళ్లిపోతాయి. సంస్కరణవాదం ప్రజలను ఇంకా ఏ మాత్రం ఆకర్షించలేదు. ప్రజలను తనవైపు తిప్పుకోవడంలో ప్రస్తుత పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీతో పోటీ చేయగలిగిన మరొక పార్టీ లేదు. పార్టీ ఆరవ జాతీయ కాంగ్రెసు నిర్ణయించిన రాజకీయ పంథా[7] నిర్మాణ పంథా సరైనవి... ప్రస్తుత విప్లవ దశ సోషలిస్టు దశ కాదు. అది ప్రజాస్వామిక విప్లవ దశ. పార్టీ యొక్క కర్తవ్యం (ఇక్కడ పెద్ద పట్టణాలు అని చేర్చి వుండవలసింది[8].) తక్షణ సాయుధ తిరుగుబాట్లకు ప్రయత్నించడం కాకుండా, ప్రజలను మనవైపు తిప్పుకోవడానికి కృషి చేయాలి. అయినా విప్లవ పరిస్థితి త్వరత్వరగా అభివృద్ధి చెందుతుంది. సాయుధ తిరుగుబాట్ల కొరకు అవసరమైన ప్రచారం చేయాలి. ఏర్పాట్ల కొరకు మనం ఇప్పటి నుండి పూనుకోవాలి. ప్రస్తుత అరాచక పరిస్థితుల్లో సరైన నినాదాలు, సరైన దృక్పథం ద్వారానే మనం ప్రజలకు నాయకత్వం వహించగల్గుతాం. అలాంటి దృక్పథం తీసుకోవడం ద్వారానే, మన పార్టీ పోరాట శక్తిని తిరిగి పునరుద్ధరించుకోగల్గుతాం. విప్లవంలో విజయం సాధించడానికి కార్మికవర్గ నాయకత్వం మాత్రమే కీలకపాత్ర నిర్వహించగలుగుతుంది. ప్రస్తుత దశలో ముఖ్య పారిశ్రామిక కేంద్రాలలో పార్టీ శాఖలు ఏర్పరచటం పార్టీకి కార్మికవర్గ పునాదిని తయారు చేసుకోవటం ముఖ్యమైన నిర్మాణ కర్తవ్యాలు, పట్టణాలలో పీడిత ప్రజల పోరాటాలను అభివృద్ధి పరచడానికి, విప్లవ ఉధృతి పెంచటానికి, విప్లవ ప్రాంతాలలో పోరాటాన్ని అభివృద్ధి పరచడం, చిన్న చిన్న ప్రాంతాలలో విముక్తి స్థావరాలను ఏర్పరచుకోవటం, ఎర్రసైన్యాన్ని సృష్టించుకొని, విస్తృతం చేసుకోవటం-ప్రధాన పాత్ర వహించుతాయి. అందువల్ల పట్టణాల్లో పోరాటం వదులుకోవటం తప్పు. అదే సమయంలో, పల్లె ప్రాంతంలో రైతు ఉద్యమం పెరిగితే, రైతు బలం పెరిగి, కార్మిక బలం తరుగుతుందని, తద్వారా, విప్లవానికి నష్టం వాటిల్లుతుందని, మన పార్టీ సభ్యులు భయపడటం కూడా తప్పు. అర్ధవలస చైనా దేశంలో, కార్మికవర్గ నాయకత్వం లేకపోతే, రైతు పోరాటాలు విఫలమయి తీరుతాయి. కానీ, కార్మిక పోరాటం కంటె రైతు పోరాటాలు ఎక్కువ బలంగా పెరిగితే, విప్లవానికి ఎలాంటి నష్టం జరగదు.

ఎర్ర సైన్యం యొక్క పోరాట ఎత్తుగడల సమస్యపై ఆ లేఖలో జవాబు:-

"ఎర్ర సైన్యాన్ని కాపాడటానికి, ప్రజలను ఉత్తేజ పరచడానికి, మన బలగాలను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టాలని, పల్లె ప్రాంతంలో విస్తృతమయిన ప్రాంతంలో వాటిని వికేంద్రీకరణ చేయాలని, శత్రు దాడికి ప్రధానంగా గురవుతున్న కామ్రేడ్స్ మావో-సే-టుంగ్, ఛూటేలను రంగం నుండి మార్చాలని కేంద్ర కమిటీ సూచించింది. ఇది అవాస్తవికమైన దృక్పథం. 1927-28 చలికాలంలో మన సైన్యాన్ని చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టి, విస్తృతమయిన గ్రామీణ ప్రాంతంలో వికేంద్రీకరణ చెయ్యాలని, ప్లానులు తయారుచేశారు. ప్రతి కంపెనీ లేక బెటాలియన్ స్వతంత్రంగా పోరాటం జరపాలని, ప్రజలను ఉత్తేజ పరచడానికి గెరిల్లా పోరాట ఎత్తుగడలను అవలంబించాలనీ, శత్రు దాడికి గురికాకుండా తప్పుకోవాలని నిర్ణయించి, అనేకసార్లు అమలుజరుప ప్రయత్నించాం. కానీ ప్రతిసారి విఫలమయ్యాం. ఇందుకు కారణాలు. 1) ఎర్రసైన్యం సైనికుల్లో ప్రధాన భాగం బయటి నుండి వచ్చినవారు. వారి గత జీవితం, అనుభవాలు, స్థానిక రెడ్‌గార్డ్సు యొక్క జీవితం, అనుభవాలకు భిన్నమైనవి. 2) చిన్న చిన్న గ్రూపులుగా విడిపోవటం వల్ల నాయకత్వం బలహీనపడుతుంది. క్లిష్ట పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోలేం. అపుడు సులభంగా ఓటమికి గురవుతాం. 3) శత్రువు మన చిన్న యూనిట్లను విడి విడిగా, ఒకదాని తర్వాత మరొక దానిని తుడిచివేయగలుగుతాడు. 4) క్లిష్ట పరిస్థితులు తీవ్రమయ్యే కొద్దీ, మన పోరాట శక్తులను కేంద్రీకరించవలసిన అవసరం, నాయకులు పోరాటంలో దృఢంగా నిలువటం అత్యంతావశ్యకం. ఆ విధంగానే శత్రువుకు వ్యతిరేకంగా,

మన ఆంతరంగిక ఐక్యత సాధించగలుగుతాం. పరిస్థితులు అనుకూలంగా వున్నపుడే, మన శక్తులను గెరిల్లా చర్యల కొరకు చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టడం సాధ్యమవుతుంది. అపుడు మన నాయకులు సైనికుల వెంటనే వుండవలసిన అవసరం లేదు. పరిస్థితులు వ్యతిరేకమయినపుడు నాయకులు సైనికుల వెంటనే వుండి తీరాలి.

ఇందులో ఒక బలహీనత వుంది. మన శక్తులను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టడం వల్ల వచ్చే కష్టాలు చెప్పబడ్డాయి. అంతే చాలదు, మన శక్తులను కేంద్రీకరించటం వల్ల వచ్చే లాభాలు వివరింపబడలేదు. మన శక్తులను కేంద్రీకరించడం వల్ల శత్రు సైన్యం యొక్క పెద్ద యూనిట్లను తుడిచివేయగలుగుతాం. పట్టణాలను ఆక్రమించుకోగలుగుతాం. శత్రువు యొక్కపెద్ద యూనిట్లను ధ్వంసం చేసిన తర్వాతనే పట్టణాలను ఆక్రమించుకొన్న తర్వాతనే, విస్తృత భూభాగంలో ప్రజలను ఉత్తేజపరచగలుగుతాం. పక్కన వున్న అనేక కౌంటీలకు రాజకీయాధికారాన్ని విస్తృతం చేయగలుగుతాం. ఆ విధంగా మాత్రమే మనం విస్తృతమైన ప్రాంతంలో ప్రభావాన్ని (రాజకీయ పలుకుబడిని విస్తృతం చేయుట) కలుగజేయగలుగుతాం. విప్లవ ఉధృతిని త్వరితం చేయగలుగుతాం. రెండు సంవత్సరాల క్రితం హునాన్-కియాంగ్సీ సరిహద్దు ప్రాంతంలోనూ, గత సంవత్సరం పశ్చిమ ఫుకియేన్[9] లోనూ మన మేర్పరచిన ఈ రెండు ప్రభుత్వాల స్థాపన మన సైన్యాల కేంద్రీకరణ వల్లనే సాధ్యమయింది. ఇది సాధారణ సూత్రం. మన శక్తులను ఎపుడూ విభజించమా? తప్పకుండా విభజించుతాం. చిన్న ప్రాంతంలో మన శక్తులను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టడం గురించి, ఎర్ర సైన్యం యొక్క గెరిల్లా ఎత్తుగడలను గురించి ఫ్రంట్ కమిటీ, కేంద్ర కమిటీకి రాసిన లేఖ ఈ విధంగా చెప్పింది.

గత 3 సంవత్సరాల పోరాటం నుండి మనం నేర్చుకుని, అవలంభించిన ఎత్తుగడలు గత చరిత్రలో గాని, ఆధునిక చరిత్రలోగాని, చైనాలోగాని, మరి ఇతర దేశాలలోగాని అమలు జరుపబడి వుండలేదు. మన ఎత్తుగడల ద్వారా ప్రజలను పోరాటానికి అంతకంత ఎక్కువ విస్తృతంగా ఉత్తేజపరచగల్గుతాం. ఎంత బలవంతమైన శత్రువునైనా ఎదిరించి, నిలువగలుగుతాం. మనవి గెరిల్లా ఎత్తుగడలు, అవి ఈ కింది విధంగా వుంటాయి :

"ప్రజలను ఉత్తేజపరచడానికి మన బలాలను విభజించాలి. శత్రువుపై దెబ్బ తీయడానికి మన బలాలను కేంద్రీకరింపచేయాలి.''

"శత్రువు ముందుకు వచ్చినపుడు మనం వెనక్కు తగ్గుతాం. శత్రువు విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు చికాకు పరుస్తాం. శత్రువు అలసినపుడు మనం దాడి చేస్తాం. శత్రువు వెనకడుగు వేసినపుడు మనం వెంటబడి తరుముతాం.''

''మన స్థిరత్వం కల్గిన విప్లవ కేంద్రాలను విస్తృత పరచుకొనుటకు[10] అలలు అలలుగా ముందుకు కొనసాగే విధానాన్ని అవలంభించాలి. బలమైన శత్రువు వెంటబడి తరిమినపుడు వాటిని చుట్టివేసే విధానాన్ని అవలంభించాలి.''

"అతి తక్కువ కాలంలో వీలయిన మంచి పద్ధతుల ద్వారా, అత్యధిక ప్రజలనుత్తేజపరచాలి.''

ఈ ఎత్తుగడలు వలను పన్నుట లాంటిది. ఏ సమయంలోనైనా, వలను విసరడానికి, వలను లాగడానికి సిద్ధంగా వుండాలి. ప్రజలను మనవైపు తిప్పుకోవటానికి వలను వేయవలసి వుంటుంది. శత్రువుపై దెబ్బతీయడానికి వలను లాగవలసి వుంటుంది.

గత 3 సంవత్సరాలలో మనం అవలంభించిన ఎత్తుగడలు ఇవి:

ఇక్కడ "వలను విసరడం'' అంటే ఒక చిన్న ప్రాంతంలో మన శక్తులను గ్రూపులుగా విడగొట్టడం. ఉదాహరణకు హునాన్-కియాంగ్సీ సరిహద్దులో యెంగ్షేన్ కౌంటీ పట్టణాన్ని పట్టుకున్నపుడు మన 29-31 రెజిమెంట్లను యెంగ్షేన్ సరిహద్దు ప్రాంతంలో చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టాం. మూడవసారి యెంగ్షేన్ పట్టణాన్ని పట్టుకున్నప్పుడు, తిరిగి మన సైన్యాలను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టాం. ఆన్ ఫు సరిహద్దు ప్రాంతానికి 31వ రెజిమెంటును, విన్ హువాకు 29వ రెజిమెంటును, కియాన్ సరిహద్దు ప్రాంతానికి 31వ రెజిమెంటును పంపించాం. గత ఏప్రిల్, మే నెలల్లో దక్షిణ కియాంగ్సీ కౌంటీలలోనూ, గత జూలైలో పశ్చిమ ఫుకియెన్ కౌంటీలలోనూ మన సైన్యాలను తిరిగి విడగొట్టాం. పరిస్థితులు మనకు అనుగుణంగా ఉన్నపుడు, నాయకత్వ సంస్థలు బలంగా వున్నప్పుడు మాత్రమే విస్తృతమైన ప్రాంతంలో, మన సైన్యాలను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టగలుగుతాం. ప్రజలను మన వైపు తిప్పుకోవడం, వ్యవసాయిక విప్లవాన్ని తీవ్రపరచడం రాజకీయాధికారాన్ని స్థాపించడం, ఎర్ర సైన్యాన్ని స్థానిక సాయుధ దళాలను పెంచుకోవటం - ఈ కర్తవ్యాలను సాధించాలంటే, మన సైన్యాలను చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టవలసి వుంది. ఈ కర్తవ్యాలు సాధించలేనపుడు, మన సైన్యాలను విడగొట్టగూడదు. అలా విడగొట్టితే మనకు ఓటమి తప్పదు. ఎర్ర సైన్యం బలహీనపడుతుంది. చెంగ్ - చౌపై దాడి చెయ్యడానికి హునాన్-కియాంగ్సీ సరిహద్దు ప్రాంతంలో రెండు సంవత్సరాల క్రితం, ఆగస్టులో మన సైన్యాలను విడగొట్టడం వల్ల మనకు ఓటమి తప్పలేదు. పై రెండు పరిస్థితులుంటే మాత్రం, మన బలాలను విభజించవచ్చు. అపుడు మన బలాలు కేంద్రీకరణ కంటే, విభజనే

ఎక్కువ లాభకరం.

కేంద్ర కమిటీ ఫిబ్రవరి లేఖ సరైందికాదు. నాల్గవ సైన్యంలో చాలా మంది కామ్రేడ్స్ పైన చెడ్డ ప్రభావం కలుగజేసింది. ఆ సమయంలో కేంద్ర కమిటీ చాంకై-షేక్, క్వాంగ్సీ సైనిక ప్రభువుల మధ్య యుద్ధం రాకపోవచ్చునని కూడా చెప్పివేసింది. అయినా, తర్వాత కాలంలో, కేంద్ర కమిటీ ఇచ్చిన అంచనాలు, సూచనలు సరిగ్గానే వున్నాయి. తప్పుడు అంచనాలు సరిదిద్దుతూ కేంద్ర కమిటీ మరొక లేఖ పంపింది. ఎర్ర సైన్యానికి కేంద్ర కమిటి రాసిన తప్పులు సవరించకపోయినప్పటికీ, తర్వాత పంపిన లేఖల్లో నిరాశతో కూడిన అంచనాలు లేవు. ఎర్ర సైన్యం యొక్క పోరాట ఎత్తుగడలపైన ప్రస్తుతం కేంద్ర కమిటీ అంచనాలు మన అంచనాలతో దాదాపు అంగీకరిస్తున్నాయి. అయినా ఈ లేఖ కొంత మంది కామ్రేడ్స్‌లో కలిగించిన తప్పుడు ప్రభావం ఇంకా కొనసాగుతూ వుంది. అందువల్ల ఈ విషయమై మరికొంత వివరణ ఇవ్వవలసి వుందని నేను భావించుతూ వున్నాను.

గత ఏప్రిల్ నెలలో, ఒక సంవత్సరంలో కియాంగ్సీ రాష్ట్రాన్ని స్వాధీన పరచుకోవాలని, ఫ్రంట్ కమిటీ, కేంద్ర కమిటీకి ప్రతిపాదించింది. తర్వాత యూటూలో ఆ ప్రతిపాదన అంగీకరిస్తూ ఈ సమస్యపై ఒక నిర్ణయం కూడా చేయబడింది. కేంద్ర కమిటీకి రాసిన లేఖలో ఈ కింది కారణాలున్నాయి.

"చాంకై-షేక్, క్వాంగ్సీ సైనిక ప్రభువుల సైన్యాలు, కియాంగ్ సమీపంలో, ఒక దానిని మరొకటి సమీపించుతున్నాయి. రెండింటి మధ్య యుద్ధం త్వరలో సంభవించనున్నది. ప్రజా పోరాటాల పునఃప్రారంభము వల్ల, అభివృద్ధి నిరోధక పాలకవర్గాల్లో ఘర్షణలు తీవ్రం కావడం వల్ల, త్వరలో విప్లవ వుధృతి పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మన పని ఎలా వుండాలి? దక్షిణ ప్రాంతాలకు సంబంధించినంత వరకు క్వాంటుంగ్, హూనాన్ రాష్ట్రాలలోని దళారి బూర్జువా-భూస్వాముల సైన్యాలు బలంగా వున్నాయి. అంతేగాక హూనాన్‌లో మన దుందుడుకు ఎత్తుగడల ఫలితంగా పార్టీ లోపలా, బయటా మన ప్రజా పునాది పోగొట్టుకున్నాం. ఫుకియేన్, కియాంగ్సీ, చెకియాంగ్ మూడు రాష్ట్రాలలోనూ పరిస్థితి భిన్నంగా వుంది. మొదటిది, మిలిటరీ రీత్యా అక్కడ శత్రువు చాలా బలహీనంగా వున్నాడు. చియాంగ్ పో, చెంగ్[11] నాయకత్వం కింద చెకియాంగ్‌లో ఒక చిన్న రాష్ట్ర సైన్యం మాత్రముంది. ఫుకియేన్‌లో ఐదు శత్రు గ్రూపులకు చెందిన సైన్యాలు ఇప్పటికే ధ్వంసం చేయబడి వున్నాయి. చెన్‌కో-హుయి, లూసింగ్[12] నాయకత్వం కింద సైన్యాలు, బందిపోటు దొంగలు. వీటి పోరాట శక్తి చాలా తక్కువ. సముద్రతీర ప్రాంతంలో వుంచబడిన రెండు నావికా బ్రిగేడ్లు ఇప్పటికీ ఎలాంటి పోరాటంలో పాల్గొనలేదు. నిస్సందేహంగా వాటి పోరాట పటిమ ఎక్కువగా లేదు. చాంగ్-చెన్[13] మాత్రమే కొంత వరకు పోరాడగల్గుతాడు. అయినా, ఫుకియెన్ రాష్ట్ర కమిటీ పరిశీలన ప్రకారం ఇతని దగ్గర కూడా బలమైన రెండు రెజిమెంట్లు మాత్రమే వున్నాయి. దీనికి తోడుగా ఫుకియెన్‌లో అంతటా అరాచకం, గందరగోళం, అనైక్యత తాండవిస్తున్నాయి. కియాంగ్సీలో చూపీ-టే[14] సీ-ఆన్ షి-హుయి[15]ల నాయకత్వం కింద 16 రెజిమెంట్లున్నాయి. ఫుకియెన్ లేక చెకియాంగ్‌లలో వున్న సాయుధ బలాలకంటే, కియాంగ్సీ బలాలు ఎక్కువ బలంగా వున్నాయి. రెండవది, ఈ మూడు రాష్ట్రాలలో దుందుడుకు తప్పులు తక్కువగా జరిగాయి. చెకియాంగ్ పరిస్థితి గురించి స్పష్టంగా తెలియదు. హూనాన్‌లో కంటె, కియాంగ్సీ ఫుకియెన్‌లలో పార్టీ నిర్మాణరీత్యా, ప్రజా పునాదిరీత్యా బలంగా వుంది. ఉదాహరణకు, కియాంగ్సీ పరిస్థితి చూడండి. ఉత్తర కియాంగ్సీలో టెహన్, సియూషుయి, టంగ్‌కూలలో ఇప్పటికీ ప్రజాపునాది మిగిలి వుంది. పశ్చిమ కియాంగ్సీలో నింగ్‌కాంగ్, యెంగ్‌షేన్, లేన్‌హువా, షీచు-ఆన్‌లలో పార్టీ, రెడ్‌గార్డ్సు దళాల బలం ఇప్పటికి కొంత నిలబడి వుంది. ఎర్ర సైన్యపు 2-4 రెజిమెంటులు కియాన్, యెంగ్‌ఫేంగ్, వంగ్‌కో కౌంటీలలో బలం పెంచుకుంటూ వుండటం వలన, దక్షిణ కియాంగ్సీలో పరిస్థితులు మెరుగ్గా వున్నాయి. ఇంకా విశేషమేమిటంటే, వాంగ్-చీ-మిన్ నాయకత్వం కింద వున్న ఎర్ర సైన్యం ఇంకా మిగిలి వుంది. ఈ పరిస్థితులన్నీ నాంచాంగ్‌పై దాడి చేయుటకు మంచి అవకాశాలు కల్గిస్తున్నాయి. 'కొమింగ్‌టాంగ్ సైనిక ప్రభువుల మధ్య దీర్ఘకాల యుద్ధం కొనసాగుతున్న సమయంలో, కియాంగ్సీ రాష్ట్రం కొరకు పశ్చిమ ఫుకియేన్, చెకియాంగ్‌ల కొరకు గూడ మనం చాంకైషేక్, క్వాంగ్సీ ముఠాలతో పోరాడాలని మేము కేంద్ర కమిటీకి రెకమెండ్ చేస్తున్నాం. ఈ మూడు రాష్ట్రాల్లో ఎర్ర సైన్యాన్ని విస్తృత పరచుకోవాలి. ప్రజల స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకోవాలి. ఈ ప్లానును ఒక్క సంవత్సరం లోపల పూర్తి చెయ్యాలి.

కియాంగ్సీని పట్టుకోవడానికి చేసిన ప్రతిపాదనలలో ఒక్క సంవత్సరం గడువు విధించటం ఒక్కటే తప్పు. రాష్ట్రంలోని అంతరంగిక పరిస్థితులపైనే గాక, దేశవ్యాపితంగా త్వరలో విప్లవం ఉధృతంగా వస్తుందనే అంచనాపై ఆధారపడి ఈ నిర్ణయం చేయబడింది. విప్లవోద్యమం ఉధృతి త్వరలో పెరుగుతుందని మనకు నమ్మకం కలిగి వుండకపోతే, కియాంగ్సీని పట్టుకోవడానికి ఒక్క సంవత్సరం గడువు విధించి వుండేవారం కాదు. ఆ ప్రతిపాదనలో సంవత్సరం గడువు విధించటం ఒక్కటే తప్పు. అది చేసి వుండవలసింది కాదు. "త్వరలో విప్లవం ఉధృతంగా వస్తుంది" అన్న వాక్యంలో త్వరలో అన్నమాట అసహనానికి చిహ్నం.

కియాంగ్సీలోని భౌతిక పరిస్థితులను స్వీయ నిర్మాణ శక్తిని గురించి అంచనాలు జాగ్రత్తగా పరిశీలించాలి. కేంద్ర కమిటీకి రాసిన లేఖ వివరించిన స్వీయాత్మక పరిస్థితులేగాక, మూడు భౌతిక పరిస్థితులను స్పష్టంగా చూడవలసి వుంది. మొదటిది కియాంగ్సీ ప్రధానంగా ఫ్యూడల్ ఆర్థిక విధానం కలది. వ్యాపార పెట్టుబడిదారీవర్గం సాపేక్షికంగా బలహీనంగా వుంది. దక్షిణ రాష్ట్రంలోని ఇతర అన్ని రాష్ట్రాలకంటే భూస్వాముల సైనిక బలాలు బలహీనంగా వున్నాయి. రెండవది:- కియాంగ్సీకి స్వంత రాష్ట్ర సైన్యం లేదు. ఇతర రాష్ట్రాల సైన్యాలు ఎప్పుడూ దాని రక్షణకొరకు వుంచబడుతూ వున్నాయి. "కమ్యూనిస్టుల అణచడానికి" "బందిపోటుల అణచడానికి" పంపబడుతున్న ఈ సైన్యాలకు స్థానిక పరిస్థితులు తెలియవు. స్థానిక సైన్యాలలాగా ఈ సైన్యాలకు ఇక్కడ స్వీయప్రయోజనాలు లేవు. అందువల్ల, ఈ పోరాటంలో వారికీ సహజంగానే ఉత్సాహంలేదు. మూడవది:- క్వాంటుంగ్, హాంకాంగ్‌కు సమీపంలో వుంది. దాదాపు అన్ని విధాలా బ్రిటీష్‌వారి ఆధిపత్యంలో వుంది. కియాంగ్సీ అలా కాదు. కియాంగ్సీ సామ్రాజ్యవాదుల పలుకుబడికి సాపేక్షంగా దూరంగా వుంది. ఈ మూడు విషయాలు స్పష్టంగా గ్రహించితే ఇతర అన్ని రాష్ట్రాలకంటే, కియాంగ్సీలోని రైతాంగ తిరుగుబాట్లు ఎందుకు విస్తృతంగా వస్తూండేది. ఎర్ర సైన్యం, గెరిల్లా దళాలు ఎందుకు ఎక్కువ సంఖ్యలో వుండేదీ మనకు బోధపడుతుంది.

"త్వరలో విప్లవ ఉధృతం వస్తుంది" అనే వాక్యంలోని "త్వరలో" అన్న మాటను ఎలా అర్థం చేసుకోవాలి? కామ్రేడ్స్ తరచుగా ఈ ప్రశ్న వేస్తూ వున్నారు. మార్క్సిస్టులు జ్యోతిష్యం చెప్పేవారు కాదు. భవిష్యత్తు పరిణామాలను, మార్పుల యొక్క సాధారణ మార్గాన్ని సూచించుతారేగాని, యాంత్రికంగా ఏ రోజున, ఏ గంటకు, ఏది జరుగుతుందో చెప్పరు; చెప్పకూడదు. కానీ చైనాలో త్వరలో విప్లవం ఉధృతంగా వస్తుందని నేనంటున్నానంటే, కొందరు అంటున్నట్లుగా, "రావచ్చునని" మాత్రంకాదు. అది భ్రమకాదు. అసాధ్యమయినది కాదు. కార్యాచరణకు ప్రాముఖ్యత లేనిదికాదు. సముద్ర తీరం నుండి చూస్తే, దూరంగా, కొద్దిగా, చివర మాత్రం అగుపడుతున్న ఓడలాంటిది. పర్వతాగ్ర భాగం నుండి, తూర్పు దిక్కును చూస్తే - కనపడే లేత కిరణాలను వెదజల్లుతున్న ఉదయభానుడులాంటిది. తల్లి గర్భంలో బయటికి రావడానికి కదలాడుతున్న బిడ్డలాంటిది.

★

---

## వివరణలు

1. కామ్రేడ్ ఫాంగ్-చి-మిన్ కియాంగ్సీ రాష్ట్రానికి చెందిన యియాంగ్ నివాసి. చైనా కమ్యూనిస్టు పార్టీ ఆరవ కేంద్ర కమిటీ సభ్యుడు. ఈశాన్య కియాంగ్సీలోని విముక్త ప్రాంత స్థాపకుడు. పదవ ఎర్రసైన్యం స్థాపకుడు. 1934లో జపాను దురాక్రమణదారులను ప్రతిఘటించుటకు ఎర్రసైన్యం ముందు విభాగానికి నాయకత్వం వహించి ఉత్తరం వైపుకు నడిపాడు. 1935 జనవరిలో విప్లవ ప్రతిఘాత కొమింగ్‌టాంగ్ సైన్యాలతో జరిపిన యుద్ధంలో పట్టుబడ్డాడు. కియాంగ్సీకి చెందిన నాంకింగ్‌లో జూలై నెలలో వీరమరణం పొందాడు.

2. విప్లవ స్వీయాత్మక శక్తులంటే, విప్లవం యొక్క సంఘటిత శక్తులు.

3. లూటి-పింగ్, కొమింటాంగ్ సైనిక ప్రభువు. 1928లో హునాన్ రాష్ట్రానికి కొమింటాంగ్ గవర్నర్.

4. 1929 మార్చి, ఏప్రిల్ యుద్ధం - నాంకింగ్‌లోని కొమింటాంగ్ సైనిక ప్రభువు చాంకైషేక్‌కు, క్వాంగ్సీ రాష్ట్రంలోని సైనిక ప్రభువులయిన లీజంగ్-జెన్, పాయి చంగ్-సిల మధ్య జరిగిన యుద్ధం.

5. హూనాన్, కియాంగ్సీలోని కొమింటాంగ్ సైనిక ప్రభువులు చింగ్‌కాంగ్ పర్వతాల్లోని విముక్తి కేంద్రంపై సాగించిన మూడవ యుద్ధం. ఇది 1928 చివరి నుండి 1929 ప్రారంభం దాకా సాగింది.

6. ఈ సూక్తి మెన్షియస్ నుండి ఇవ్వబడింది. ఒక నిరంకుశ ప్రభువు నిర్బంధానికి తట్టుకోలేక, దేవుడిని తమకు మంచి ప్రభువును ప్రసాదించమని ప్రార్థిస్తారు. అట్టి నిరంకుశ ప్రభువును, చేపలుతినే ఒక నీటి జంతువుతో పోల్చాడు. ఆ నీటి జంతువు "చేపలను లోతు నీటిలోనికి తరుముతుంది."

7. చైనా కమ్యూనిస్టు పార్టీ 6వ కాంగ్రెసు 1928 జూలైలో జరిగింది. 1927 విప్లవం ఓటమి పొందిన తర్వాత చైనా విప్లవం జాతీయ బూర్జువా ప్రజాస్వామిక విప్లవ దశలో, అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విప్లవ దశలో, అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక, విప్లవ దశలో వుందని స్పష్టపరిచింది. విప్లవ ఉధృతి తక్షణమే వచ్చే అవకాశం లేదు గనుక, ప్రజలను క్రమంగా విప్లవం కొరకు సమీకరించాలని కోరింది. చెన్-టూషి మితవాద లొంగుబాటు విధానాన్ని ఈ కాంగ్రెసు నిర్మూలించింది. 1927 ప్రారంభంలోనూ తలెత్తిన దుందుడుకు పద్ధతులకు స్వస్తి చెప్పింది.

8. బ్రాకెట్లలోని వ్యాక్యాలు గ్రంథకర్తే చేర్పించాడు.

9. పశ్చిమ ఫుకియెన్‌లో విప్లవ స్థావరం 1929లో స్థాపించబడింది. చింగ్‌కాంగ్‌లోని ఎర్రసైన్యం తూర్పు వైపు ప్రయాణం సాగించి; ఆ రాష్ట్రంలోని పశ్చిమ విభాగంలో లుంగ్‌యేన్, యెంగ్‌టింగ్, షాన్‌గాంగ్ కౌంటీలో విప్లవ స్థావరాన్ని స్థాపించింది.

*(మిగితాది 4వ పేజీలో...)*

# అమరవీరుల నెత్తుటి పతాకను సమున్నతంగా ఎత్తిపడుదాం!
# అమరవీరుల నెత్తుటితో ఎరుపెక్కిన మార్గంలో ముందుకు సాగుతూ
# విముక్తి ప్రాంతాలను స్థాపిద్దాం, పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా ఉన్నతీకరిద్దాం!!

*(జూలై 28 నుండి ఆగస్ట్ 3 వరకూ అమరవీరుల సంస్మరణ వారం సందర్భంగా, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు)*

> "వేన వేల అమరులు ప్రజల కోసం తమ ప్రాణాల్ని వీరోచితంగా అర్పించారు. వాళ్ల పతాకను సమున్నతంగా ఎత్తిపట్టి, వాళ్ల నెత్తుటితో ఎరుపెక్కిన దారిలో మున్ముందుకు కవాతు చేద్దాం" - కామ్రేడ్ మావో

ప్రియమైన కామ్రేడ్స్,

2007 ప్రారంభంలో విజయవంతంగా ముగిసిన 9వ (ఐక్యతా) కాంగ్రెస్ తర్వాత దేశంలో సాయుధ వ్యవసాయ విప్లవం మరింత వుధృతమైంది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతీఘాతుక పాలకవర్గాలు పాల్పడుతున్న బహుముఖ నిర్బంధ దాడిలో 300 మందికి పైగా మన ప్రియతమ కామ్రేడ్స్ అమరులయ్యారు.

ఈ క్రూర వర్గ యుద్ధంలో వివిధ స్థాయిలకు చెందిన మన పార్టీ నాయకత్వం, క్యాడర్, పి.ఎల్.జి.ఎ. కమాండర్లూ, యోధులూ, వివిధ ప్రజాసంఘాల నాయకులూ, కార్యకర్తలూ, విప్లవ ప్రజానీకమూ శత్రు దాడిని ప్రతిఘటించడంలో అనేక గొప్ప అనుభవాలను పొందారు, అనేక ఎత్తుగడల ఎదురుదాడులను ముందుకు తీసికెళ్లారు. సామ్రాజ్యవాదుల సహాయంతో, సామ్రాజ్యవాదులు రూపొందించిన ఎల్.ఐ.సి. పథకాలూ, ఎత్తుగడలతో భారత ప్రతీఘాతుక పాలకవర్గాలు దేశవ్యాప్త సమన్వయంతో బహుముఖ దాడిని కొనసాగిస్తున్నాయి. ప్రత్యేకించి డీకేలో సల్వాజుడుం పేరుతో కేంద్ర బలగాలు, ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా క్రూర దాడిని కొనసాగిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా మన పి.ఎల్.జి.ఎ., విప్లవ ప్రజానీకం చేసిన వీరోచితమైన, మార్గదర్శకమైన ఎదురు దాడులు ప్రజాయుద్ధం పట్ల మన అవగాహనను పెంచాయి. బలమైన భారత రాజ్యానికీ, రాజ్య ప్రాయోజిత టెర్రిజానికి వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించడానికి అవసరమైన విలువైన పాఠాలను నేర్పాయి. అదే విధంగా బీహార్-ఝార్ఖండ్‌లో టి.పి.సి., జె.పి.సి., శాంతిసేనా వంటి రాజ్య ప్రాయోజిత సాయుధ ముఠాలతో కల్సి పోలీసులూ, పారా మిలిటరీ బలగాలూ చేస్తున్న క్రూర దాడిని ఎదిరిస్తూ మన పి.ఎల్.జి.ఎ. చేస్తున్న ప్రతిదాడి పార్టీకి సంపద్వంతమైన అనుభవాలనిచ్చింది, మిలిటరీ ఎత్తుగడలను సుసంపన్నం చేసింది.



కామ్రేడ్ చారుమజుందార్



కామ్రేడ్ కన్హయ్ ఛటర్జీ

గత అమరవీరుల సంస్మరణ వారం నుండీ దేశంలోని వివిధ గెరిల్లా జోన్లలో, పోరాట ప్రాంతాలలో 230 మందికి పైగా పార్టీకి చెందిన మన ప్రియతమ నాయకులూ, సభ్యులూ, సానుభూతిపరులూ, పి.ఎల్.జి.ఎ.కు చెందిన వీర కమాండర్లూ, యోధులూ, వివిధ ప్రజాసంఘాలకూ, రాజ్యాధికార అంగాలకు చెందిన నాయకులూ, సభ్యులూ, విప్లవ ప్రజలూ నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని ముందుకు తీసికెళ్లే క్రమంలో శత్రువుతో సాహసోపేతంగా పోరాడుతూ తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారు. వీరిలో 130 మంది డీకేలో, 45 మంది బి.జె.లో, 12 మంది ఎన్.టి.లో, 12 మంది ఎ.ఒ.బి.లో, 9 మంది పశ్చిమ బెంగాల్లో, 5గురు ఒడిస్సాలో, ఇద్దరు మహారాష్ట్రలో, ఒకరు ఛత్తీస్‌గఢ్‌లో అమరులయ్యారు. ఈ విప్లవ యుద్ధ క్రమంలో 20 మందికి పైగా మహిళా కామ్రేడ్స్ తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేశారు. ఈ కాలంలో అధిక సంఖ్యలో ప్రజలు కూడా రాజ్యం



కామ్రేడ్ అజయ్

చేతిలో ప్రాణాలు కోల్పోయారు. ప్రత్యేకించి డీకేలో, పశ్చిమ బెంగాల్లోని నందిగ్రాంలో ప్రజలు ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. డీకేలో రాజ్య ప్రాయోజిత విప్లవ ప్రతీఘాత ఫాసిస్ట్ సాయుధ ముఠా అయిన సల్వాజుడుం చేతా, ప్రభుత్వ కిరాయి బలగాల చేత ప్రాణాలు కోల్పోతే, నందిగ్రాంలో సోషల్ ఫాసిస్ట్ సి.పి.ఎం. గూండాల చేత, ప్రభుత్వ కిరాయి బలగాలచేత ప్రాణాలు కోల్పోయారు. డీకేలోని బీజాపూర్ జిల్లా పామేడ్ సమీపంలోని కంచాల్ గ్రామం వద్ద కోవర్టులు ఇచ్చిన సమాచారంతో ఎ.పి. గ్రేహౌండ్స్ జరిపిన దారుణ హత్యాకాండలో ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సాగర్‌తో సహా 18 మంది కామ్రేడ్స్ హత్య చేయబడ్డారు.



కామ్రేడ్ అనురాధా గాంధీ

ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు - కా. అజయ్‌దా 2007 ఆగస్టులో, కా. అనురాధా గాంధీ 2008 ఏప్రిల్‌లో - సెరిబ్రల్ మలేరియా బారిన పడి అమరులయ్యారు. కా. అజయ్‌దా మన పార్టీకి చెందిన చాలా సీనియర్ కామ్రేడ్. కా. అనురాధా గాంధీ కేంద్ర కమిటీకి ఎన్నికయిన అతికొద్ది మహిళా కామ్రేడ్స్‌లో ఒకరు. ఈ ఇద్దరి కేంద్ర కమిటీ నాయకుల అమరత్వం మొత్తం పార్టీకీ, భారత విప్లవానికీ చాలా పెద్ద నష్టం. ఈ కాలంలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు అమరులయ్యారు: ఎ.ఒ.బి. ఎస్.జెడ్.సి. సభ్యుడైన కా. కొమ్మను ఎ.పి.ఎస్.ఐ.బి. పోలీసులు ఒడిస్సా నుంచి ఎత్తుకుపోయి విజయనగరం అడవుల్లో కాల్చి చంపారు. ఇదే జోన్‌కు చెందిన మరొక కా. రణదేవ్ గునుకురాయి ఆంబుష్‌లో శత్రువుతో వీరోచితంగా పోరాడుతూ నేలకొరిగాడు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యుడైన కా. సుకాంతోను మరో ఏడుగురు కామ్రేడ్స్‌తో పాటు ఈస్ట్ సింగ్‌భూమ్‌లోని బిటర్మడ దగ్గర నాగరిక్ సురక్షా సమితి గూండాలూ, స్పెషల్ పోలీసులు కల్సి హత్య చేశారు. ఎన్.టి.లోనూ, మహారాష్ట్రలోనూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేసిన కా. గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్‌నూ ఆయన జీవిత భాగస్వామి ఏసీ సభ్యురాలూ అయిన కామ్రేడ్ రమనూ ఎ.పి.ఎస్.ఐ.బి. వాళ్లు పట్టుకొని వరంగల్ అడవుల్లో హత్య చేశారు.



కామ్రేడ్ సుధీర్ (డి.వి.సి.ఎం.)
మల్కన్‌గిరి జిల్లా

పి.ఎల్.జి.ఎ. చేసిన వివిధ ఆంబుష్‌ల్లో, దాడుల్లో, వివిధ ఎదురుదాడుల్లో, శత్రు బలగాలు చేసిన విప్లవ ప్రతీఘాత దాడుల్లో, ప్రమాదాలూ, అనారోగ్యం మొదలైన కారణాలతో కంపెనీ కమాండర్ కామ్రేడ్ మధు, పి.ఎల్.కమాండర్లు - కామ్రేడ్స్ రతన్, జగదీష్, సైతు, కా. సాగర్ (డి.సి.ఎస్-ఖమ్మం), కా. అరుణ్ (జడ్.సి.ఎం.-ఉత్తర ఛత్తీస్‌గఢ్), కా. బసంత్ యాదవ్ (సబ్ జోనల్ కమాండర్-బీహార్-ఝార్ఖండ్), కా. కుందన్ (బీ-ఝా), కా. సుధీర్ (మల్కన్‌గిరి డి.వి.సి.ఎం.), కా. దసూరాం మాలేకా (బాశధార డి.వి.సి.ఎం.)లు అమరులయ్యారు. ఇంకా అనేక మంది సెక్షన్ కమాండర్లూ, పి.ఎల్.జి.ఎ. యోధులూ, అనేక మంది ఎ.సి.ఎం.లు, పార్టీ సానుభూతిపరులూ, వివిధ స్థాయిల ప్రజాసంఘ నాయకులు భారతదేశంలో ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసికెళ్లడంలో భాగంగా తమ జీవితాలను త్యాగం చేశారు.

అనేక మంది మహిళా కామ్రేడ్లు శత్రు బలగాలతో జరిగిన వీరోచిత పోరాటాల్లో తమ అమూల్యమైన ప్రాణాలర్పించారు. విప్లవ యుద్ధాన్ని ముందుకు తీసికెళ్లాలనే ప్రగాఢ సంకల్పం వాళ్లను ఆఖరి ఊపిరి వరకూ శత్రువుతో ధైర్యంగా పోరాడడానికి ప్రేరేపించింది. అది మన పార్టీకి గర్వకారణమైన గౌరవప్రదమైన విషయం. వాళ్ల త్యాగం విప్లవకారులందరికీ ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుంది. వివిధ కంపెనీలకూ, ప్లటూన్లకూ చెందిన పి.ఎల్.జి.ఎ. యోధలూ, సెక్షన్ కమాండర్లూ, ప్రజా నాయకురాళ్లు అయిన కామ్రేడ్స్ శ్యామల, దేవే, బసంతి, రాధ, గున్ని, రజిత, కుమ్మే, శాంతి, రజిత, సుక్కి, బయ్యక్క, బుద్రి, సన్ని, జోగి, విమల, డీకేలో నల్గురు సి.ఎస్.ఎం. కార్యకర్తలూ, ఎన్.టి.లో కామ్రేడ్స్ జమున, సంగీతలు, ఎ.ఒ.బి.లో కామ్రేడ్స్ భవానీ, విజయ, రత్న, షకీల, శ్వేత, సుజాత, ఒడిస్సాలో కంపెనీ సెక్షన్ కమాండర్ కా. కమల, మహారాష్ట్రలో పి.ఎల్. సభ్యురాలైన వనిత, పి.ఎల్.జి.ఎ. యోధురాలూ, సబ్ డి.వి.సి.ఎం. అయిన కా.

# అమరుల జీవిత చరిత్రలు

## ఉత్తర తెలంగాణ పోరుజంట కామ్రేడ్స్ ఆజాద్, రమలకు ఎర్రెర్రని జోహార్లు

హంతక ముఠాలైన ఎ.పి.ఎస్.ఐ.బి., ఎ.పి. గ్రేహౌండ్స్‌లు పాశవికంగా చేసిన హత్యల జాబితాలో మరో జంటహత్య చేరిపోయింది. ప్రముఖ మావోయిస్టు ఉద్యమనేతగా ఉత్తర తెలంగాణా ప్రజలకే కాక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితుడైన కామ్రేడ్ ఆజాద్‌నూ, ఆయన సహచరి కామ్రేడ్ రమనూ ఈ హంతక ముఠాలు పాశవికంగా హత్య చేశాయి. వీరిని ఎ.పి.ఎస్.ఐ.బి. పోలీసులు మహారాష్ట్రలోని కొల్హాపూర్ నుంచి ఎత్తుకొచ్చి తీవ్రంగా చిత్రహింసలు పెట్టి 2008, ఏప్రిల్ 2వ తేదీన వరంగల్ జిల్లా ఏటూరునాగారం ప్రాంతం కంచనపల్లి గ్రామం వద్ద కాల్చిచంపి తమకు అలవాటైన ఎన్‌కౌంటర్ కథను మరోసారి నిస్సిగ్గుగా చెప్పారు. కానీ ఈ ముఠాల హంతక స్వభావం తెల్సిన రాష్ట్ర ప్రజలెవరూ ఈ ఎన్‌కౌంటర్ కట్టుకథను నమ్మలేదు. కామ్రేడ్స్ ఆజాద్, రమల బంధుమిత్రులూ, ప్రజాసంఘాలూ, మావోయిస్ట్ పార్టీ ఇది ఎన్‌కౌంటర్ కాదనీ ప్రభుత్వ హత్యలనీ ఖండించాయి.

ఈ అమరులిద్దరికీ వినమ్రంగా జోహార్లర్పిద్దాం. వారి ఆశయసాధనకై శపథం చేద్దాం.

కామ్రేడ్ ఆజాద్‌గా సుపరిచితుడైన కామ్రేడ్ సారయ్య (45)ది వరంగల్ జిల్లా, వెలిశాల గ్రామం. గాజర్ల కనకమ్మ, మల్లయ్యల ఐదుగురు పుత్ర సంతానంలో కామ్రేడ్ ఆజాద్ మధ్యముడు. వాళ్లది మధ్యతరగతి కుటుంబం. 7వ తరగతి వరకూ సొంత ఊరిలోనే చదువుకున్న ఆయన 10వ తరగతి నుండీ డిగ్రీ వరకూ హన్మకొండలో చదువుకున్నాడు.

ఉద్యమ ప్రభావం ఉధృతంగా ఉన్న ప్రాంతం కాబట్టి ఆయన సహజంగానే అప్పటి పీపుల్స్‌వార్ ఉద్యమం పట్ల ఆకర్షితుడయ్యాడు. 1985 ప్రాంతంలో ఆయన ఉద్యమ జీవితం ప్రారంభమైంది. దాదాపు అన్ని రంగాల్లోనూ చురుకైన ఆర్గనైజర్‌గా కా. ఆజాద్ పని చేశాడు.



---

జనియాలు అమరులయ్యారు. ఆకాశంలో శాశ్వతంగా, నిరంతరాయంగా ప్రకాశించే ఈ అరుణతారలు అంతిమ విజయం దిశగా సాగిపోయేలా మనకు నిరంతరం ప్రేరణను ఇస్తారు.

ఫిలిప్పైన్స్, బంగ్లాదేశ్, టర్కీ, నేపాల్ ఇంకా ప్రపంచంలో ఇతర చోట్లా నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా ఎందరో కామ్రేడ్స్ తమ విలువైన ప్రాణాలను అర్పించారు. తమ స్వార్థరహిత త్యాగాల ద్వారా సోషలిస్టు విప్లవాన్ని వేగవంతం చేస్తున్న వివిధ ప్రపంచ కార్మిక విభాగాలకు చెందిన ఈ కామ్రేడ్స్ అందరికీ మనం విప్లవ శ్రద్ధాంజలిని అర్పిద్దాం.

మహత్తర ప్రపంచ శ్రామిక వర్గ విప్లవ క్రమంలో అత్యున్నత చైతన్యాన్ని ప్రదర్శించి అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసి మన దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ అమరులైన కామ్రేడ్సందరికీ వినమ్రంగా విప్లవ నివాళులర్పిద్దాం.

ప్రపంచవ్యాప్తంగా దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మానవజాతి విముక్తి కోసం ఈ అమరులందరూ తమ అంతిమ శ్వాసవరకూ పోరాడారు. అమరుల మహోన్నత త్యాగాలు ఎన్నటికీ వృధా కావు. ఈ అమరుల గౌరవార్థమూ, స్మృత్యర్థమూ మనం తలవంచి జోహార్లు అర్పిద్దాం. ఈ అమరుల కుటుంబాలన్నింటికీ హృదయపూర్వకంగా సంతాపాన్ని తెలియజేద్దాం. వాళ్లందరి దుఃఖాన్నీ, జ్ఞాపకాలను పంచుకుంటామనీ, వాళ్ల కష్టాల్లో, బాధల్లో, దుఃఖాల్లో, సంఘర్షణల్లో నిరంతరం వాళ్ల పక్కన నిలబడుతామని ప్రతిజ్ఞ చేద్దాం. అరుణబాటను మరింత ప్రకాశవంతం చేసిన వాళ్ల స్ఫూర్తిదాయకమైన ఆదర్శాలను పాటిస్తామని శపథం చేద్దాం. ఒరిగిన ఈ ప్రజా వీరులూ, వీరనారులూ జ్వలింపజేసిన ఎర్రని మార్గానికి మనల్ని మనం పునరంకితం చేసుకుంటూ ఆ మార్గాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ★

దానితో ఆయనపై పోలీసు నిర్బంధం పెరిగింది. ఒకసారి అరెస్ట్ చేసి చిత్రహింసలు కూడా పెట్టారు. అయితే పోలీసు నిర్బంధం ఆయనలోని విప్లవకారుడిని బలహీన పరచలేక పోయింది. తన సంసిద్ధత మరింత పెరిగి 1990లో పూర్తికాలం కార్యకర్తగా అజ్ఞాత జీవితంలోకి వచ్చాడు. వరంగల్ జిల్లాలోని చిట్యాల, పరకాల ప్రాంతంలో ప్రజలను పోరాటాల్లోకి సంఘటితం చేయడానికి తీవ్రంగా కృషి చేశాడు. ఆయన చురుకైన ఆచరణ, పోరాట సామర్థ్యం వల్ల 1994లో జరిగిన వరంగల్ జిల్లా మహాసభ తనను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకుంది.

1996లో ఉత్తర తెలంగాణాలో మొట్ట మొదటి ప్లాటూన్ ఏర్పడింది. ఆ ప్లాటూన్‌కు కామ్రేడ్ ఆజాద్ మొదటి కమాండరూ, మొదటి పి.పి.సి. కార్యదర్శీ అయ్యాడు. మిలిటరీ పరంగా ఆయనలోని శక్తి సమర్థతలకు ఇదొక తార్కాణం.

1999లో ఉద్యమావసరాల రీత్యా పార్టీ ఆయనను జిల్లా కమిటీ కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకు పంపింది. 2000లో జరిగిన ఉత్తర తెలంగాణ మహాసభలో ఆయన ఎస్.జడ్.సి. సభ్యుడిగానూ, ఎస్.ఎం.సి. సభ్యుడిగానూ ఎన్నికయ్యాడు. కా. ఆజాద్ ఉత్తర తెలంగాణలో మిలిటరీ పరంగా మంచి ప్రభావాన్ని వేశాడు. పలు దాడులు, ఆంబుష్‌లు, ఎన్‌కౌంటర్లలో వీరోచితంగా పాల్గొన్నాడు. పలు ఘటనలకు స్వయంగా నాయకత్వం వహించాడు.

ఉత్తర తెలంగాణలో సంచలనం సృష్టించిన కరకుగూడెం దాడిలో కామ్రేడ్ ఆజాద్ ప్రముఖమైన పాత్ర పోషించాడు. వరంగల్ జిల్లాలో 7,8 మంది పోలీసులను మట్టికరిపించిన భూపాలపల్లె ఆంబుష్‌కు ఆయన కమాండర్‌గా నేతృత్వం వహించాడు. నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి ఏరియాలోని ఒక పోలీస్ స్టేషన్‌పై చేసిన విజయవంతమైన దాడికి సైతం ఆయన కమాండర్‌గా నేతృత్వం వహించాడు. సిరివొంచ ఏరియాలో సైతం ఆయన పలు మిలిటరీ చర్యలకు నాయకత్వం వహించాడు. ఇలా మిలిటరీ చర్యల్లో చురుకైన భాగస్వామ్యం వహించడం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల వున్న విశ్వాసాన్ని మరింత పెంచగల్గాడు. క్యాడర్ విశ్వాసాన్ని కూడా విశేషంగా చూరగొన్నాడు. ఈ కారణంగా ఆయన శత్రువు కంటిలో నలుసుగా మారాడు.

అందుకే శత్రువు ఆయనను చంపడానికి ప్రత్యక్ష దాడులకు పాల్పడ్డమే కాకుండా కోవర్టులను కూడా ప్రయోగించాడు. అందులో భాగంగా కోవర్టులు ఆయనను పలు సందర్భాల్లో చంపాలని ప్రయత్నించారు కానీ సఫలం కాలేకపోయారు. కామ్రేడ్ ఆజాద్ శత్రువు పట్ల అప్రమత్తంగా వుంటూ కోవర్టులను పట్టుకోగల్గాడు. పట్టుకున్న కోవర్టులను పత్రికా విలేకరుల ముందు ప్రవేశపెట్టి కోవర్టులనూ, కోవర్టుల వంటి నీచమైన పద్ధతుల ద్వారా పార్టీని అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వ కుటిలత్వాన్ని ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత కోవర్టులను శిక్షించి ద్రోహుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడు.

కామ్రేడ్ ఆజాద్ క్యాడర్ పట్ల, ప్రజల పట్ల ఆత్మీయతను ప్రదర్శించేవాడు. వారితో మమేకమయ్యేవాడు. వారి సమస్యలను పరిష్కరించడానికి తీవ్రంగా కృషి చేసేవాడు. అందువలన ప్రజల, క్యాడర్ అభిమానాన్ని విశేషంగా చూరగొన్నాడు.

కా. ఆజాద్‌కు ఇంటి దగ్గరే వివాహం అయింది. ఇద్దరు కొడుకులు పుట్టాక ఆయన భార్య అనారోగ్యం పాలయింది. అవి ఆయన వుద్యమ తొలి రోజులు. ఆమె అనారోగ్యం ఆయన వుద్యమ జీవితానికి ప్రతిబంధకమైనదే. అయినప్పటికీ ఆమెకు సహకరిస్తూనే తన కార్యాచరణను చురుగ్గా కొనసాగించాడు. కొద్ది కాలానికి ఆ అనారోగ్యంతో ఆమె చనిపోయింది. చనిపోయిన కొద్ది కాలానికి ఇద్దరు పిల్లలను బంధుమిత్రుల సంరక్షణలో వుంచి ఆయన అజ్ఞాత జీవితంలోకి వచ్చాడు. అట్లా కామ్రేడ్ ఆజాద్ రక్త సంబంధం కంటే వర్గ సంబంధానికే ప్రాధాన్యతను ఇచ్చాడు.

ఆ తర్వాత విప్లవోద్యమంలో ఆయన మరొకరిని పెళ్లి చేసుకున్నాడు. అయితే ఆమె రాజకీయంగా బలహీనపడి వెళ్లిపోయింది. ఆ తర్వాత కామ్రేడ్ రమ ఆయన జీవిత భాగస్వామి అయింది.

కామ్రేడ్ ఆజాద్ తన విప్లవ కార్యాచరణతో తన కుటుంబం పైనా, గ్రామంపైనా మంచి ప్రభావాన్ని వేశాడు. ఆ ప్రభావం వల్ల ఆయన ఇద్దరు సోదరులూ, గ్రామంలోని మరికొందరు ఆయన దారినే ఎన్నుకున్నారు. ఆయన స్ఫూర్తితో ఉద్యమంలోకి వచ్చిన వారు నేడు ఉద్యమంలో తగిన పాత్రను పోషిస్తున్నారు.

కామ్రేడ్ ఆజాద్ కవి, రచయిత, కళాకారుడు, గాయకుడు. గ్రామీణ జీవితం నుంచి వచ్చిన ఆయనకు, గ్రామీణ జీవితం పట్ల, గ్రామీణ కళల మీద మంచి పట్టు వుండేది. ఒగ్గు కథల ద్వారా తనలోని కళాభినివేశాన్ని తరచూ చాటుకునేవాడు. ఆయన పలు సమస్యలమీద రచనలు కూడా చేస్తుండేవాడు.

అలా పలు సామర్థ్యాలను కల్గి ఉత్తర తెలంగాణలో తనదైన ముద్రను వేసుకున్న కా. ఆజాద్‌ను పార్టీ 2003లో జరిగిన జోనల్ ప్లీనం సమయంలో మహారాష్ట్రకు బదిలీ చేసింది. ఉత్తర తెలంగాణలో తీవ్రమైన నిర్బంధం మూలంగా నాయకత్వాన్ని రక్షించుకోవడం కోసం పార్టీ చేపట్టిన రిట్రీట్ ఎత్తుగడల్లో భాగంగా ఆయనను బదిలీ చేశారు. మహారాష్ట్రకు వెళ్లిన ఆయన అక్కడ రఘు పేరుతో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశాడు.

మహారాష్ట్రకు వెళ్లే సమయంలో ఆయన కొన్నాళ్లు డి.కె.లో గడిపాడు. ఆ కాలంలో అక్కడి ప్రతిఘటనలో పాల్గొని క్యాడర్‌ను ఉత్తేజపరిచాడు.

ఇలా సుదీర్ఘమైన విప్లవ జీవితమున్న, క్యాడర్‌లో ఆత్మీయ ముద్రను వేసుకున్న, కా. ఆజాద్ అమరత్వం విప్లవోద్యమానికి నష్టదాయకమైనది. శత్రువు చేతిలోపడి తీవ్ర చిత్రహింసలకు గురైనప్పుడు సైతం ఆయన శత్రువు ముందు తలవంచుకుని ప్రాణభిక్షను వేడుకోలేదు. శత్రువును గేలిచేస్తూ ఎందరో కామ్రేడ్స్ నెలకొల్పిన త్యాగ సాంప్రదాయాన్ని సగర్వంగా కొనసాగించి మరణాన్ని వరించి శత్రువును ఓటమికి గురిచేశాడు. ఏప్రిల్ 2న ఆయన మరణవార్త విన్న క్యాడర్, ప్రజలు దుఃఖంలో మునిగిపోయారు. శత్రువు పట్ల కసితో రగిలిపోయారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు కల్పించినా, ప్రజలు వేలాదిగా కదిలి ఆయన మృతదేహాన్ని తన గ్రామానికి తీసుకువెళ్లి విప్లవ నినాదాల మధ్య, విప్లవ సాంప్రదాయంతో అంత్యక్రియలు జరిపారు. అమరుల ఆశయాలను కొనసాగిస్తామని శపథం చేశారు.

కామ్రేడ్ ఆజాద్‌లోని వర్గ కసినీ, మిలిటరీ సామర్థ్యాన్ని త్యాగనిరతినీ ఎత్తిపడుదాం. ప్రజాయుద్ధం ఈ ఇద్దరి కామ్రేడ్స్ హత్యలకు ప్రతీకారం తీర్చుకుంటుంది. అమరుల ఆశయసాధనలో మరింత దృఢంగా ముందుకు నడుద్దాం.

## కామ్రేడ్ అరుణ (రమ)

కామ్రేడ్ రమకు తల్లిదండ్రులు పెట్టుకున్న పేరు అరుణ. ఆమెది కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామం. పేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ అరుణ పదవ తరగతి



వరకూ చదువుకుంది. ఆమెకు చిన్నతనంలోనే పెళ్లయింది. కానీ వి తృప్తి వ్యవహారం, డబ్బు శాసించే ఆ బంధంలో ఇమడలేక విడాకులు తీసుకుంది. వాళ్లది సానుభూతిపరుల కుటుంబం కనుక మొదటి నుండీ ఆమెపై విప్లవోద్యమ ప్రభావం వుండేది. ఆ ప్రభావంతో వూళ్లో ప్రయివేటు టీచర్‌గా పని చేస్తూ ఆమె విప్లవ కార్యాచరణను మొదలుపెట్టింది. కామ్రేడ్ పద్మక్క (నేలకొండ రజిత) ఆమెకు పోరు గురువు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో ఆమె నాయకత్వంలో కామ్రేడ్ రమ మహిళా సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంది. ఈ క్రమంలో ఆమెపై నిర్బంధం పెరిగింది.

1997లో ఆమె పూర్తి కాలపు కార్యకర్తగా అటవీ జీవితానికి వచ్చింది. హుస్నాబాద్, హుజురాబాద్ ప్రాంతంలో దళ సభ్యురాలిగా పని చేసింది. 1999లో కామ్రేడ్ శ్రీను (ప్రజావిముక్తి సంపాదకవర్గ సభ్యుడు)తో కా. రమకు వివాహం జరిగింది. 2002లో కా. శ్రీను అమరుడయ్యాడు. ఆ దుఃఖాన్ని దిగమింగి మరింత కసితో దృఢంగా ఉద్యమంలో ముందుకు సాగింది. ఆ తర్వాత కొంత కాలానికి ఆమె కామ్రేడ్ ఆజాద్‌ను పెళ్లి చేసుకుంది.

కామ్రేడ్ రమలోని ఓపిక, సేవా భావాన్ని చూసి డాక్టర్ శిక్షణకు పార్టీ ఆమెను ఎంపిక చేసింది. సంవత్సర కాలంపాటు ఆమె డీకేలో వైద్య శిక్షణను పొందింది. అందులో మంచి జ్ఞానాన్ని సంపాదించింది.

ఆమెది క్యాడర్‌తో సన్నిహితంగా కల్సిపోయే స్వభావం. ఆ స్వభావం వల్లా, సేవా తత్పరత వల్ల ఆమెకు పరిచితులైన కామ్రేడ్స్ అందరి అభిమానాన్ని చూరగొంది. అందరిలోనూ చెరిగిపోని ముద్రను వేసుకుంది.

2003లో కా. ఆజాద్‌ను మహారాష్ట్రకు బదిలీ చేసినప్పుడే కా. రమను కూడా పార్టీ బదిలీ చేసింది. గోందియా జిల్లాలో కా. లలిత అనే పేరుతో ఆమె ఏసీ సభ్యురాలిగా పని చేసింది.

హంతక ఎస్.ఐ.బి. ముఠా తన జీవిత సహచరుడితో పాటు కామ్రేడ్ రమను కూడా పట్టుకుని పార్టీ రహస్యాల కోసం తీవ్రంగా చిత్రహింసలు పెట్టారు. ఆమె వేలును చాలా క్రూరంగా కోసారు. అయినప్పటికీ ఆమె శత్రువుకు తలవంచకుండా మరణాన్నే వరించి శత్రువునే తల దించుకునేలా చేసింది.

కరీంనగర్ జిల్లా వారసత్వాన్ని సగర్వంగా కొనసాగిస్తూ అమరత్వం చెందిన ఆమె త్యాగనిరతిని క్యాడర్, ప్రజలు సగర్వంగా తల్చుకున్నారు. కన్నీటిని తుడుచుకొని కర్తవ్య నిర్వహణకై ప్రతిజ్ఞ చేశారు. ప్రజలు వేలాదిగా కదిలి మృతదేహాన్ని తన గ్రామానికి తీసికెళ్లి విప్లవ సాంప్రదాయాలతో అంత్యక్రియలు జరిపారు. ఆ తర్వాత శత్రు నిర్బంధాన్ని ధిక్కరించి తమ గ్రామంలో ఈ అమర జంట స్మృతిలో స్థూపాన్ని కట్టుకున్నారు.

ఎన్ని ఇబ్బందులు వచ్చినా విప్లవోద్యమం పట్ల దృఢ దీక్షను ప్రదర్శించిన కామ్రేడ్ రమ అమరత్వం ఉద్యమానికి నష్టదాయకం.

ఆమెలోని సేవాతత్పరతనూ, ఓపికనూ, విప్లవ దీక్షనూ, త్యాగనిరతిని నేర్చుకుందాం. ఆమె ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేద్దాం. ✷

# గ్రేహౌండ్స్ గుండెల్లో ప్రకంపనలు సృష్టించిన గునుకురాయి సాహసవీరులకు లాల్ లాల్‌సలాం!

విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు దేశవ్యాప్తంగా శత్రువు అనుసరిస్తున్న బహుముఖ దాడిలో భాగంగా ఎ.ఒ.బి.లో, ముఖ్యంగా ఈస్ట్, విశాఖ జిల్లాల్లో ఏరియా డామినేషన్ పేరుతో శత్రువు తీవ్ర నిర్బంధాన్ని, సాయుధ దాడిని కొనసాగిస్తున్నాడు. నేడు ఉద్యమం ఎదుర్కొంటున్న శత్రు దాడిని నిర్వీర్యం చేసి, యుద్ధంలో చొరవను, పై చేయిని సాధించటం కొరకు పార్టీ తీసుకున్న టి.సి.ఒ.సి.లో భాగంగా విశాఖ జిల్లా కోరుకొండ ఏరియా గునుకురాయి వద్ద 2008, మే 28వ తేదీన పి.ఎల్.జి.ఎ. బలగాలు డెలిబరేట్ ఆంబుష్‌కు పాల్పడ్డాయి.

గ్రేహౌండ్స్ పోలీసులు ఆంబుష్ ప్రాంతానికి ఊహించిన వైపు నుండి కాక మరోవైపు (మైన్లు తక్కువగా వున్న వైపు) నుండి రావటంతో పి.ఎల్.జి.ఎ. కామ్రేడ్స్ మైన్లను పేల్చారు. మైన్లు పేలిన వెంటనే చాలా మంది పోలీసులు కిట్లు పారేసి పారిపోయారు. అసాల్ట్ బాధ్యుడిగా వున్న కామ్రేడ్ రణదేవ్ టీం కిల్లింగ్ జోన్‌ను క్లియర్ చేయటానికి వెళ్లింది. అప్పటికే ఆంబుష్‌లో గాయపడి పొదల్లో దాక్కుని వున్న ఒక పోలీసు చేసిన ఫైరింగ్‌లో కామ్రేడ్ రణదేవ్ తీవ్రంగా గాయపడి పడిపోయాడు. అతన్ని తీసుకురావడానికి చేసిన ప్రయత్నాల్లో కామ్రేడ్స్ సంతోష్, అశోక్, సుజాతలు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే మరో టీం వెళ్లి ఈ కామ్రేడ్స్‌పై కాల్పులు జరిపిన పోలీసును చంపి ఆ పోలీసు వద్ద వున్న ఎ.కె.47 తుపాకిని, తూటాలను స్వాధీనం చేసుకుని, గాయపడ్డ కామ్రేడ్స్‌ను తీసుకువచ్చారు. ఆ తర్వాత వారిని అడ్మినిస్ట్రేషన్ చోటుకు తీసుకెళ్లి ప్రాథమిక చికిత్స చేసినప్పటికీ అధిక రక్తస్రావంతో రెండు గంటల తర్వాత నలుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. అమరులయిన కామ్రేడ్స్‌ను ఎక్కువ దూరం తీసుకెళ్లలేక వాళ్లకు తలవంచి వినమ్రంగా జోహార్లర్పించి, వారి ఆశయాలను కొనసాగిస్తామని శపథం చేసి, ఆ అమరులకు అక్కడే అంత్యక్రియలు చేశారు. రెండు రోజుల తర్వాత పూడ్చి పెట్టిన శవాలను పోలీసులు తవ్వి తీయించి ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు పత్రికల్లో ప్రకటించారు.

ఆ మృతదేహాల స్వాధీనం కోసం పెద్ద ఎత్తున ప్రజా, విప్లవ సంఘాలు, మన్యం ప్రజలూ కదిలారు. మృతదేహాలను వుంచిన ఆస్పత్రి ఆవరణలో పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

అత్యున్నతమైన ప్రత్యేక శిక్షణలు పొంది, నక్సలైట్లను చంపటంలో ఆరితేరిన వాళ్లుగా విర్రవీగిన గ్రేహౌండ్స్ పోలీసులు పి.ఎల్.జి.ఎ. మైన్లు పేల్చగానే ప్రాణభయంతో పరుగులు తీశారు. ముగ్గురు, నలుగురుగా విడిపోయి రెండవ రోజు వరకూ ప్రాణాలరచేత పట్టుకుని అడవుల్లోనే దాక్కున్నారు. రెండవ రోజు ప్రత్యేక పోలీసు బ్యాచ్‌లు వచ్చి వీళ్లను వెతికి పట్టుకున్నారు. మరో ఇద్దరు పోలీసులు బస్సెక్కి రెండవ రోజున చింతపల్లికి చేరుకున్నారు. అత్యంత ధైర్య సాహసాలతో పి.ఎల్.జి.ఎ. బలగాలు చేసిన ఈ దాడి గ్రేహౌండ్స్ పోలీసులలో వణుకు పుట్టించింది. ఈ ఆంబుష్‌లో ఒక గ్రేహౌండ్ పోలీసు చావగా, ఒక గ్రేహౌండ్ గాయపడ్డాడు. ఒక ఏకే47, ఒక నైట్ విజన్, వైర్‌లెస్ సెట్ తదితర సామాగ్రి పి.ఎల్.జి.ఎ. స్వాధీనం చేసుకుంది.

అత్యంత ధైర్యసాహసాలను ప్రదర్శిస్తూ శత్రువుపైకి దూసుకుపోయి శత్రువును పరుగులు పెట్టించిన ఈ కామ్రేడ్స్ అమరత్వం బాధకరమే. అయినప్పటికీ ఈ సంఘటన పి.ఎల్.జి.ఎ. బలగాల్లో శత్రువుపై మరింత కసిని పెంచింది. శత్రువు కాగితపు పులే అన్నది నిరూపించింది. బలమైన శత్రువును ఎదుర్కోవటంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, గుణపాఠాలను నేర్పింది. 2005లో జరిగిన గునుకురాయి ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్స్ రమణ, శాంతి, అనిత, నిర్మలలు అమరులయ్యారు. ఆనాటి నష్టంకు నేటి నష్టంకు ఒక తేడా వుంది. ఇక్కడ శత్రువు గుండెల్లో భయాన్ని నింపిన సాహసోపేతమైన ప్రతిఘటన వుంది.

శత్రు గుండెలపైకి దూసుకుపోయి సాహసానికి చిరునామాగా మారిన కామ్రేడ్స్ రణదేవ్, సంతోష్, సుజాత, అశోక్‌లకు ఎర్రెర్రని జోహార్లు చెపుదాం. వాళ్ల సాహసాన్ని అద్దుకొని సగర్వంగా రెపరెపలాడుతున్న ఎర్రజెండాను దృఢంగా ముందుకు తీసుకుపోదాం.

**"భవిష్యత్తులోని తప్పులను నివారించడం కోసం పాత తప్పుల నుండి నేర్చుకోవడం, రోగిని కాపాడుకోవడానికి రోగాన్ని నయం చేయడం అనే విధానం యావత్తు పార్టీని ఐక్యపరిచే విధానం" - మావో**

# అల్లూరి వారసత్వానికి సగర్వమైన కొనసాగింపు కామ్రేడ్ రణదేవ్

కామ్రేడ్ రణదేవ్‌కు చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలు పరిచయమయ్యాయి. ఒక దశాబ్ద కాలానికి పైగా విప్లవంతో సంలీనమై జీవించాడు. సాధారణ సభ్యుడిగా, క్రియాశీలక కార్యకర్తగా, జిల్లా ఉద్యమ బాధ్యుడిగా, రాష్ట్ర ఉద్యమనేతగా ఎదిగాడు. ప్రజా యుద్ధంలోని రహస్యాన్ని, వేగాన్ని ఆచరించటంతోపాటు విప్లవ సిద్ధాంతంలోని పటిమను స్వంతం చేసుకొని యుద్ధ యోధుడుగా, యుద్ధ వ్యూహ నిపుణుడుగా, సేనా నాయకుడిగా ఎదిగాడు. ఆంధ్ర, ఒడిస్సా రాష్ట్రాలలో జరిగిన అన్ని దాడులలోను, ఆంబుష్‌ల్లోను కామ్రేడ్ రణదేవ్ వున్నాడు. సిద్ధాంతానికి ఆచరణకు అగాధాల్లేవని చాటాడు.

విప్లవోద్యమంలో కామ్రేడ్ రణదేవ్‌కు అన్ని స్థాయిల క్యాడర్‌తోనూ, నాయకత్వంతోను సజీవ సంబంధాలు వుండేవి. కామ్రేడ్ రణదేవ్ మాటకు అందరూ ప్రాధాన్యతనిచ్చేవారు. ఒక గొప్ప రాజకీయ పరిణతి గల నాయకుడిని, యుద్ధ నిపుణుడైన సేనానిని, ప్రజా ఉద్యమాలు నడిపిన గొప్ప ఆర్గనైజర్‌ను ఎ.ఒ.బి. ఉద్యమం కోల్పోయింది.

రాజుగా, రణదేవ్‌గా, రామ్‌లాల్‌గా ఎ.ఒ.బి. ప్రజల, ముఖ్యంగా ఈస్ట్, విశాఖ జిల్లాల ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన కామ్రేడ్ కామరాజు (32)ది విశాఖపట్నం జిల్లా డుంబ్రిగూడ మండలం, సంగం వలస గ్రామం. ఆయన ఆదివాసీ వెనుకబడిన ఒడియా కుటుంబంలో పుట్టాడు. ఏడుగురు సంతానంలో మూడవవాడు. కా. రణదేవ్ ప్రాథమిక విద్య చదువుతున్న సమయం నాటికే మన్యంలో బలమైన విప్లవ రాజకీయాల ప్రభావం వుండింది. ఆ రాజకీయాల ప్రభావంతో ఆదివాసీ హక్కుల పరిరక్షణకై చేపట్టిన ప్రజా ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగింది. ప్రాథమిక విద్య పూర్తి చేసి, ఉన్నత విద్యాభ్యాసం కోసం విశాఖ జిల్లా గూడెం మండలం సీలేరు గురుకుల పాఠశాలలో చేరిన కామ్రేడ్ రణదేవ్‌కు సీలేరులో బలంగా వున్న విప్లవ విద్యార్థి రాజకీయాలు పరిచయం అయ్యాయి. క్రమంగా ఆ రాజకీయాలతో మమేకం అయ్యాడు. మన్యంలో ఆదివాసీ విద్యార్థి సమస్యల పరిష్కారానికై ఉద్యమించాడు. వుద్యమానికి నాయకత్వం వహించాడు. శాస్త్రీయ విద్యకై విద్యార్థులను విప్లవ రాజకీయాలతో చైతన్యవంతం చేయడానికి అహర్నిశలు కృషి చేసాడు. 1995లో సీలేరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అవినీతి, అణచివేతలకు వ్యతిరేకంగా విద్యార్థులను కూడగట్టి సంఘటితపర్చి సుదీర్ఘ పోరాటాన్ని నిర్వహించాడు.

ఆనాడు మన్యంలో ప్రభుత్వం ప్రజలపై క్రూరమైన నిర్బంధకాండను ప్రయోగించింది. బూటకపు ఎదురుకాల్పులు చేస్తూ ప్రజలను తీవ్రమైన భయాందోళనలకు గురిచేసింది. అందులో భాగంగా విశాఖ జిల్లా గూడెం మండలం కనుసుల మెట్ట వద్ద, వేటకు వెళ్లిన లక్కు అనే ఆదివాసీ యువకున్ని పోలీసులు పట్టుకొని బూటకపు ఎదురుకాల్పులు జరిపి హత్య చేశారు. ఈ బూటకపు ఎదురుకాల్పులకు వ్యతిరేకంగా ఉద్యమించిన ఆదివాసీ ప్రజానీకానికి మద్దతుగా కామ్రేడ్ రణదేవ్ నాయకత్వంలో విద్యార్థులు వుద్యమించారు. దీంతో విద్యార్థి సమస్యలను, ప్రజా సమస్యలతో అనుసంధానించి సమైక్యంగా ఉద్యమించడం ద్వారానే విద్యార్థి సమస్యలు, ప్రజా సమస్యలు పరిష్కరించబడుతాయనే అవగాహనను విద్యార్థుల్లోకీ, ప్రజల్లోకి తీసుకెళ్లాడు.

కామ్రేడ్ రణదేవ్ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అభివృద్ధిపర్చే క్రమంలో పార్టీ సభ్యుడయ్యాడు. అప్పటి ఈస్ట్ డివిజన్ వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాన్ని సమన్వయించి నడపడానికి ఏర్పాటు చేసిన డివిజన్ విద్యార్థి యూనియన్‌కు అధ్యక్షుడయ్యాడు. డివిజన్ వ్యాప్తంగా అనేక విద్యార్థి సంఘాలను నిర్మించి సంఘటితపర్చాడు. అంతేగాకుండా 1996లో డివిజన్ వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలపై ఆందోళనలు చేపట్టాడు. దీంట్లో 48 గంటల మన్యం బంద్ పిలుపు చారిత్రాత్మక ఘట్టంగా పేర్కొనవచ్చు. ఈ బంద్‌కు అన్ని వర్గాల మద్దతును అపారంగా కూడగట్టాడు. ఆఖరికి పాలకవర్గాల కావలి కుక్కలైన పోలీసుల్లో కూడా ఒక సెక్షన్ మద్దతు తెలపాల్సిన స్థితి కూడా వచ్చిందంటే అతిశయోక్తి కాదు. 48 గంటల బంద్ సంపూర్ణంగా విజయవంతమయ్యింది. ఆ తరువాత పది వేల మంది విద్యార్థులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. మన్యంలో జరిగిన విద్యార్థి పోరాటాల్లో ఇదివరకెన్నడూ ఇంత భారీ ఎత్తున సభ, ర్యాలీ నిర్వహించలేదు. ఈ సందర్భంగా కామ్రేడ్ రణదేవ్‌ను అరెస్టు చేయడానికి పోలీసులు చేయని ప్రయత్నమంటూ లేదు. విద్యార్థులు తమ నాయకుడు అరెస్ట్ కాకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారు.

1996లో మన్యంలో ఫారెస్ట్ డిపార్టుమెంటు చేస్తున్న దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా కరపత్రాలు ముద్రించి పంపిణీ చేస్తున్న క్రమంలో కామ్రేడ్ రణదేవ్ సీలేరులో అరెస్టు అయ్యాడు. చాలాకాలం నుండి అరెస్టు కాకుండా తప్పించుకుంటున్న కా. రణదేవ్ అరెస్టు కావడంతో శత్రువు మురిసిపోయాడు. కానీ శత్రువు ఊహించని రీతిలో తమ నాయకున్ని విడిపించుకోవడానికి విద్యార్థులు, ప్రజలు

జిల్లా కలెక్టరేట్‌లో ఆందోళనకు దిగడంతో చేసేదిలేక విడిచిపెట్టాల్సి వచ్చింది. ఆ తర్వాత విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, బలోపేతం చేసే కృషిలో భాగంగా అరకు గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్‌లో చేరాడు. మన్యంలో అనేక మంది విద్యార్థులకు విప్లవ రాజకీయాలను బోధించాడు. వందలాది మంది విద్యార్థులను క్యాంపెయిన్ టీంలుగా గ్రామాలకు పంపి ప్రజలను చైతన్యం చేశాడు. విస్తరిస్తున్న ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వం విద్యార్థి ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. ఆ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఆనాడు పార్టీ ఆయనను సాక్ సభ్యుడిగా అరకు దళంలోకి పంపించింది. ఆ దళంలో ఉంటూ విద్యార్థులను కూడగట్టి సంఘటితపర్చే కృషి చేశాడు. అనేక విద్యార్థి, ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించాడు. 1999లో అరకు ఏరియా కమిటీ నుండి విశాఖ ఏరియా కమిటీకి బదిలీ అయ్యాడు. 2001లో ఈస్ట్ డివిజన్ విద్యార్థి ఉద్యమాన్ని గైడ్ చేయడానికి ఏర్పాటు చేసిన దళానికి కమాండరయ్యాడు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి వుద్యమాన్ని సమన్వయించడానికి ఏర్పాటయిన కోఆర్డినేషన్ కమిటీలో సభ్యుడయ్యాడు. 2002లో విస్తరణలో భాగంగా ఏర్పాటయిన పెదబయలు దళానికి కమాండరయ్యాడు.

మన్యంలో 1984-85 ఎన్.టి.ఆర్. ప్రభుత్వ హయాంలో విప్లవోద్యమాన్ని అణచిపెట్టడంలో భాగంగా క్రూరమైన నిర్బంధకాండ కొనసాగింది. ఈ కాలంలో చింతపల్లి డి.ఎస్.పి.గా పని చేస్తున్న పోతారెడ్డి మన్యం ఆదివాసీలపై పాశవికమైన దాడులకు పూనుకున్నాడు. సజీవ దహనాలు, గృహ దహనాలకు పాల్పడ్డాడు. మహిళలపై అత్యాచారాలకు ఒడిగట్టాడు. ఇలా అనేక దురాగతాలకు పాల్పడిన పోతారెడ్డి 2002 డిసెంబర్‌లో విశాఖ నగరం నడిబొడ్డున పి.ఎల్.జి.ఎ. యాక్షన్ టీం చేతిలో ఖతమయ్యాడు. ఈ యాక్షన్‌లో కామ్రేడ్ రణదేవ్ ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2003లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం అమలుపర్చిన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు రాష్ట్ర ప్రజల జీవితాలను ఛిద్రం చేశాయి. ఈ విధానాలకు నిరసనగా వచ్చిన ప్రజా ఉద్యమాలు మహా ప్రవాహాలే అయ్యాయి. సామ్రాజ్యవాదం, దాని తొత్తు ప్రపంచ బ్యాంకు ప్రజా ఉద్యమాల నిర్మూలనకు ఎల్.ఐ.సి. వ్యూహాన్ని రచించాయి. ప్రపంచ బ్యాంకు విధానాలకు రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చినట్టు, ఎల్.ఐ.సి. వ్యూహానికి కూడా ప్రయోగశాలగా చేశాడు చంద్రబాబు. ఈ క్రమంలో 2003లో జరిగిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్ని బహిష్కరించి, తె.దే.పా., బి.జె.పి.లను టార్గెట్ చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. దాంట్లో భాగంగా విశాఖ జిల్లా పాడేరుకు చెందిన మత్స్యరాస వెంకటరాజు అనే తెలుగు దేశం పార్టీ నాయకున్ని ఖతం చేసింది.

2003 ఆగస్టులో జరిగిన ఈస్ట్ డివిజన్ ప్లీనంలో కా. రణదేవ్ డివిజనల్ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యాడు. తదనంతరం మిలిటరీ కర్తవ్యాల నిర్వహణ కోసం ప్లాటూన్ కార్యదర్శిగా నియమించబడ్డాడు. ప్లాటూన్‌కు మిలిటరీ పరంగా, రాజకీయంగా విద్యగరిపాడు. ఎస్.జడ్.సి. సమావేశాలకు, ఆయుధాల తయారీ వర్క్‌షాపులకు రక్షణ బాధ్యతలను నిర్వహించాడు. 2006లో గుర్తేడు ఏరియా కమిటీ పరిధిలో నేలజర్త గ్రామంలో దళంపై పోలీసులు చుట్టుముట్టి దాడి చేస్తే, శత్రువు దాడిని తిప్పికొడ్తూ ప్లటూన్‌ను క్షేమంగా రిట్రీట్ చేయించాడు. ఇదే ఏరియాలోని సింగనకోట వద్ద కూంబింగ్‌కు వస్తున్న పోలీసు బ్యాచ్‌లపై కాల్పులు జరిపి ఒక పోలీసును గాయపర్చాడు. మర్రిగూడ, వలసపల్లి ఎన్‌కౌంటర్లలో శత్రువును ధీటుగా ఎదుర్కొనే విధంగా పి.ఎల్.జి.ఎ. బలగాలను ముందుండి నడిపాడు. ఎ.ఒ.బి.లో జరిగిన అన్ని దాడుల్లో కామ్రేడ్ రణదేవ్ పాల్గొన్నాడు. దాదాపు అన్ని దాడుల రెక్కీల్లోనూ పాల్గొన్నాడు. అపారమైన కష్టాలకోర్చి ఎక్కడికక్కడ చాక చక్యంగా వ్యవహరిస్తూ శత్రువు బలాన్నీ బలహీనతలను నిశితంగా పరిశీలించడంలో నేర్పరి ఆయన. 2003లో కోరాపుట్ దాడిలో పాల్గొని కీలకపాత్ర పోషించాడు. రాకెట్ లాంచర్లను ప్రయోగించి కొయ్యూరు పోలీసులను బెంబేలెత్తించాడు.

ఒడిస్సా రాష్ట్రం, మల్కన్‌గిరి జిల్లాలో ఎన్నికల సందర్భంగా కప్పతొట్టి గ్రామం దగ్గర ఆంబుష్‌లో సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.ఒ.జి. బలగాలను ముప్పతిప్పలు పెట్టాడు. సింగన్న కోటలో టిఫిన్ చేస్తున్న పోలీసులపై ఫైర్ చేసి వాళ్లను పరుగులు తీయించాడు. మల్కన్‌గిరిలో గంజాయి షావుకార్లను కంట్రోల్ చేయడంలోనూ, చౌకీదార్ల ఆగడాలను అరికట్టడంలోనూ, శీలావతి గంజాయిని నాశనం చేసే దాడుల్లోను ప్రజల్ని పెద్ద ఎత్తున కదిలించాడు. జోన్ పరిధిలో నిర్వహించిన అన్ని టి.సి.ఒ.సి. కార్యక్రమాల్లో కామ్రేడ్ రణదేవ్ పాత్ర ఎన్నదగినది.

2006 అక్టోబర్‌లో ఎ.ఒ.బి. స్పెషల్ జోనల్ కమిటీ మహాసభకు ప్రతినిధిగా హాజరయ్యాడు. ప్రస్తుతం జోన్ ఎదుర్కొంటున్న వుద్యమ సమస్యలను లోతుగా చర్చించాడు. అభిప్రాయాలను నిర్మొహమాటంగా, సూటిగా చెప్పడంలో బాధ్యతగా వున్నాడు. ఇదే మహాసభలో స్పెషల్ జోన్ కమిటీ ప్రత్యామ్నాయ సభ్యుడిగా ఎన్నికయ్యాడు. తదనంతరం సెంట్రల్ రీజినల్ బ్యూరో పరిధిలో కంపెనీ కమాండర్‌గా నియమించబడ్డాడు. ఈ పరిధిలో ఏర్పడిన మొదటి కంపెనీకి మొదటి కమాండర్‌గా కామ్రేడ్ రణదేవ్ చరిత్రకెక్కాడు. అనతికాలంలోనే కంపెనీ కామ్రేడ్స్‌కు ప్రీతి పాత్రుడయ్యాడు. కంపెనీలో మెజారిటీ కోయ కామ్రేడ్స్ ఉండటంతో వారిని మిలిటరీపరంగా, రాజకీయంగా తీర్చి దిద్దాలంటే భాష

# దక్షిణ తెలంగాణాలో మొదలై ఉత్తర కోస్తాకు సాగిన కామ్రేడ్ సంతోష్

# పోరు కవాతు ఆగిపోదు ఎన్నటికీ!

"పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అని చెప్పిన కామ్రేడ్ కారల్ మార్క్స్ మాటలను అక్షరాల పాటించి సమసమాజం కోసం వర్గ పోరాటంలో తుదకంటా పోరాడి తన ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించి కామ్రేడ్ సంతోష్ చరిత్రలో నిలిచిపోయాడు.

నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన సంతోష్ సొంత పేరు కనకయ్య. తనది మెదక్ జిల్లా, కొండపాక గ్రామం. చిన్ననాటి నుండే తన గ్రామంలోని చుట్టుపక్కల గ్రామాలలోని భూస్వాముల దోపిడీ, అణచివేతను చూసాడు, అనుభవించాడు. పోరాట ప్రాంతం కావడంతో సహజంగానే తాను కూడా ఈ అణచివేత దోపిడీ నిర్మూలన గురించి ఆలోచించేవాడు.

జలగం వెంగళరావు ఫాసిస్టు ప్రభుత్వం గిరాయిపల్లె అడవిలో కామ్రేడ్స్ జనార్ధన్, మురళీ మోహన్, సుధాకర్, ఆనంద్‌లను అతి దారుణంగా హింసించి కాల్చి చంపింది. ఆ గిరాయిపల్లి కా. సంతోష్ వూరికి దగ్గరే. ఆ వీరుల పోరాట ప్రభావం వల్ల ఏరియా మొత్తంగా ఉద్యమం వుధృతమైంది. అన్ని గ్రామాలలో అన్ని రకాల సంఘాలు ఏర్పడి రాజ్యాధికార దిశగా సాగుతున్న పోరాట ప్రభావం కామ్రేడ్ సంతోష్‌పై పడకపోలేదు.

---

సమస్యను అధిగమించాలని, పట్టుదలతో భాషను నేర్చుకున్నాడు. 2008 ఫిబ్రవరిలో జరిగిన నయాగఢ్ దాడిని విజయవంతం చేయడంలో కామ్రేడ్ రణదేవ్ ప్రముఖ పాత్ర పోషించాడు. దాడి అనంతరం రిట్రీట్ అవుతున్న క్రమంలో శత్రువు జరిపిన కౌంటర్ దాడిని చాలా సమర్థవంతంగా తిప్పికొట్టిన టీంకు నాయకత్వం వహించాడు. దూకుడుగా ముందుకు వచ్చిన ఎస్.ఒ.జి. కమాండెంట్‌ను, మరో ఇద్దర్ని చంపి మూడు ఆయుధాలు స్వాధీనపర్చుకున్న సంఘటనలో కూడా కామ్రేడ్ రణదేవ్ పాత్ర ముఖ్యమైనది. 2007 అక్టోబర్‌లో జరిగిన ఎస్.జడ్.సి. సమావేశంలో పూర్తి స్థాయి ఎస్.జడ్.సి. సభ్యునిగా కోఆప్ట్ అయ్యాడు. కంపెనీకి కమీషనర్‌గా కూడా నియమింపబడ్డాడు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా ఎత్తుగడల ఎదురుదాడి క్యాంపెయిన్ నిర్వహించాలని పార్టీ ఇచ్చిన పిలుపునందుకొని ఎ.ఒ.బి. జోన్‌లో టి.సి.ఒ.సి. క్యాంపెయిన్ విజయవంతం చేయడానికి అహర్నిషలు కృషి చేస్తున్న క్రమంలో గునుకురాయి సమీపంలో గ్రేహౌండ్స్‌పై ఆంబుష్ చేసి శత్రువుతో హోరా హోరీగా పోరాడుతూ నేలకొరిగాడు.

కామ్రేడ్ రణదేవ్ తక్కువ మాట్లాడేవాడు. ఎక్కువ పని చేసేవాడు. మంచి స్నేహశీలి. అందరితో సన్నిహితంగా వుంటూ సున్నితంగానూ, సూటిగాను చెప్పి వారిలో మార్పును తీసుకురాగల మంచి ఆర్గనైజర్. అధ్యయనానికి, ఉద్యమానికి, ప్రజాయుద్ధ పురోగమనానికి వున్న సంబంధాన్ని సరిగా అర్థం చేసుకున్నాడు. కనుకనే ప్రజా సమస్యల పట్ల అత్యంత శ్రద్ధ చూపి వెంట వెంటనే పరిష్కరించేవాడు. ఆర్.ఎస్.యు. టీం కమాండర్‌గా వున్నప్పుడు, ఈస్ట్, మల్కన్‌గిరి డివిజన్లలో ప్రతిఘటన పనుల్లో వున్నప్పుడు కూడా ప్రజల సమస్యల పరిష్కారానికి తగినంత ప్రాధాన్యత ఇచ్చేవాడు.

గ్రామ మిలీషియానూ, జన మిలీషియాను ఉత్సాహపరచటానికి వారితో ఎక్కువ సమయం గడిపేవాడు. వారితో అనేక విషయాలు చర్చించి స్థానిక శత్రువును, ప్రభుత్వ బలగాలను మట్టుబెట్టే చర్యల్లో వారికి ఆత్మవిశ్వాసం కల్గించాడు. తాను మరణిస్తూ కూడా ప్రతిఘటనా సందేశాన్నందించి వెళ్లాడు.

మొత్తంగా దశాబ్దంపైగా తన విప్లవ కార్యాచరణలో విద్యార్థి వుద్యమ నాయకుడుగా, మంచి ఆర్గనైజర్‌గా, మంచి మిలిటరీ కమాండర్‌గా ప్రజల, క్యాడర్ ఆదరాభిమానాలు చూరగొన్న గొప్ప గెరిల్లా యోధుడు కామ్రేడ్ రణదేవ్. ఉద్యమ అవసరాలకు అనుగుణంగా రాజకీయంగా, సైద్ధాంతికంగా మిలిటరీ పరంగా చైతన్యాన్ని పెంపొందించుకున్నాడు. పార్టీ అప్పగించిన కర్తవ్యాన్ని పట్టుదలతో, నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వహించేవాడు. తనతోపాటు ఉద్యమంలో పని చేసిన అన్న ఉద్యమం నుండి బయటకు పోయి శత్రువుకు లొంగిపోయాడు. అలాంటి స్థితిలో చాలా నిబ్బరంగా చివరి వరకు ఉద్యమంలో కొనసాగాలనే పట్టుదలను ప్రదర్శించాడు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కోగల అత్యంత సాహసవంతుడు కామ్రేడ్ రణదేవ్. అలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవటం భారత నూతన ప్రజాస్వామిక విప్లవానికి తీరని లోటు. ఆ లోటును భర్తీ చేయడానికి అమరులైన కామ్రేడ్స్ ఆశయాలను తుదకంటా కొనసాగిద్దాం. రెట్టింపు వర్గ కసితో శత్రువును తుదముట్టించి నిర్మూలించడం ద్వారానే నిజమైన నివాళిని అర్పించినవారమవుతాం. ✷

తనది గొల్ల కులం. గొర్రెలు, మేకలను అడవికి తోలుకుపోయి 'దళంతో' స్నేహం చేసి పోరాట రాజకీయాలను నేర్చుకున్నాడు. భూస్వామ్య, దోపిడీ, అణచివేతలకు పరిష్కార మార్గం తెలుసుకొని ఆర్.వై.ఎల్. సభ్యుడిగా, వి.ఆర్.సి.ఎస్. సభ్యుడిగా, నాయకుడిగా ఎదిగాడు. తాను సంఘంలో పని చేస్తున్నప్పుడు గ్రామంలో, చుట్టుపక్క గ్రామాలలో జరిగిన పోరాటాలలో పాల్గొన్నాడు. నాయకత్వం వహించాడు కూడా. తన గ్రామంలో వున్న మాజీ ఎం.ఎల్.ఎ. రాంచంద్రా రెడ్డి భూముల స్వాధీనం కోసం, జీతగాళ్ల పోరాటాలను విజయవంతం చేయడం కోసం యువతను, రైతులను, జీతగాళ్లను కూడగట్టడంలో కామ్రేడ్ సంతోష్ ముఖ్యమైన పాత్ర పోషించాడు.

దీనితో శత్రు కేంద్రీకరణ పెరిగి తన కోసం దాడులు, కుటుంబంపై వేధింపులు పెరిగాయి. ఈ నిర్బంధంను దృష్టిలోకి తీసుకుని పార్టీ పూర్తి కాలం రావాలని చెప్పడంతో 1997లో పూర్తికాలం విప్లవకారుడిగా వచ్చాడు.

కామ్రేడ్ సంతోష్ పూర్తికాలం వచ్చేనాటికి తీవ్రమైన నిర్బంధ పరిస్థితి వుండింది. 1997 చివరలో కామ్రేడ్ దామోదర్ (ఎస్.సి.ఎం.)తో పాటు ఏడుగురు అమరులైన లక్ష్మాపూర్ ఎన్‌కౌంటర్ జరిగింది. కా. సంతోష్ వచ్చిన కొద్ది కాలానికే తీగుల్ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు కామ్రేడ్స్ అమరులయ్యారు. గ్రామ సంఘనాయకులను పట్టుకొని దారుణంగా హత్య చేశారు. ఎన్నో కుటుంబాలు చిత్రహింసల పాలయ్యాయి. గుండె జారిన వారు శత్రువు ముందు మోకరిల్లారు. డిసిఎం రమణ, ఇందుప్రియాల్ కమాండర్ బాబన్న లాంటి వారు దిగజారిపోయారు. అలాంటి పరిస్థితిలో కా. సంతోష్ స్థిరంగా విప్లవోద్యమంలో కొనసాగాడు.

కామ్రేడ్ అంజన్న పేరుతో మొదట గిరాయిపల్లి దళంలో పని చేశాడు. తీగుల్ ఎన్‌కౌంటర్‌లో దక్షిణ తెలంగాణా స్పెషల్ దళానికి చెందిన నలుగురు కామ్రేడ్స్ అమరులైన తర్వాత కా. సంతోష్‌ను పార్టీ ఆ దళంకు పంపింది. తీగుల్ అమరుల క్రమశిక్షణను, పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని చివరి వరకు దాన్ని పాటించాడు. కా. సంతోష్ చాలా సందర్భాల్లో తీగుల్ అమరుల పోరాటాన్ని ఎత్తిపడుతూ వారి స్ఫూర్తితోనే స్పెషల్ దళంకు వచ్చానని వారిలాగానే చివరి వరకు పోరాడుతానని చెప్పేవాడు.

క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించడం, పార్టీ నిర్ణయాన్ని అమలుచేయడం, సిన్సియర్‌గా పని చేయడం, పనులలో బాధ్యత పడటం, కష్టపడే మనస్తత్వం, నేర్చుకోవాలనే తాపత్రయం వంటి లక్షణాలు చూసి 2000లో కామ్రేడ్ సంతోష్‌ను పార్టీ ఏసీలోకి ప్రమోట్ చేసింది. 2001లో రెండు స్పెషల్ దళాలు కలిసి ఏర్పడ్డ మొదటి ప్లాటూన్‌లో సెక్షన్ డిప్యూటిగా కొద్ది కాలం పని చేసి ఆ తర్వాత సెక్షన్ కమాండర్‌గా ప్రమోట్ అయ్యాడు. ప్లాటూన్‌లో వున్నప్పుడు చేసిన సున్నిపెంట, శ్రీశైలం జంట దాడుల్లో పాల్గొన్నాడు. సున్నిపెంట స్పెషల్ రెయిడ్‌లో అసాల్ట్ టీంలో వుండి స్టేషన్‌ను స్వాధీనం చేసుకోవడంలో ముఖ్యపాత్ర వహించాడు. అలాగే ఎర్రగొండపాలెం స్టేషన్‌పై చేసిన దాడిలో అసాల్ట్ టీంలో వుండి శత్రువును నిలువరించాడు. సెక్షన్ కమాండర్‌గా బాధ్యతలు తీసుకున్న తరువాత రాజకీయంగా, మిలిటరీ పరంగా ఎదగడం కోసం, కొత్త విషయాలు నేర్చుకోవడం కోసం కృషి చేసాడు. ఎప్పుడూ నేర్చుకోవడానికి వెనుకాడలేదు.

కామ్రేడ్ సంతోష్‌లో వున్న బాధ్యతపడే తత్వం, క్రమశిక్షణ, సహనంగా వుండి కామ్రేడ్స్‌తో కలిసిపోవడం చూసి రాష్ట్ర కమిటీ అవసరాల కోసం ప్రొటెక్షన్ దళంలోకి మార్చింది. అక్కడ ఆయన శ్యాం పేరుతో పని చేశాడు. ప్రొటక్షన్ దళంలో ఉన్నప్పుడు ఎన్నో క్యాంపులకు రక్షణ బాధ్యతలు చూసాడు. పై కమిటీని కంటికి రెప్పలా కాపాడాడు. కామ్రేడ్ శ్యాంకు తెలియని డంపులు లేవంటే అతిశయోక్తి కాదు. చర్చల అనంతరం శత్రువు తీసుకువచ్చిన తీవ్ర నిర్బంధంలో శత్రువు దాడికి గురికాకుండా పై కమిటీని తనకు తెలిసిన అడ్డ దారులలో తీసుకువెళ్లేవాడు. తీవ్రమైన శత్రు కేంద్రీకరణలో సైతం తిండి సరుకులను సమకూర్చాడు. తన స్క్వాడ్ కామ్రేడ్స్‌కు పరిస్థితిని అర్థం చేయిస్తూ నిలబెట్టాడు. ఆ నిర్బంధంలో లోపలికి వచ్చిన శత్రువుపై ఆంబుష్ చేయడానికి వెళ్లినపుడు పోలీసులు ఫ్లాంకులోకి రావడంతో మైన్లు పేల్చి శత్రువు దూకుడుకు అడ్డుకట్ట వేసాడు. మహబూబ్‌నగర్ జిల్లా మన్ననూరు క్యాంపుపై చేసిన దాడిలో పాల్గొన్నాడు. అలాగే శత్రువుతో జరిగిన అనేక ఎదురు కాల్పులలో వుండి దీటుగా పోరాడాడు. బూరుగుండాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో వీరోచితంగా పోరాడి దళాన్ని సురక్షితంగా కాపాడాడు. 2006 జూలైలో ద్రోహం వల్ల ఎస్.సి. ప్రొటెక్షన్ దళంపై జరిగిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ మాధవ్‌తో పాటు 8 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ శ్యాం వీరోచితంగా పోరాడి కొద్ది మందిని సురక్షితంగా కాపాడాడు. దీనిలో రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మాధవ్‌ను కాపాడుకోలేనందుకు తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. తరువాత శత్రువు తీసుకువచ్చిన అతి క్రూర నిర్బంధంలో చాలా మంది వెనక్కి వెళ్లినా అమరుల ఆశయాలను కొనసాగించడానికి తుదకంటా కొనసాగుతానని శపథం చేసాడు. ఉద్యమ అవసరాల రీత్యా 2007 జనవరిలో ఎ.ఒ.బి.కి వెళ్లాడు. ఆ తర్వాత పార్టీ ఆయనను సి.ఆర్.బి. మొదటి కంపెనీలోకి మార్చింది. కంపెనీలోని మొదటి ప్లటూన్‌కు డిప్యూటీగా పని చేశాడు. కంపెనీకి వెళ్లిన వెంటనే పార్టీ చరిత్రలో చేసిన అతిపెద్ద

# దోపిడీ గుండెలపైకి సారించిన విల్లంబు కామ్రేడ్ సుజాత

పితృస్వామ్యంతో ముడిపడి వున్న దోపిడీ వ్యవస్థపై తిరగబడ్డ మరో ఆదివాసీ వీరనారి కామ్రేడ్ సుజాత. దోపిడీ సమాజ అంతంతోనే మహిళా విముక్తి సాధ్యమని వర్గపోరాటంలో కదం తొక్కి స్త్రీ పురుష వివక్ష లేని సమాజం కోసం తన నులివెచ్చని రక్తాన్ని ధారపోసిన సాహస యోధురాలు కామ్రేడ్ సుజాత.

కామ్రేడ్ సుజాత అసలు పేరు డిప్పల గున్నమ్మ. ఆమెది విశాఖ జిల్లా, గూడెం కొత్తవీధి మండలంలోని పెద్ద అగ్రహారం గ్రామం. నూకదొర తెగకు చెందిన నిరుపేద కుటుంబంలో ముగ్గురు సంతానంలో మొదటి బిడ్డగా పుట్టిందామె. ఉన్నది తక్కువ భూమి, అదీ పోడు వ్యవసాయం పైనే ఆధారపడే స్థితిలో కాఫీ తోటలలో కూలికి పోయి పెద్ద బిడ్డగా కుటుంబానికి ఆధారమైంది.

పోరాట గ్రామం కావడం వల్ల తన కుటుంబపు ఆర్థిక పరిస్థితికి కారణం గ్రహించగల్గింది. దీనికి సరైన పరిష్కారం ఏమిటో తన గ్రామంలోని ప్రజా సంఘాల, పార్టీ ద్వారా తెలుసుకుంది.

సంఘ చైతన్యంతో కాఫీ తోటలలో జరుగుతున్న అన్యాయాలను ఎదిరించింది. కూలీ రేట్ల పెరుగుదల పోరాటాల్లో పాల్గొంది. చిన్న తనంలోనే కామ్రేడ్ సుజాతకు ఇష్టంలేని పెళ్లి జరిగింది. ఇష్టం లేకుండా మనసును చంపుకొని ఉండలేనని పార్టీకి చెప్పి తన సమస్యను పరిష్కరించుకుంది. ఈ సందర్భంగానే కామ్రేడ్ సుజాత మహిళా విముక్తికి పోరాటమే ఏకైక మార్గమని గ్రహించి 2003లో పి.ఎల్.జి.ఎ.లో చేరింది.

మొదట గాలికొండ దళంలో పని చేసి కొద్ది కాలానికే పార్టీ అవసరాల రీత్యా ఎ.ఒ.బి. ప్లాటూన్‌కు మార్చబడింది. గాలికొండలోగానీ, ప్లటూన్‌లోగానీ పని చేసినపుడు ఎంతో క్రమశిక్షణతో వుండింది. పార్టీ తీసుకున్న పలు టి.సి.ఒ.సి. కార్యక్రమాల్లో పాల్గొంది. 2005 డిసెంబర్‌లో తీసుకున్న టి.సి.ఒ.సి.లో కొయ్యూరు పోలీస్ స్టేషన్‌పై రాకెట్ లాంచర్ వేసి శత్రువు గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన సంఘటనలో పాల్గొంది. రాకెట్ లాంచర్‌ను తానే స్వయంగా ఆపరేట్ చేసింది. ఈ సంఘటనలో కమాండర్ కామ్రేడ్ రణదేవ్ తీవ్రంగా గాయపడితే మరో మహిళా కామ్రేడ్ సహాయంతో శత్రువు రాపిడ్ ఫైరింగ్ మధ్య తమ కమాండర్‌ను క్షేమంగా తీసుకువచ్చి కాపాడింది. అదే క్యాంపెయిన్‌లో సీలేరు పోలీస్ క్యాంపుపై రాకెట్ లాంచర్ వేసిన దాంట్లోనూ వుంది. ఆర్.ఉదయగిరి దాడిలో అసాల్ట్ టీంలో వుండి శత్రువుపై గుండ్ల వర్షం కురిపించింది. ఈ మిలిటరీ చర్యలేగాక కొన్ని ఎదురు కాల్పుల సంఘటనలలోనూ ధైర్యంగా నిలబడి శత్రుదాడికి ధీటుగా పోరాడింది. ప్రియతమ కామ్రేడ్స్ అమరులైనపుడు శత్రు ఫాసిస్టు చర్యలకు నిరసనగా అనేక నిరసన చర్యలలోను పాల్గొంది. ఉద్యమానికి ఆటంకంగా వుండి, ప్రజలపై జులుం ప్రదర్శిస్తున్న పెత్తందార్లను శిక్షించడంలో ముందుండింది. శత్రువు సమాచారం ఎప్పుడు తెల్సినా వెంటనే వెళ్లి దెబ్బతీయడానికి వెళ్లే టీంలో ముందు వుండేది. మొత్తంగా ఆమెది చైతన్యవంతమైన పాత్ర గుర్తేడు ఏరియాలో తన పాత్ర లేకుండా పెట్టిన డంపులు లేవు. ప్రతీ పనిలోను అందరికీ ఆదర్శం. ప్రతీ పనిలో చురుకుగా ఉంటూ తోటి కామ్రేడ్స్ ఆదరాభిమానాలను చూరగొంది.

---

నయాగఢ్ దాడిలో అసాల్ట్ టీంలో ఉండి శత్రువును నిర్మూలించాడు. ఈ దాడిలో గ్రెనేడ్ పేలి గాయపడ్డప్పటికీ ఏ మాత్రం ఆందోళన పడలేదు.

కామ్రేడ్ సంతోష్ పదకొండు సంవత్సరాల విప్లవ జీవితంలో ఎన్నో నిర్బంధాలను తట్టుకొని పని చేసాడు. తన కళ్లముందే ఎంతో మంది నాయకత్వ కామ్రేడ్స్, తోటి సహచరులు నేలకొరిగినప్పటికీ, గుండె జారి ఎంతో మంది ప్రజలకు, పార్టీకి ద్రోహం చేసి వుద్యమం వీడి దిగజారిపోయినప్పటికీ, శత్రువు అనేక పద్ధతుల్లో కోవర్టుల ద్వారా గందరగోళం సృష్టించినప్పటికీ తాను రాజకీయంగా దృఢంగా ఉద్యమంలో నిలబడ్డాడు.

ఆయన సహచరి కూడా ఉద్యమం అభివృద్ధి కావడం లేదని నిరాశ చెంది ఇంటికి వెళ్లిపోదామని ఆయనపై వత్తిడి తెచ్చింది. అతను వినకపోవడంతో ఆమె వెళ్లిపోయింది. అయినా విప్లవ విజయం పట్ల అచంచల విశ్వాసంతో కామ్రేడ్ శ్యాం దృఢంగా నిలబడ్డాడు.

ఇలా విప్లవోద్యమంలో ఎంతో ఆదర్శవంతమైన ముద్ర వేసుకున్న కామ్రేడ్ సంతోష్ గునుకురాయి ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ రణదేవ్‌ను కాపాడుకునే ప్రయత్నంలో అమరుడయ్యాడు.

కామ్రేడ్ సంతోష్ అమరత్వం ఉద్యమానికి తీరనిలోటు. ఈ కామ్రేడ్ ఆదర్శాలను సదా పాటిస్తూ అంతిమ లక్ష్యం కోసం అమరుల బాటలో మును ముందుకు పోదాం.

✷

# దండకారణ్యంలో పుష్పించి ఎ.ఒ.బి.లో పరిమళించిన కామ్రేడ్ అశోక్

దండకారణ్యం ఉద్యమంలో వికసించిన వేల పుష్పాల్లో కామ్రేడ్ అశోక్ ఒకరు. రమణ్‌సింగ్ ఫాసిస్టు నెత్తుటికాండ, అమరత్వాల మధ్యనే కొత్త పుంతలతో పురోగమిస్తూ, ప్రజారాజ్యాన్ని విస్తరిస్తున్న దండకారణ్య పోరు చిత్రపటంలో ఎన్నో నూతన మార్పులు చోటుచేసుకున్నాయి. ఇది భారత పీడితులంతా దండకారణ్యం వైపు తిరిగి చూస్తున్న సందర్భం, చర్చిస్తున్న సందర్భం. 'సర్వం విధ్వంసం' సల్వాజుడుం క్యాంపెయిన్‌ని ప్రాణాలొడ్డి ఎదుర్కొంటున్న ప్రజలలో అన్ని తరాలవారూ భాగస్వాములే. నేటి తరంలోంచి చురుగ్గా, సాహసంగా ముందుకొస్తున్న అనేక మంది యువకుల్లో కామ్రేడ్ అశోక్ ఒకరు. ఉత్తర బస్తర్‌లోని ప్రతాప్‌పూర్ ఏరియా కోకనార్ గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఈ కామ్రేడ్ జన్మించాడు. కాంకేర్ జిల్లా కోయిల్‌బేడ బ్లాక్‌లో పానిడొంబిరి పంచాయితీలో గల ఈ గ్రామం పోరాట గ్రామం. ఈ గ్రామం పేరుతోనే ఈ ప్రాంత దళాన్ని కోకనార్ దళంగా పిలుస్తారు.

కామ్రేడ్ అశోక్ బాల్యం బాలల సంఘం కార్యకలాపాలతోనే సాగింది. ఆ తర్వాత ఏరియా సి.ఎన్.ఎం.లో భాగమయ్యాడు. తనలోని కళలకు విప్లవ రాజకీయాల్ని జోడించి గ్రామ గ్రామాన విప్లవ యుద్ధాన్ని ప్రచారం చేశాడు. ఈ క్రమంలోనే విప్లవ రాజకీయాల్ని ఎంతో ఆసక్తిగా తెల్సుకున్నాడు. ప్రజా విముక్తి సైన్యంలో నేనూ భాగస్వామినవుతానని 2005లో కోకనార్ దళంలో భాగమయ్యాడు. పెరుగుతున్న ఉద్యమంతోపాటే అభివృద్ధి చెందుతున్న పి.ఎల్.జి.ఎ. సైనిక ఉన్నత ఫార్మేషన్లలోకి తనను మార్చినప్పుడు ఉత్సాహపడ్డాడు. అలా సి.ఆర్.బి. కింద నూతనంగా ఏర్పడిన కంపెనీలో భాగమయ్యాడు. ఉద్యమ అవసరాల కోసం ఏ ప్రాంతంలోనయినా ఏ భాష ప్రజల మధ్య అయినా పని చేయాలనే చైతన్యాన్ని ప్రదర్శించాడు. 2007లో సి.ఆర్.బి. కంపెనీ కమాండర్ కామ్రేడ్ రణదేవ్‌కు గార్డుగా నియమించబడ్డాడు.

నిరంతరం నవ్వుతూ కంపెనీలో అందరితో కలుపుగోలుగా వుండేవాడు. తనకు ఏ బాధ్యతనిచ్చినా చక్కగా చేసేవాడు. నయాగఢ్ దాడిలో పాల్గొని తనకిచ్చిన బాధ్యతను ధైర్యంగా నెరవేర్చాడు. ఎ.ఒ.బి. ప్రాంతంలో తిరుగుతున్న క్రమంలో తెలుగు భాషను మాట్లాడ్డం తొందరగా నేర్చుకున్నాడు. చదవటం, రాయటానికి కూడా ప్రయత్నించేవాడు. తన కుటుంబంలో నుండి తన చెల్లి కూడా దళంలో పని చేస్తూ వున్నది. విప్లవం కోసం కుటుంబం అంతా పని చేయాలని కోరుకునేవాడు.

టి.సి.ఒ.సి.లో భాగంగా గునుకురాయి వద్ద గ్రేహౌండ్స్‌పై పి.ఎల్.జి.ఎ. చేసిన ఆంబుష్‌లో తన కమాండర్‌తో పాటు అసాల్ట్ టీంలో వుంటూ శత్రువుపైకి దూసుకెళ్లాడు. ఆ క్రమంలో తన కళ్లముందే కమాండర్‌కు గాయాలవటంతో తనను రక్షించే క్రమంలో కామ్రేడ్ అశోక్ కూడా తీవ్రంగా గాయపడి అమరుడైనాడు. కామ్రేడ్ అశోక్‌లో చొరవ, పట్టుదల, కష్టించేతత్వం, త్యాగనిరతి తన వయసుకు మించి కనబడేవి. ఎంతో చైతన్యంగా ఎదుగుతున్న ఈ కామ్రేడ్ అమరత్వం ఉద్యమానికి చాలా నష్టం. కామ్రేడ్ అశోక్ ఆశయాల్ని కొనసాగించడానికి దృఢంగా పోరాడుదాం. ✷

---

మనసుకు సంబంధం లేకుండా జరిగిన పెళ్లిని వ్యతిరేకించిన కామ్రేడ్ సుజాత తన మనసుకు నచ్చిన కామ్రేడ్‌ను విప్లవ సాంప్రదాయం ప్రకారం 2006 డిసెంబర్‌లో వివాహం చేసుకుంది.

ఎస్.జడ్.సి. కాన్ఫరెన్స్ తర్వాత ఎ.ఒ.బి. ప్లటూన్‌ను రద్దు చేసి ఫార్మేషన్లలో మార్పులు చేసిన తరువాత కామ్రేడ్ సుజాతను పార్టీ విశాఖ ప్లాటూన్‌కు బదిలీ చేసింది. 2007లో జరిగిన మీటింగ్‌లో డి.వి.సి., కామ్రేడ్ సుజాతను ఏసీలోకి ప్రమోట్ చేసింది.

కె.కె. ఏసీలో కొనసాగుతూ ఏరియాలో జరుగుతున్న బాక్సైట్ వ్యతిరేక ఉద్యమంను ముందుకు తీసుకుపోవడం కోసం ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఆమె పాత్ర ఎంతో వుంది.

ప్రజలకు రాజకీయాలు చెప్పడం, అనారోగ్యంతో వున్న ప్రజలకు ఓపికతో వైద్యం చేయడం అంటే ఎంతో ఆసక్తిని కనబర్చేది. దళాలలో అనారోగ్యంతో వున్న కామ్రేడ్స్‌కు తల్లిలాగా సేవలు చేసేది. ఈ కామ్రేడ్‌లో వున్న చొరవ, ధైర్యం, మిలిటరీ రంగంలో పని చేసిన అనుభవంను చూసి పార్టీ సి.ఆర్.బి. మొదటి కంపెనీకి బదిలీ చేసింది.

గునకరాళ్ల ఆంబుష్‌లో చురుగ్గా పాల్గొన్న కా. సుజాత అందరితో పాటు రిట్రీట్ అవుతున్న సమయంలో తమ కమాండర్ కామ్రేడ్ రణదేవ్ గాయపడ్డాడని తెలుసుకొని వెంటనే అతని దగ్గరికి వెళ్లింది. ఈ క్రమంలో ఆమె గాయపడింది. గాయపడిన ఆమెను కాపాడుకోవడానికి పార్టీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

తన ప్రాణాలను లెక్కచేయక నాయకత్వంను కాపాడుకోవాలనే చైతన్యం, ప్రజల పట్ల ప్రేమ, కష్టపడే మనస్తత్వం గల కామ్రేడ్‌ను కోల్పోవడం ఉద్యమానికి ఎంతో నష్టదాయకం.

అమరులు కలలుగన్న సమసమాజం కోసం అంతిమ శ్వాస వరకు పోరాడుదామని ప్రతిజ్ఞ చేద్దాం. ✷

# పంచాది నిర్మల వారసత్వాన్ని ఎత్తిపడుతూ నేటి శ్రీకాకుళ మలి సమరంలో నేలకొరిగిన

# కామ్రేడ్ బిడ్డిక ఈరన్ని (నిర్మల)

నాటి వీరోచిత మహత్తర శ్రీకాకుళ పోరాటం భారత విప్లవోద్యమ చరిత్రలో మరువలేని చారిత్రక పోరాటం. సవర, జాతాబులు చేసిన ఈ పోరాటం పీడిత ప్రజలకు సరైన మార్గాన్ని పరిష్కారాన్ని చూపింది. కోరన్న, మంగన్నల అమరత్వ గాథలు నేటికీ విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతమంతా విన్పిస్తాయి. అలనాడు జరిగిన శ్రీకాకుళ పోరాటంలోని నడిబొడ్డు గ్రామాల్లో బొడ్డమానుగూడ ఒక గ్రామం. కురుపాం మండలంలో వలసబల్లేరు పంచాయితీలో గల ఈ గ్రామం పేదరికానికి చిహ్నంగా కొండపై కన్పిస్తుంది. అక్కడ జీవించే సవర ప్రజల్లో ఏమాత్రం అభివృద్ధి లేదు. శ్రీకాకుళ పోరాట ఫలితంగా జరిగిన కొన్ని సంస్కరణల్లో భాగంగా ఆ ఊరికి ఒక్క కరెంట్ తప్ప ఏదీలేదు. అలాంటి పేద సవర గ్రామంలోని బిడ్డిక కుటుంబంలో కామ్రేడ్ ఈరన్ని జన్మించింది. తాను పుట్టేనాటికే ఒక మహత్తర పోరాటం జరిగి వుంది. ఉద్యమం తిరిగి ప్రారంభమయిన తర్వాత పుట్టి వుద్యమంతోనే పెరుగుతూ వచ్చింది. ఆమెకు ఊహ తెల్సిన నుండే విప్లవ పాటలు, రాజకీయాలు వింటూ వచ్చింది. ఈరన్ని సహజ కళాకారిణి దాంతో తను విన్న విప్లవ పాటలకు రాజకీయాలకు స్పందించకుండా ఉండలేకపోయింది. జె.ఎన్.ఎం. ఆటపాటలకు గొంతు కల్పింది. ఈ ప్రాంతంలో జరిగే విప్లవ కార్యకలాపాల్లో భాగమయ్యింది. అలా 2005 ఏప్రిల్ నెలలో పూర్తి కాలం విప్లవకారిణిగా జీవితాన్ని ప్రారంభించింది. తనతోపాటు మరో మహిళా కామ్రేడ్, నల్గురు పురుష కామ్రేడ్స్ దళాల్లో చేరారు. సవర తెగ నుండి ఎక్కువగా ఒకేసారి దళాల్లో చేరడం ఇదే మొదటిసారి. అప్పటివరకు ఈ ప్రాంతంలో జరిగే ఎన్నో పోరాటాలు ఇక్కడి యువతకు ప్రేరణగా నిలిచాయి.

దళంలో చేరిన తర్వాత పంచాది నిర్మల వారసత్వానికి గుర్తుగా ఆమె నిర్మల అని పేరు పెట్టుకుంది. కామ్రేడ్ నిర్మల సహజంగానే ఎంతో చురుగ్గా ఉండేది. ఆదివాసీ శ్రమ సౌందర్యానికి ఆమె రూపం ప్రతీకగా వుండేది. ఆమెలో వున్న కళను చూసి పార్టీ తనను డివిజన్ జె.ఎన్.ఎం.లో నియమించింది. వీరి దళం ఆవిరి, దేరువాడ ప్రాంతాలలో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చింది. అమరురాలు కామ్రేడ్ విజయ నాయకత్వంలోని ఈ దళం సవర, జాతాబుల్ని తమ కళా ప్రదర్శనలతో ఎంతో చైతన్యవంతం చేసింది. కామ్రేడ్ నిర్మల నృత్యం చూపరులను తన్మయపరిచేది. ఎంతో అవలీలగా ఎలాంటి స్టెప్పులనైనా వేసేది. ఉద్యమ అవసరాలరీత్యా గొట్ట, దేరువాడ, కోరాపుట్ ప్రాంతమంతా కలియ తిరిగింది. కువ్వి భాష కూడా నేర్చుకుంది. ఏ ప్రాంతానికెళ్లినా కామ్రేడ్ నిర్మల పాట, రూపం తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. పాటలు పాడటమేగాక పాటలు రాయడం కూడా నేర్చుకుంది. అమిడేలు అమరులపై సవరలో మంచి పాటరాసింది.

తను దళంలోకి వచ్చే కాలంలోనే తమ పక్క గ్రామమైన చాపరాయిగూడ భాస్కర్ (లక్కిమ్) అనే ఇన్ఫార్మర్‌ను చంపటంలో ధైర్యంగా ముందు నిలిచింది. అలాగే ఈ ప్రాంతంలో జరిగిన రెండు, మూడు ఎన్‌కౌంటర్లలో ధైర్యంగా నిలబడింది. ఒడిస్సాలో జరిగిన ఆర్.ఉదయగిరి దాడిలో పాల్గొని తనకిచ్చిన బాధ్యతను నెరవేర్చింది. ఉద్యమవసరాలరీత్యా కోరాపుట్ ప్రాంతానికి బదిలీ అయి అక్కడి ప్రజల్లో త్వరలోనే ఎంతగానో పెనవేసుకుపోయింది. అక్కడ సుండీలపై జరిగిన కరువు దాడుల్లో ప్రజల్ని కదిలించింది. అలాగే 2008లో జరిగిన ఇన్ఫార్మర్లను శిక్షించే అన్ని చర్యల్లో చురుగ్గా పాల్గొంది. 2008 మేలో శత్రువు మకాంని చుట్టుముట్టి ఒకేసారి కురిపించిన గుళ్ల వర్షంలో తుపాకి అందుకుంటున్న క్రమంలో తలకు తూటా తగిలి అమరురాలైంది.

వెనుకబడిన ఆదివాసీ తెగ నుండి వచ్చి ఎంతో త్వరగా అభివృద్ధి అవుతున్న కామ్రేడ్ నిర్మల అమరత్వం పూడ్చుకోలేనిది. మరీ ముఖ్యంగా సవర తెగలో మహిళా నాయకత్వంగా అభివృద్ధి అవుతున్న నిర్మల అమరత్వం ఉద్యమానికి ఎంతో లోటు.

త్యాగాలు ఉద్యమాల్ని పునరుజ్జీవింపచేస్తాయే తప్ప ఉద్యమాల్ని వెనకపట్టు పట్టించవు. కామ్రేడ్ నిర్మల త్యాగస్ఫూర్తిని కొనసాగిద్దాం.

★

**"సాదాగా జీవించడాన్ని, కష్టపడి పోరాడడాన్ని పట్టుదలతో కొనసాగించండి.**
**ప్రజా రాశులతో సన్నిహిత సంబంధాలను కొనసాగించండి" - మావో**

# ప్రతిఘటనా - పోరాటాలు - సభలు

## పాలకవర్గాలను వణికించిన ఎ.ఒ.బి. ప్రతిఘటనా క్యాంపెయిన్

విప్లవోద్యమంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న అణచివేత తిప్పికొట్టడానికి దేశవ్యాపితంగా వర్గపోరాట ప్రాంతాలంతటా పార్టీ టి.సి.ఒ.సి.కి పిలుపునిచ్చింది. మే నుండి జూలై వరకు మూడు నెలలు టి.సి.ఒ.సి.ని నిర్వహించాలని నిర్దేశించింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యమంలో మూడు జోన్ల ఉద్యమంగా కొనసాగుతున్న విప్లవోద్యమంపై వై.ఎస్.ఆర్. ప్రభుత్వం గ్రేహౌండ్స్, ఎస్.ఐ.బి.ల ప్రతీఘాతుక దాడిని తీవ్రతరం చేసింది. ఈ దాడిలో ఎ.పి., ఎన్.టి. ఉద్యమాల్ని దెబ్బతీసామని, ఎ.ఒ.బి. ప్రాంతంలో రెండు సంవత్సరాల కాలంలో ఉద్యమాన్ని దెబ్బతీస్తామని ప్రకటించింది. విశాఖ కేంద్రంగా ఉత్తరాంధ్ర రీజినల్ గ్రేహౌండ్స్ సెంటర్‌ను ఏర్పర్చి, 40 యూనిట్ల గ్రేహౌండ్స్ బలగాలను ఎ.ఒ.బి.లో కేంద్రీకరించింది. క్రూరులైన, ఎల్.ఐ.సి. వ్యూహంలో పట్టున్న పోలీస్ అధికార్లను నియమించింది. గిరిజన బెటాలియన్ పేరుతో ఆదివాసీలను పెద్ద మొత్తంలో రిక్రూట్ చేసింది. నిరంతరం కూంబింగులు నిర్వహించడం, ఒక్కొక్క ఏరియాను కేంద్రం చేసుకొని పట్టు సాధించడం కోసం ఏరియా డామినేషన్ పద్ధతిని అనుసరిస్తున్నాయి.

ఉద్యమ కార్యకర్తల, సంఘం, మిలీషియా సభ్యుల అరెస్టులు, లొంగుబాట్లు నిరంతరం కొనసాగించడం పోలీసు సంస్కరణల అమలు, ఉద్యమ వ్యతిరేక ప్రచారం, స్థానిక నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసాన్ని సన్నగిల్లేటట్లు దుష్ప్రచారాన్ని కొనసాగించడం, మరోవైపు సంఘ నాయకత్వం, మిలీషియాను పట్టుకొని చంపివేయడం, నిరాయుధంగా వున్న నాయకత్వాన్ని పట్టుకొని చిత్రహింసలు పెట్టి చంపడం మొదలైన చర్యలను ఆంధ్ర గ్రేహౌండ్స్, ఎస్.ఒ.జి. బలగాలు నిత్యం సాధారణమైన పనిగా కొనసాగిస్తున్నాయి. దళాల సమాచారం అందిన వెంటనే చుట్టుముట్టి నిర్మూలించడం. ఆటు స్థితిలో వున్న ఉద్యమంపై దాడిని మరింత తీవ్రతరం చేయటం ద్వారానే తమ ప్రయోజనాలకు గ్యారంటీ వుంటుందని పాలకవర్గాలు నమ్ముతున్నాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా పాలకులు కుదుర్చుకున్న ఒప్పందాల అమలుకు, ప్రత్యేకంగా బాక్సైట్ ఖనిజం వెలికితీతకు, జిందాల్, అల్‌ఖైమాలకు రిఫైనరీలు ఏర్పాటు చేసుకునేందుకు వున్న అన్ని అడ్డంకుల్ని తొలగించడమే వై.ఎస్.ఆర్. ప్రభుత్వ లక్ష్యం.

బాక్సైట్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఆదివాసీ ప్రజలను అణచిపెట్టి బలవంతంగా ఆవాసాల నుండి గెంటి వేయడానికి ప్రభుత్వం తలపెట్టిన కుట్రలను ప్రజలు తిప్పికొడుతూనే వున్నారు. మన్యం ప్రాంతంలో విప్లవోద్యమం బలంగా వుండడం, బాక్సైట్ వెలికితీయడానికి పార్టీ అడ్డంకిగా వుండడం రోజు రోజుకు విప్లవోద్యమం ఒడిస్సా ప్రాంతంలో విస్తరిస్తూ ప్రజలు సంఘటితం కావడంవంటి కారణాలవల్ల ఎ.ఒ.బి. ఉద్యమాన్ని టార్గెట్‌గా ఎంచుకుంది. ముందుగా బలంగా వున్న, వ్యూహాత్మక ప్రాధాన్యత గల ప్రాంతాలపై దాడిని కేంద్రీకరించింది. అందులో భాగంగా ఈస్ట్, విశాఖ, మల్కన్‌గిరి ఉద్యమాలను అదుపు చెయ్యటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

దీనికి వ్యతిరేకంగా జోన్‌లో తీసుకున్న టి.సి.ఒ.సి.లో

శత్రు బహుముఖ దాడిని బహుముఖ పద్ధతుల్లో ఎదుర్కోవడం, ఆంధ్ర గ్రేహౌండ్స్, ఎస్.ఒ.జి.(ఒడిస్సా), సి.ఆర్.పి.ఎఫ్. బలగాలను నిర్మూలించడం, ఆయుధాల్ని స్వాధీనపర్చుకోవడం, ఉద్యమానికి అడ్డంకిగా వుండే స్థానిక ప్రజా వ్యతిరేక శక్తుల్ని కంట్రోల్ చేయడం, ఇన్‌ఫార్మర్ వ్యవస్థను దెబ్బతీయటం, కరువు, ఆర్థిక దాడుల్ని నిర్వహించడం ద్వారా ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వాముల్ని చేయడం, జూన్ 26 నుండి జూలై 2 వరకు నిరసనవారం, బంద్‌ను పాటించడం, జూలై 28 సంస్మరణవారంను విజయవంతం చెయ్యడం టి.సి.ఒ.సి. కార్యక్రమాలను పార్టీ నిర్దేశించుకుంది.

ఈమేరకు మొత్తం ఈ టి.సి.ఒ.సి. కాలంలో ప్రజల మద్దతు, నిర్మాణ బలంపై ఆధారపడి ఉద్యమ ప్రాంతంలోనే శత్రువుకు వలవేసి శత్రువును నిర్మూలించటానికి ప్రజల్ని, మిలీషియా నిర్మాణాలను అనుబంధ చర్యల్లో భాగం చేసి ఆంబుష్ ఎత్తుగడను విజయవంతం చేయటంలో భాగంగా జోన్‌లో మూడు డెలిబరేట్, మూడు అపార్చునిటీ ఆంబుష్‌లు జరిగాయి. ప్రజా వ్యతిరేకుల్ని, స్థానిక రాజకీయ నాయకుల్ని, ఇన్‌ఫార్మర్ వ్యవస్థను అదుపు చేయడంలో పార్టీ పురోగతిని సాధించింది. ప్రజల శ్రమ శక్తిని దోచుకుని ప్రజలకు వ్యతిరేకంగా వుండే షావుకార్లపై కొంతమంది పెత్తందార్లపై చేసిన కరువు దాడులు దోపిడీ శక్తుల గుండెల్లో గుబులు రేపింది.

**ఈ టి.సి.ఒ.సి.లో భాగంగా పి.ఎల్.జి.ఎ. సాహసోపేతంగా నిర్వహించిన చర్యలు:**

### గ్రేహౌండ్స్ గుండెల్లో పేలిన 'గునుకురాయి'

గ్రేహౌండ్స్ బలగాలను మట్టుపెట్టడమే లక్ష్యంగా విశాఖ జిల్లా గూడెం మండలం జెర్రెల పంచాయితీలోని గునుకురాయి సమీపంలో పి.ఎల్.జి.ఎ. ఆంబుష్ ఏర్పాటు చేసింది. ఇది బాక్సైట్ నిల్వలకు నిలయమైన ప్రాంతం, కనుక బాక్సైట్ వ్యతిరేక పోరాటాలు కూడా జరుగుతున్న ప్రాంతం. ఈ పోరాటాలను అణచడానికి గ్రేహౌండ్స్ బలగాలు తరచూ కూంబింగ్‌లకు వస్తున్న ప్రాంతం కూడా. కాబట్టి ఈ ప్రాంతంలో పి.ఎల్.జి.ఎ. కంపెనీ ఆంబుష్ సైట్ ఏర్పాటు చేసుకుంది.

అయితే ఆంబుష్ ఏర్పాట్లకు భిన్నంగా వేరే చిన్న దారిలో గ్రేహౌండ్స్ బలగాలు ఆంబుష్ సైట్లోకి వచ్చాయి. కమాండర్ కాషన్‌తో ఒక్కసారిగా ఆంబుష్ ప్రారంభించే సరికి, గ్రేహౌండ్స్ పోలీసులు ఆంబుష్ ప్రాంతం నుండి తప్పుకోవడం ద్వారానే రక్షించబడుతామని తలోదిక్కు పారిపోయారు. అయితే గాయపడ్డ ఒక కానిస్టేబుల్, మరొక పోలీస్ సైట్‌లో తుప్పల్లో దాక్కుని వుండి, కిల్లింగ్ గ్రౌండు క్లియర్ చేయడానికి అడ్వాన్స్ అయిన అసాల్ట్ టీంపై కాల్పులు జరపడంతో 8 మందికి గాయలు అయ్యాయి. కాల్పులు చేసిన పోలీసును చంపి ఒక ఏకే47 తుపాకిని స్వాధీనపర్చుకుని గాయపడ్డ కామ్రేడ్స్‌ను ఎత్తుకొని పి.ఎల్.జి.ఎ. బలగాలు వెనుతిరిగాయి. పోలీసులకు చెందిన నాలుగు కిట్లు, ఒక నైట్ విజన్, ఒక వైర్‌లెస్ సెట్ కూడా గెరిల్లాల వశమయ్యాయి.

గాయపడిన వారిలో నలుగురు కామ్రేడ్స్ రణదేవ్, సంతోష్, సుజాత, అశోక్‌లు తీవ్ర రక్తస్రావంతో తోటి కామ్రేడ్స్‌తో మాట్లాడుతూ వీరమరణం పొందటంతో పి.ఎల్.జి.ఎ. బలగాల్లో శత్రువుపట్ల కసి, పట్టుదల పెరిగింది. తమ కళ్లముందే అమరులైన కామ్రేడ్స్ అమరత్వాలు పి.ఎల్.జి.ఎ. బలగాలను బాధించినా ఒక చేత్తో కన్నీటిని తుడుచుకుంటూ మరో చేత్తో తమ ఆయుధాలను మరింత పదును పెట్టుకొని మరో దాడికి సిద్ధం అయ్యారు. గునుకురాయిలో తప్పిన గ్రేహౌండ్స్‌ను మరోసారి తప్పిపోకుండా పకడ్బందీ ప్లానుతో ముందుకే వెళ్లారు. ఖచ్చితంగా నెల రోజులకు బలిమెల రిజర్వాయర్‌లో లాంచీపై ఆంబుష్‌ని సఫలం చేశారు.

### గ్రేహౌండ్స్‌ను ముంచెత్తిన 'బలిమెల'

పథకం ప్రకారం పి.ఎల్.జి.ఎ. జూన్ 22వ తేదీన బూసిపుట్టు వారపు సంతలో సభ, కాంట్రాక్టర్ జీపు దగ్ధం, బయటి షావుకార్ల సామాగ్రిని ప్రజలకు పంచడం వంటి కార్యక్రమాలు చేసింది. ఈ విషయం తెల్సుకున్న గ్రేహౌండ్స్ పోలీసులు 24వ తేదీన జి.మాడుగుల, హుకుంపేట, ముంచింగుపుట్టు స్టేషన్ల ఎస్.ఐ.లతో పాటు కూంబింగ్‌కు వచ్చారు. కూంబింగ్ పూర్తి చేసుకొని 29వ తేదీన ఉదయం ఒడిస్సా ప్రాంతంలో మల్కన్‌గిరి జిల్లా మల్లిగూడ ఒ.ఎస్.ఎ.పి. బేస్ క్యాంపుకు చేరారు. అక్కడి నుంచి లాంచీ ఏర్పాటు చేసుకుని రిజర్వాయర్‌లో ప్రయాణిస్తున్న క్రమంలో మధ్యలో పి.ఎల్.జి.ఎ. బలగాలు రిజర్వాయర్‌కు ఇరువైపుల వున్న కొండల నుండి కాల్పులు జరపడంతో లాంచీ మునిగిపోయింది.

లాంచీ పైన కేబిన్‌లో వున్న పోలీసులపై కాల్పులు జరపడంతో దాదాపు 20 మందికి గాయాలయ్యాయి. లాంచిలో పడి 38 మంది, నది అడుగు భాగానికి చేరుకున్నారు. గాయపడ్డ వారిలో ఒక పోలీసు హాస్పిటల్‌లో చచ్చాడు. చనిపోయిన 39 మందిలో ముగ్గురు హొంగార్డులు, ఇద్దరు ఎస్.ఐ.లు, ఒక లాంచీ డ్రైవర్, ఒక ఒడిస్సా కానిస్టేబుల్ వున్నారు. మిగిలిన వాళ్లంతా గ్రేహౌండ్స్ వాళ్లే.

వీరోచితమైన పి.ఎల్.జి.ఎ. దెబ్బతో ఈ ప్రాంతంలో పోలీసుల దూకుడుకు అడ్డుకట్ట పడింది.

### అపార్చునిటీ ఆంబుష్‌లతో పరుగులు తీసిన ఎస్.ఒ.జి.

మల్కన్‌గిరి డివిజన్ పరిధిలో అందుబాటులో వున్న ద్వితీయ బలగాలు, జన మిలీషియా కలిసి చికాకుపర్చడం, గాయపర్చడం ద్వారా కూంబింగ్‌కు వచ్చిన ఎస్.ఒ.జి., సి.ఆర్.పి.ఎఫ్. బలగాలు పరుగులు తీశాయి.

### ఎస్.ఒ.జి.పై క్లేమోర్ పేల్చిన జన మిలీషియా

కలిమెల ఆపరేషన్ కేంద్రంలో, శత్రువు కదలికల్ని పరిశీలించి రెక్కీలో అర్థమైన శత్రు బలహీనతలపై ఆధారపడి జన మిలీషియా క్లేమోర్ మైన్‌తో దాడి చేసి ఎస్.ఒ.జి.ని గాయపర్చింది. తన క్యాంపు పరిసరాల్లోనే ఈ క్లేమోర్ మైన్ పేలడంతో శత్రువు తన కదలికల్ని

**పత్రికకు మీ ప్రాంతంలోని పోరాట, ప్రతిఘటన, నిర్బంధ, సభలూ - సమావేశాల నివేదికలు, అమరుల చరిత్రలను ఎప్పటికప్పుడు పంపుతూ వుండండి.**

# పాలకుల కలలను భగ్నం చేసిన 'తెల్లరాయి'

మల్కన్‌గిరి జిల్లా ఉద్యమాన్ని అణచివేయటానికి ఒడిస్సా ప్రభుత్వం సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.ఒ.జి. బలగాలను పెద్ద ఎత్తున కేంద్రీకరించింది. ప్రధానంగా గత రెండు సంవత్సరాల నుండి ఆంధ్రా గ్రేహౌండ్స్‌తో సన్నిహితంగా వుంటూ ఏరియా డామినేషన్ పేరుతో జాయింట్ ఆపరేషన్స్ కొనసాగిస్తున్నది. ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పైలట్ ప్రాజెక్టులోని 8 జిల్లాలలో మల్కన్‌గిరి జిల్లా కూడా వుంది. వందలాది స్థానిక ప్రజలను, సంఘ నాయకత్వాన్ని అరెస్టులు చేస్తూ, ఏ విచారణ లేకుండా ఏళ్ల తరబడి జైళ్లలో బంధిస్తూ, శాంతి భద్రతల పేరుతో నవీన్ పట్నాయక్ సర్కార్ పౌరహక్కుల్ని కాలరాచివేస్తున్నది.

రాత్రి దాడి చేసింది. 460 మంది ప్రజలు, మిలీషియా ఈ దాడిలో పాల్గొని 10 లక్షల విలువగల అతని ఇంటి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను తగులబెట్టారు. ఆ తర్వాత రోడ్డును దిగ్బంధించి ట్రాఫిక్‌ను స్థంబింప చేశారు.

ఈ సమాచారం తెలుసుకున్న ఎస్.ఒ.జి. జవాన్లు జూలై 16 సాయంత్రం మల్కన్‌గిరి జిల్లా హెడ్‌క్వార్టర్ నుండి ఆంటీ ల్యాండ్‌మైన్ వాహనంలో వచ్చి, రోడ్డు మీద వున్న అడ్డంకులను తొలగించి తిరిగి వెళ్తుండగా పి.ఎల్.జి.ఎ. సాయంత్రం 5 గంటలకు ఆంబుష్ చేసింది. శక్తివంతమైన మైన్‌ను పేల్చడం వల్ల ఆంటీ ల్యాండ్‌మైన్ ప్రూఫ్ వాహనం నుజ్జు నుజ్జయిపోయి




మల్కనగిరిలో మందుపాతరకు ధ్వంసమైన కల్వర్టు
పేలుడు ధాటికి ఎగిరి రోడ్డుకు దూరంగా పడిన పోలీసుల మైన్‌ప్రూఫ్ వాహనం

ఆధునిక ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, వాహనాలు సమకూర్చి రోజు రోజుకు విస్తరిస్తున్న ఒడిస్సా ఉద్యమాన్ని అణచివేయడం ద్వారానే ఈ ప్రాంతంలోని అడవిని దోచుకోవడానికి, ఖనిజాన్ని వెలికితియ్యడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మైన్‌ప్రూఫ్ వాహనాలను బలగాల తరలింపుకు వాడుతున్నారు. ఒక్కొక్కసారి ఎస్.ఒ.జి. రెండు వాహనాలను కూడా ఉపయోగిస్తున్నది.

టి.సి.ఒ.సి.లో భాగంగా మల్కన్‌గిరి డి.వి.సి. మైన్‌ప్రూఫ్ వాహనంపై ఆంబుష్ చేసి, ఎస్.ఒ.జి., సి.ఆర్.పి.ఎఫ్.లను నిర్మూలించి ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని పథకం వేసింది. ఈ పథకంలో భాగంగా పోలీసులను రప్పించడం కోసం 41వ నెంబర్ బెంగాలీ క్యాంపులో నివాసం వుంటున్న కాంట్రాక్టర్, ప్రజా వ్యతిరేకి అయిన బి.జె.పి. నాయకుడి ఇంటిపై జూలై 15

40 అడుగులు పైకి ఎగిరింది. అందులో వున్న 17 మంది ఎస్.ఒ.జి. పోలీసులు ముక్కలు ముక్కలయ్యారు.

వాహనంకు ముందూ వెనకాల మోటర్ సైకిళ్లపై వున్న పోలీసులు కాల్పులు జరుపుతున్నా ఆ కాల్పులను తిప్పికొడుతూ పి.ఎల్.జి.ఎ. ఆరు ఏకే47 తుపాకులను స్వాధీనం చేసుకుంది.

పి.ఎల్.జి.ఎ. ప్రతిఘటనా చరిత్రలో తెల్లరాయి ఘటనకు చాలా ప్రాముఖ్యత వుంది. దండకారణ్యంలోని పదేడలో పి.ఎల్.జి.ఎ. మొదటిసారి మైన్‌ప్రూఫ్ వాహనాన్ని పేల్చినప్పుడు పాలకవర్గాలకు గుండె జారినంత పనయింది. అయితే ఆ తర్వాత మైన్‌ప్రూఫ్ వాహనాన్ని మరింత ఆధునీకరించి ఇక ఢోకా లేదనుకున్నాయి. ఆ ధీమాతో ఈ నడుమ మల్కన్‌గిరి జిల్లాలో ఈ తరహా వాహనాల్లో పోలీసు బలగాలు విచ్చల విడిగా

సంచరించడం, అటవీ ప్రాంత సమీపం వరకూ వాహనంలోనే వచ్చి దాడులు చేసి పోవడం పెరిగింది. పి.ఎల్.జి.ఎ. మరోసారి కొట్టిన ఈ దెబ్బతో పాలకవర్గాల గుండె మరోసారి జారిపోయింది. ప్రజా యుద్ధంలో ఎంతటి మైన్‌ప్రూఫ్ అయినా మైనపు ముద్దలా కరిగి పోవాల్సిందేనని, వర్గకసి ముందు ఎంతటి టెక్నాలజీ అయినా తల దించుకోవాల్సిందేనని 'తెల్లరాయి' సాక్షిగా వాళ్లకు తెలిసివచ్చింది. మైన్‌ప్రూఫ్ వాహనంపై పెట్టుకున్న నమ్మకాలు వమ్మయిపోయి పోలీసు బలగాలు తీవ్ర అభద్రతా భావంలో పడ్డాయి. మల్కన్‌గిరిలో కూంబింగ్ పూర్తిగా ఆగిపోయింది.

ఇకపోతే ఎస్.ఒ.జి. అంటే ఎ.పి. గ్రేహౌండ్స్ నమూనాలో పోత పోసిన బలగాలు. ఒరిస్సాలో ఒక ఆంబుష్‌లో ఇంత పెద్ద సంఖ్యలో, అదీ ఎస్.ఒ.జి.ని దెబ్బతీయడమనేది పి.ఎల్.జి.ఎ. సాధించిన ఒక చారిత్రాత్మక, సాహసోపేత విజయం.

అంతేకాదు నక్సలైట్లు తనను చంపలేరని విర్రవీగిన అసిస్టెంట్ కమాండెంట్ శరత్‌మిశ్రా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోవడం మరొక ప్రాధాన్యతతో కూడిన విషయం. శరత్ మిశ్రా 500 ఎన్‌కౌంటర్లలో పాల్గొన్న క్రూరుడు. 500 మంది ఆదివాసీలను భ్రమల్లో పెట్టి పోలీసుల్లోకి రిక్రూట్ చేసిన పాలకవర్గాల తొత్తు. ఇటువంటి వాడు చావడమనేది పీడిత ప్రజల్లో, ప్రత్యక్ష బాధితుల్లో గొప్ప ఉత్సాహాన్ని కలిగించే విషయం.

ఇన్ని రకాలుగా ప్రాధాన్యత వున్న ఈ వీరోచిత చర్యకు పథకాన్ని రూపొందించిన మల్కన్‌గిరి జిల్లా కమిటీకీ, ఈ చర్యలో ప్రత్యక్షంగా పాల్గొని విజయవంతం చేసిన గెరిల్లాలకూ, ప్రత్యేకించి ఈ విజయంలో సగర్వమైన పాత్రను వహించిన మిలీషియాకూ విప్లవ జేజేలు చెపుదాం. ఈ ఒరవడిలో మరిన్ని విజయాలను సాధిస్తారని ఆశిద్దాం.

తగ్గించుకుని తన కట్టడాలకే పరిమితం అయ్యాడు. ఈ సంఘటన ప్రజలలో ప్రధానంగా టౌన్‌లో అన్ని వర్గాల ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది.

## ప్రజావ్యతిరేక శక్తులు 18 మంది ఖతం

కోరాపుట్, శ్రీకాకుళం డివిజన్‌లలో 12 మంది, ఈస్ట్, మల్కన్‌గిరి డివిజన్‌లలో ఆరుగురు ప్రజా వ్యతిరేకులు ఖతమయ్యారు.

ఇందులో కాంగ్రెస్, బి.జె.పి., బి.జె.డి., సి.పి.ఎం.లకు చెందిన ప్రజావ్యతిరేకులు, ప్రజలను పీడిస్తూ ఉద్యమానికి ఆటంకంగా వున్న పెత్తందారులు 8 మంది వున్నారు. మిగితా 10 మంది పోలీసు ఇన్ఫార్మర్లు. పోలీసులతో రహస్యంగా ఒప్పందం చేసుకున్న ఈ శక్తుల్ని ఖతం చేయడంతో స్థానిక శత్రువుల్లో ఇన్ఫార్మర్లలో వణుకు పుట్టింది. ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది.

## ఆర్థిక, కరువు దాడులు

ప్రజావ్యతిరేకులుగా వుంటూ, ప్రజల శ్రమను దోచుకుంటూ ప్రభుత్వ యంత్రాంగంతో మిలాఖత్ అయిన గ్రామ పెద్దాల్‌లనూ, రాజకీయ నాయకులనూ, అనాదివాసులనూ టార్గెట్‌గా ఎంచుకొని ఈ దాడులు జరిగాయి.

ప్రజలు వందలాదిగా కదిలివచ్చి చేపట్టిన కరువు, ఆర్థిక దాడుల వల్ల ఆదివాసీ ప్రాంతాలలోని అనాదివాసీలలోను, పెత్తందార్లలోను తీవ్ర ప్రభావాన్నే కల్గించింది.

జోన్‌లో కోరాపుట్ ఏరియాలో రెండు, మల్కన్‌గిరిలో రెండు, విశాఖ, ఈస్ట్ డివిజన్లలో ఒక్కొక్కటి చొప్పున కరువు దాడులు జరిగాయి.

కోరాపుట్ ప్రాంతంలో సుండీల దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీలు సంఘటితంగా కదిలి సుండీల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, భూములలో జెండాలు పాతడం, పంటలు స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలతో స్థానిక దోపిడి వర్గాలలో కలవరం రేగింది. మిగిలిన డివిజన్లలో చేపట్టిన ప్రజల్ని కదిలించడం వంటి చర్యలు శత్రువుకు ఎరవేయడానికి తోడ్పడ్డాయి.

## మోటు రోడ్ దిగ్బంధనం

మావోయిస్టు పార్టీపై పెరుగుతున్న నిర్బంధానికి వ్యతిరేకంగా, జూన్ 26 నుండి జులై 2 వరకు ప్రతిఘటనా వారంగా పాటించాలనీ, జులై 2న భారత్ బంద్ పాటించాలని కేంద్ర కమిటీ పిలుపును ఇచ్చిన విషయం తెల్సిందే. మోటు ఏరియాలో ఈ బంద్‌ను విజయవంతం చెయ్యడానికి జన మిలీషియా, సంఘ సభ్యులు కల్పి పూసుమ్, ముర్లుమ్ గ్రామాల దగ్గర చెట్లు నరికి రోడ్డుకు అడ్డంగా పడవేసారు. అమరుడు కా. బెమ్మాయ్ నాయకత్వంలో పూసుమ్‌లో రోడ్డు బ్లాక్ చేసి, ప్రభుత్వానికి చెందిన ఒక భవనాన్ని పాక్షికంగా ధ్వంసం చేశారు.

ఇటువంటి చర్యలతో మల్కన్‌గిరి జిల్లాలో జూన్ 26 నుండి జులై 2 వరకు జరిగిన నిరసన వారం విజయవంతం అయింది.

అన్ని దారులు బందయ్యాయి. పత్రికా ప్రకటనలిచ్చారు. పోస్టర్లు రాసి అతికించారు. బ్యానర్లు కట్టారు. కలిమెల, మోటు ప్రధాన రహదారి బందయ్యింది. రోడ్ల మీద చెట్లు నరికివేశారు.

### జూలై 28 సంస్మరణ సభ

2008, జూలై 28 అమరుల సంస్మరణ వారం సందర్భంగా మల్కన్‌గిరి జిల్లా కలిమెల ఏరియాలో మొత్తం మూడు సంస్మరణ సభలు జరిగాయి. ఒక సభకు 200 మంది, ఇంకొక సభకు 300 మంది, మరొక సభకు 800 మంది ప్రజలు హాజరై అమరులకు నివాళులు అర్పించారు. అమరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

సంస్మరణ వారం సందర్భంగా పోస్టర్లు, బ్యానర్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. పార్టీ పత్రికా ప్రకటనలను ఇచ్చింది. విప్లవ ప్రాంతంలోని అన్ని స్థూపాలను ఎర్ర రంగులు వేసి అలంకరించారు. ఎర్ర బ్యానర్లను విస్తృతంగా కట్టారు.

ఈ సందర్భంగా గత జూలై 28 నుండి ఈ జూలై 28 వరకూ ఎ.ఒ.బి.లో అమరులైన కామ్రేడ్స్‌పై వచ్చిన పాటలను క్యాసెట్‌గా రూపొందించారు. ఈ క్యాసెట్‌ను ఒక సభలో అమరుడు కామ్రేడ్ సుధీర్ (మల్కన్‌గిరి డి.వి.సి.ఎం.) తల్లి ఆవిష్కరించింది. మరొక సభలో కా. సబిత (కా. సుధీర్ సహచరి) ఆవిష్కరించింది.

అలాగే ఈ సంవత్సర కాలంలో అమరులైన కామ్రేడ్స్ చరిత్రను రాసి జిరాక్స్ తీసి ఒక పుస్తకంగా తయారు చేశారు. దీన్ని సభలో ఒక కామ్రేడ్ ఆవిష్కరించాడు.

ఈ సభల్లో మాట్లాడిన వక్తలు అమరుల ఆశయాలను కొనసాగించడంలో భాగంగా యుద్ధాన్ని తీవ్రతరం చేయాలనీ, తెల్లరాయి వంటి మరిన్ని ఘటనలను విజయవంతం చేయాలనీ, యువతీ, యువకులు పి.ఎల్.జి.ఎ.లో విస్తృతంగా చేరాలనీ, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని పి.ఎల్.జి.ఎ.లో భర్తీ చెయ్యాలని పిలుపునిచ్చారు.

ఈ అన్ని సభల్లో పితూరీ ఏందన దళం (సాంస్కృతిక దళం) ప్రదర్శనలు ఇచ్చి, పాటలు పాడి ప్రేక్షకులను ఉత్తేజపరిచింది. తెల్లరాయి ఘటనపై వీధి నాటిక వేసింది. ఈ నాటికకు ప్రజల నుండి మంచి ప్రతిస్పందన వచ్చింది.

ఇదేవిధంగా ఆగస్టు 3వ తేదీన మోటు ఏరియాలో, ఆగస్టు 4వ తేదీన పప్పులూరు ఏరియాలో అమరుల సంస్మరణ సభలు విజయవంతం అయ్యాయి.

ఈ విధంగా టి.సి.ఒ.సి.లో భాగంగా జోన్‌లో జరిగిన పై చర్యల ద్వారా జోన్ వ్యాప్తంగా ప్రజల్లో, క్యాడర్లో మంచి ప్రభావం పడింది.

## ఈస్ట్ డివిజన్

### నాగేశ్వర్ రావు ఖతం

విశాఖపట్నం జిల్లా, కోరుకొండ ఏరియా, గూడెం మండలంలోని బోనంగివల్లి గ్రామం వంతల నాగేశ్వరరావు 2003లో లొంగిపోయాడు. అప్పటి నుండి శత్రువు ఇచ్చే డబ్బులకు ఆశపడి పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా పని చేస్తూ వచ్చాడు.

సంఘ, మిలీషియా కార్యకర్తలను లొంగిపోయేలా చేయడంలో ప్రధాన పాత్ర పోషించాడు. గంజాయి వ్యాపారం పేరుతో ఊరూరు తిరుగుతూ దళం కదలికలను తెలుసుకొని గూడెం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించేవాడు. ప్రజలను కూడా భయభ్రాంతులకు గురిచేసేవాడు. పార్టీ గతంలో ఇతన్ని పలుమార్లు హెచ్చరించినా తన పద్ధతి మార్చుకోలేదు. ప్రజల నిర్ణయానుసారం నాగేశ్వర్ రావును 2007, సెప్టెంబర్ 23 రాత్రి పి.ఎల్.జి.ఎ. ఖతం చేసింది.

### ఇన్‌ఫార్మర్ ఖతం

బుర్సు అనే వ్యక్తిది మల్కన్‌గిరి జిల్లా, గుమ్మబ్లాక్, కోరుకొండ ఏరియాలోని దబ్బకపాడు గ్రామం. ఇతనికి గతం నుండి పోలీసులతో సంబంధాలు వుండేవి. పోలీసులు ఇచ్చిన డబ్బుతో టి.వి., గుర్రం వంటి సామాగ్రిని కొనుగోలు చేసాడు. కూంబింగ్‌కు వచ్చిన పోలీసులకు సహకరించేవాడు. దళం కదలికలను పోలీసులకు చేరవేసేవాడు. గైడ్‌గా పని చేసేవాడు. ఈ విషయం తెలియడంతో గతంలో దళం ఒకసారి అతన్ని ప్రజా కోర్టులో పెట్టి, దేహశుద్ధి చేసి హెచ్చరించి వదిలేసింది. అయినా తన పద్ధతులు మార్చుకోక పోవడంతో 2007, నవంబర్ 14న బుర్సును పి.ఎల్.జి.ఎ. ఖతం చేసింది.

## ఖమ్మం జిల్లా

### అమరుల సంస్మరణ సభలు

జిల్లాలోని చర్ల మండలంలో జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల సంస్మరణ వారం సందర్భంగా పందిగుబ్బల, కోరుకోడుపాడు, కొర్నివాయి, పులిగుండాం, బోదెనెల్లి గ్రామం ప్రజలు ఊరేగింపు చేసి, కొర్నివాయిలో అమరవీరుల సంస్మరణ సభ జరుపుకున్నారు. జన మిలీషియా, రైతుకూలీ సంఘాల నాయకత్వంలో ఈ సభను జరుపుకున్నారు. దీనికి స్త్రీలు 80 మంది,

పురుషులు 120 మంది హాజరయ్యారు.

ఇదే మండలంలోని మిలీషియా, విప్లవ రైతుకూలీ సంఘాల నాయకత్వంలో చిన్నవుట్లలో కూడా సంస్మరణ సభ జరిగింది. రాంపూర్, భీమవరం, చిన్నవుట్ల, పెద్దవుట్ల, కస్తూరిపాడు, పూజారి కాంకేర్ గ్రామాల ప్రజలు అమరవీరుల పేర్లతోని వున్న బ్యానర్లు పట్టుకొని చిన్నవుట్ల గ్రామాన్ని కలియ తిరుగుతూ జె.ఎన్.ఎం పాటలు పాడుతూ మధ్య మధ్యలో నినాదాలు ఇస్తూ స్టేజి వద్దకు చేరి జెండా ఆవిష్కరించారు. ఆ తర్వాత సభను జరుపుకున్నారు. సభలో వక్తలు జెండా ప్రాముఖ్యతనూ వివరిస్తూ, అమరవీరుల జీవిత చరిత్రల గురించి మాట్లాడారు. ఈ సభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది.

ఈ సభకు 60 మంది మహిళలు, 90 మంది పురుషులు హాజరయ్యారు.

ఇదే మండలంలోని కాంకేర్‌లో ప్రజలు బ్యానర్లు, జెండాలతో, అమరవీరుల పాటలు పాడుతూ, అమరులకు జోహార్లు చెప్తూ ఊరేగింపు చేసి బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ సభలోని వక్తలు అమరుల త్యాగాలను ఎత్తిపడుతూ మాట్లాడారు. మధ్య మధ్యలో జె.ఎన్.ఎం. పాటలు పాడారు.

ఈ సభలో 50 మంది మహిళలు, 150 మంది పురుషులు పాల్గొన్నారు.

అమరుల సంస్మరణ వారం సందర్భంగా ఖమ్మం జిల్లా వెంకటాపురం ఏరియా పరిధిలోని గ్రామాలల్లో వంద పోస్టర్లు వేసి, బ్యానర్లు కట్టి ప్రచారం చేశారు.

చింతూరు మండలంలోని గ్రామాలల్లో పోస్టర్లు, బ్యానర్ల ద్వారా ప్రచారం చేశారు.

## ఇన్‌ఫార్మర్లు ఖతం

చర్ల మండల కేంద్రానికి చెందిన భాస్కర్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ వుండేవాడు. ఆర్గనైజేషన్‌లో భాగంగా దళం ఏరియాలో తిరుగుతున్న సందర్భంగా పార్టీకి పరిచయమయ్యాడు. మధ్య మధ్యలో పార్టీ చెప్పిన పనులు చేస్తుండేవాడు. ఇతనిని ఎస్.ఐ.బి. వాళ్లు పట్టుకొని ఇన్‌ఫార్మర్‌గా మార్చుకున్నారు. దళం ఆచూకీ, నాయకత్వం ఆచూకి చెప్పాలని వాళ్లు ఒప్పందం చేసుకున్నారు. కొందరు ఇన్‌ఫార్మర్లను పట్టుకున్నప్పుడు ఇతని పేరు బయటపడింది. ఇతన్ని పట్టుకొని విచారించగా పోలీసులతో సంబంధాలు కొనసాగిస్తూ, పార్టీని దెబ్బతీయడానికి ప్రయత్నించాడని అర్థమైంది. ప్రజా, విప్లవ ద్రోహిగా మారిన భాస్కర్‌ను 2008, జూలై 6న పి.ఎల్.జి.ఎ. ఖతం చేసింది.

వాజేడు మండలానికి చెందిన రాజు ఓ పెద్ద భూస్వామి. వాణిజ్య పంటలు వేస్తూ, దూలాపురంలోని ఆదివాసీల భూములను అక్రమంగా ఆక్రమించుకొని సాగుచేసేవాడు.

భూములు అడిగిన ఆదివాసీలను పోలీస్ స్టేషన్లలో పెట్టి కొట్టించి, అక్రమ కేసులు పెట్టించి, కోర్టుల చుట్టూ తిప్పిస్తున్నాడు. ఇతనితో మాట్లాడాలని దళం ఎపిటి పెడితే అక్కడికి పోలీసులను పంపాడు. దళం పోలీసుల రాకను ముందే గమనించి తప్పుకుంది. ఈ ప్రజా వ్యతిరేకి, విప్లవ ద్రోహిని 2008, జూన్ 14న పి.ఎల్.జి.ఎ. ఖతం చేసింది.


చర్ల మండలం బత్తినపల్లి గ్రామానికి చెందిన రామారావు పార్టీ సానుభూతిపరుడుగా వుండేవాడు. కొన్ని సందర్భాలలో కొరియరింగ్ మొదలైన పార్టీ అప్పగించిన పనిని చేసేవాడు. ఒకసారి ఒక కామ్రేడ్‌ను వైద్యం కోసం తీసుకుపోయినపుడు ఇతను అరెస్టయ్యాడు. అప్పటి నుండి ఎస్.ఐ.బి. వాళ్లకు లొంగిపోయి యధావిధిగా మళ్లీ దళంను కలిసి, పనులు చేస్తూనే నాయకత్వ కదలికలను ఎప్పటికప్పుడు సెల్ ఫోన్ ద్వారా పోలీసులకు చేరవేసేవాడు. ఎస్.ఐ.బి. దగ్గర నుండి డబ్బులు తెచ్చుకోవడం, వాళ్ల సభలకు హాజరుకావడం చేస్తుండేవాడు. మోటార్‌సైకిల్‌ను కొని జల్సాగా తిరిగేవాడు. ఈ క్రమంలో అతన్ని దళం పట్టుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. ఇతనితోపాటుగా పని చేస్తున్న మరికొందరి పేర్లు బహిర్గతపర్చాడు. రామారావును 2008, మే 22న పి.ఎల్.జి.ఎ. ఖతం చేసింది.

## అరెస్టులు

వెంకటాపురం ఏరియా పరిధిలో వాజేడు మండలానికి చెందిన చంటిబాబు రాజును ఖతం చేసిన తర్వాత పోలీసులు గ్రామాలపై పడి దొరికిన వారిని కొట్టడం, అరెస్టులు చేయడం మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే దులాపురం గ్రామంలో ఇద్దర్ని అరెస్టు చేసారు. కొంగాల గ్రామంలోని బాబన్నతోపాటు మరొకరిని అరెస్టు చేశారు. పెనుగోలు గ్రామంలోకి 100 మంది పోలీసులు చొరబడి ముగ్గురు యువకులను, ఒక మహిళను పట్టుకొని స్టేషన్‌కు తీసుకెళ్లారు. తర్వాత రెండవసారి 10 మంది గ్రామస్తులను పిలిచి దళం సమాచారం చెప్పమని వత్తిడి చేసి, ఇన్‌ఫార్మర్లుగా మార్చుకోవడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేశారు. వారం వారం స్టేషన్‌కు వచ్చి సమాచారం చెప్పాలని ఒప్పందం చేసుకొని పట్టుకున్న వారిని వదిలిపెడుతున్నారు.

# సామ్రాజ్య పోటీలో నలిగిపోతున్న ఒసేతియా జార్జియా

దక్షిణ ఒసేతియాపై జార్జియా దాడి చేయడం, దానికి ప్రతిస్పందనగా జార్జియాపై రష్యా దాడి చేయడం ఇటీవల అంతర్జాతీయంగా చోటు చేసుకున్న ఒక ముఖ్యమైన పరిణామం. ఆగస్ట్ పూర్వ పక్షంలో చోటుచేసుకున్న ఈ రెండు దేశాల దాడుల్లోనూ అధికారిక లెక్కల ప్రకారమే సాధారణ ప్రజలూ సైన్యమూ కల్సి దాదాపు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో సాధారణ పౌరులే అత్యధికం. అరకోటి జనాభా కల్గిన జార్జియా, లక్ష జనాభాను మించని దక్షిణ ఒసేతియా వంటి చిన్న దేశాల నడుమ చెలరేగిన యుద్ధంలో, వారం రోజుల తక్కువ కాల వ్యవధిలో ఈ స్థాయిలో ప్రాణ నష్టం జరగడం అసాధారణమైనదీ, ఆందోళనాకరమైనదీ కూడా.




జార్జియా ఒసేతియాల నడుమ ఘర్షణలు ఈనాటివి కాదు. దక్షిణ ఒసేతియా జార్జియాలోని ఒక ప్రాంతంగా వుండేది. ఈ రెండు ప్రాంతాలు ఒకప్పుడు సోవియట్ యూనియన్‌లో భాగంగా ఉన్నాయి. సోవియట్ యూనియన్‌లో విలీనం కాకముందు నుండీ ఈ రెండు ప్రాంతాల నడుమ ఘర్షణలు వున్నాయి. 1918-20 నడుమ యుద్ధం కూడా జరిగింది. 1922లో జార్జియా సోవియట్‌లో భాగమయింది. అదే సంవత్సరం దక్షిణ ఒసేతియా స్వయం ప్రతిపత్తిని పొందింది. అయితే జార్జియాలో భాగంగానే వుండింది. 1989లో అది ఉత్తర ఒసేతియాతో కల్సిపోవాలనుకుంది. కానీ జార్జియా దానికి ఒప్పుకోకుండా ఒసేతియా భూభాగంపైకి సైన్యాన్ని పంపింది. కానీ రష్యన్ సేనల జోక్యంతో యుద్ధం నిలిచిపోయింది. 1990 సెప్టెంబర్‌లో ఒసేతియా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. సోవియట్ యూనియన్‌లోని స్వతంత్ర రాజ్యంగా గుర్తించాలని కోరింది. అదే ఏడాది అక్టోబర్‌లో జరిగిన జార్జియాలో ఎన్నికలను బహిష్కరించి, డిసెంబర్‌లో తను స్వతంత్రంగా ఎన్నికలు జరుపుకుంది. కానీ జార్జియా ఈ ఎన్నికలను గుర్తించ నిరాకరించింది. ఒసేతియాలో జరిగిన ఎన్నికలను రద్దు చేయడంతోపాటు దాని స్వతంత్ర ప్రతిపత్తిని కూడా రద్దు చేసింది. ఫలితంగా రెండు ప్రాంతాల నడుమ యుద్ధ వాతావరణం నెలకొంది. ఒసేతియా ఎమర్జెన్సీకి కూడా గురయింది. 1991లో సోవియట్ యూనియన్ కుప్పకూలిన తర్వాత జార్జియా స్వతంత్ర దేశంగా అవతరించింది. 1992లో ఒసేతియా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. జార్జియా ఆ వెంటనే ఒసేతియాపై దాడులకు దిగింది. రెండేళ్లపాటు జరిగిన ఈ దాడిలో మూడు వేల మంది చనిపోయారు. 1995లో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరి ఘర్షణ నిలిచిపోయింది. 2003లో జార్జియా అధ్యక్షుడిగా సాకష్‌విలీ ఎన్నికయిన తర్వాత మళ్లీ ఘర్షణలు పెరిగాయి. తన నుండి విడిపోయిన దక్షిణ ఒసేతియాను తిరిగి కలుపుకోవడానికి సాకష్‌విలీ అమెరికా సహాయాన్ని కోరాడు. ప్రతిగా ఆయుధాలనూ, ఆర్థిక తోడ్పాటునూ పొందాడు. దానితో ఘర్షణలు మరింత పెరిగాయి. తాజాగా ఇప్పుడు జరిగిన దాడి అంతర్జాతీయ ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఒసేతియాపై జార్జియా చేసిన దాడిని నిర్ద్వంద్వంగా ఖండించాలి. ఒసేతియాకు జార్జియా నుండి విడిపోయే హక్కు వుందని గుర్తించాలి.

ఒసేతియా రష్యా భూభాగంతో కల్సి వుంటుంది. ఇక్కడి కాకసస్ ప్రాంతం చారిత్రకంగా, సాంస్కృతికంగా భద్రతాపరంగా రష్యాకు కీలకమైన ప్రాంతం. ఒసేతియాలోని 80 శాతం ప్రజలు రష్యన్

---

### ఆర్థిక దిగ్బంధనం

పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రజలపైన ప్రభుత్వం అమలు చేస్తున్న నిర్బంధానికి వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా చర్ల మండలం పరిధిలో పెద్దవుట్ల, కస్తూరిపాడు, భీమవరం, చిన్నవుట్ల, పూజారికాంకేర్ గ్రామాలలో కాగాడాలతో నిరసన ప్రదర్శన చేసారు. తర్వాత సభను ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలుచేస్తున్న నిర్బంధాన్ని ఎండగడుతూ ఉపన్యసించారు. ఈ కార్యక్రమానికి 150 మంది ప్రజలు హాజరయ్యారు. ★

పౌరులే. 1992లో ఒసేతియా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోగానే రష్యాతో రక్షణ ఒప్పందం చేసుకుంది. ఆ ఒప్పందం మేరకు రష్యా ఒసేతియాలో తన సైన్యాన్ని వుంచింది. రష్యాతో కలిసిపోవాలని కూడా ఒసేతియా కోరుకుంటోంది. కనుక ఒసేతియా ప్రజలను, ఒసేతియాలోని తన సైన్యాన్ని రక్షించుకోవడం తన బాధ్యత అని, జార్జియాపై తాను చేసిన దాడిని రష్యా సమర్థించుకుంటోంది.

ఒసేతియాపై జార్జియా చేసిన దాడిని సమర్ధించిన అమెరికా, జార్జియాపై రష్యా చేసిన దాడిని మాత్రం తీవ్రంగా ఖండించింది. మొదట మనం మొత్తంగా ఈ పరిణామంలో అమెరికా పాత్రను చూద్దాం.

కమ్యూనిస్టుల చేతిలో రూపుదిద్దుకొని, రివిజనిస్టు గోర్బచేవ్ చేతిలో 15 దేశాలుగా విడిపోయిన సోవియట్ యూనియన్‌లో రష్యా అతి పెద్ద దేశం. సోవియట్ యూనియన్ కుప్పకూలిపోయిన తర్వాత ఏకైక అగ్రరాజ్యంగా అమెరికా అవతరించింది. ఆ తర్వాత అది సోవియట్ యూనియన్ నుండి విడిపోయిన దేశాలపై అదుపుకోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. తద్వారా అగ్రరాజ్యంగా అది తనను తాను మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటుంది. అంతేకాదు అగ్రరాజ్యంగా లేకపోయినా ఒక శక్తివంతమైన దేశంగానే ఉన్న రష్యా ప్రాబల్యాన్ని తగ్గించి, తనకు పోటీదారుగా వున్న దాని శక్తిని నిర్వీర్యం చేయడమనేది కూడా అమెరికా పథకం.

అందులో భాగంగానే మునుపటి సోవియట్ దేశాలయిన వుక్రేనియా, కొసావో తదితర దేశాలపై అది పట్టు బిగించింది. ప్రస్తుతం దాని పట్టు జార్జియాపై బిగుస్తోంది. రష్యాను వంటరి చేయడానికి రష్యాతో విరోధం వున్న దేశాలన్నింటినీ అమెరికా చేరదీస్తుంది. అలాగే జార్జియానూ చేరదీసింది.

జార్జియా నుండి విడిపోయి ఒసేతియా రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నట్లుగానే జార్జియాలోని మరో ప్రాంతమైన అబ్‌ఖాజియా కూడా రిపబ్లిక్‌గా ప్రకటించుకుంది. ఇంకో ప్రాంతం అజారియా కూడా స్వయం ప్రతిపత్తి కోసం పోరాడుతున్నది. జార్జియా ఎదుర్కొంటున్న ఈ సమస్యలను అడ్డం పెట్టుకొని అమెరికా దానిపై పట్టు సాధించింది. జార్జియా అధ్యక్షుడు సాకస్‌విలీ అమెరికా మానస పుత్రుడి వలె వ్యవహరిస్తున్నాడు.

జార్జియాపై పట్టు సాధించడం ద్వారా అమెరికా నెరవేర్చుకోవాలనుకుంటున్న కొన్ని ముఖ్యమైన ప్రయోజనాలున్నాయి. హిందూ మహాసముద్రం, పర్షియన్ జలసంధిలాగా కాక్సస్ ఇంధన వనరుల రవాణా మార్గానికి చాలా కీలకమైనది. దాని మీద పట్టు సాధించాలని అది కోరుకుంటోంది. జార్జియాను నాటో కూటమిలో చేర్చాలని కూడా అది కోరుకుంటోంది. అలా చేర్చడం వల్ల దానికి చాలా సైనిక ప్రయోజనాలున్నాయి. ఇప్పటికే అమెరికా ఆజ్ఞానుసారం జార్జియా ఇరాక్‌కు తన సైన్యాన్ని పంపడానికి సిద్ధపడింది. జార్జియా నాటోలో చేరితే దాన్నొక సైనిక స్థావరంగా మార్చుతుంది. అక్కడ క్షిపణులను కూడా పెట్టదల్చుకుంది. అది బాల్టిక్, మధ్య యూరప్, టర్కీ, జార్జియా, భారత్ మొదలైన దేశాలకు తన క్షిపణుల వ్యవస్థను విస్తరింప చేయాలనుకుంటున్నది. అయితే జార్జియాను చేర్చుకోవడానికి నాటో దేశాలు అంగీకరించడం లేదు. నాటో సభ్య దేశాల ఆమోదాన్ని పొందడం కోసం, ఈ ప్రాంతంలో సాగుతున్న ఘర్షణలనూ, రష్యా బూచినీ అమెరికా చూపిస్తుంది. వీటితో పాటు ఒసేతియాపై జార్జియా దాడులు చేస్తూ వుండడం వల్ల రష్యా దృష్టి ఎల్లప్పుడూ ఈ ప్రాంతంపైనే వుంటుంది. అట్లా రష్యా దృష్టిని కాక్సస్ ప్రాంతానికే పరిమితం చేసి, ప్రపంచవ్యాప్తంగా రష్యాకున్న ప్రాబల్యాన్ని తగ్గించాలని కూడా అమెరికా కోరుకుంటుంది. ఇలా పక్కనే ఘర్షణలు సృష్టించడం వల్ల రష్యాపై వత్తిడి పెంచి అది ఇరాన్ అణు వ్యవహారంలో అమెరికా వైఖరిని సమర్థించే విధంగా చేసుకోవాలని కూడా అనుకుంటుంది. ఇటీవల అమెరికా విడుదల చేసిన జాతీయ రక్షణ వ్యూహ పత్రం రష్యా, చైనాలను ముందుకొస్తున్న బలమైన పోటీదారులుగా చిత్రీకరించింది. అందుకే రష్యాకు వ్యతిరేకంగా అమెరికా ఇవన్నీ చేస్తోంది.

ఇకపోతే జార్జియాపై దాడి చేయడంలో రష్యాకున్న ప్రయోజనాలేంటి? ఒసేతియాను కాపాడ్డానికే అని అది చెప్పుకుంటున్నప్పటికీ అది నిజం కాదు. జార్జియాను చేరదీయడం వల్ల అమెరికా పొందాలనుకుంటున్న ప్రయోజనాలన్నీ రష్యాకు వ్యతిరేకమైనవే కనుక జార్జియా అమెరికా పక్కన చేరడాన్ని అది సహించలేదు. ముందే చెప్పుకున్నట్టు కాక్సస్ ప్రాంతం దానికి కీలకమైనది కనుక దాన్ని వదులుకోలేదు. మునుపటి కమ్యూనిస్ట్ దేశాలనూ, బాల్టిక్ దేశాలనూ నాటోలో చేర్చుకోమని చెప్పి అమెరికా, జర్మనీలు ఒక ఒప్పందం ద్వారా రష్యాను నమ్మించాయి. కానీ ఆ ఒప్పందాన్ని తుంగలో తొక్కి మునుపటి సోవియట్ దేశాలైన వుక్రేనియా, కొసావో, బాల్టిక్ దేశాలైన లాత్వియా, ఎస్తోనియా, లిథుయేనియాలను నాటోలో చేర్చుకుంటున్నాయి. సెర్బియా నుండి విడిపోయిన కొసావో స్వాతంత్ర్యాన్ని కూడా అమెరికా గుర్తించింది. కొసావోను స్వాతంత్ర్య దేశంగా గుర్తించడం వెనుక దాన్ని సైనిక కేంద్రంగా మార్చే ప్రమాదాన్ని రష్యా గుర్తించింది. ఇవన్నీ రష్యాకు అసహనాన్ని కల్గిస్తున్నాయి. అమెరికా కోరిక మేరకు ఇరాక్‌కు సైన్యాన్ని పంపడానికి సిద్ధమైన జార్జియా అందుకు ప్రతిఫలంగా అమెరికా నుండి ఆయుధాలను, సైనిక శిక్షణను పొందడానికి

# ఒడిస్సా పోలీసు బలగాల్లో నెలకొన్న నైరాశ్యం

ఒరిస్సాలో ఆరు నెలల కాలంలో మూడు పెద్ద సంఘటనలు జరగడం, 70 మంది పోలీసులు చనిపోవడంతో రాజకీయ నాయకుల్లోనూ, పోలీసు వర్గాల్లోను కలవరం మొదలైంది. ఫిబ్రవరి నెల 15 నుండి మీడియా వార్తల్లోనూ, పోలీసు కదలికల్లోను తత్తరపాటు కనబడుతున్నది.

నయాగఢ్ దాడిలో 18 మంది పోలీసులు హతమయ్యారు. మావోయిస్టులు 12 వందల తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. బలిమెల రిజర్వాయర్‌లో లాంచీపై కాల్పులు జరపడంతో 39 మంది గ్రేహౌండ్స్ బలగాలు చనిపోయారు. 20 మంది గాయపడ్డారు. తెల్లరాయి దగ్గర మైన్‌ప్రూఫ్ వాహనం తునాతునకలవ్వడంతో పాటు, 17 మంది పోలీసులు హతమయ్యారు. ఒక ఎస్.ఒ.జి. కానిస్టేబుల్‌కు చెయ్యి తెగిపోయి, నడుం విరిగిపోయింది. మావోయిస్టులు 6 ఏకే.47లు సీజ్ చేసుకున్నారు. ఇక చిన్నాపెద్దా ఆంబుష్‌లలో ఆరుగురు పోలీసులు గాయపడ్డారు. ఇన్‌ఫార్మర్లు 10 మంది వరకు హతమయ్యారు. ఇందులో రాజకీయ నాయకులు, వర్గ శత్రువులు ఐదుగురున్నారు. కరువు దాడులు 18 వరకు జరిగాయి. మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం, మేడే, జూన్ 26 నుండి నిర్బంధ వ్యతిరేక నిరసన వారం, జులై 2న బంద్, జులై 28న అమరుల సంస్మరణ వారం ఇక్కడ విజయవంతంగా జరిగాయి.

మావోయిస్టుల విషయం పెద్ద చర్చగా మారిన సందర్భంలో ముఖ్యమంత్రి మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించడం, లేదా రాజకీయ నాయకులు, ప్రముఖ వ్యక్తులు చర్చలు జరపాలని కోరుకోవడం ఒడిస్సాలో సర్వసాధారణ విషయంగా మారింది. బలగాలను పెంచుతామని, ఆదివాసీలను రిక్రూట్ చేస్తామని, ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని, హెలికాప్టర్లు సమకూర్చుతామని, కేంద్రాన్ని బలగాల కోసం, అదనపు సహాయం కోసం అడిగామని, సీరియస్‌గా గాలింపు చర్యలు చేస్తున్నామని, త్వరలోనే అణచివేస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తూనే వుంది.

పోలీసు బలగాల సంఖ్య గతంతో పోల్చుకుంటే 10 రెట్లు పెరిగాయి. వేయి మందితో ఎస్.ఒ.జి.ని ఏర్పరిచి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. సి.ఆర్.పి.ఎఫ్. బెటాలియన్లు వచ్చాయి. అన్ని పోలీస్

---

ఒప్పందం చేసుకుంది. సాకష్‌విలీ పలుసార్లు నాటోలో చేరుతామని ప్రకటించడం కూడా రష్యాకు కంటగింపుగా వుంది. అలా నాటో తన వాకిలి వరకూ వ్యాపించడాన్ని రష్యా సహించలేదు. దీనికి తోడు తన చుట్టూ వున్న మునుపటి సోవియట్ రాజ్యాలపై అదుపును కల్గి వుండాలని రష్యా బలంగా కోరుకుంటుంది. అగ్రరాజ్యం అమెరికా వత్తిడిని తట్టుకోవాలంటే దానికది అవసరమని భావిస్తుంది. వీటన్నింటికి తోడు రష్యాకు కూడా జాతులను అణచిపెట్టిన చరిత్ర వుంది. మునుపటి సోషలిస్ట్ పాలనలో జాతులపట్ల సరైన దృక్పథాన్ని పాటించిన రష్యా ఆ తర్వాత జాతులను అదుపుచేయడానికే ప్రయత్నించింది. అందులో భాగంగానే చెచెన్యాపై తీవ్ర అణచివేతను ప్రయోగించింది. ఈ క్రమంలోనే జార్జియా వంటి పూర్వ సోవియట్ దేశాలను తన అదుపులో వుంచుకోవాలని చూస్తోంది. రష్యాలో చమురూ, ఖనిజ వాయువుల నిల్వలు పుష్కలంగా వున్నాయి. వాటిని ఉపయోగించుకొని రష్యా ఆర్థికంగా బాగా బలపడింది. అమెరికాకు బలమైన పోటీదారుగా మారే శక్తిని సంతరించుకుంటోంది. అందుకే అది జార్జియాపై ఈ స్థాయిలో ప్రతి దాడికి పూనుకుంది. ఒసేతియాకు మద్దతుగానే అయితే రకరకాల పద్ధతుల్లో అది జార్జియాను అదుపు చేయవచ్చు. అంతేగానీ ఇలా సాధారణ ప్రజల ప్రాణాలు కోల్పోయేలా ఈ స్థాయిలో దాడికి పాల్పడవలసిన అవసరం లేదు.

అంతేకాదు మొన్నటి దాడిలో రష్యా ఆక్రమించుకున్న గ్రామాల్లో, అబ్‌ఖాజియా బలగాలతో కల్సి తాత్కాలిక ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందనీ, ఇంగురి అనే ఒక జల విద్యుత్ కేంద్రాన్ని కూడా ఆక్రమించుకున్నాయని జార్జియా ప్రకటించింది. దీన్ని బట్టి రష్యా ఆక్రమిత స్వభావం అర్థమవుతుంది.

మొత్తంగా జార్జియా, ఒసేతియాల నడుమ మొదలైన ఘర్షణ నేడు అమెరికా, రష్యాల ఆర్థిక, రాజకీయ, భౌగోళిక ప్రయోజనాలకు అనుగుణంగా సాగుతోందనేది స్పష్టం.

కనుక అమెరికా, రష్యాల సామ్రాజ్యవాద స్వభావాన్ని జార్జియా గుర్తించాలి. వాటికి పావులుగా మారకూడదని అది గ్రహించాలి. ఈ దేశ ప్రజలు కూడా తమ పాలకులను అమెరికా తొత్తులుగా మారకుండా పోరాడాలి. అదే సమయంలో ఒసేతియాకు స్వతంత్రంగా వుండడానికైనా, రష్యాతో కలువడానికైనా స్వేచ్ఛ వుందని గుర్తించాలి.

★

స్టేషన్లలో రెండు ప్లటూన్ల సంఖ్యలో మోహరించాయి. అన్నీ ఆటో, సెమీ ఆయుధాలే వున్నాయి. ఆధునిక కమ్యూనికేషన్ సెట్స్, మెషిన్ గన్ (ఎల్.ఎం.జి.), మోర్టార్లు, లాంఛర్లను ఇచ్చారు. ఎం.పి.వి.లు, బుల్లెట్ ప్రూఫ్‌లు, నైట్ విజన్ గ్లాసులు, బైనాక్యులర్లు, గ్రెనేడ్లు ఇచ్చి హెలికాప్టర్‌ల కోసం ఆర్డరిచ్చారు. ఆంధ్రా గ్రేహౌండ్స్, ఎస్.ఐ.బి., ఛత్తీస్‌గఢ్ అధికారులతో సమన్వయం చేస్తున్నారు. అవార్డులు, రివార్డులు, ప్రత్యేక అలెవెన్సులు కల్పించారు. విపరీతమైన ప్రచారం ఇచ్చారు.

సంఘటన జరిగే వరకు అంతా నిశ్శబ్దం, ఆ వెంటనే స్టేషన్లలో వైర్‌లెస్ సెట్లమోత, ఫోర్స్‌హై, వెపన్స్ హై, మొరేల్‌హై ఇదే పోలీస్ స్టేషన్ల నుండి వినబడే మాట, మధ్యలో ప్రయివేట్‌గా దిమాక్ ఖరాబ్‌హై అనే వాస్తవాలు, స్టేషన్ ఖాళీ చేయడాలు, సివిల్ కావడం, సెలవు పెట్టడం, ట్రాన్స్‌ఫర్లడగడం, ఇంటి దగ్గర భార్యాపిల్లల ఏడుపులు, కొద్ది మంది రాజీనామాలు చేయడం జరిగిపోతూనే వున్నాయి.

ముఖ్యంగా మల్కన్‌గిరి జిల్లాలో పోలీసు గాలింపులు నిలిచిపోయాయి. ఇప్పటికే రెండు గట్టి దెబ్బలు తగలడం మరో దెబ్బ తగిలితే అసలే సమాధానం చెప్పలేమని అధికారులే భయపడుతున్నారు. అధికారులు చెప్పినా వెళ్లే పరిస్థితి లేదు. జిల్లా కేంద్రంలో, ఇతర చోట్లా రాత్రీ పగలు జరిగే పెట్రోలింగ్‌లు నిలిచిపోయాయి. విడి విడిగా తిరగడాన్ని నియంత్రించారు. పోలీసులు తమకు తామే 144 సెక్షన్ విధించుకున్నట్లయింది.

జూలై 16 తెల్లరాయి ఘటన తర్వాత 17 మంది పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం కోసం వచ్చిన డి.ఐ.జి.ని 'నీకేం పని లేదిక్కడ' అని నినాదాలిచ్చి ఆ ప్రాంతానికి రాకుండా పోలీసులే అడ్డుకున్నారు. ఎస్.పి.ని కూడా అడ్డుకున్నప్పటికీ, ఎస్.పి. భార్య వారిని బతిమిలాడడంతో పోలీసులు శాంతించి ఎస్.పి.ని అనుమతించారు. జూలై 20న మల్కన్‌గిరి వచ్చిన ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆదివాసీలను రిక్రూట్ చేసుకొని వారిలో నమ్మకాన్ని కల్గించి, నక్సలైట్లను అణచివేస్తామని, తన వ్యూహాన్ని చెప్పాడు. చనిపోయిన 17 మంది పోలీసు కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెక్‌లు అందిస్తున్నప్పుడు, ఎస్.ఒ.జి. జవాన్ సాయి ప్రసాద్ భార్య 'నేనే నీకు నాలుగు లక్షల రూపాయలు ఇస్తాను నా భర్తను తెచ్చిపెట్టు' అని ఆ డబ్బును తిప్పికొట్టింది.

రాష్ట్రంలో, జిల్లాలో జవాన్‌ల స్వంత ప్రాంతాలలో అక్కడక్కడ బంద్‌లు చేశారు. భువనేశ్వర్‌లో ఎ.బి.వి.పి. కూడా రోడ్ బ్లాక్ చేసింది. కానీ ప్రజలు, ముఖ్యంగా పేద ప్రజలు, పోలీసుల దౌర్జన్యాలను రోజూ రోడ్లపై భరిస్తున్న మధ్యతరగతి ప్రజలు, చిన్న వ్యాపారులు, మహిళలు తమ సంతోషాన్ని వివిధ రూపాల్లో వ్యక్తం చేశారు. తెల్లరాయి దగ్గర ఆంబుష్ జరిగిన స్థలాన్ని వందల కిలోమీటర్ల దూరం నుండి వచ్చి చూసిపోతున్నారు. గురి తప్పకుండా పేల్చిన వారికి చెయ్యెత్తి దండం పెడుతున్నారు. మైన్‌ప్రూఫ్ వాహనంలో వెళ్లిన వారికి ఏమీ కాదని, సంఘటన తర్వాత కూడా ధీమాగా చర్చించిన పోలీసులకు అక్కడి పరిస్థితిని చూస్తే గుండె జారిపోయింది. నోటి మాటరాలేదు. వారంతా దిమాక్ ఖరాబయిందనే అన్నారు. ఆగస్టు 20న అసెంబ్లీలో వారికి శ్రద్ధాంజలి ఘటించిన పాలకవర్గ పార్టీలు పరస్పర దూషణలకు దిగి ఎస్.ఒ.జి. చావులకు కారణాల్ని వెతికారు.

రేడియోలో, పత్రికల్లో, టి.వి.ల్లో వస్తున్న వార్తలకనుగుణంగా పోలీసులు పెద్ద ఎత్తున దిగుతారని ఎదురు చూసిన మావోయిస్టు ఆంబుష్ బ్యాచ్‌లకు ఎటువంటి కదలికలు కనబడలేదు. జూలై 28 సభలు గ్రామ గ్రామాన జరిగాయి. స్థూపాలు నిర్మించారు. జెండాలెగురవేశారు. సభలు జరిపారు. ఆర్.పి.సి. ప్రాంతాలలో నిర్వహించిన ర్యాలీలు, పెద్ద సభల్లో తెల్లరాయి సంఘటనను వీధి నాటికగా వేయడంతోపాటు వందలాది మంది ప్రజలు సాయుధ గెరిల్లాలతో కలిసి వారి రక్షణలో అమరులకు ఘనంగా నివాళు లర్పించారు. నన్ను నక్సలైట్లు చంపలేరని విర్రవీగిన వాడు 500 ఎన్‌కౌంటర్లలో పాల్గొని, 500 మంది ఆదివాసీలను భ్రమల్లో పెట్టి రిక్రూట్ చేసిన అసిస్టెంట్ కమాండెంట్ శరత్ మిశ్రా లాంటి టార్గెట్ ఈ ఆంబుష్‌లో కుక్క చావు చస్తే విప్లవ క్యాంపు సంతోషపడింది. పోలీసు వర్గాలు ఆత్మవిశ్వాసం కోల్పోయి నైరాశ్యంలో వున్నాయి.

ఢిల్లీలో హోం సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, సీనియర్ పోలీసు అధికారులు ఇక్కడ ఎస్.ఒ.జి. వాళ్లు ఎస్.ఒ.పి. (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్) పాటించలేదని గెరిల్లా యుద్ధంలో ఏం చేయాలి, ఏం చేయకూడదు అనే సూత్రాన్ని పాటించలేదని వ్యాఖ్యానిస్తున్నారు. అలాంటి వ్యాఖ్యానాలు పుండుమీద కారం జల్లినట్లై ఇక్కడి పోలీసులు మరింతగా కుంగిపోతున్నారు.

★

**పత్రికపై మీ విమర్శలూ, అభిప్రాయాలూ, సలహాలూ, సూచనలను ఎప్పటికప్పుడు తెలియజేయండి. అది పత్రిక అభివృద్ధికి దోహదపడుతుందని గుర్తించండి!**

# అంతర్జాతీయ విప్లవ కార్మికవర్గ ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తిపడదాం! దిద్దుబాటు క్యాంపెయిన్‌ను విజయవంతం చేయడం ద్వారా అన్యవర్గ ధోరణులను తొలగించుకొని పార్టీని బోల్షివీకరిద్దాం, మన శక్తులను కాపాడుకుందాం! శత్రు నూతన విప్లవ ప్రతీఘాతుక దాడిని ఓడిద్దాం, ప్రజా యుద్ధాన్ని పురోగమింపజేద్దాం!

*- భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) 5వ స్థాపనా దినం సందర్భంగా పార్టీ సభ్యుల, పి.ఎల్.జి.ఎ. బలగాలకు, దేశ ప్రజలకు కేంద్ర కమిటీ పిలుపు*

1. మన స్వీయాత్మక శక్తులను ప్రత్యేకించి మన నాయకత్వాన్ని కాపాడుకోవడం కోసం, మన పార్టీ నాయకత్వాన్ని కేడర్లను నిర్మూలించే శత్రు కుటిల పథకాన్ని, ఎల్.ఐ.సి. ఎత్తుగడలను ఓడించడానికి చైతన్యపూర్వకంగా, పట్టుదలతో కృషి చేద్దాం. అన్ని స్థాయిలలో రహస్య యంత్రాంగాన్ని పటిష్టపరుద్దాం!
2. పాలకవర్గాల నూతన విప్లవ ప్రతీఘాతుక దాడిని ఓడించడానికి మొత్తం పార్టీని, పి.ఎల్.జి.ఎ.ను, ప్రజల్ని కదిలించి దేశవ్యాప్తంగా అన్ని రంగాలలో బలమైన ఉద్యమాన్ని నిర్మిద్దాం!
3. విశాల ప్రజారాశులను సంఘటితపర్చి, వారికి నాయకత్వం వహించే దిశగా అభివృద్ధి చెందుదాం. విప్లవకర ప్రజా పునాదిని విస్తరిద్దాం, మరింత బలోపేతం చేద్దాం. కొనసాగుతున్న దీర్ఘకాలిక ప్రజాయుద్ధ అవసరాలను తీర్చే విధంగా మన మొత్తం పనిని, పార్టీని తీర్చిదిద్దుదాం!
4. గెరిల్లా జోన్లను స్థావర ప్రాంతాలుగా అభివృద్ధి పరిచే ప్రజాయుద్ధాన్ని దేశవ్యాప్తంగా విస్తరించే లక్ష్యంతో పి.ఎల్.జి.ఎ.ను పి.ఎల్.ఎ.గా, గెరిల్లా యుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా అభివృద్ధి చెందించడానికి గట్టిగా కృషి చేద్దాం!
5. స్థావర ప్రాంతాల స్థాపనకు, వాటిని విస్తరించడానికి, సంఘటితపర్చడానికి మరియు వాటిని రక్షించడానికిగానూ గెరిల్లా యుద్ధాన్ని తీవ్రతరం చేసేందుకు, ప్రజా పునాదిని బలోపేతం చేసుకునేందుకు దృఢంగా కృషి చేద్దాం!
6. పార్టీని రాజకీయంగా, సైద్ధాంతికంగా, సైనికంగా, నిర్మాణపరంగా పటిష్టం చేయడం కోసం మొత్తం మన పార్టీని మన మౌలిక పంథాపై భావజాలపరంగా శిక్షణ గరుపుదాం!
7. పీడిత వర్గాల ఉత్తమ శక్తులను పెద్ద యెత్తున రిక్రూట్ చేసుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేద్దాం!
8. వివిధ స్థాయిలలో విప్లవ ప్రజా కమిటీలను స్థాపించడానికీ, గెరిల్లా జోన్లను స్థావర ప్రాంతాలుగా అభివృద్ధి చెందించడానికి మన కృషిని తీవ్రతరం చేద్దాం!
9. మన గొప్ప ఉపాధ్యాయులు, ప్రియమైన నాయకులు, అమరవీరులు కామ్రేడ్ సి.ఎం., కామ్రేడ్ కె.సి. మరియు భారత విప్లవాన్ని పురోగమింపజేయడం కోసం తమ ప్రాణాల్ని ధారపోసిన వేలాది మంది అమరుల గొప్ప ఆదర్శాలను ఎత్తిపడదాం!

కమ్యూనిస్టు అభినందనలతో,

కేంద్ర కమిటీ,

సి.పి.ఐ. (మావోయిస్టు)

2008,15 సెప్టెంబర్